ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
సోమవారం 28 ఆగస్టు 2017 • 16

సైలెన్స్ ప్లీజ్!



ముగిసిన కాకినాడ ఎన్నికల ప్రచారం

రేపే కార్పొరేషX పోలింగ్.. ఆఖరిరోజు అధినేతల ఊపు

బుజ్జగింపుల్లో అసంతృప్తులు.. సమీక్షల్లో ఇన్‌చార్జులు

వాడవాడలా ఓట్ల కొనుగోలు

జోరందుకున్న బెట్టింగులు

కాకినాడ/పోర్టు సిటీ : నగరపాలక సంస్థల ఎన్నికల ప్రచార అంకానికి ఆదివారంతో తెరపడింది. చివరిరోజు ఆదివారం నగరం నేతల రోడ్ షోలు, సభలతో హోరెత్తింది. సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు, వైసీపీ అధినేత జగX , పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డిలు ప్రచారం నిర్వహించారు. దీంతో పార్టీ జెండాలతో ఏ వీధి చూసినా కళకళలాడింది. డప్పులతో అభ్యర్థులు పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈనెల 29 ఉదయం 7 గంటల నుంచి జరిగే పోలింగ్‌కు కీలకమైన ప్రచార ఘట్టం ముగియడంతో అభ్యర్థులు అసంతృప్తులను బుజ్జగించే పనుల్లో బిజీ అయ్యారు. దీనికితోడు కొన్ని డివిజన్లలో రెబల్ అభ్యర్థులుగా కొందరు స్వతంత్రులు పార్టీలకు తలపోటుగా తయారవ్వడంతో వారిని సముదాయించే పనిలో పడ్డారు. నయానో భయాన్నో వారందరినీ కట్టడి చేసి తమ విజయానికి మార్గం సుగమం చేసుకోవాలని రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు కుస్తీలు - మిగతా 15లో

జోష్



జగన్నాథపురంలో సీఎం సభలో జనం

సీఎం చంద్రబాబు ప్రసంగం..



జగX ప్రచారం.. రోడ్ షోలో



రఘువీరా

చంద్రబాబు పర్యటనతో కేడర్‌లో కదనోత్సాహం

ప్రసంగాలకు విశేష స్పందన

భూకబ్జాలు, బెట్టింగుల రాయుళ్లలో ఆందోళన

జగన్ రోడ్‌షోతో వైసీపీ శ్రేణుల్లో ఊపిరి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

టీడీపీ అధినేత చంద్రబాబు ప్రచారంతో ఆ పార్టీ కేడర్‌లో కదనోత్సాహం కన్పిస్తోంది. గత పదిహేను రోజులుగా ప్రచారంలో ఉన్న టీడీపీ శ్రేణులకు చంద్రబాబు పర్యటన కదనోత్సాహం నింపింది. మొదట హోరాహోరీగా పోటీ సాగుతుందనుకున్న టీడీపీ శ్రేణుల్లో.. చంద్రబాబు పర్యటన సక్సెస్ కావడంతో ఆత్మవిశ్వాసం నింపింది. కాంగ్రెస్ హయాంలో ఇప్పటి వైసీపీ నేతలు భూకబ్జాలకు, క్రికెట్ బెట్టింగులకు పాల్పడడం, యువతను చెడుమార్గం పట్టించడం వంటి ఆరోపణలతో చంద్రబాబు ఉపన్యాసాల్లో పదేపదే ప్రస్తావించడం కాకినాడ ప్రజలలో ఆలోచన రేకెత్తించిందని టీడీపీ కేడర్ భావిస్తోంది. మరోపక్క కాకినాడ ఎన్నికల ప్రచారంలో అభివృద్ధికి, అరాచకాలకు మధ్య జరుగుతున్న పోరు అని నినాదం ఇవ్వడంతో - మిగతా 15లో

యాత్ర.. ఉద్రిక్తం

పోలీసులను తోసుకుంటూ ముందుకు సాగిన ముద్రగడ

రాజుపాలెంలో టెన్షX

పరిస్థితి చక్కదిద్దిన పోలీసు యంత్రాంగం

పక్కా ప్రణాళికతోనే పాదయాత్రకు దిగిన ముద్రగడ - 7లో

పోలీసు వాహనంలో తరలింపు



కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం అనుమతి లేకుండా చేపట్టిన పాదయాత్ర ఆదివారం ఉద్రిక్తతలకు దారితీసింది. పోలీసులపై ముద్రగడ అనుచరుల దాడితో ఎక్కడలేని టెన్షX నెలకొంది. ఉదయం నుంచి అర్ధరాత్రి దాకా నడిచిన హైడ్రామా మధ్య రాత్రికి కిర్లంపూడి పోలీసు స్టేషX కు పద్మనాభంను తరలించారు.



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో ఆదివారం 1671 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.15లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.60వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.
- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	18
ఓల్డ్‌సీసీ	47	11
న్యూసీసీ	47	22
ప్రకాశ్‌సదన్	86	9
ఎస్‌జీహెచ్	59	15
హరిహరసదన్	140	60
సత్యనికేతన్	60	32
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి ఆదివారం 1544మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.95739 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.44542 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	84
రిటైల్	99
విత్‌స్కిన్	139
స్కిన్‌లెస్	163

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.59
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.59

నూతన విధానం అమల్లో ఇబ్బందులు

- బయోమెట్రిక్, ఐరిస్ విధానం అమల్లో ప్రభుత్వ పాఠశాలల్లో తలెత్తుతున్న కష్టాలు
- అవగాహనతో సరిదిద్దుకునే అవకాశం
- నిపుణుల సూచనలు, సలహాలు

తొండంగి అర్బన్: ప్రభుత్వం నూతనంగా ప్రభుత్వ పాఠశాలల్లో బయోమెట్రిక్, ఐరిస్ విధానాలను అమలు చేయాలని కృతనిశ్చయంతో ఉంది. ఇప్పటికే యంత్ర సామగ్రిని పాఠశాలలకు అందజేసింది. అయితే కొన్నిచోట్ల అవి సరిగా పనిచేయడం లేదన్న విమర్శలు తలెత్తుతున్నాయి. ఒక కొత్తవిధానం అమలు చేసే క్రమంలో కొన్ని ఇబ్బందులు రావడం సహజమని, వాటి వినియోగంలో జాగ్రత్తలు తీసుకుంటే క ష్టాల నుంచి గట్టెక్క వచ్చని నిపుణులు అంటున్నారు.

బయోమెట్రిక్ హాజరు తీసుకోవడానికి రెండు రకాల పరికరాలున్నాయి. అందులో మొదటిది బయోమెట్రిక్ మెషీన్ రెండోది ఐరిస్ స్కానర్. బయోమెట్రిక్ పనిచేయనపుడే ఐరిస్ ఉపయోగించుకోవాలి. ప్రస్తుతం 50లోపు విద్యార్థులున్న పాఠశాలలకు మాత్రమే ఐరిస్ యంత్రాలను ఇచ్చారు. 50పైబడి హాజరు ఉండే పాఠశాలలకు బయోమెట్రిక్ యంత్రాలను ఇస్తారు. బయోమెట్రిక్, ఐరిస్‌ను ప్రారంభించేటపుడు తప్పని సరిగా ప్రధానోపాధ్యాయులు తమ ఆధార్ నంబరు నమోదు చేసి తర్వాత ఐరిస్‌లో కనుపాపను క్యాప్చర్ చేయాలి. బయోమెట్రిక్‌లో ఫింగర్ ప్రింట్‌ను నమోదు చేయాలి. తొలిసారి ప్రధానోపాధ్యాయుడు తప్పనొసరిగా ఉండాలి. ఉపాధ్యాయులు, విద్యార్థుల వివరాలను తప్పని సరిగా ఐరిస్‌లో, బయోమెట్రిలో రెండింటిలో నమోదు చేయాలి. ప్రతి తరగతి నమోదు పూర్తవగానే సబ్మిట్ బటన్ నొక్కి మెనూ ఆప్షన్లో డాటా సింక్ బటన్‌ను నొక్కాలి. తద్వారా చైల్డ్ ఇన్ఫోలో ఉన్న డేటా మనం నమోదు చేసిన డేటా సరైనదో కాదో నిర్ధారణ జరుగుతుంది. రోజుకు రెండు సార్లు ఉదయం, సాయంత్రం హాజరు నమోదు చేసుకోవాలి. హాజరు నమోదు చేసుకోకపోతే ఆబ్సెంట్‌గా నమోదు అవుతుంది. ప్రత్యేక పరిస్థితుల్లో ప్రధానోపాధ్యాయులు సమావేశం, శిక్షణ కార్యక్రమం ఉన్నపుడు ఉదయం పూట పాఠశాలలో నమోదు చేసుకుని, సాయంత్రం ఎక్కడైనా ఎంఈవో కార్యాయలయం లేదా వేరే పాఠశాలలో నమోదు చేసుకోవచ్చు. బయోమెట్రిక్, ఐరిస్‌లు జీపీఎస్ లొకేషన్ ఆధారంగా పనిచేస్తుంది. బయోమెట్రిక్‌తో పాటు హాజరుపట్టీలను కొనసాగించాలి. ఉపాధ్యాయులు ట్రెజరీ ఐడీఎన్‌వో లేదా ఆధార్ నంబరు ద్వారా లాగిన్ అయి హాజరు నమోదు చేసుకోవాలి. విద్యార్థులకు కూడా ఐడీఎన్‌వో ఇవ్వాలి. హాజరు కంప్లీట్ కాగానే గ్రీన్ కలర్ సర్కిల్ లోపల టిక్ మార్క్ వచ్చేవరకు ఆగాలి. రాకపోతే మరలా చేయాలి. బదిలీల్లోగానీ ప్రమోషన్‌లోగానీ సర్దుబాటులోగానీ వచ్చిన వారి వివరాలు లేనట్లయితే డిఈఓ, డిప్యూటీఈఓ కార్యాలయం లేకేడర్ స్ట్రెంగ్త్‌లో వివరాలు మార్చుకోవాలి. ఏదైనా సాంకేతిక పరమైన ఇబ్బందులు ఏర్పడిన మీడివిజనల్ నందు కార్వే అధికారిని సంప్రదించాలి. లేదంటే సిఎస్ఈ సైట్ నందు ఎహజర్ క్లిక్ చేసి యూట్యూబ్‌నందు వీడియోను చూడాలి.

మెనూ ఆప్షన్‌లో

1. అటెండెన్స్ క్యాప్చర్
2. విద్యార్థుల నమోదు
3. రిసోర్స్
4.ఆధార్ సీడింగ్
5. డేటా సింక్రనైజ్
6. హెల్ప్

ఉదాహరణకు 1వతరగతిలో ఐదుగురు విద్యార్థులు ఉన్నట్లయితే 1ఎ1, 1ఎ2, 1ఎ3, 1ఎ4, 1ఎ5 గా నమోదు చేయాలి. పాఠశాలలో విద్యార్థి మధ్యలో చేరినపుడు అతడు లేదా ఆమె వివరాలు చైల్డ్ ఇన్ఫోలో ముందుగా నమోదు చేయాలి. తదుపరి బయోమెట్రిక్, ఐరిస్‌లో నమోదు చేయాలి. నూతన అడ్మిషన్‌ను సేవ్ చేసి వదిలివేయాలి. సేవ్ చేసిన తర్వాత డాటా సింక్‌ను చేయరాదు. అలా చేసినట్లు అయితే ముందుగా నమోదు అయిన వివరాలు మిస్సయ్యే అవకాశముంది.

ఇచ్చేది ఉందా.. లేదా?



అమలాపురం జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు

ఏకరూపు దుస్తులు అందక 9, 10 తరగతుల విద్యార్థుల ఇబ్బందులు
1 నుంచి 8వ తరగతి వరకే దుస్తులు అందించి ఊరుకుంటున్నారు

అమలాపురం రూరల్: సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో 2000-01 సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వాలు మారినా విద్యాహక్కు చట్టాన్ని అనుసరించి విద్యార్థులకు ఎన్నో సదుపాయాలు కల్పించారు. కల్పిస్తున్నారు. ధనిక, పేద, కులమతాలకు తావులేకుండా విద్యార్థులంతా ఒక్కటేనన్న భావనకోసం ఏకరూపు దుస్తులకు సర్వశిక్షాభియాన్ శ్రీకారం చుట్టింది. నాటినుంచి నేటివరకు ఏకరూపు దుస్తులు ప్రతిఏటా విద్యార్థులకు అటు ఇటుగానే అందిస్తోంది. ఒక్కో ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభంలో ఇస్తే మరోసారి మధ్యస్తంగాను, ఇంకోసారి పాఠశాలలకు వేసవి సెలవులకు ముందే అందించారే తప్ప ఏకరూపు దుస్తులు అందించని సంవత్సరం ఇంతవరకు లేదు. ఏకరూపు దుస్తుల విషయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సమస్యలు ఎన్నో ఉన్నాయి. ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో మూడు సైజుల్లో మొత్తం ఏకరూపు దుస్తులను కుట్టిస్తున్నారు. దాంతో ఒకరికి పొడుగు చొక్కా, మరొకరికి కురచ నిక్కరు అన్నట్టుగా పరిస్థితి తయారైంది. ఇక విద్యార్థినులు ఎదుర్కొనే సమస్యలు తక్కువేమీకాదు. ఇటువంటి పరిస్థితులను ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ నుంచి జిల్లా ఉన్నతాధికారులు గుర్తించారు. ఒకట్రెండు సంవత్సరాలు పాఠశాల, మండలస్థాయిలో దర్జీలకు ఏకరూపు దుస్తుల మెటీరియల్‌ను అందించి కుట్టించారు. దాంతో దర్జీలు పాఠశాలలవారీగా విద్యార్థుల కొలతలు తీసుకుని ఏకరూపు దుస్తులు కుట్టారు. ఈ ఏడాది ఇంతవరకు ఏకరూపు దుస్తుల జాడలేదు. ఎప్పటికి అందుతాయో తెలియని పరిస్థితి.

9,10 తరగతుల విద్యార్థుల మాటేమిటి..

విద్యాహక్కు చట్టాన్ని అనుసరించి 1నుంచి 8వ తరగతి వరకే విద్యార్థులకు ఏకరూపు దుస్తులు అందిస్తున్నారు. ఎస్ఎస్ఏ ఏర్పడిన నాటి నుంచి 9, 10 తరగతుల విద్యార్థులకు ఏకరూపు దుస్తులు లేవు. 8వ తరగతిలో తీసుకున్న ఏకరూపు దుస్తులనే 9, 10 తరగతుల్లో విద్యార్థులు వినియోగించాల్సిన దుస్థితి. ఏకరూపు దుస్తులు లేకుండా పాఠశాలలకు వస్తే ఉపాధ్యాయుల చీవాట్లు. ఈ పరిస్థితుల్లో చిరిగిపోయినా.. కురచైపోయినా తప్పని పరిస్థితుల్లో 9, 10 తరగతుల విద్యార్థులు ఏకరూపు దుస్తులను వినియోగిస్తూ మానసిక క్షోభ అనుభవిస్తున్నారు. వారి బాధను చూసి తల్లిదండ్రులు పడుతున్న మనోవేదన అంతా ఇంతాకాదు. జిల్లావ్యాప్తంగా 47మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో 9,10 తరగతుల్లో చదువుతున్న బాలురు 3822 కాగా, బాలికలు 4087మందితో కలిసి 7909 మంది ఉన్నారు. ఇక 467 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో బాలురు 32,427మంది, బాలికలు 35,336 మందితో కలిసి 67,763 మంది ఉన్నారు. వీరికి ఏకరూపు దుస్తులు అందించాల్సిన బాధ్యత మాత్రం ప్రభుత్వంపైనే ఉంది.

ఏకరూపు దుస్తులు ఎవరు ఇవ్వాలి

8వ తరగతి వరకు విద్యాహక్కు చట్టాన్ని అనుసరించి సర్వశిక్షాభియాన్ అధీనంలో ఉంటుంది. ఇక 9వతరగతి నుంచి విద్యార్థులు రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాభియాన్ పరిధిలోకి వస్తారు.అటు ఎస్ఎస్ఏగానీ, ఇటు ఆర్ఎంఎస్ఏగానీ విద్యార్థులకు ఏకరూపు దుస్తులు అందించడంలేదు. ఆర్ఎంఎస్ఏ నిబంధనల మేరకు ఉన్నత పాఠశాలల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, లేబొరేటరీలు, గ్రంథాలయాలు వంటి వాటికి ప్రాధాన్యమిస్తోంది. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం స్పందించి 9,10 తరగతుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. లేనిపక్షంలో 9,10 తరగతుల విద్యార్థులకు ఏకరూపు దుస్తుల విధానానికి పూర్తిగా స్వస్తి పలకాలి. దశాబ్దన్నర కాలంగా ప్రభుత్వాలు ఏకరూపు దుస్తుల విషయంలో ఏ నిర్ణయం తీసుకోకపోవడం వల్ల విద్యార్థులే కాదు అటు వారి తల్లిదండ్రులు మనోవేదన అనుభవిస్తున్నారు.

ఏకరూపు దుస్తుల కోసం ఇండెంట్ పంపాం



కొన్నేళ్లుగా 9, 10 తరగతుల విద్యార్థుల ఏకరూపు దుస్తుల కోసం ఇండెంట్ పంపిస్తున్నాం. ఈ ఏడాది రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాభియాన్‌కు ఇండెంట్ పంపించాం. ఇంతవరకు ఎటువంటి సమాచారం లేదు. ప్రభుత్వపరంగానే నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

-దడాల విమలకుమారి, మండల విద్యాశాఖాధికారిణి

ఆంధ్రనాట్య అకాడమీ ఏర్పాటుకు కృషి

సంగీత నృత్యకళాకారులకు హంస అవార్డుల్ని పునరుద్ధరిస్తాం
ఆంధ్రనాట్య ముగింపు సభలో ఎంపీ మురళీమోహన్

గోదావరి సిటీ: ఆంధ్రనాట్యానికి ఇక్కడ అకాడమీ ఏర్పాటు చేసే విషయమై సీఎం చంద్రబాబునాయుడుతో చర్చిస్తామని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ అన్నారు. రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రంలో శని, ఆదివారాల్లో నిర్వహించిన ఆంధ్రనాట్య సదస్సు ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీతలైన ముమ్మిడివరానికి చెందిన ఆంధ్రనాట్యకళాకారులు అన్నాబత్తుల లక్ష్మీ మంగతాయారు, అన్నాబత్తుల లీలాసాయిని నాట్యాచార్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర నాట్యం తెలుగువాళ్ల సొంతమని, సంగీత, నృత్యకళాకారులకు హంస అవార్డులను పునరుద్ధరిస్తామన్నారు. కళారంగంలో ఉన్న తాను కళామతల్లి సేవ చేయలనే దృక్పథంతో నాటకం పుట్టినా, నాట్యం పుట్టినా రాజమహేంద్రవరంలోనే. ఆ నాటకరంగానికి అవార్డుల కోసం ఇక్కడే కృషి చేశానని గుర్తుచేశారు. కళలకు సీఎం చంద్రబాబు ప్రాముఖ్యం ఇస్తున్నారని కూచిపూడి నృత్యాన్ని దేశవిదేశాల్లో విస్తరింపజేయడానికి ప్రోత్సాహాన్నిస్తున్నారని, పూర్వం సంప్రదాయ నృత్యానికి, కళాకారులకు విలువ, గౌరవం ఉండేదని అన్నారు. ఆంధ్ర నాట్య మంటేనే నటరాజ రామకృష్ణ అని, నటరాజ రామకృష్ణ అంటేనే ఆంధ్ర నాట్యమని ఆయన ఆంధ్రనాట్యానికి చేసిన కృషిని కొనియాడారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ మురళీమోహన్



లక్ష్మీ మంగతాయారు, లీలాసాయిలను సత్కరిస్తున్న దృశ్యం

ఆరు తరాల సంప్రదాయం మాది: లక్ష్మీమంగతాయారు

ఆరు తరాలుగా అంటే మా అమ్మమ్మవాళ్ల అమ్మమ్మ దగ్గరనుంచి ఆంధ్ర నాట్య సేవలో ఉన్నాం. బాల్యం నుంచి మా తల్లి సత్యభామ వద్ద విద్య నేర్చుకున్నాం. మా అమ్మమ్మ ముమ్మిడివరంలో బుల్లి వెంకటరత్నమ్మ కళాక్షేత్రం స్థాపించి ఎంతోమందికి ఈ విద్యాబోధన చేసి ఆంధ్రనాట్యాన్ని ప్రోత్సహించారు. వృద్ధ కళాకారులందరినీ చేరదీసి నవభారత గురుకులంలో 1970, ఆగస్టు 3న సంప్రదాయ నృత్యానికి ఆంధ్రనాట్యంగా పేరుపెట్టారు. చివరిగా నా కోరిక ఒకటే ఆంధ్రనాట్య అభివృద్ధికి ఒక శిక్షణ ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీకి విన్నవించారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

ఆత్రేయపురం: అనుమానాస్పద స్థితిలో ఒక వివాహిత మురుగు డ్రెయిన్‌లో మృతి చెందింది. ఆమె మృతిపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆమెను అగంతకులు హత్యచేసి మురుగు డ్రెయిన్‌లో పడేసి పారిపోయారా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సంఘటనపై ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ అన్ని కోణాల్లో విచారణ సాగిస్తున్నారు. ఆత్రేయపురం మండలం లొల్ల నుంచి ర్యాలి వెళ్లే రోడ్డు వద్ద ఆదివారం రైతులు వెళ్తుండగా మురుగుడ్రెయిన్‌లో భరించలేని దుర్గంధం వచ్చింది. దీనిపై అనుమానం వచ్చిన ఆ ప్రాంతవాసులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సుమారు 25 ఏళ్ల గల వివాహితగా నిర్ధారించారు. ఆమె ఒంటిపై మంగళసూత్రం, కాళ్లకు మట్టెలు, నీలిరంగు చుడీదార్ ధరించింది. ఒకచేతిపై ప్రసాద్ రాజా, మరో చేతిపై రాజీ శాంతి, అమ్మ అనే పచ్చబొట్లు కనిపిస్తున్నాయి. పోలీసులు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టమ్ నిమిత్తం కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. ఈ ఘటన ఎన్ని రోజుల క్రితం జరిగిందో దర్యాప్తులో తేలాల్సి ఉంది. మూడు రోజుల క్రితమే మృతి చెంది ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అన్ని కోణాల్లో విచారించి మిస్టరీని చేధిస్తామని ఎస్ఐ జేమ్స్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు వివరించారు.



రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి

సామర్లకోట: సామర్లకోట రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధి పిఠాపురం లైన్‌లో 5 తూముల వద్ద రైలు నుంచి జారి పడిన సంఘటనలో 44 సంవత్సరాల వయస్సుగల గుర్తు తెలియని వ్యక్తి గాయపడ్డాడు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే సామర్లకోట రైల్వే పోలీసులు హుటాహుటీన సంఘటనా స్థలికి చేరుకుని బాధితుడిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి 108 అంబులెన్స్‌లో తరలించారు. క్షతగాత్రుడు కోమాలో చికిత్స పొందుతుండగా అతని జేబులో లభించిన టిక్కెట్ ఆధారంగా అనకాపల్లి నుంచి తిరుపతికి టిక్కెట్ కలిగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. విశాఖ జిల్లా అనకాపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన ఇతను మొక్కు తీర్చుకునేందుకు తిరుపతి వెళుతున్నట్లు పోలీసులు నిర్ధారించారు. అతని జేబులో రూ.2వేలను స్వాధీనం చేసుకుని అతని కుటుంబ సభ్యుల సమాచారం కోసం చర్యలు చేపడుతున్నట్లు రైల్వే పోలీసులు చెప్పారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

రామచంద్రపురం: భీమక్రోసుపాలెం శివారు కొండయ్యపాలెంకు చెందిన పిల్లి లక్ష్మి(42) విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ఆదివారం సాయంత్రం ఆమె చేతిపంపును పట్టుకోగా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిందన్నారు. పంపునకు విద్యుత్ మోటార్ ఉండటంతో షార్ట్‌సర్క్యూట్ అయి విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ఆమె భర్త పిల్లి వీరబాబు ఫిర్యాదుపై ఎస్సై ఎన్.సతీష్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ఆర్టీసీ పార్శిల్ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోండి

ఆర్ఎం రవికుమార్

భానుగుడి (కాకినాడ): ఆర్టీసీ అందిస్తున్న పార్శిల్ సర్వీస్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆర్ఎం చింతా రవికుమార్ కోరారు. కాకినాడ బస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పార్శిల్ సర్వీస్ కౌంటర్‌ను ఎస్‌బీఐ మేనేజర్ సీఎన్‌సీ సుబ్రహ్మణ్యంతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏఎన్ఎల్ పార్శిల్ సర్వీస్ ఆర్టీసీ ఆవరణలో నడిచేదన్నారు, ఆ సంస్థకు 26తో గడువు ముగిసిందన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ ద్వారానే పార్శిల్ సర్వీసు నిర్వహిస్తున్నామన్నారు. అతి తక్కువ ఖర్చుతో సురక్షితంగా గమ్యస్థానాలకు తక్కువ వ్యవధిలో చేరుతుందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆర్టీసీ పురోగాభివృద్ధికి ఈ పార్శిల్ సర్వీస్ కూడా తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ బి. భాస్కరరావు, కార్గో ఏటీఎం ఆకుల గోపి, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల దొంగల ముఠా అరెస్టు

రూ.2.50 లక్షల విలువైన బంగారం బంగారం, రెండు బైక్‌లు స్వాధీనం

పెంటపాడు: అంతర్ జిల్లాల దొంగల ముఠాను అరెస్టు చేసి వారి నుంచి సుమారు రూ.2.50 లక్షల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్టు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం టౌన్ సీఐ ఎంఆర్ఎల్ఎస్ఎస్ మూర్తి తెలిపారు. పెంటపాడు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

తూర్పుగోదావరి జిల్లా కరప మండలం నడకుదురులో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న తమరన అశోక్‌కుమార్‌పై కాకినాడ వన్‌టౌన్, టూటౌన్, కరప పోలీస్‌స్టేషన్‌లలో రౌడీషీట్ ఉంది. దోపిడీలు, చైన్ స్నాచింగ్ నేరాలపై రాజమండ్రి సెంట్రల్ జైలులో శిక్షను అనుభవించాడు. ఆ సమయంలో అతనికి పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడుకు చెందిన తాపీపని చేసే నెల్లూరి కిషోర్ లక్కవరం, కొయ్యలగూడెం, తడికలపూడి, గోపాలపురం, బుట్టాయిగూడెం పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి శిక్ష అనుభవించేందుకు రాజమండ్రి సెంట్రల్ జైలుకు రావడంతో పరిచయం ఏర్పడింది. జైలు నుంచి విడుదలైన అనంతరం వీరిద్దరూ ఆకివీడులో ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్న పొనమండి విజయ్‌బాబు, కూలీ పనులకు వెళ్లే నమ్మి కేశవ వరప్రసాద్‌లతో కలసి ముఠాగా ఏర్పడి దొంగతనాలు ప్రారంభించారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 27వ తేదీన తాడేపల్లిగూడెం సుబ్బారావు పేటకు చెందిన పసల విజయలక్ష్మి మెడలోని నాలుగుకాసుల సూత్రాల తాడును కాజేశారు. పెంటపాడు మండలం పడమరవిప్పరు నుంచి ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు దంపతులు కె.పెంటపాడు మీదుగా తాడేపల్లిగూడెంకు మోటార్ సైకిల్‌పై వస్తుండగా అతని భార్య మెడలోని రెండున్నర కాసుల నల్లపూసల తాడును లాక్కుని బైక్‌పై ఉడాయించారు. బాధితుల ఫిర్యాదుల మేరకు గూడెం, పెంటపాడు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదు అయ్యాయి. నరసాపురం రూరల్ పరిధిలోని మొగల్తూరు పోలీస్ స్టేషన్‌లో కూడా వీరిపై చైన్ స్నాచింగ్ కేసు ఉంది. ఆదివారం అలంపురం వద్ద జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా రెండు మోటార్ సైకిళ్లపై వెళ్తున్న వీరి వద్ద దొంగిలించిన బంగారం బయటపడింది. వారిని అదుపులోకి తీసుకుని రూ.2.50 లక్షల విలువైన నాలుగు కాసుల విలువగల బంగారు సూత్రాల తాడు, మూడున్నర కాసుల నానుతాడు, ఒక సూత్రం, రెండున్నర కాసుల నల్లపూసల తాడును స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. మోటార్ సైకిళ్లను సీజ్ చేసినట్టు తెలిపారు. విలేకరుల సమావేశంలో పెంటపాడు ఎస్ఐ వి.సుబ్రహ్మణ్యం, రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి రద్దు

కలెక్టరేట్: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి రద్దయినట్లు కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

మట్టిదీపం కవితకు రాష్ట్రస్థాయి అవార్డు

అమలాపురం టౌన్: కవి నల్లా నరసింహమూర్తి రచించిన మట్టిదీపం కవితకు హైదరాబాద్‌లోని పాలపిట్ట-విమల సాహితీ సమితి రాష్ట్రస్థాయి అవార్డును ప్రకటించింది. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కవితల పోటీల్లో నల్లా విరచిత మట్టిదీపం కవితకు ప్రథమస్థానం లభించింది. గతంలో అనేక రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్నారు. మూడు దశాబ్ధాలుగా తెలుగు సాహితీ రంగంలో నిరంతరం కృషి చేస్తున్న నల్లా నరసింహమూర్తిని ప్రముఖులు డాక్టర్ డి.రామచంద్రరావు, తేతలి సత్యనారాయణరెడ్డి, కముజు సత్యనారాయణ, కొప్పిశెట్టి ధురంధరరావు, బళ్ల వీరనాగమల్లేశ్వరరావు,మాడా రాము, రేకపల్లి శ్రీనివాసమూర్తి, డాక్టర్ పీఎస్ శర్మ, డీఎస్ రాజులు అభినందించారు.

నేడు షెడ్యూల్ తెగల సంక్షేమ శాసనసభ కమిటీ పర్యటన

కలెక్టరేట్: షెడ్యూల్ తెగల సంక్షేమంపై ఏర్పాటైన రాష్ట్ర శాసన సభ కమిటీ 28న జిల్లాలో పర్యటించనుంది. కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు నేతృత్వంలో సభ్యులు ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, టి.రత్నాబాయి, బి.చిరంజీవులు, కె.సూర్యనాగ సన్యాసిరాజు(బాబు), జి.వీరాంజనేయులు, బి.ప్రసాద్, కె.అప్పలనాయుడు, జి.ఈశ్వరి, పిపుష్ప శ్రీవాణి, వి.రాజేశ్వరి పర్యటనలో పాల్గొంటారు.

రామకృష్ణమిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం

రంపచోడవరం: రామకృష్ణమిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిరిగిందల పాడులో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో రాజానగరం జీఎస్ఎల్ వైద్యులు కె.రామారావు, కె.తిరుమలేష్, ఎస్.ప్రవీణ్, కె.మధు, డీఎల్ఎన్ సోమయాజులు, ఎస్సీ పరాసర వైద్య సేవలందించారు. 285మంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశామని కార్యదర్శి స్వామి కపాలీశానంద తెలిపారు. రోగులకు, సహాయకులకు భోజనం సదుపాయం కల్పించామని రామకృష్ణమిషన్ కోఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్ తెలిపారు. స్వామి దివ్య అర్చన నంద, వాలంటీర్లు భగీరధరాజు, ఉమామహేశ్వరరావు, రజనీ, పాల్గొన్నారు.

చింతూరు ఐటీడీఏ చేపట్టిన పనులపై విచారణ చేపట్టాలి

మాజీ ఎంపీపీ, చింతూరు వైస్ ఎంపీపీ

చింతూరు: చింతూరు ఐటీడీఏ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై విచారణ జరిపించాలని కూనవరం మండల మాజీ ఎంపీపీ పాయం వెంకయ్య, చింతూరు వైస్ ఎంపీపీ పండా నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం చింతూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఐటీడీఏ నేతృత్వంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో బినామీ విధానాన్ని నిలువరించాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పారదర్శకమైన పాలన ఐటీడీఏ ద్వారా అందించాలన్నారు. ఈమేరకు చింతూరు ఐటీడీఏకు ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. అందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం చింతూరు ఐటీడీఏలో బినామీ తత్వం రాజ్యమేలుతుందని వారు ఆరోపించారు. ఈవిషయమై ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేపడితే చింతూరు ఐటీడీఏ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులేమిటి, ఆయా పనులను ఎవరికి కట్టబెట్టారన్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఈమేరకు తాము ఇప్పటికే రాష్ట్ర గిరిజన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో పర్యటించనున్న ఎస్టీ శాసనసభ కమిటీ బృందం చింతూరు ఐటీడీఏ పరిధిలోని గ్రామాల్లో పర్యటిస్తే చింతూరు ఐటీడీఏలో జరుగుతున్న బినామీతత్వం బహిర్గతమవుతుందన్నారు. తమ బృందం రంపచోడవరంలో పర్యటించనున్న ఎస్టీ శాసనసభ కమిటీకి చింతూరు ఐటీడీఏ తీరుపై ఫిర్యాదు చేస్తామన్నారు. ఈవిషయమై ప్రభుత్వం స్పందించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాపోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

శాసనసభ కమిటీ విలీన మండలాల్లో పర్యటించాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి

కూనవరం: రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఈనెల 28వ తేదీన పర్యటించనున్న ఏపీఎస్టీ శాసన సభ కమిటీ చింతూరు ఐటీడీఏ పరిధిలోని మండలాల్లో పర్యటించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి జల్లి నరేష్ కోరారు. ఈసందర్భంగా ఆయన కూనవరంలో మాట్లాడుతూ విలీన మండలాల్లో గిరిజనులకు విద్యా వైద్యం, తాగునీరు, రోడ్లు సౌకర్యం అందని ద్రాక్షగానే ఉన్నాయన్నారు. ఇక్కడి గిరిజనులు ఇన్ని సమస్యలతో ఉన్నప్పటికీ ఈమండలాల్లో ఏపీ ఎస్టీ శాసనసభ కమిటీ పర్యటించకపోవడం ఇక్కడి గిరిజనులను నిరుత్సాహానికి గురి చేస్తుందన్నారు. చింతూరుకు మంజూరుచేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేటికీ ప్రారంభించలేదని, పేరుకే ఏరియా ఆసుపత్రి ఉందని, ఇక్కడ వైద్యులు, సిబ్బందిని నియమించలేదన్నారు. వైద్య సౌకర్యాలు అంతంతమాత్రంగానే ఉన్నాయన్నారు. 1/70 చట్టం అమలులో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఐటీడీఏ ఏర్పాటుచేసినా ఉపయోగకరంగా లేదన్నారు. కారం రమేష్, రవి, రామకృష్ణ, ధర్ముల లక్ష్మణరావు, పుల్లారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఆర్ ప్యాకేజీ పరిహారం కోసం మరో పోరాటం

అఖిలపక్ష సమావేశంలో నాయకుల స్పష్టీకరణ



నెల్లిపాకలో అఖిలపక్ష సమావేశంలో అఖిల నాయకుల దృశ్యం

ఎటపాక: పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వం మొండిచేయి చూపించేలా ఉంది? విలీన మండలాల పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగేటట్లు లేదు, ఈసమయంలో మనమంతా ఒక్కటవ్వాలి పార్టీలు పక్కన పెట్టి అంతా ఏకమై నిర్వాసితుల పక్షాన నిలబడి మరో పోలవరం పోరాటం చేద్దాం అంటూ ఆదివారం నెల్లిపాకలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో వివిధ పార్టీ నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. నెల్లిపాకలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో అఖిలపక్ష నాయకులు కందుకూరి మంగరాజు, గంజి వెంకటేశ్వరరావు, బొల్లా నర్సింహారావు, పూసం రాఘవయ్య మాట్లాడారు. ప్రభుత్వం విలీన మండలాల్లో ఎన్ని గ్రామాలు పోలవరం ముంపునకు గురవుతాయనేది స్పష్టంగా చెప్పడం లేదని, ఆయా ముంపు గ్రామాల ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. జిల్లా అధికారులు వచ్చినా పోలవరం ముంపు గ్రామాలపై స్పష్టత కరువైందన్నారు. ముంపు గ్రామాలను గుర్తించి, ఆర్అండ్ఆర్ సర్వేకు ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పోలవరం బ్యాక్ వాటర్‌తో ప్రస్తుత గోదావరికి పట్టే గ్రామాలన్నీ పూర్తిగా ముంపులో ఉంటాయని, అధికారులు మాత్రం రిజర్వాయర్ ఫుల్ లెవల్ అంటూ ముంపు గ్రామాలుగా గుర్తించడం సరైన చర్యకాదన్నారు. దీంతో అసల ముంపు గ్రామాల నిర్వాసితులకు అన్యాయం జరిగే ప్రమాదముందన్నారు. ప్రాజెక్టుతో సర్వం కోల్పోతున్న తమకు పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం, పట్టిసీమ, తరహాలో ఎకరాకు రూ. 20లక్షలు చెల్లించాలన్నారు. ఒక్కో మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ముంపు గ్రామాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పరిహారం, పునరావాసం ఇవ్వాలన్నారు. ఆర్ఆర్ ప్యాకేజీ కింద ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు, ఇక్కడి నివసిస్తున్న నిరుద్యోగ యువతకు అన్ని ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. రైతులకు అన్నిరకాల బ్యాంకు రుణాలు రద్దు చేయాలని, గతంలో భూములకు పరిహారం పొందిన రైతులకు నూతన చట్టం వర్తింపచేసి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలవరం పూర్తి అయ్యే వరకు తమ భూముల్లో సాగుచేసుకునే అవకాశం కల్పించాలన్నారు. ఈఅంశాలపై త్వరలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రహదారులపై వంటా వార్పు, పాదయాత్రకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తూ, దానికి అనుగుణంగా సన్నద్ధమవుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమాలకుపార్టీలక తీతంగా ప్రతీ ఒక్కరూ తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో కరి చిన్నశ్రీను, టీపీవీడు సర్పంచ్ సుకోనాయక్, నాగరాజు, రత్నాకర్, జి.నర్సింహారావు, కంటే రాజు తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు



రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగిలో వారపు సంత ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ కేవిన్ నాగార్జున ఆధ్వర్యంలో నర్సీపట్నం నుంచి ఏలేశ్వరం వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులకు రికార్డులు సక్రమంగా ఉన్నది, లేనిది పరిశీలించి సక్రమంగా లేని వారికి అపరాధ రుసుం విధించారు. నిత్యావసర వస్తువులు విక్రయిస్తున్న దుకాణదారులతో మాట్లాడుతూ కల్తీ సరుకులు విక్రయించిన తూకల్లో, నాసి రకం వస్తువులు అమ్మినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి వ్యక్తి పరిశుభ్రత, నేటి కాలంలో కంప్యూటర్ కాలంలో సాంకేతి విద్యపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. ఎస్ఐ వెట కానిస్టేబుళ్లు సాయి, పెద్దబ్బాయి ఉన్నారు.

'నవ సమాజ స్థాపనలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర'



వీర్రాజు దంపతులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

మారేడుమిల్లి: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది నవ సమాజాన్ని స్థాపించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని మారేడుమిల్లి సర్పంచ్ కొలిపే తేజస్వి అన్నారు. ఆదివారం మారేడుమిల్లి ఏపీ గురుకుల పాఠశాల(పీటీజీ బాలురు) ప్రిన్సిపాల్ ఎ.వీర్రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భారతీరంగా దంపతుల ఉద్యోగ విరమణ సందర్భంగా రంపచోడవరం నోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మురళీధర్ అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి రాష్ట్ర గురుకుల అసిస్టెంట్ సెక్రటరీ ఎ.రఘునాధరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ 9, 10వ షెడ్యూల్‌లోని ఉద్యోగ విరమణ 60 సంవత్సరాల పెంపుదలకు ప్రిన్సిపాల్ వీర్రాజు చేసిన కృషిని కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భారతీరంగా పాఠశాల అభివృద్ధి కొరకు చేసిన సేవలను అభినందించారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయ దంపతులను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. పలువురు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సత్తి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ కొండ్ల సీతామహాలక్ష్మి, ఎంపీటీసీ జి.అనిల్‌ప్రసాద్, జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యరాజులు, జిల్లాలోని గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ రాష్ట్ర నాయకుడు మాదే రామచంద్రారావు, మండల కోఆప్షన్ మెంబర్ బి.వెంకట్రావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో గిరిజన మహిళకు అస్వస్థత



పార్వతిని 108లో తరలిస్తున్న దృశ్యం

రాజవొమ్మంగి: మండలంలోని మారుమూల ప్రాంతం లోదొడ్డి పంచాయతీ పూదేడుకు చెందిన ఓ గిరిజన మహిళను పాము కాటేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. గ్రామానికి చెందిన వంతల పార్వతి(30) చేను మకాల్లో నిద్రిస్తుండగా ఆదివారం తెల్లవారు జామున ఆమె చేతిపై, జబ్బపై పాము కాటేసింది. దీంతో అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను బంధువులు 108లో జడ్డంగి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పాము విషానికి విరుగుడు ఇంజక్షన్ ఇచ్చి, మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేశారు.

రాజకీయ నాయకులు పెత్తనం చెలాయిస్తున్నారు

ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను

ఎటపాక: ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులపై గిరిజనేతర రాజకీయ పార్టీ నాయకులు కొందరు పెత్తనం చెలాయిస్తున్నారని, తమకు అనుకూలంగా పనులు చేయాలని అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇది సరైన చర్య కాదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అన్నారు. ఆదివారం ఎటపాకలో జరిగిన సమావేశంలో శ్రీను మాట్లాడారు. కొందరు రాజకీయ పార్టీ నాయకులు తమకు అనుకూలంగా పని చేయాలని, పనిచేయని పక్షంలో అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఏజెన్సీలో కొందరు భూములు అక్రమంగా చేస్తూ, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. అధికారులు ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా పని చేయాలని కోరారు. ఏజెన్సీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తాత్కాలిక, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయడానికి గిరిజన అభ్యర్థులను నియమించాలన్నారు. కార్యక్రమంలో సూర్యప్రకాష్, రవి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

మూలనపడ్డ సోలార్ మంచినీటి పథకం

లక్షలాది ప్రభుత్వ నిధుల వృథా



మోతుగూడెంలో పని చేయని సోలార్ త్రాగు నీటి పథకం ఇదే

మోతుగూడెం: ఇటీవల ముంపు మండలాల్లో ఏర్పాటుచేసిన సోలార్ తాగునీటి పథకం కొద్ది రోజులకే మూలన పడింది. చింతూరు మండలం మోతుగూడెంలోని ఎస్టీ కాలనీలో మూడు నెలల క్రితం లక్షలాది రూపాయలతో సోలార్ తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. బోరుతో పాటు సోలార్ ప్యానెల్స్, సింథటిక్ ట్యాంకును ఏర్పాటుచేసి పైపులైన్ల ద్వారా తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రారంభంలో కొద్ది రోజులు పనిచేసిన ఈపథకం తరువాత మూలనపడింది. దీంతో మరమ్మతుల పేరుతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మోటారును తీసుకుని వెళ్లి చాలా రోజులవుతున్నా నేటికీ ఈపథకాన్ని పునరుద్ధరించలేదు. ఈకాలనీలో సుమారు 90కుటుంబాలు ఉన్నాయి. కాలనీవాసులు దూర ప్రాంతాలకు వెళ్లి తాగునీటిని తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మోతుగూడెంలో సోలార్ తాగునీటి పథకాన్ని పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా గణనాథుల నిమజ్జనం



గణేష్ నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు

కూనవరం: వినాయకచవితి సందర్భంగా మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను కూనవరంలోని శబరీ-గోదావరి సంగమ పవిత్ర ప్రాంతంలో ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల నుంచి తీసుకువచ్చిన వినాయక విగ్రహాలను గిరిజన నృత్యాలతో ఊరేగింపుగా వచ్చి నిమజ్జనం చేశారు. కొన్ని ప్రాంతాల్లో గోదావరినదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. పెద్దలు మహిళలు, పిల్లలు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఘనంగా గణపతి ఉత్సవాలు

వై.రామవరం: మండలంలో గణపతి నవరాత్రి పురస్కరించుకుని ఆదివారం వినాయకుని ఉత్సవ వేడుకలను పలుచోట్ల ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక మందిరాల్లో కొలువుదీరిన వినాయకుని విగ్రహాల వద్ద పలువురు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. వై.రామవరం, యార్లగడ్డ, పి.యర్రగొండ, పనసలపాలెం, దాలిపాడు తదితర గిరిజన గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుపుతున్నారు. లడ్డూ, శెనగలు, పులిహోర భక్తులకు పంపిణీ చేశారు.

గణపతి నిమజ్జనం

చింతూరు: గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా చింతూరులో నిమజ్జన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఆదిమగురుకుల పాఠశాలలో ప్రతిష్ఠించిన గణఎతి విగ్రహాన్ని విద్యార్థుల కోలాహలంతో శబరి నదిలో నిమజ్జనం చేశారు. విద్యార్థులు గణపతిని కొలుస్తూ నృత్యాలు చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వై.రామవరం: మండలంలో దాలిపాడు పంచాయతీ గుమ్మరిపాలెంలో ఈనెల 25న మాజీ భార్య చేతిలో తీవ్ర గాయాలపాలైన గిరిజనుడు వలాల వెంకన్న(45) కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఆ గ్రామంలో వెంకన్న మాజీ భార్య సూంద్రు బాలమ్మ సారా డబ్బా కోసం తగాదా ఏర్పడడంతో ఆమె రుబ్బురోలు పొత్రంతో వెంకన్న తలపై బలంగా మోదింది. వై.రామవరం ఆసుపత్రికి వెంకన్నను తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం రంపచోడవరం, రాజమండ్రి నుంచి కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌బాబు తెలిపారు.

ఉమ్మడి సర్వీస్ రూల్స్ వర్తింప చేయాలి

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్

రంపచోడవరం: గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు ఉమ్మడి రూల్స్ వర్తింప చేయాలని యూటీఎస్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యూటీఎస్ హోంలో ఏజెన్సీ ఉపసంఘం సమావేశం జిల్లా కార్యదర్శి టి.జి. వాషింగ్‌టన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఐటీడీఏ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇ.చైతన్యకుమార్, పి.కృష్ణయ్య, కె.ఆదిరెడ్డి, డి.మహేష్, వెంకటనారాయణ, వై.విల్సన్ బాబు, ఇ.శ్రీమణి, ఎ.నాగేశ్వరరావు, ఎం.నాగన్నదొర, ఎం.తమ్మన్నదొర, పి.కన్నారావు, ఎన్.లచ్చిరెడ్డి, వెంగళరావు పాల్గొన్నారు.

30న ఎన్టీఆర్ వైద్య సేవా శిబిరం

గంగవరం: ఈనెల 30న మండలంలోని పెదగార్లపాడులో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య మిత్ర సునీతకుమారి తెలిపారు. శిబిరంలో అనపర్తికి చెందిన స్టార్ ఆసుపత్రి, రాజమహేంద్రవరం అకిరాకంటి ఆసుపత్రి వైద్యులు సేవలందిస్తారన్నారు. మెదడు, నరాలు, వెన్నుముక, ఎముకల వ్యాధులు, విరిగిన ఎముకలకు ఆపరేషన్లు, సాధారణ వ్యాధులు, కంటి పరీక్షలు చేస్తారన్నారు. రోగులు తెల్లరేషన్ కార్డు, ఎక్స్‌రే రిపోర్టులను తీసుకురావాలన్నారు.

ఏజెన్సీలో రోడ్లు లేక గిరిజనుల వెతలు



సరుకులు తీసుకొని తమ గ్రామం ఎరువాడ వెళ్తున్న దృశ్యం

కూనవరం: స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు అవుతున్నా నేటికీ ఏజెన్సీలో రోడ్లు లేక గిరిజనుల వెతలు వర్ణనాతీతం. ఇక్కడ గిరిజనులు పడుతున్న బాధలను ఇప్పటివరకు పట్టిం చుకున్న వారు కూడా లేరు. ఎన్నికలు వచ్చినప్పుడు గ్రామా లకు వచ్చి మీ గ్రామాలకు సరైన రోడ్డు మార్గం కల్పిస్తామని వాగులపై వంతెనలు నిర్మిస్తామని వాగ్దానాలు ఇస్తున్నా నేటికీ ఒక్క హామీ కూడా కూనవరం

ఎస్టీ శాసనసభ కమిటీ కూనవరంలో పర్యటించాలి

వరరామంద్రాపురం ఎటపాక, చింతూరు మండలాల్లో నెరవేరలేదు. దీంతో రోడ్డు సౌకర్యాలు లేక ఇక్కడి ప్రజలు మండల కేంద్రాలకు ఏదైనా పని మీద రావాలంటే ఏన్నో కష్టాలు పడుతున్నారు. ఇక ఆరోగ్య సమ స్యలు వచ్చినప్పుడు రోడ్డు మార్గాలు లేక ఆసుపత్రులకు రాలేక ప్రాణాలు పోతున్న సంఘటనలు ఉన్నాయి. గర్భిణులు ప్రసవ సమయంలో ఆసుపత్రులకు తీసుకువెళ్లేందుకు వారి బంధు వులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. వర్షాకాలంలో వాగులు, వంకలు పొంగి ఇకఎలాంటి రహదారి సౌకర్యంలేక దశాబ్దాలుగా ఈప్రాంతంలో పడుతున్న గిరిజనుల బాధలు ఎవరూ పట్టించుకున్న దాఖలాలు కనబడడంలేదు. సమస్యలు పరిష్కారం కాక ఇక్కడి గిరిజనులు ఎన్నోఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నా ఫలితం లేదు. ప్రత్యేకంగా ఐటీడీఏ ఏర్పాటు చేసినా రోడ్లు నిర్మించడంలో ప్రభుత్వాలు, ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు విఫలం చెందుతున్నారు.

రోడ్డు సౌకర్యంలేని గ్రామాలు

విలీన మండలాల్లో గిరిజన కొండరెడ్ల గ్రామాలకు నేటికీ రోడ్డు సౌకర్యంలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దట్టమైన అడువుల్లో వాగులు, వంకలు దాటి ప్రజలు ప్రమాదమని తెలిసినా వెళ్లక తప్పడం లేదు. కూనవరం మండలంలో గుట్టలపై 10కొండరెడ్ల గ్రామాలకు, క్రింద మరో ఐదారు గ్రామాలకు నేటికీ రోడ్డు సౌకర్యం లేదు. ఒకటి, రెండు గ్రామాలకు రోడ్డు వేసినా వర్షాకాంలో వరద ఉధృతికి కల్వర్టులు కొట్టుకుపోవడం, వాటిని మరమ్మతులు చేయకపోవడంతో ఆ గ్రామాలకు కూడా రోడ్డు సౌకర్యంలేదు. చింతూరు మండలంలో చదలవాడ నేలకోట తదితర ప్రాంతాకలు వెళ్లాంటే చాలా కష్టం. ఈప్రాంతంలో కొండరెడ్ల గ్రామాల్లు ఎత్తైన గుట్టలపై ఉన్నాయి. ఏరువాడ, తదితర ప్రాంతాలకు వెళ్లాంటే నరకమే. అటవీ ప్రాంతంలో ఉన్న వలస గ్రామాలకు కూడా రోడ్డు సౌకర్యంలేదు. వరరామచంద్రాపురం ఎటపాక మండలాల్లో కూడా చాలా గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు.

ఏజెన్సీలో ఎస్టీ శాసన మండలు పర్యటించాలి

రంపచోడవరం ఏజెన్సీలో సోమవారం పర్యటించనున్న ఎస్టీ శాసనసభ కమిటీ సభ్యుల విలీన మండలాల్లో పర్యటించి ఇక్కడ ఏన్నో ఏళ్లుగా ప్రజలు పడుతున్న సమస్యలకు పరిష్కారం చూపాలని పలువురు నాయకులు, గిరిజన సంఘాలు కోరుతున్నారు. రంపచోడవరం ప్రాంతంలో చింతూరు ఏజెన్సీలో పర్యటిస్తే అక్కడ గిరిజనులు రోడ్లు, తాగునీటి సౌకర్యం విద్యా, వైద్య సౌకర్యాలు ఇతర సమస్యలు పరిష్కారం కోసం పడుతున్న బాధలుచెప్పుకునే అవకాశం ఉంటుంది.

రేల పండూం కరపత్రం విడుదల



కరపత్రం విడుదల చేస్తున్న ఆదివాసీ నాయుకులు

చింతూరు: ఆదివాసీ సంక్షేమ పరిషత్ నేతృత్వంలో నిర్వహించనున్న రేల పండూం కరపత్రాన్ని ఆదివారం చింతూరులో విడుదల చేశారు. ఈసందర్భంగా రేల పండూం జాతీయ కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ జనవరి 27,28,29 తేదీల్లో చింతూరు కేంద్రంగా రేల పండూం జాతీయ సమ్మేళన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమ నిర్వహణలో భాగంగా ముందుగా కరపత్రం విడుదల చేశామన్నారు. చింతూరు కేంద్రంగా నిర్వహించనున్న రేలా పండూం తరహాలోనే ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయ సమ్మేళన కార్యక్రమాలు దేశంలోని ఛత్తీస్‌గఢ్, ఒడిసా, మధ్యప్రదేశ్ తదితర మొత్తం 15 రాష్ట్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా రాష్ట్రాల్లో ఆయా ప్రాంత ఆదివాసీ నాయకులు ఈవేడుకల నిర్వహణ బాధ్యతలు చేపడతారన్నారు. ఆదివాసీ సంస్కృతిని కాపాడుకుంటూ పాశ్చాత్య సంస్కృతికి ఆదివాసీ బిడ్డలు దూరంగా ఉంచే ప్రయత్నమే రేల పండూం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ తలపెట్టిన చారిత్రాత్మక కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సోడె మురళి, పూసం శ్రీను, నూపఅనిల్, పులి వీరయ్య, పైదా ముత్తయ్య, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈఏడాదైనా సాగునీరందేనా..?



నీరు లేక ఎండిపోతున్న భూపతిపాలెం కెనాల్

గంగవరం: మన్యంలో రైతులు వర్షాధారంపై ఆధారపడి వ్యవసాయం చేసే పరిస్థితి నానాటికీ కొనసాగుతోంది. ఏజెన్సీలోని భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ప్రాజెక్టులు నిర్మించినా ఇక్కడి వ్యవసాయం వర్షాధారంపైనే ఆధారపడి ఉంటుంది. రంపచోడవరం, గంగవరం మండలాల్లో సుమారు 14వేల ఎకరాల ఆయకట్టుకు రెండు పంటలకు సాగునీరందించాలనే లక్ష్యంతో రంపచోడవరం సమీపంలో భూపతిపాలెం రిజర్వాయర్‌ను నిర్మించారు. ప్రాజెక్టును 2012లో వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈఐదేళ్లలో కనీసం ఒక్క పంటకైనా పూర్తి స్థాయిలో సాగునీరందించిన దాఖలాలు లేవు. తుఫాన్ వస్తేనే వర్షం నీరుతో కొంత మేర పంటలు వేస్తున్నారు. ఆ నీరు కాస్త ఎండిపోతే భూములు, పంటలు బీటలు వారిపోతున్నాయి. ఇరిగేషన్ అధికారులు స్పందించి భూపతిపాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువను పూర్తి స్థాయిలో పునరుద్ధరించి సాగునీరందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాన కాలువకు పలుచోట్ల మరమ్మతులు చేపట్టవలసి ఉంది. గతేడాది ఐటీడీఏ అధికారులను కలిసి భూపతిపాలెం ప్రాజెక్టు ద్వారా సాగునీరందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ ఫలితం లేదని రైతులు వాపోతున్నారు. మండలంలోని భూములకు రెండు పంటలకు సాగునీరం దించే విధంగా ఇరిగేషన్, ఐటీడీఏ అధికారులు కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

శబరి నదిలో పిడుగుపాటు

చింతూరు: చింతూరు మండలం కల్లేరులో ఆదివారం ఉదయం శబరి నదిలో పిడుగు పడింది. చింతూరు మండల పరిధిలో పిడుగు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ద్వారా అందిన సమాచారం మేరకు తహసీల్దార్ ప్రసార మాధ్యమం ద్వారా హెచ్చరించారు. హెచ్చరికల నేపథ్యంలో కల్లేరు పరిసర ప్రాంతంలోని శబరి నదిలో పిడుగు పడింది. ఈఘటనతో ఎటువంటి నష్టం వాటిల్లలేదు. అయితే పిడుగుపడిన ప్రదేశంలో అధిక సంఖ్యలో చేపలు మృతి చెందాయి. నీటిలో తేలడాన్ని కల్లేరు వాసులు గుర్తించారు.

లిబరేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

అడ్డతీగల: మండలంలోని లోతట్టు గ్రామం 64కొత్తూరు పాడులో ఆదివారం సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, ఆంధ్రప్రదేశ్ జన సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ చిన్నిబిల్లి సత్యనారాయణ 200మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. లిబరేషన్ జిల్లా కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు దుస్తులు, ప్లాస్టిక్, స్టీల్ సామగ్రి, బ్యాగులు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. జేఎస్ఎం జిల్లా కన్వీనర్ సోమిరెడ్డి ప్రసాద్‌రావు, సభ్యులు శ్యాముల్, నాగమణి, అప్పలరాజు, శ్రీను, సింహాచలం, కుశల, అర్జునుడు పాల్గొన్నారు. డాక్టర్ చిన్నిబిల్లి మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు తుంగంలోకి తొక్కి, వారికి అన్యాయం చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను వారికి ఖర్చు చేయకుండా దారి మళ్లిస్తున్నారన్నారు.

ఘనంగా గాయత్రీదేవి హోమం



రాజవొమ్మంగి: రాజవొమ్మంగిలో దంపతుల జంటలు గాయత్రీ దేవి హోమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వందేళ్ల చరిత్ర గల స్థానిక నూకాలమ్మ వారి ఆలయం వద్ద అత్యంత వైభవంగా జరిగింది. తొలుత నూకాలమ్మవారిని గాయత్రీ రూపంలో పూలు, పండ్లతో అలంకరించి పసుపు, కుంకుమ, ధూప, దీప, నైవేద్యాలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం ఆలయం ఎదురుగా యజ్ఞ పీఠం ఏర్పాటుచేసి శాస్త్రోక్తంగా గాయత్రీదేవి హోమాన్ని అడ్డతీగల నుంచి వచ్చిన సాయి గురుస్వామి జరిపించారు. హోమం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మిరియాల తవడయ్య, సింహాచలం దంపతులు, నూకరాజు, లక్ష్మి దంపతులు, మురళీకృష్ణ, బంగారు లక్ష్మి దంపతులు, అంజిబాబు, చిన లక్ష్మి దంపతులు, వెంకటేశ్వర్లు, రామలక్ష్మి దంపతులు, మురళి, లక్ష్మి దంపతులు పాల్గొన్నారు. చోడి సత్యనారాయణ, అడ్డతీగల రేణుకాలమ్మ ఆలయ కమిటీ రాజారెడ్డి, సమరసత సేవా మండల ప్రచారక్ కుంజం విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

బెండపూడిలో పట్టపగలే చోరీ

● 60 గ్రాముల బంగారు, కిలో వెండి ఆభరణాల అపహరణ

తొండంగి అర్బన్: బెండపూడి పంచాయతీ శివారు రత్నగిరి రిసార్ట్సు పక్కనే ఉన్న ఇళ్ల సముదాయం వద్ద పట్టపగలే భారీ చోరీ జరిగినట్టు తొండంగి పోలీసులు తెలిపారు. ఈనెల 24న చిట్టి శివరామశర్మ వేరే ఊరెళుతూ ఇంటికి రాత్రి పూట కాపలా ఉండేవిధంగా గార్డును పురమాయించారు. గార్డు 24వతేదీ రాత్రి కాపలా ఉండి 25న ఉదయం వెళ్లిపోయాడు. సాయంత్రం కాపలా కోసం వచ్చి చూసే సరికి ఇంటి వెనకభాగంలో తలుపు తీసి ఉండడాన్ని గుర్తించాడు. దీంతో యజమానికి సమాచారం ఇచ్చారు. ఇంట్లో ఉన్న సుమారు 60 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు కిలో వెండి ఆభరణాలు చోరీకి గురైనట్టు తేలింది. తొండంగి ఎస్ఐ కృష్ణమాచారి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గేదెలను పంపిణీ చేస్తున్న ఏడీ శ్రీనివాస్

జిల్లాలో 600 హర్యానా గేదెల పంపిణీకి చర్యలు

ప్రత్తిపాడు: జిల్లాలో 600 హర్యానా గేదెల పంపిణీకి చర్యలు చేపట్టినట్టు పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాస్ చెప్పారు. ప్రత్తిపాడులో హర్యానా రాష్ట్రం నుంచి రప్పించిన పాడిగేదెలను మండలంలోని లబ్ధిదారులకు ఎంపీపీ బత్తుల లోవకుమారి, సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు, ఎంపీడీవో రామకృష్ణ, పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాస్ ఆదివార పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీ శ్రీనివాస్‌తోపాటు ఎంపీపీ లోవకుమారి మాట్లాడుతూ హర్యానా గేదెల పెంపకం ద్వారా లబ్ధిదారులు ఉపాధి పొందవచన్నారు. రూ.60వేలు విలువచేసే హర్యానా గేదె యూనిట్ విలువలో రూ.45వేలు సబ్సిడీగా ప్రభుత్వం భరిస్తుందని మిగిలిన సొమ్ము లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ముప్పిటి మేరీ, ఏపీఎం సుశీలగ్రేస్, టీడీపీ నాయకులు జల్లిగంపల ప్రభాకరరావు, బొల్లు కొండబాబు, జువ్విన తిరుపతిరావు, బత్తుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మెట్టలో జోరుగా జూదం

● రోజుకు లక్షల్లో ఆటలు.. నెల రోజులుగా ఇదే పరిస్థితి

● కిందిస్థాయి పోలీసులు, రాజకీయ నాయకుల అండదండలు

జగ్గంపేట: డబ్బులు సంపాదించాలనే తపనతో కొందరు జూదం వైపు మొగ్గుచూపుతున్నారు. కష్టపడిన డబ్బును గంటల వ్యవధిలో రెట్టింపు చేయాలనే ఉద్దేశ్యంతో అత్యాశకుపోయి జూదానికి బానిసలవుతున్నారు. కష్టపడిన డబ్బంతా జూదంలో పోగొట్టుకోవడమే కాకుండా దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం మెట్టప్రాంతంలోని ఏలేశ్వరం, కిర్లంపూడి, ప్రత్తిపాడు, పిఠాపురం మండలాలలో పేకాట శిబిరాలు వెలుస్తున్నాయి. జగ్గంపేట సర్కిల్‌లోని కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి, ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలోని ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామాల్లో ప్రతీరోజూ మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు జూదం కొనసాగుతున్నట్టు విస్తృత సమాచారం. ఏలేశ్వరం మండల జూద నిర్వాహకులు పెత్తందార్లుగా వ్యవహరిస్తూ ఇతర జూద నిర్వాహకులు అడ్డురాకుండా ఆటలో వచ్చే వాటాలను వారికి ముట్టజెప్పి మరింతమంది జూదగాళ్లను ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం పోలీసులు ముద్రగడ పాదయాత్ర, నంద్యాల ఉప ఎన్నిక, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల వ్యవహారంలో బిజీగా ఉండడంతో ఆయా సర్కిల్ పరిధిలో ఇద్దరు, ముగ్గురు మాత్రమే సిబ్బంది డ్యూటీలో ఉంటున్నారు. ఇదే అదునుగా జూదగాళ్లు కిందిస్థాయి పోలీసు సిబ్బంది, రాజకీయ నాయకుల అండదండలతో పేకాట శిబిరాలను కొనసాగిస్తున్నారు. రోజూ లక్షల రూపాయల్లో ఆట నిర్వహిస్తున్నారు. నెలరోజులుగా ఇదే పరిస్థితి ఉంటోంది. జూదాలకు పాల్పడినవారు స్థానిక వడ్డీవ్యాపారుల వద్ద అప్పులు చేసి అవీ పోగొట్టుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వై.రామవరం అటవీ ప్రాంతంలో 900 కిలోల గంజాయి పట్టివేత

● పోలీసుల అదుపులో 12 మంది

● సరుకు విలువ రూ.50 లక్షలు ఉంటుందని సమాచారం

వై.రామవరం: వై.రామవరం మండలం గుర్తేడు రహదారి అటవీ మార్గాన ఉన్న చీడిపాకలు సమీపంలో రవాణాకు సిద్ధం చేస్తున్న గంజాయిని ఆదివారం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. సుమారు 900 కిలోల గంజాయి పాతకోట పరిసరాల నుంచి అటవీ మార్గం మీదుగా మండల కేంద్రమైన వై.రామవరానికి ఏడు కిలోమీటర్ల దగ్గరలో ఉన్న చీడిపాకల సమీపానికి కాలినడకన కొందరు, మోటారువాహనాల్లో కొందరు తెచ్చి మైదాన ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధం చేస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు ఈ అక్రమ రవాణా గుట్టు రట్టుచేశారు. భారీ స్థాయిలో గంజాయిని, మోటారువాహనాలను స్వాధీన పరుచుకున్నట్టు తెలిసింది. పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ రవాణాలో 20 మంది అక్రమార్కులు పాల్గొనగా 12మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఈ విషయాన్ని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.

పిడుగుపాటుకు మహిళ దుర్మరణం మరొకరికి గాయాలు

కోటనందూరు: మండలంలోని ఎల్‌డీపేట వద్ద ఆదివారం పిడుగుపడి ఓ మహిళమృతిచెందింది. మరో మహిళకు తీవ్రగాయాలైనట్టు పోలీసులు తెలిపారు. తుని మండలం ఎన్X ఎస్ వెంకటనగరానికి చెందిన బొత్సా చంటమ్మ(41), అల్లు గోవిందమ్మ మరో 18 మంది ఎల్‌డీపేటలో అయితే ప్రకాశరావు పొలంలో నాట్లు వేస్తున్నారు. మధ్యాహ్నం నుంచి వర్షంతో పాటు పిడుగులు పడ్డాయి. చంటమ్మపై పిడుగుపడడంతో అక్కడికక్కడే మృతిచెందింది. గోవిందమ్మకు గాయాలు కావడంతో స్థానికులు కోటనందూరు పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారమిచ్చారు.



చంటమ్మ మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

చిరంజీవుడు

క్షేమంగా వచ్చిన గల్లంతైన యువకుడు

మామిడికుదురు: బి.దొడ్డవరంలో శనివారం రాత్రి గల్లంతైన ద్వారా సతీష్(19) ఆదివారం తెల్లవారు జామున క్షేమంగా వచ్చాడు. బి.దొడ్డవరానికి చెందిన సతీష్‌పై అతడి భార్య కట్న వేధింపుల కేసు పెట్టింది. పోలీసుల దర్యాప్తులో భాగంగా శనివారం రాత్రి దొడ్డవరంలో ఆ యువకుడిని ప్రశ్నించడానికి నగరం పోలీసులు వెళ్లారు. వారిని చూసి భయపడి గోదావరిలో దూకానని సతీష్ తెలిపాడు.గోదావరిలో ఈదుకుంటూ మధ్యలోని లంకకు చేరుకుని తెల్లవారే వరకు అక్కడే ఉండి సుమారు 3 గంటల ప్రాంతంలో స్థానికులు చూడడంతో క్షేమంగా గ్రామానికి చేరాడు. గల్లంతైన యువకుడు క్షేమంగా రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



సతీష్

6న 'ఫార్మాస్యూటికల్' ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం ఆర్ట్సు కళాశాల నోడల్ జేకేసీలో వచ్చేనెల 6న హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ ప్రొడక్షన్, ఆర్‌అండ్‌డీ, క్యూసి/క్యూఏ అండ్ క్యూసి ల్యాబ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ప్రిన్సిపాల్ రాపాక డేవిడ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, ఎమ్మెస్సీ, ఎంఫార్మశీ, బిఫార్మశీ, ఇంటర్మీడియట్ 2014-15-16-17 ఏడాదిల్లో ఉత్తీర్ణులైన పురుష అభ్యర్థులు అర్హులన్నారు. విద్యార్హత సర్టిఫికెట్ల నకళ్లు, పాస్‌పోర్టుసైజ్ ఫొటో, బయోడేటాతో హాజరుకావాలని సూచించారు. మరింత సమాచారం కోసం జేకేసీ కో ఆర్డినేటర్ బీపీ నరసారెడ్డి 0883-2474434 నెంబరులో సంప్రదించాలని జేకేసీ హెచ్‌ఆర్ వి.సత్యనారాయణ, సురేష్‌లను సంప్రదించవచ్చునన్నారు.

భార్యపై కర్రతో దాడి

రాజమహేంద్రవరం సిటీ: భార్యపై కర్రతో దాడి చేసి తల పగలగొట్టిన సంఘటన రాజమహేంద్రవరం అన్నపూర్ణంపేటలో ఆదివారం జరిగినట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపా. అన్నపూర్ణంపేటకు చెందిన సోమిరెడ్డి శ్యామ్, కుమారి భార్యాభర్తలు. వీరి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్యామ్ కర్రతో కుమారి తలపై గట్టిగా మోదాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను బంధువులు చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చలమ నీళ్లు పట్టుకుంటున్న గిరిజనులు (ఫైల్)

గిరిజనులకు ఏదీ భరోసా?

● చాపరాయి లాంటి ఘటనలతో ఆందోళన

● విద్య, ఆరోగ్య రంగాలలో ఇంకా వెనుకబాటే!

● ఆర్థికాభివృద్ధి పథకాల్లో లోపించిన పురోగతి

● నేడు మన్యంలో ఎస్టీ శాసనసభా సంఘం పర్యటన

(రంపచోడవరం)

గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం దశాబ్దాలుగా ఎన్నో పథకాలు, కార్యక్రమాలు ప్రభుత్వాలు అమలు చేస్తున్నా నేటికీ గిరిజనుల్లో భరోసా కరువైంది. ప్రభుత్వాలు ఎన్ని మారినా అధికార యంత్రాంగం దృక్పథం మారకపోవడంతో ప్రభుత్వ ప్రయత్నాలు నిష్ప్రయోజనమే అవుతున్నాయి. చాపరాయి లాంటి ఘటనలు, మాతా శిశు మరణాలు గిరిజనుల్లో ఆందోళనను కలిగిస్తున్నాయి. నేటికీ విద్య, ఆరోగ్య రంగాలలో వెనుకబాటుతనమే కొనసాగుతోంది. ఆర్థికాభివృద్ధి కోసం నిర్దేశించిన పథకాలలో ప్రగతి పూర్తిగా లోపిస్తోంది. దీంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గిరిజనులకు చేర్చడంలో వ్యవస్థలన్నీ విఫలమవుతున్నాయి. నేడు మన్యంలో పర్యటిస్తున్న గిరిజన సంక్షేమ శాసన సభా సంఘం ఈ అంశాలపై దృష్టి సారించి ప్రభుత్వాన్ని స్పందింప చేయాల్సి ఉంది. గిరిజనుల ఆరోగ్య రక్షణలో ఆరోగ్య కేంద్రాలు ఎన్ని ఉన్నా, రిఫరల్ సెంటర్లు ఎన్ని ఉన్నా గిరిజనులకు వైద్య సేవలు అందించడంలో ఈ వ్యవస్థలన్నీ విఫలమే అవుతున్నాయి. అనారోగ్య సీజన్ వస్తుంటే ముందు జాగ్రత్తగా చేపట్టాల్సిన చర్యలు చేపట్టకపోవడం, రక్షిత మంచినీటి వనరులను పూర్తిస్థాయిలో అన్ని గ్రామాలకు అందించలేకపోవడం వంటి లోపాలు 16 మంది గిరిజనులను కబళించిన చాపరాయి లాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి ఘటన జరిగినప్పుడు మినహా తక్కిన సందర్భాలలో ఆయా వ్యవస్థలు నిర్వీర్యమైనట్టుగానే ఉంటున్నాయి. ఆయా ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో ఆరోగ్య పరిస్థితిపై నిత్య పర్యవేక్షణ కరువైంది. గిరిజన ఆరోగ్యాన్ని పర్యవేక్షించాల్సిన జిల్లా అదనపు వైద్య ఆరోగ్యాధికారి పోస్టు రెండేళ్లుగా ఖాళీగానే ఉన్నా నేటికీ భర్తీ చేయకుండా ఇన్‌ఛార్జులతో కాలక్షేపం చేయిస్తున్నారు. ఆయా ఆరోగ్య కేంద్రాలలో వివిధ రకాలుగా 130 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం కూడా రెండేళ్లుగా పెండింగ్‌లోనే ఉంది. 50 పడకల స్థాయికి మించి 120 మందిని కూడా ఈ ఆసుపత్రిలో ఉంచి చికిత్సలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. గిరిజనుల్లో రక్తహీనతే ప్రధాన సమస్యగా అనేక సర్వేలు తేల్చి చెపుతున్నాయి. ముఖ్యంగా పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులలో హెచ్చు స్థాయిలో రక్తహీనత ఉన్నదని ప్రభుత్వమే గుర్తించి ఆదివాసీ ఆరోగ్యం పేరిట పటిష్ఠమైన చర్యలను చేపట్టింది. పౌష్టికాహార విషయంలో స్థానికంగా ఉన్న ఆహార అలవాట్లు మేరకే ఆయా విద్యాలయాల్లో పౌష్టికాహారాన్ని నిర్ధేశించకుండా ఎవరో రూపొందించిన మెనూనే అమలు చేయడం కూడా ఇబ్బందిగానే మారింది. ఆయా ఆశ్రమ పాఠశాలల్లో మరుగుదొడ్లనైతే నిర్మించారు గానీ చాలా చోట్ల పైపులైన్ల ద్వారా నీటిని పంపిణే చేసే పరిస్థితి లేకపోవడంతో అవి నిష్ప్రయోజనంగానే మారాయి. పలు విద్యాలయాలకు విద్యుత్ సౌకర్యం లేకపోవడం కూడా రక్షణకు కరువైంది. గిరిజనుల ఆనారోగ్యానికి, ఆనక మరణాలకు ప్రధాన కారణంగా కలుషిత జలాలే కారణమవుతున్నాయి. చాపరాయి ఘటనకు కూడా కలుషిత జలాలే కారణమయ్యాయని పరిశోధనలు తే ల్చాయి. రంపచోడవరం మన్యం ఏడు మండలాలలో 778 ఆవాసాలు ఉండగా వాటిలో కేవలం 424 ఆవాసాలకు మాత్రమే రక్షిత మంచినీటి పథకాలు ఉన్నాయి. తక్కిన 354 ఆవాసాలకు రక్షిత మంచినీటి వనరులు లేవు. ఈ ఆవాసాలలో తాగునీటి బోర్లు ఉన్నా, వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో గిరిజనులెవ్వరూ ఆయా బోర్ల నీటిని తాగడానికి ఇష్టం లేక కొండ వాగుల జలాలనే వాడుతున్నారు. ఫలితంగా అనారోగ్యం పాలవుతున్నారు. మన్యంలో సరైన సమాచార వ్యవస్థ లేకపోవడం కారణంగా అత్యవసర పరిస్థితిలో ఆ సమాచారం ప్రధాన కేంద్రాలకు అందే పరిస్థితి లేకపోవడం కూడా అనేక నష్టాలకు దారి తీస్తోంది. గిరిజనుల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎస్టీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో అమలు కావాల్సిన కార్యక్రమాల విషయంలో ప్రగతి లోపించింది. 2016-17 లో ప్రభుత్వం రూ.16.87 కోట్లతో 774 యూనిట్ల లక్ష్యానికి ఒక్క యూనిట్‌ను కూడా నెలకొల్పలేకపోయారు. 2015-16 విషయానికి వస్తే రూ.25.21 కోట్లతో 2630 యూనిట్ల లక్ష్యానికి కేవలం రూ.5.78 కోట్లతో 447 యూనిట్లను మాత్రమే నెలకొల్పారు. 2014-15లో 2844 యూనిట్ల లక్ష్యానికి 513 యూనిట్లను మాత్రమే నెలకొల్పగలిగారు. ఈ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల విషయంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానమే గిరిజనులకు శాపంగా మారింది. ఓబీఎమ్ఎమ్ఎస్ అనే ఆన్‌లైన దరఖాస్తు విధానం కారణంగా వేలాది మంది గిరిజనులు ఈ కార్యక్రమాలను పొందడంలో ఇబ్బం దులు పడుతున్నారు. గతంలో మాదిరిగా ఐటీడీఏ పరిధిలో నిర్ధేశించిన లక్ష్యాలను అమలు చేసే బాధ్యత ఐటీడీఏకు అప్పగిస్తే గిరిజనులు ఈ పథకం కింద లబ్ధిని సులభంగా పొందే వీలు ఉంటుంది. ఇక అటవీ హక్కుల చట్టం అమలు విషయంలో కూడా గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వీరి హక్కులకు సంబంధించి సుమారు 4,661 ఎకరాల భూములకు సంబంధించి 1580 విన్నపాలు జిల్లా కమిటీ స్థాయిలో అపరిష్కృతంగా ఉండిపోయాయి.



కిర్లంపూడి మండలంలో పాదయాత్ర నిర్వహిస్తున్న ముద్రగడ

యాత్ర..ఉద్రిక్తం!

- పోలీసులను తోసుకుంటూ ముందుకు సాగిన ముద్రగడ
- రాజుపాలెంలో టెన్షన్‌, డీఐజీని కాల్వలోకి నెట్టిన ఆందోళనకారులు
- మూడు కిలోమీటర్ల దూరంలో పోలీసుల అదుపులోకి..



రామచంద్రపురంలో పోలీసులపై దాడికి చేస్తున్న యువకులు

కిర్లంపూడి/జగ్గంపేట: జిల్లాలోని కిర్లంపూడి గ్రామం ఆదివారం అట్టుడికింది. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఆదివారం ఉదయం 11గంటలకు ఊహించని రీతిలో ఛలో అమరావతి నిరవధిక పాదయాత్ర చేపట్టారు. జాతీయ జెండా చేతబూని కాపు జేఏసీ నాయకులు, మహిళలు, యువతతో కలిసి ఇంటి గేటు ముందు ఉన్న పోలీసులను తోసుకుని ముందుకు కదిలారు. ముద్రగడ ఇంటివద్ద పోలీసులు తక్కువగా ఉండడంతో పాదయాత్రను అడ్డగించలేకపోయారు. ఈ విషయం స్థానిక పోలీసులు ఉన్నతాధికారులకు తెలిపేలోగా గ్రామ శివార్లకు వచ్చేశారు. ఆ సమయంలో పోలీసులు భారీగా చేరుకుని ముద్రగడ మినహా వారి వెనకున్నకాపు జేఏసీ నాయకులను అడ్డుకోవడంతో కొంతమేర వాగ్వాదం జరిగింది. ఈ దశలో ముద్రగడ అనుచరులు పోలీసులపై తిరగబడడంతో, పోలీసులు లాఠీచార్జి చేశారు. అదే సమయానికి వీరవరం గ్రామం వద్దకు వచ్చిన ముద్రగడను డీఐజీ రామకృష్ణ, ఎస్పీ విశాల్‌గున్ని తన సిబ్బందితో అడ్డుకుని పాదయాత్రకు అనుమతిలేదని చెప్పారు. పాదయాత్రకు ఎటువంటి అనుమతులు తీసుకోనని ముద్రగడ చెప్పడంతో అదుపులోకి తీసుకున్నారు. అక్కడ నుంచి పోలీసు వ్యాన్‌లో ముద్రగడను తరలించారు. తొలుత పాదయాత్ర కిర్లంపూడిలో మొదలై రాజుపాలెం మీదుగా వీరవరం చేరింది. రాజుపాలెంలో మూడు గంటలపాటు హైడ్రామా నడిచింది. అక్కడకు వెళ్లిన ఏలూరు రేంజ్ డీఐజీ రామకృష్ణను ముద్రగడ అనుచరులు పక్కనే ఉన్న పంట కాల్వలోకి నెట్టేయడంతో ఆయన పడిపోయారు. కొంతసేపటి తర్వాత పాదయాత్ర వీరవరంలో పోలీసులు ముద్రగడను అదుపులోకి తీసుకుని వెళుతుండగా రామచంద్రపురం గ్రామంలో రోడ్లకు అడ్డంగా కర్రలు, దుంగలు ఉంచారు. రెండు గంటలపాటు ఇక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. అనంతరం వ్యాన్‌లో ముద్రగడను తీసుకుని తామరాడ, గోనేడ మీదుగా రామవరం తరలించారు.



కిర్లంపూడి మండలం రామచంద్రపురంలో ఆందోళనల దృశ్యం

పోలీసులంతా కాకినాడలోనే..

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల దృష్ట్యా సీఎం చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్, కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు ప్రచారానికి హాజరుకావడంతో జిల్లా పోలీసు యంత్రాంగమంతా కాకినాడలో బందోబస్తుకు హాజరైంది. కిర్లంపూడిలో అతికొద్ది మంది మాత్రమే పోలీసులు బందోబస్తులో ఉండడం, జిల్లా పోలీసులు ముద్రగడపై దృష్టిపెట్టకపోవడంతోనే ముద్రగడ ధైర్యం చేసి తన పంతం నెగ్గించుకోవడానికి పాదయాత్ర చేసి చూపెట్టారు. దీంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు.

అడుగడుగున హైడ్రామా

కిర్లంపూడి మండలం వీరవరంలో కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను అరెస్టుచేసి రామచంద్రపురం మీదుగా తరలిస్తుండగా రామచంద్రపురంలో కాపు జేఏసీ నేత తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు నిర్వహించారు. పోలీసు వ్యాన్‌కు ఎదురుగా రోడ్డుపై కాపులు బైఠాయించడం, టైర్లు, కర్రలు తగలబెట్టడం జరిగింది. అలా తామరాడ వరకు వ్యాన్‌పై వెళ్లారు. అయితే అక్కడ కాపులు భారీగా మోహరించి రోడ్డుపై కూర్చుని ముద్రగడ పోలీసు వ్యాన్ నుంచి దిగితే కాని కదలబోమని భీష్మించుకుని కూర్చున్నారు.

దీంతో కాపు జేఏసీ నేతలు పోలీసుల అనుమతితో ముద్రగడ వ్యాన్ నుంచి దించి పోలీసుల వలయంలో తామరాడ బ్రిడ్జి నుంచి గోనేడ గ్రామం వరకు ముద్రగడ పాదయాత్ర చేశారు. గోనేడ, రాజుపాలెం, వీరవరం, రామచంద్రపురం, తామరాడ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కాపులు ముద్రగడతోపాటుగా పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం గోనేడలో మళ్లీ ముద్రగడను పోలీసు వ్యాన్‌లో ఎక్కించి రామవరం మీదుగా తరలించారు.

ముద్రగడ అనుచరుల అరెస్టు, విడుదల



జాతీయ రహదారిపై తూర్పుగోనగూడెంవద్ద ఆందోళన చేస్తున్న ముద్రగడ అనుచరులను అదుపులోకి తీసుకుంటున్న రాజానగరం పోలీసులు

రాజానగరం: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఇచ్చిన పిలుపుమేరకు పశ్చిమగోదావరిజిల్లా నుంచి కిర్లంపూడికి తరలివెళుతున్న ముద్రగడ అనుచరులను మండలంలోని తూర్పుగోనగూడెంవద్ద రాజానగరం పోలీసులు ఆదివారం అడుకుని అరెస్టుచేశారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

బిక్కవోలు లక్ష్మీగణపతిని దర్శించిన ఉమ్మడి హైకోర్టు జడ్జి శివశంకర్

బిక్కవోలు: వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఉమ్మడి హైకోర్టు జడ్జి శివశంకర్ గ్రామంలోని లక్ష్మీగణపతిని దర్శించారు. ఈ సందర్భంగా ఆయన గణపతిని దర్శించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు జరిపారు. ఆలయ అర్చకులు గొలపల్లి వెంకటరమణశర్మ పూర్ణకుంభ స్వాగతం పలుకగా ఉత్సవ కమిటి అధ్యక్షుడు చాగంటి సాయిబాబారెడ్డి, ఆలయ ఈవో కె.సుబ్రహ్మణ్యం ఆలయ మర్యాదలతో సత్కరించారు.



బిక్కవోలు లక్ష్మీగణపతి ఆలయంలో పూజలు చేస్తున్న హైకోర్టు జడ్జి శివశంకర్

కొంతమంది విధ్వంసం సృష్టించడానికి వచ్చారు

- పాదయాత్ర ఆపుతారా.. రమ్మంటారా
- ముద్రగడ పాదయాత్రపై డీజీపీ ఫైర్
- ముద్రగడపై పోలీస్ నిబంధనల ఉల్లంఘన కేసు
- డీఎస్పీని సస్పెండ్ చేస్తాం
- మీడియాతో డీజీపీ సాంబశివరావు



రాజమహేంద్రవరంసిటీ: కొంతమంది విధ్వంసం సృష్టించడానికి వచ్చారు. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు ముప్పు వాటిల్లితే చూస్తూ ఊరుకోం. ముద్రగడ పద్మనాభం పాదయాత్రను 'మీరు ఆపుతారా.. లేక నన్ను వచ్చి కంట్రోల్ చేయమంటారా' అని రాష్ట్ర డీజీపీ నండూరి సాంబశివరావు జిల్లా పోలీస్ యంత్రాంగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం ఏ ఉద్యమం చేసినా హింసాత్మకమైన సంఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయని, తునిలో కూడా అదే పునరావృతమైందన్నారు. తునిలో సభ పెట్టినప్పుడు లక్షలాదిమంది వచ్చారని, వీరంతా రైల్ ట్రాక్ వద్దకు వెళ్ళారని, అటుపై రైలు తగులబెట్టింది తాము కాదంటే ఎలా కుదురుతుందని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేసినప్పుడు కంట్రోల్ ఉండదని, ప్రతి సారి ఇటువంటి ఘటనలు జరిగితే ఖచ్చితంగా ఆ సభ పెట్టిన వారే బాధ్యులని పేర్కొన్నారు. అనుమతి తీసుకుని శాంతియుతంగా పాదయాత్ర చేయమంటే ఎటువంటి అనుమతులు తీసుకోకుండా పోలీస్ నిబంధనలను ఉల్లంఘించి పాదయాత్ర చేయడం చట్టరీత్యా నేరమని దీనికి సంబంధించి ముద్రగడపై కేసు నమోదు చేస్తామన్నారు. పాదయాత్రకు అనుమతి తీసుకోవడానికి ఇంత భేషజమేమిటని ప్రశ్నించారు. ఏ వర్గమైన వారి సమస్యలపై పాదయాత్రలు చేసుకోవచ్చని అటువంటి వాటికి తాము వ్యతిరేకంకాదని, అవి శాంతియుత వాతావరణంలో జరిగితే ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. హింసాత్మకమైన సంఘటనలు చోటు చేసుకోకుండా ఖచ్చితంగా కంట్రోల్ చేసే బాధ్యత మాపై ఉందన్నారు. ముద్రగడ పద్మనాభంపై నమోదు చేసిన 69 కేసులలో 65 కేసులకు చార్జీషీట్ ఫైల్ అయ్యిందని చెప్పారు. హింస లేకుండా పాదయాత్రచేస్తే అనుమతి ఇస్తామని మొదటి నుంచి చెబుతున్నామని డీజీపీ గుర్తుచేశారు. ఏమి జరిగినా అందుకు ముద్రగడే బాధ్యత వహించాలని ఆయన చెప్పారు. ఆదివారం పాదయాత్ర ఆకస్మాత్తుగా ప్రారంభిస్తే రెండుచోట్ల ఆపేందుకు పోలీసులు ప్రయత్నించారన్నారు. ముద్రగడ పాదయాత్ర ఆపాలని, లేకపోతే అరెస్టు చేయడానికి వెనుకాడమని చెప్పారు. పాదయాత్రకు సంబంధించి స్థానిక పోలీసులు వైఫల్యం చెందారని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డీజీపీ చెప్పారు. డీఎస్పీని సస్పెండ్ చేస్తామన్నారు.

రాజమహేంద్రవరం నుంచి డీజీపీ మోనటరింగ్

రాజమహేంద్రవరంసిటీ: కిర్లంపూడిలో ముద్రగడ పాదయాత్ర, పోలీసుల నిబంధనల ఉల్లంఘన నేపథ్యంలో పరిస్థితిని రాష్ట్ర డీజీపీ నండూరి సాంబశివరావు రాజమహేంద్రవరం నుంచి పర్యవేక్షించారు. ఆదివారం మధ్యాహ్నమే రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న డీజీపీ అక్కడి నుంచి ముద్రగడ పాదయాత్రకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఎక్కడ ఎటువంటి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. దీంతోనే పోలీసులు ముద్రగడ పద్మనాభాన్ని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. పాదయాత్ర నుంచి నేరుగా రాజమహేంద్రవరం తీసుకువస్తున్నట్టుగా సమాచారం. ముఖ్యమంత్రి కూడా జిల్లాలోనే ఉండడంతో ఎక్కడా పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు పూర్తి స్థాయిలో జిల్లాలో మోహరించారు. ముద్రగడ పద్మనాభం అరెస్టు విషయం కాపు నేతలకు తెలియడంతో ఎక్కడికక్కడ జాతీయ రహదారులపై ఆందోళనకు దిగారు. ఆందోళనకారులను తూర్పుగోదావరి జిల్లా, అర్బన్ జిల్లా పోలీసులు అరెస్టులు చేశారు.

కాకినాడ 'స్మార్ట్' పోల్-2017

వెయ్..దరువెయ్..
డప్పు మోగించిన మంత్రి జవహర్



ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ డప్పుతో దరువేశారు. ఆదివారం లక్ష్మీపరణియ కల్యాణ మండపం వద్ద ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. సీఎం చంద్రబాబు జిల్లాలోని వివిధ సామాజిక వర్గీయుల సమస్యలు ఏ విధంగా పరిష్కరిస్తున్నారో వివరించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కూడా డప్పుల మోతతో మంత్రి జవహర్‌కు జత కలిశారు. జగన్ సీఎం చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఎన్నికల్లో అరాచకాలకు తావులేదన్నారు. రాయలసీమ ప్రాంతంలోని నంద్యాల నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ప్రశాంతతకు మారుపేరైనా కాకినాడలో ఓటర్లు విజ్ఞులన్నారు. అరాచకాలను తిప్పి కొడతారన్నారు.

● కాకినాడ సిటీ

వైసీపీకి షాక్
పార్టీ రెబల్ అభ్యర్థి టీడీపీలోకి



49వ డివిజన్ నుంచి వైసీపీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కడియాల కనకలక్ష్మి ఆ పార్టీకి షాక్ ఇచ్చి టీడీపీలో చేరారు. సీఎం చంద్రబాబు సమక్షంలో ఆమె టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నిన్నటి వరకు కనకలక్ష్మి ప్రచారంలో దూసుకుపోయారు. దీంతో టీడీపీ, వైసీపీ అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెట్టాయి. ఈ దశలో ఆమె టీడీపీలో చేరిపోవడంతో ఆ పార్టీ అభ్యర్థిని పాలిక ఉషారాణి బలం మరింత పెరిగినట్లయిందని స్థానికులు అంటున్నారు. కనకలక్ష్మి, ఆమె భర్త చిన్నబాబు టీడీపీలో చేరడం ఇప్పటి వరకు గెలుపుపై ఆశలు పెట్టుకున్న వైసీపీ అభ్యర్థికి కొంత మేర నష్టం చేకూరుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

● కాకినాడ (ఆంధ్రజ్యోతి):

ఖాళీ అవుతున్న నగరం
ఇంటి బాట పట్టిన ఇతర ప్రాంతాల నాయకులు

ఎన్నికల ప్రచార గడువు ముగియడంతో గత వారంరోజులుగా కాకినాడ నగరంలో డివిజన్ల వారీగా మకాంవేసిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి అనుచరగణం ఇప్పుడు ఇంటి దారి పట్టారు. నిబంధనల ప్రకారం. ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ఎన్నికలు జరిగే ప్రాంతంలో ఇతర ప్రాంతాల నేతలు ఉండకూడదు. దీంతో ఇప్పటికే పలు లాడ్జిల్లో మకాం వేసి వారు ఇప్పుడు ఇంటి దారిపడుతున్నారు. ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరగడంతో అన్ని పార్టీల నేతలు కాకినాడలో మోహరించారు. సుమారు పదిరోజులుగా విస్తృతం ప్రచారం చేస్తున్నారు. ఇక్కడే పలు లాడ్జిల్లో, ప్రైవేటు గృహాల్లో, స్టార్ హోటళ్లలో వారంతా బస చేశారు. ఇప్పుడు వారు వెళ్లిపోవడంతో అవన్నీ ఖాళీ అయ్యాయి. సందడిగా ఉండే ప్రాంతాల్లో నిశ్శబ్దం అలముకుంది. ఆయా పార్టీలకు చెందిన చోటా, మోటా నాయకులు, వారికి తోడుగా వచ్చిన అనుచరుల వాహనాలు నగరాన్ని వదిలి ఇంటిముఖం పట్టాయి.

● జగన్నాథపురం (కాజులూరు)

చిట్టి కార్యకర్తలు...











మహిళలకు అండగా..
నేనున్నా!



మహిళా సదస్సులో సీఎం చంద్రబాబు

కాకినాడ సిటీ: మహిళా సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, మహిళలందరికీ తాను అండగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. కాకినాడ అంబేద్కర్ భవన్‌లో ప్రగతి పథంలో మహిళలు, మహిళా సంక్షేమమే చంద్రన్న ధ్యేయం పేరిట సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి టీడీపీ అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టిందన్నారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసింది టీడీపీయే అని చెప్పారు. ఈ సంఘాల ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ తీసుకొచ్చి ఆన్‌లైన్ మార్కెటింగ్ చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మైనారిటీ వర్గాలకు చెందిన పెళ్లీడు పేద యువతలకు దుల్హన్ పథకంలోను, గిరిజన యువతకు కోసం ప్రవేశపెట్టిన గిరిజన కల్యాణం పథకంలోను రూ.50 వేలు అందజేస్తుందన్నారు. తల్లీబిడ్డ పథకంలో గర్భిణులకు పోషకాహార కిట్లు అందజేత, పేదలైన ప్రతి ఒక్కరికీ గృహ నిర్మాణ రుణాలు అందిస్తున్నామన్నారు. ఇటీవల భారీ సంఖ్యలో గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. మహిళలకు రేషన్ షాపులు కేటాయిస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు నుంచి మొక్కల పెంపకం పథకం వరకు ప్రతి పనిని వారికే అప్పగిస్తున్నామన్నారు. ఏ కార్యక్రమం ప్రవేశపెట్టినా మహిళలే గుర్తుకువచ్చేలా ఆర్థిక స్వావలంబన తీసుకొచ్చేందుకు ప్రభుత్వంలో వారిని భాగస్వాములు చేస్తున్నామన్నారు. ఆహార భద్రత, రంజాన్ తోఫా, క్రిస్మస్ సరుకుల అందజేత అందులో భాగమేనన్నారు. ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఓట్లు అడిగే హక్కు టీడీపీకే ఉంది: సీఎం

మహిళా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిలో చైతన్యాన్ని తీసుకొచ్చామని అభివృద్ధికి, అరాచకానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని మహిళలను చంద్రబాబు అభ్యర్థించారు.


కాకినాడను గ్రీన్‌సిటీగా మారుస్తాం

కాకినాడను గ్రీన్‌సిటీగా మారుస్తామని చంద్రబాబు తెలిపారు. ఇప్పటికే నగరాన్ని స్మార్ట్ సిటీగా ఎంపిక చేయించామన్నారు. ఇక్కడ డ్రైన్లు, రహదారులు, పార్కుల అభివృద్ధితో పాటు, ఇతర మౌలిక సదుపాయల కల్పనకు రూ.25 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. చెట్లు కళ్లకు ఆహ్లాదాన్ని ఇస్తాయని, అందుకే వాటిని నాటుతున్నామన్నారు. పరిశుభ్ర నగరంగా కాకినాడను తీర్చిదిద్దుతామన్నారు. మోస్ట్ లివబుల్ సిటీగా తీర్చిదిద్దేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు.

సదస్సులో ఏపీ టీడీపీ అధ్యక్షుడు, విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావు, డిప్యూటీ సీఎం చినరాజప్ప, మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బాబుతో మంత్రుల మాటామంతీ!



















చంద్రన్న హావభావాలు



బాబును చూసేందుకు...





మహిళా సదస్సులో నృత్య ప్రదర్శన

ఇటు జగన్ .. అటు రఘువీరా

● నగరంలో పలు డివిజన్లలో పర్యటన
● విస్తృతంగా ప్రచారం
● ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజం







బైక్‌పై యువత ఫీట్లు





లారీలు.. ఆటోల్లో జనం తరలింపు

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారానికి వైసీపీ అధినేత జగన్ రావడంతో నాయకులు భారీగా జనాన్ని తరలించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆటోలు, లారీల్లో జనాన్ని తీసుకువచ్చారు..

హమ్మయ్య...
నగరం ప్రశాంతం..మూగబోయిన మైకులు



జగన్నాథపురం (కాజులూరు): వారం రోజులుగా ఎన్నికల ప్రచారంతో హోరెత్తిన నగరం ఒక్కసారిగా ప్రశాంతంగా మారింది. ఆదివారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియడంతో మైక్‌లు మూగబోయాయి. ఇతర ప్రాంతాల నాయకులతో నిండిపోయిన లాడ్జీలు ఖాళీ అయ్యాయి. చివరిరోజున ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ పర్యటన ఉండడంతో మైకులు, తీన్‌మార్ డప్పులతో మోతెక్కించారు. కాకినాడ పరిధిలోని 48 డివిజన్లలోనూ మైక్‌సెట్లతో ప్రచారాన్ని దద్దరిల్లేలా చేశారు. దీంతో నగర వాసులు ఒకింత అసహనానికి గురయ్యారు. అయితే ప్రస్తుతం ప్రచార హోరు ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకుంటున్నారు.

ఎక్కడి వాహనాలు అక్కడే..
ట్రాఫిక్ దిగ్బంధంలో కాకినాడ



నాగమల్లితోట జంక్షన్: కాకినాడ ట్రాఫిక్ వలయంలో చిక్కుకుంది. టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ అధినేతలు రావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు. చివరి రోజు కావడంతో అన్ని పార్టీల అగ్ర నేతలతో పాటు అభ్యర్థులు, స్వతంత్రులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రోడ్‌షోలతో వాహన చోదకులు ఇబ్బందులకు గురయ్యారు. సీఎం చంద్రబాబు తన ప్రచారాన్ని అచ్చంపేట నుంచి ప్రారంభించారు. ప్రతిపక్ష నేత అన్నమ్మఘాటీ సెంటర్ నుంచి ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డి, వైసీపీ నాయకురాలు రోజా, ఇతర ప్రముఖులతో ప్రచారంలో పాల్గొనడంతో నగరంలో వివిధ రహదారుల్లో చాలాసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది.



చంద్రబాబు సభలో మంత్రి రవీంద్ర, ఎమ్మెల్సీ చిక్కాల, ఎమ్మెల్యే వర్మ





31వ డివిజన్‌లో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్న సులభ్‌కాంప్లెక్స్ ఇది. ముఖానికి కర్చీఫ్ కట్టుకున్న యువకుడు ఒక్కో ఓటరును లోపలికి పంపిస్తున్నాడు..

పెద్ద నోటు పంచుకోండి..!

అభ్యర్థులకు చిల్లర కష్టాలు.. తంటాలు తెచ్చిన రెండు వేల నోటు

డెయిరీఫారం సెంటర్(కరప): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు చిల్లర కష్టాలు ఎదురయ్యాయి. వెయ్యి నోటు రద్దయ్యి రూ.2వేల నోటు తెరపైకి రావడంతో ఓటు కొనడానికి ఇబ్బందులు తలెత్తాయి. గతంలో ఓటరుకు వెయ్యి నోటు ఇచ్చి ఓటు వేయాలని అభ్యర్థించేవారు. ఇప్పుడు రూ.2వేలనోటు వినియోగంలో ఉండడంతో వాటిని మార్చి ఇవ్వాల్సి వస్తోంది. ఓటర్లందరికీ రూ.500 నోటు ఇవ్వాలంటే కష్టం కనుక ఓటర్లకు రెండు వేల నోటు ఇచ్చి పంచుకోమని కోరుతున్నారు. సరిగ్గా ఈ చిల్లర సమస్యను గుర్తించిన కొంతమంది కమీషన్‌పై రెండువేల నోటుకు చిల్లర ఇస్తూ తమ వ్యాపారనైపుణ్యాన్ని చాటుకుంటున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే నానుడికి సార్థకత చేకూర్చుతున్నారు. ఇదిలా ఉండగా గతంలో అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి డబ్బులు పంపిణీ చేసేవారు. ఆ సంప్రదాయానికి కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు చరమగీతంపాడాయి. ఓటర్లను తమ స్థావరాలకు తీసుకెళ్లి డబ్బులు ముట్టుచెప్తున్నారు. ఓటుకు నోటు ఇవ్వాలంటే మాత్రం తప్పనిసరిగా ఓటరు తన ఆధార్ కార్డు కానీ, ఓటరు గుర్తింపు కానీ చూపించాలండోయ్...!

గుర్తింపుకార్డు కంపల్సరీ..!

ప్రచారం పరిసమాప్తం..

ప్రలోభాలకు తెరలేపిన ప్రధానపార్టీల అభ్యర్థులు.. జోరుగా డబ్బు పంపిణీ

డెయిరీఫారం సెంటర్(కరప): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. చివరి రోజు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్, పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తమ అనుచరగణంతో గల్లీగల్లీలోను తిరుగుతూ ప్రచారం హోరెత్తించారు. అధికార, ప్రతిపక్ష నేతల బందోబస్తు హడావుడిలో పోలీసు యంత్రాంగం మునిగిపోయింది. సందట్లో సడేమియా అన్నట్టు... ఇదే అదనుగా ఆయా డివిజన్ల ప్రధాన పార్టీల అభ్యర్థులు రెచ్చిపోయారు. పట్టపగలు శిబిరాల వద్దనే అభ్యర్థుల అనుచరులు, ఆయా డివిజన్‌ల పార్టీ ఇన్‌చార్జ్‌లు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేశారు. ప్రధానంగా 31, 32, 33, 34 డివిజన్లలో అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారు. ఒక్కో ఓటుకు రూ.500 నుంచి రూ.1,000 వరకు అభ్యర్థులు పంచిపెట్టారు. 31వ డివిజన్ పరిధిలోని రాగంపేట సులభ కాంప్లెక్స్‌ను వేదికగా చేసుకుని టీడీపీ నాయకులు ఓటర్లకు పెద్ద ఎత్తున డబ్బులు పంచిపెట్టారు.

పట్టపగలు శిబిరాలవద్దే..

గడువు ముగిసినా...

సోషల్ మీడియాలో విస్తృత ప్రచారానికి అవకాశం సామాజిక మాధ్యమాల వేదికగా కొనసాగించనున్న పార్టీలు

కాకినాడ అర్బన్(సామర్లకోట): కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో బహిరంగ ప్రచారానికి ఆదివారం సాయంత్రం గడువు ముగిసింది. ఇక సెల్‌ఫోన్లలో వాట్సాప్, ఫేస్‌బుక్, టెలిగ్రాం, ఎస్ఎంఎస్ రూపంలో ప్రచారం నిర్వహించేందుకు నాయకులు సన్నాహాలు ప్రారంభించారు. సోషల్ మీడియా ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఎటువంటి నిబంధనలు లేకపోవడంతో ఈ తరహా ప్రచారానికి తెరలేపారు. నగరంలో దాదాపు ప్రతి ఒక్కరి వద్ద స్మార్ట్ ఫోన్లు ఉండడంతో ఆయా పార్టీల నాయకులు ప్రత్యేక చిత్రాల రూపంలోనే ఓట్లు అభ్యర్థిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఫేస్‌బుక్‌ల్లో సైతం వీడియో చిత్రాల ద్వారా ప్రచారం చేయడంతో సహజంగా ప్రతిఒక్కరి దరిచేరుతుందనే నమ్మకాలు అధికమయ్యాయి. ఇక మామూలు సెల్‌ఫోన్లు ఉన్న ఓటర్లను సైతం ఆకట్టుకునేందుకు వాయిస్ మెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా నాయకులు ప్రచారం సాగిస్తున్నారు. అతి స్వల్ప ఖర్చుతో ఓటరును నేరుగా అభ్యర్థించి ప్రచారం చేసే అవకాశం ఈ సోషల్ మీడియాకు మాత్రమే ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులే కాకుండా కొన్ని డివిజన్లలో ఇండిపెండెంట్ అభ్యర్థు లు సైతం ఈ తరహా ప్రచారంపై మొగ్గుచూపడం విశేషం.

ఇది విన్నారా..

ఈవీఎంలో నోటాలేదు డివిజన్‌కు ఒకటే ఈవీఎం.. ఒక్కో దానిలో 16 గుర్తులకు అవకాశం.. ఆ స్థాయిలో లేని అభ్యర్థులు

కాకినాడ కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య ఈవీఎం బ్యాలెట్ యూనిట్ సంఖ్య దాటకపోవడంతో డివిజన్‌కు ఒక ఈవీఎంతో సరిపోయింది. బ్యాలెట్ యూనిట్‌లో 16మంది అభ్యర్థుల పేర్లు, గుర్తులతో బ్యాలెట్ అమర్చనున్నారు. డివిజన్‌లో అంతకుమించి అభ్యర్థులు బరిలో ఉంటే రెండో ఈవీఎం బ్యాలెట్ యూనిట్ ఏర్పాటు చేయాల్సి ఉంది. కాని 32వ డివిజన్‌లో మాత్రమే అత్యధికంగా 12మంది బరిలో ఉన్నారు. 14, 15, 33 డివిజన్ల ఈవీఎం బ్యాలెట్ యూనిట్‌లు ఇద్దరేసి అభ్యర్థుల కు మాత్రమే పరిమితం కానున్నాయి. ఇప్పటికే 400 ఈవీఎం బ్యాలెట్ యూనిట్లు, 400 ఈవీఎం కంట్రోల్ యూనిట్‌లను సిద్ధం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోను అదనంగా మరో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ అందుబాటులో ఉంచనున్నారు. ఈవీఎంల్లో అమర్చేందుకు ఒక్కో పోలింగ్ కేంద్రానికి 50 బ్యాలెట్ పత్రాలు అందించనున్నారు. ఈవీఎంల్లో నోటా ఓటు లేదు. దీంతో 196 పోలింగ్ కేంద్రాల్లో రెండో ఈవీఎం బ్యాలెట్ యూనిట్ అవసరం తప్పింది. అభ్యర్థుల పేర్లు, గుర్తుల బ్యాలెట్ అమర్చేందుకు 16 బటన్‌లు మాత్రమే ఈవీఎంలో ఉంచారు.

ఈవీఎంల్లో బ్యాలెట్ సిద్ధం

32వ డివిజన్‌లో అత్యధికంగా 12 మంది. 14వ డివిజన్‌లో అత్యల్పంగా ఇద్దరు..

కాకినాడ కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్‌కు ఉపయోగించే ఈవీఎంల్లో అభ్యర్థుల బ్యాలెట్‌ను సిద్ధం చేశారు. ఎన్నికలు జరగనున్న 48వ డివిజన్లలో 241మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అత్యధికంగా 32వ డివిజన్‌లో 12మంది, అత్యల్పంగా 14వ డివిజన్‌లో ఇద్దరు పోటీలో ఉన్నారు. 15, 33 డివిజన్ల నుంచి ఇద్దరేసి మాత్రమే బరిలో నిలిచారు. మిగిలిన డివిజన్ల విషయానికి వచ్చేసరికి 9, 13 డివిజన్లలో పదిమంది చొప్పున పోటీలో ఉన్నారు. 2వ డివిజన్‌లో 9మంది, 8, 19 డివిజన్లలో 8మంది, 5, 10, 24, 35, 36 డివిజన్లలో ఏడుగురు, 1, 16, 39, 46 డివిజన్లలో ఆరుగురు, 23, 25, 26, 27, 28, 29, డివిజన్లలో ఐదుగురు, 3, 11, 12, 18, 38, 41, 45, 47, 50 డివిజన్లలో నలుగురు, 4, 6, 7, 17, 20, 21, 22, 30, 31, 34, 37 డివిజన్లలో ముగ్గురు చొప్పున పోటీ చేస్తున్నారు.

దారిద్ర్య నిర్మూలనే టీడీపీ ధ్యేయం

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం బీసీలకు అన్యాయం జరగకుండా కాపులకు న్యాయం ఎంబీసీల ఆత్మీయ సదస్సులో చంద్రబాబు

కాకినాడ సిటీ: 2019 ఎన్నికల నాటికి అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ పనిచేస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు స్పష్టం చేశారు. తమ పార్టీ ఆవిర్భావంలోనే దారిద్ర్య నిర్మూలనే ఎజెండాగా విధానాలు రూపొందించామన్నారు. ఇందులో భాగంగా అటు ఆర్థికంగా, ఇటు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న సామాజిక వర్గాల్లో ఆర్థిక అసమానతలు తొలగించేలా రానున్న ఎన్నికల్లో ముందుకు వెళ్తామన్నా రు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన ఆదివారం ఉదయం అచ్చంపేట జంక్షన్ సమీపంలోని లక్ష్మీ పరిణయ కల్యాణ మండపంలో జిల్లాలోని వివిధ బీసీ సామాజికవర్గాలకు చెందిన నాయకులు, పెద్దలు, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయా వర్గాలనుంచి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, పార్టీపరంగా భవిష్యత్తులో తీసుకోబోయే విధానాలు, ప్రతిపక్షాలు అనుసరిస్తున్న కార్యకలాపాలవల్ల పార్టీకి వచ్చే కష్టనష్టాలు వంటి అంశాలను సమీక్షించారు. మీడియాను రానీయకుండా ఆయా వర్గాలతో సమీక్ష చేశారు. కాపులను బీసీ జాబితాలో చేర్చాలన్న అంశాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని పలువురు తెలిపారు. రిజర్వేషన్ల వ్యవహారంలో చంద్రబాబు తొందరపడుతున్నారని కొందరు నేతలు అన్నారు. బీసీ రిజర్వేషన్లకు విఘాతం కలగకుండా కాపులకు బీసీ జాబితాలో చోటు కల్పించాలని కోరారు. శెట్టిబలిజ, యాదవ, కుమ్మరి, మైనారిటీ తదితర ఎంబీసీ కులాల వారు తమ సమస్యలను వివరించారు. బీసీ సబ్ ప్లాన్‌లో సంబంధిత సామాజికవర్గాలకు బడ్జెట్ కేటాయింపులు రూ.10వేలకోట్లకు మించి ఉండాలని కోరారు. బీసీ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత రుణ మంజూరు శాతాన్ని పెంచాలని, సాంఘిక సంక్షేమ శాఖలో బీసీ విద్యార్థులకు ప్రభుత్వపరంగా కొన్ని సీట్ల కేటాయింపు, ఉపకార వేతనాలు పెంపు, ఇతర వసతి సౌకర్యాలు పెంచాలని సూచించినట్టు తెలిసింది. దళిత నాయకులు కూడా తమ వర్గాల్లోని సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రెండు వర్గాల వారు రాష్ట్రంలో చేస్తున్న ఆందోళనలో భాగంగా ప్రభుత్వపరంగా అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కోరారు.

బీసీలకు అన్యాయం జరగకుండా కాపులకు న్యాయం

ఆయా సామాజికవర్గాల సమస్యలు, అంశాలపై చంద్రబాబు స్పందించారు. ప్రధానంగా కాపు సామాజికవర్గాన్ని బీసీ జాబితాలో చేర్చే విషయంపై ఎంబీసీలకు అర్థవంతంగా చంద్రబాబు సంబంధిత అంశాన్ని వివరించారు. కాపు సామాజికవర్గానికి రాజకీయ రిజర్వేషన్లు లేకుండా వారు కోరిన మేరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లా రిజర్వేషన్లు ఇస్తామని, బీసీలకు ఎటువంటి అన్యాయం జరగదని తెలిపారు. ఇందులో ఎటువంటి అపోహలకు తావులేదన్నారు. అన్ని వర్గాల పేదరికాన్ని దృష్టిలో పెట్టుకు ని ప్రభుత్వం వారి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందన్నారు. కాపుల్లో పేదరికాన్ని దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. బీసీలు టీడీపీకి వెన్నుముక అన్నారు. 37 ఏళ్లుగా టీడీపీని ఆదరిస్తున్నారని వారికి రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఆయా కులాలకు చెందిన పెద్దలు, నాయకుల నుంచి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు.

'అభివృద్ధి జరగాలంటే బీజేపీ, టీడీపీ అభ్యర్థులనే గెలిపించాలి'



ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

భానుగుడి(కాకినాడ): కాకినాడ నగరంలో అభివృద్ధి కొనసాగాలంటే బీజేపీ, టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ఓటర్లను కోరారు. ఆదివారం ఉదయం ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు, ఇతర నాయకులతో కలిసి 9, 4, 5 డివిజన్లలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్న కారణంగా కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమి విజయం సాధిస్తే నగరం అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆయనతోపాటు విశాఖ రూరల్ ఎమ్మెల్యే పెనుమత్స విష్ణుకుమార్‌రాజు, టీడీపీ ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉంగరాల వెంకటరమణ, ఆయా డివిజన్ల అభ్యర్థులు పాల్గొన్నారు. కాగా ప్రచారానికి చివరి రోజు కావడంతో 9వ డివిజన్‌లో బీజేపీ భారీ ప్రదర్శన నిర్వహించింది.



వీరంతా ఓటుకు నోటు కోసం గుమికూడిన జనం.. ఇది 31వ డివిజన్‌లో కనిపించిన దృశ్యం



సామాజికవర్గ నాయకులే.. 'కీ'లకం..!

వారి ద్వారానే ప్రలోభాలు.. డబ్బు, మద్యం పంపిణీకి సన్నాహాలు

కాకినాడ అర్బన్(సామర్లకోట): కాకినాడ నగరపాలకసంస్థ ఎన్నికల ప్రచార హోరు ఆదివారం సాయంత్రం ముగిసింది. పోలింగ్ ఘట్టానికి ఇక కొన్నిగంటలు మాత్రమే ఉండడంతో ఓటర్లను ప్రలోభపరిచే ప్రక్రియకు అన్ని పార్టీల నాయకులు సన్నాహాలు ప్రారంభించారు. ఎంతో అనుభవజ్ఞులైన వారిని, ప్రత్యేకమైన నాయకులను ఎంపిక చేసి ప్రణాళికాబద్ధంగా ఓటర్లను ఆకట్టుకునేందుకు శ్రీకారం చుట్టారు. కొన్ని సామాజికవర్గాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో సామాజికవర్గ నాయకులను సమావేశపరిచి ఆయా నాయకుల పరిధిలో ఓటర్లు ఎంత మంది ఉన్నారు.వారికి ఏ విధమైన సదుపాయాలు కల్పించాలనే అంశంపై దృష్టిసారించారు. ఓటుకు రూ.200 నుంచి రూ.1000 వరకు పంపిణీ చేస్తున్నట్టు సమాచారం. ఎక్కువ మొత్తంలో సొమ్ము పంపిణీ చేసే డివిజన్లు అధికంగా పేదలు నివసించే మురికివాడలు కావడం గమనార్హం. ఇక మద్యం పంపిణీ జోరు కూడా పెంచారు. ఇప్పటివరకు కూపన్ల పంపిణీ వరకే మద్యం పంపిణీ నిర్వహించిన నాయకులు ఆదివారం సాయంత్రం నుంచి సరుకును ప్రత్యేక రహస్యప్రాంతానికి తరలించి పంపిణీకి సన్నాహాలు చేశారు. సోమవారం సాయంత్రం నుంచి మద్యం దుకాణాలు మూసివేసే అవకాశాలు ఉన్నందున అదనపు సరుకును డంపింగ్ చేసే ప్రక్రియను దాదాపు అన్ని పార్టీలు చేపట్టాయి.

నాయకులందరూ పనసపాడు బాటే

నగరపాలక సంస్థ ఎన్నికలను పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు సామర్లకోట మండలం పనసపాడు ఏడీబీ రోడ్డులో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఆదివారం ఉదయం నుంచీ మకాం చేశారు. దీంతో అన్ని సామాజికవర్గాల నాయకులు పనసపాడు బాట పట్టడంతో ఏడీబీ రోడ్డు వందలాది వాహనాలతో కిక్కిరిసింది. ముఖ్యంగా పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని పెద్దాపురం, సామర్లకోట పట్టణాలు, మండలాల పరిధిలోని మహిళా సమాఖ్యలు అధిక సంఖ్యలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు రావడం విశేషం. ప్రభుత్వం మహిళా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల సమాఖ్యల ప్రతినిధులు ముఖ్యమంత్రిని అభినందించారు. ప్రభుత్వం ఇదే ఒరవడి కొనసాగిస్తే రానున్న కాలంలో ప్రతి మహిళ నెలకు రూ.10వేలు ఆదాయం పెంపొందించుకునే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని మహిళలు ముఖ్యమంత్రి ఎదుట పేర్కొనడంతో చంద్రబాబు సైతం నవ్వుల్లో మునిగితేలారు.

'ఇదీ విషయం' అంటున్నారు..!

కాకినాడ శ్రేయోభిలాషుల పేరిట ప్రత్యేక సంచిక ముద్రణ



ఇదీ విషయం పేరిట కాకినాడ శ్రేయోభిలాషులు ప్రచురించిన ప్రత్యేక సంచిక

కాకినాడ అర్బన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో కాకినాడ శ్రేయోభిలాషులు కొందరు 'ఇదీ విషయం' పేరిట ప్రత్యేక సంచికను ముద్రించి నగర ప్రజల ముంగిటకు చేర్చారు. ఈ కరదీపికలో కాకినాడ నగరంలో కబ్జాలకు పాల్పడిన నేత నిజస్వరూపం కార్టున్ రూపంలో బయటపెట్టారు. ప్రధానంగా వీరు గెలిచిన తర్వాత కాకినాడ మున్సిపాలిటీలో కబ్జాకు వీలైన స్థలాల జాబితా సిద్ధం చేశారంటూ ఒక కార్టున్‌లో ప్రస్తావించారు. అందులో డైరీఫారమ్ సెంటర్, రాయడుపాలెం, నాగమల్లితోట, విద్యుత్ నగర్, గొడారిగుంట, శాంతినగర్, సర్పవరం జంక్షన్, బోటుక్లబ్ ఏరియా, రామారావుపేట, గాంధీనగర్, పోర్టు పోలీస్‌స్టేషన్ ఏరియాల్లో స్థలాల కబ్జాకు వీలున్నట్లు ఆ జాబితాలో పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతకు సంబంధించి కొన్ని ఛలోక్తులతో కూడిన కార్టూన్‌లు ముద్రించారు.



జగన్ బయట ఉంటే కాకినాడ ఎన్నికల్లో ఓట్లు రావని చమత్కరిస్తున్న కార్టూన్

కాకినాడలో రఘువీరారెడ్డి రోడ్‌షో

కాకినాడ కార్పొరేషన్: కార్పొరేషర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి కాకినాడలో ఆదివారం నిర్వహించిన రోడ్‌షో కోలాహలంగా సాగింది. పలుచోట్ల కాంగ్రెస్ అభిమానులు జెండాలు పట్టుకుని నినాదాలతో హోరెత్తించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి ప్రారంభమైన రోడ్‌షో నగరంలోని పలు ప్రాంతాల మీదుగా సాగింది. ప్రచార వాహనంపై రఘువీరారెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత పదేళ్లలో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని, కాంగ్రెస్ అభ్యర్థులకు అవకాశం కల్పించాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీలతో కలిసి ఆయన ఈ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయంనుంచి ప్రారంభమైన రోడ్‌షో, మెయిన్‌రోడ్, మసీద్ సెంటర్, సినిమారోడ్ మీదుగా బ్యాంక్‌పేట చేరుకుని అక్కడి నుంచి రామకృష్ణారావుపేట మీదుగా కల్పనా సెంటర్‌నుంచి డైరీఫారమ్ సెంటర్ చేరుకుంది. అక్కడ ప్రజలనుద్దేశించి రఘువీరారెడ్డి ప్రసంగించారు. అనంతరం రాజీవ్‌గృహకల్ప అపార్ట్‌మెంట్‌లలో పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. అక్కడి నుంచి గొడారిగుంట చేరుకుని గొడారిగుంట, ఐదు బిల్డింగ్ సెంటర్, కరణం గారి జంక్షన్, కొండయ్యపాలెం మీదుగా రోడ్‌షో సాగింది. పలుచోట్ల ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం రామారావుపేట, ఎల్విన్‌పేట, మెయిన్‌రోడ్ మీదుగా రోడ్‌షో కొనసాగింది. జగన్నాథపురంలోని పలు ప్రాంతాల్లోను రోడ్‌షో కొనసాగించారు. ఈ రోడ్‌షోలో మాజీ ఎంపీ ఏవీ బుచ్చిమహేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, పీసీసీ అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు గిడుగు రుద్రరాజు, మార్టిన్‌లూథర్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, నాయకులు కామన ప్రభాకరరావు, ఎన్‌వీ శ్రీనివాస్, తూము కృష్ణచైతన్య, బోనం భాస్కర్, మట్టా ప్రసాద్, గుల్లా ఏడుకొండలు, సబ్బతి ఫణేశ్వరరావు, మచ్చా అప్పాజీ, బోడ వెంకట్, తూము బన్ను పాల్గొన్నారు.



కాకినాడలో ప్రచారం నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు







వనితలతో ముఖ్యమంత్రి.. మహిళా సదస్సులో నృత్య కళాకారులతో ఫొటో దిగిన సీఎం చంద్రబాబు.. గజమాలతో ముఖ్యమంత్రిని సత్కరిస్తున్న మహిళలు... సదస్సులో సీఎంతోపాటు మంత్రులు చినరాజప్ప, నారాయణ, కళావెంకట్రావు

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

గంగవరం: ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆశ్రమ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్సయ్యమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఐటీడీఏ సమకూర్చిన యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. కార్య క్రమంలో డిప్యూటీ వార్డెన్ సీతారత్నం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





ప్రత్తిపాడులో ముద్రగడకు మద్దతుగా ఆందోళన చేస్తున్న దృశ్యం



కిర్లంపూడికి వెళుతున్న ముద్రగడ మద్దతుదారులు



ఏలేశ్వరంలో ముద్రగడకు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ప్రత్తిపాడు అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో ఎస్ఐ అశోక్ పోలీసు బందోబస్తు

ముద్రగడకు మద్దతుగా ఆందోళన

ప్రత్తిపాడు: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా మండలంలో ఆయన మద్దతుదారులు ఆందోళనలు జరిపారు. ఆదివారం ఆయన మళ్లీ పాదయాత్రను ప్రారంభించడంతో పోలీసులు అరెస్టు చేశారు. దీంతో మండలంలోని ధర్మవరం, ప్రత్తిపాడు, పోతులూరు, లంపకలోవ, ఏలూరు, పెద్దిపాలెం తదితర గ్రామాలకు చెందిన ఆయన మద్దతుదారులు నిరసన తెలిపారు. ముద్రగడ అరెస్టు నిరసిస్తూ కిర్లంపూడిలో బైఠాయించి ఆందోళన జరిపారు.

పోలీసుల భారీ బందోబస్తు: కాపు ఉద్యమనేత ముద్రగడ ఛలో అమరావతి పాదయాత్రకు దిగడం అనంతరం పోలీసులు అదుపులోకి తీసుకోవడం వంటి సంఘటనల నేపథ్యంలో ప్రత్తిపాడులో పోలీసులు మోహరించారు. పారెస్టు చెక్‌పోస్టు సెంటర్, గోవిందపురం కొండ జంక్షన్, సంతోషిమాత ఆలయ ప్రదేశంతో పాటు, అంబేద్కర్ కళామందిరం సెంటర్‌లో ఎస్ఐ ఎం.అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కిర్లంపూడి వైపు వాహనాలు వెళ్లకుండా మళ్లించారు. ముద్రగడ అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీని ముమ్మరం చేశారు.

శంఖవరం: కాపు ఉద్యమనేత ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా ఆయన మద్దతుదారులు కిర్లంపూడికి వెళ్లారు. పాదయాత్రకు వెళ్లిన వారిలో పర్వత జిజ్జిబాబు, రేలంగి నాగేశ్వరరావు, చింతమనీడి చక్రరావు, ఆచంట వెంకటేశ్వరరావు, పడాల సతీష్, బోణం పణి తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: మాజీ మంత్రి ముద్రగడ ఉద్యమానికి మద్దతుగా ఆదివారం ఏలేశ్వరంలో ఆయన మద్దతుదారులు ర్యాలీ జరిపారు. తెలగ కాపు సంక్షేమ సంఘం మండల నాయకులు గోపు వెంకట్రావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ముద్రగడ అనుచరులు ముందుగా పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. ఎన్నికల ముందు కాపుల సంక్షేమం కోసం టీడీపీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బాలాజీచౌక్ సెంటర్‌లో ధర్నా, రాస్తారోకో వంటి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఏలేశ్వరం నుంచి తిరుమాలి, యర్రవరం గ్రామాల మీదుగా కిర్లంపూడి వరకు ర్యాలీ చేపట్టారు. కిర్లంపూడిలో ఆయన్ను కలిసి ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గోపు వెంకట్రావు, చిక్కాల కొండబాబు, కామన నాగప్రసాద్, వీరరెడ్డి దొరబాబు, పంతం పెదకాపు, మోటేపల్లి వెంకటేశ్వర్లు, చిక్కాల లక్ష్మణరావు, కంబాల మహవిష్ణు, పలివెల రాంబాబు, వీరంరెడ్డి అప్పలరాజు, వడ్డి దుర్గాబాబు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ లీగల్ పారా వలంటీర్లతో జడ్జి, అధికారులు

సమాజాభివృద్ధికి పారా లీగల్ వలంటీర్లు దోహదపడాలి

ప్రత్తిపాడు: సమాజాభివృద్ధికి పారా లీగల్ వలంటీర్లు దోహదపడాలని ప్రత్తిపాడు జడ్జి ఆర్.శ్రావణ్‌కుమార్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు జరిగిన పారా లీగల్ వలంటీర్ల శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. జడ్జి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందేందుకు వలంటీర్లు దోహదపడాలన్నారు. అనంతరం బాల్య వివాహాలు, చట్టాలు, లోక్ అదాలత్ కేసుల పరిష్కారం తదితర అంశాలపై పలువురు న్యాయవాదులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా వీర్రాజు, సీనియర్ న్యాయవాదులు పిల్లి బలరాముడు, పుల్లయ్య, గౌరీశంకర్, సుబ్రహ్మణ్యం, అడారి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పట్టాలమ్మ తల్లి పండుగ

శంఖవరం: ఎస్.జగ్గంపేట గ్రామంలో పట్టాలమ్మ పండుగ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతైన పట్టాలమ్మ తల్లి పండుగను ప్రతీఏడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది ఆవరణలో చలువ పందిళ్లు, విద్యుత్తు దీపాలంకరణలు గావించారు. అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామంలో పాడిపంటలు వృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



సిరిపురంలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

ఘనంగా గణపతి నవరాత్రులు

ఏలేశ్వరం: మండలంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సిరిపురం గ్రామం పెరుమాళ్ల స్తంభం వీధిలో గల గణపతి మందిరం వద్ద వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రత్తిపాడుకు చెందిన వేణుగోపాల మహిళా కళాకారుల కోలాట బృందం భక్తిగీతాలను ఆలపిస్తూ కోలాట ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని కృష్ణాలయం వద్ద గల గణపతి మందిరం వద్ద ముగ్గుల పోటీలను నిర్వహించగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో బడిపాటి సౌజన్య, టిబిరిశెట్టి రమ్య, అచ్చే వెంకటలక్ష్మి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు దక్కించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ కాళ్ల నూకరత్నం, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, అనపర్తి భాను, వెలుగురి హరేరామ్, కొత్త ప్రభాకరరావు, గోగుల లక్ష్మీనారాయణ, సోమ సూర్యుడు, టిబిరిశెట్టి బుజ్జి, బొబ్బర వీరభద్రరావు తదితర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ప్రదర్శనలు తిలకించడంతో పాటు విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.



ఆకట్టుకుంటున్న గణపతి విగ్రహాలు

శంఖవరం: మండలంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కొంతమంది భారీ ప్రతిమలను నిలిపి ప్రతిభ చాటుతుండగా, వైవిధ్యమైన ప్రతిమలతో ఆకట్టుకునే విధంగా చేస్తున్నారు. నెల్లిపూడిలో యువకులు మొక్కజొన్నలతో వినాయక ప్రతిమను సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన చిత్రకారుడు నక్కా చక్రరావు ప్రతిమను సుందరంగా తీర్చిదిద్దారు. వినాయక ప్రతిమలు వైవిధ్యభరితంగా ఉండడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ గ్రామాల నుంచి వస్తున్నారు. శంఖవరంలో మట్టి వినాయకుళ్ని తయారు చేసిన చిన్నారులకు పర్వత జానకమ్మ బహుమతుల ప్రదానం చేశారు.

మదర్‌థెరిసా సేవలు చిరస్మరణీయం

ఏలేశ్వరం: మానవతామూర్తి, భారతరత్న అవార్డు గ్రహీత దివంగత మదర్‌థెరిసా 107వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఏలేశ్వరంలో సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంఎన్ఎస్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, టీడీపీ మున్సిపల్ కౌన్సిలర్ మూది నారాయణస్వామి, స్నేహ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ దాడిశెట్టి వీరబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ట్రస్టు ప్రతినిధులు రెండో రోజు మదర్ థెరిసా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఆరవ వార్డు నందివీధి కాలనీ ప్రాంతంలో అనారోగ్యంతో బాధపడుతూ ఎటువంటి ఉపాధి, ఆసరా లేక జీవనోపాధి కోసం అనేక కష్టాలు పడుతున్న సగరపు సువార్త, మేరి అనే పేదకుటుంబానికి తమ వంతు సహాయంగా ట్రస్టు చైర్మన్లు 25 కిలోల బియ్యంతో పాటు కొంతమేర నగదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోరాడ రాజు, పాలూరి గణేష్, ఒమ్మి కృష్ణ, మజ్జి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో పేద కుటుంబానికి బియ్యం పంపిణీ చేస్తున్న ట్రస్టు చైర్మన్లు

మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

రౌతులపూడి: శృంగవరం మాజీ సర్పంచ్ కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు బంధువు యామన రామకృష్ణారావు గుండెపోటుతో మృతి చెందారు. వైజాగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రెండుసార్లు శృంగవరానికి సేవలు అందించారు. యామన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ తదితరులు పరామర్శించారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఆనందో బ్రహ్మ
జయశ్రీ	అర్జున్ రెడ్డి

కత్తిపూడి:

సత్యనారాయణ	వివేకం, నేనే రాజు నేనే మంత్రి

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

గుత్తులుగా ద్రాక్ష

గోకవరం: ద్రాక్ష పంటను ఇక్కడి వాతావరణానికి అనుకూలంగా మార్చి పండించాడో రైతు. గోకవరం మండలం రంపయర్రంపాలేనికి చెందిన ఉంగరాల ఆంజనేయులుకు గ్రామ శివారున కోళ్ళఫారమ్ ఉంది. అక్కడ ఖాళీ భూమిలో ద్రాక్ష మొక్క పెంచాడు. మూడేళ్ల ఆ తరువాత మొక్కకు గుత్తులు గుత్తులుగా కాయలు కాశాయి. ద్రాక్ష గుత్తులను చూసేందుకు స్థానికులు ఆసక్తి కనబరుస్తున్నారు.



విద్యుదాఘాతానికి గురై వ్యక్తి దుర్మరణం

కిర్లంపూడి: మండలంలోని చిల్లంగిలో విద్యుదాఘా తానికి గురై ఆదివారం ఓ వ్యక్తి మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. చిల్లంగిలోని ఎస్సీ పేటకు చెందిన పిట్టా రాజబాబు(37) కాల్వగట్టు వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో తెగిపడిన విద్యుత్ వైరుకు తగిలి విద్యుదాఘాతనికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి పామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



మృతుడు పిట్టా రాజబాబు



పోటీలు ప్రారంభిస్తున్న కోర్పు లచ్చయ్యదొర

కబడ్డీ పోటీలు

గండేపల్లి: స్థానిక బస్టాండ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను టీడీపీ జిల్లా నాయకులు కోర్పు లచ్చయ్యదొర, గండేపల్లి ఉపసర్పంచ్ మద్దిపట్ల రామకృష్ణ, సాయి కబడ్డీ పోటీలు ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో ఐదు మండలాల నుంచి జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు తెలుపుతున్నారు. వినాయక చవితి సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.



పాదయాత్రగా వెళుతున్న అనుచరులు

ముద్రగడకు మద్దతుగా అనుచరుల పాదయాత్ర

గండేపల్లి: మండలంలోని ఉప్పలపాడు గ్రామం నుంచి ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు మద్దతుగా గెడ్డం దొరబాబు ఆధ్వర్యంలో అనుచరులు పాదయాత్ర చేశారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్ర ప్రారంభించిన విషయం తెలుసుకున్న అనుచరులు ఉప్పలపాడు, మల్లేపల్లి తదితర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో కిర్లంపూడి తరలివెళ్లి ముద్రగడతో పాటుగా పాదయాత్రలో నడిచారు.

ప్రమాదకరంగా జాతీయరహదారి మలుపు



మురారిలో జాతీయ రహదారిపై రెండవ డివైడర్ వద్ద భయానకంగా ఉన్న మలుపు

గండేపల్లి: మండలంలోని మురారిలో జాతీయ రహదారిపై రెండవ డివైడర్ వద్ద మలుపు భయంకరంగా మారింది. ఈ మలుపు పెద్దదిగా కావడం.. చెంతనే డివైడర్ ఉండడం ఆ ప్రాంతంలో జనసంచారం కూడా ఎక్కువగా ఉంటోంది. మలుపు వద్దకు వచ్చేసరికి డివైడర్ నుంచి దాటే వాళ్ల వాహనాలు గుర్తించక పోవడం, వాహనదారులు డివైడర్ దాటే వారిని గమనించక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై ఎన్నోసార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు చెబుతున్నారు. లైబ్రరీ, గుబ్బాలమ్మగుడి, టీడీపీ కార్యాలయం ఉండడంతో జనం ఎక్కువగా ఉంటారు. బ్లాక్ స్పాట్‌గా అధికారులు గుర్తించడం, పంచాయతీలో తీర్మానం పెట్టినా ప్రభుత్వం పట్టించుకోలేదు. తక్షణం ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు

జన్మభూమి కమిటీ సభ్యుడు ఉండవిల్లి శ్రీను

మురారి మలుపు వద్ద ప్రమాదాలు జరగడంతో అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. మలుపు వద్ద డివైడర్‌ను పెంచి రోడ్డు విస్తరించాల్సి ఉంది. ఈ విషయం ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం ఎటువంటి ఫలితం లేదు. హైవే అధికారులు స్పందించాలి.

జాతీయ రహదారిపై తగ్గని ప్రమాదాలు

● **బ్లాక్‌స్పాట్‌లు గుర్తించి వదిలేసిన హైవే, పోలీసు అధికారులు**

జగ్గంపేట: జాతీయరహదారిపై ప్రమాదాలు తగ్గడంలేదు. ఏరోజుకారోజు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రమాదాలు నివారించడానికి హైవే నిర్వహణ, పోలీసు అధికారులు ముందుకొచ్చి జాతీయ రహదారిపై ఏ ఏ చోట్ల అధిక ప్రమాదాలు జరిగాయో గుర్తించి అక్కడ బ్లాక్ స్పాట్ బోర్డులు, ప్రతీ డివైడర్ వద్ద ఇసుక పీపాలు ఏర్పాటు చేశారు. అయినా సరే ఎక్కడా ప్రమాదాలు నివారించలేకపోయారు. అధికారులు తీసుకుంటున్న నివారణ చర్యలు నామమాత్రంగా ఉండడంతో ప్రమాదాలు తగ్గడం కంటే పెరుగుతున్నాయి. సరైన ప్రణాళికలు లేకపోవడంతోనే ప్రమాదాలు తగ్గడంలేదని వాహనదారులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. అనధికార డివైడర్లు, మలుపులు, లైటింగ్ లేని ప్రాంతాల వద్దే అధికంగా ప్రమాదాల జరుగుతున్నాయి. జగ్గంపేట పోలీస్ సర్కిల్‌లో గండేపల్లి మండలం మురారి నుంచి కిర్లంపూడి మండలం సోమవరం వరకు 30కిలోమీటర్ల జాతీయరహదారిని ఆనుకుని పదికిపైగా గ్రామాలున్నాయి. ఈ గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం జాతీయరహదారిపై నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. అధిక సంఖ్యలో జాతీయరహదారిపై ప్రమాదాలు జరుగుతుండడంతో ఈ గ్రామస్థులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. జాతీయరహదారిపై ప్రయాణమంటేనే భయపడుతున్నారు. ఇప్పటికైనా హైవే, పోలీసు అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు సరైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



హైవే ప్రమాదంలో గాయపడిన వ్యక్తి (ఫైల్)



బావులు కనుమరుగు!

జగ్గంపేట: పూర్వకాలం మంచి నీరు కావాలంటే ఊరు శివారున ఉండే బావులే దిక్కు. గ్రామంలో ప్రతీ ఒక్కరూ ఉదయం, సాయంత్రం సమయాల్లో బిందెలు, బకెట్లతో ఆ బావుల వద్దకు వెళ్లి నీళ్లు తోడుకుని ఇళ్లకు తెచ్చుకుని మంచినీటిగా, వాడకానికి వాడేవారు. అప్పట్లో బావి నీరు తాగడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు కూడా. ఏ కాలంలోనైనా నూతి ఎండిపోకపోవడం ఒక ఎత్తైతే ఎంతో సురక్షితంగా, పరిశుభ్రంగా, చల్ల చల్లగా ఉండే నీటిని ప్రతీ ఒక్కరూ ఇష్టపడేవారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో నీటి కోసం అలా నడుచుకుంటూ నూతి వద్దకు కబుర్లు చెప్పుకుని వెళ్లడం అదో సరదాగా ఉండేది ప్రజలకు. కొంతకాలానికి ఊరుశివారున ఉండే బావులను ఎవరింట్లో వారు ఏర్పాటు చేసుకున్నారు. రానురాను డబ్బు మాయలో పడిపోయిన జనం బావుల సంగతి మరిచిపోయారు. ప్రస్తుతం ఏ ఇళ్లు చూసిన కుళాయి కనెక్షన్ తప్పనిసరిగా ఉంటోంది. మరో పక్క కబ్జాల పర్వం కొనసాగుతుండడంతో ఏఒక్క అడుగు ఖాళీగా కనిపించినా కబ్జాచేసి తమ స్థలంలో కలుపుకుంటున్నారు. ఇలా గ్రామ శివారున ఉండే బావులన్నీ కనుమరుగయ్యాయి. ఇళ్లలో ఉండే బావులను సైతం పూడ్చిపెట్టి ఆస్థానంలో భవనాలు నిర్మించేశారు. దీంతో పూర్తిస్థాయిలో బావులు అంతరించిపోయాయి. ఎక్కడో ఒక చోట మాత్రమే కనిపిస్తున్న బావి కూడా పాడుబడిపోయి చెత్తాచెదారాలతో నిండిపోతోంది. ఆనాడు ఎంతో కష్టపడి తవ్విన బావులను పూడ్చివేయడం పట్ల పెద్దలు బాధపడుతున్నారు. అప్పట్లో ఈ బావిలో నీరు తాగామని చెప్పుకునే రోజుల నుంచి అప్పట్లో ఇక్కడే ఈ బిల్డింగ్ కింద బావి ఉండేదని చెప్పుకునే స్థితిలో ప్రస్తుత పరిస్థితులున్నాయి. మచ్చుకైన గ్రామంలో ఒక్క బావి కూడా సరైనది లేకుండాపోయింది. కనుమరుగవుతున్న పురాతన బావులను సంరక్షించాలని పెద్దలు కోరుతున్నారు.

కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

జగ్గంపేట: కాకినాడలో పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి రోడ్ షోకి జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మరోతి శివగణేష్ ఆధ్వర్యంలో 200 మోటారుసైకిళ్లపై ర్యాలీగా ఆదివారం బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వత్సవాయి బాబు, అడబాల కుందరాజు, నక్కా సత్తిబాబు, ఏవీ సుధాకర్, గుర్రాల రత్నాజీ, కొండా శ్రీను, నకిరెడ్డి ప్రసాద్, వడ్లపాటి జయబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి నవరాత్రులు

గండేపల్లి: గణపతి నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. చిన్నారులు, యువత, పెద్దలు విగ్రహాల వద్దకు చేరుకుని సందడి చేస్తున్నారు. మల్లేపల్లిలో సరస్వతి పబ్లిక్ స్కూల్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడిని కరస్పాండెంట్ చింతల రాంబాబు, సూర్యప్రకాశ రావు ఆదివారం గణపతి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా ఊరేగింపుగా తీన్‌మార్, కోలాట నృత్యాలు, డప్పులతో వినాయకుడిని పుష్కరకాలువలో నిమజ్జనం చేశారు.





మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టిన నిరవధిక పాదయాత్ర ఆదివారం ఆకస్మికంగా ప్రారంభమైంది. సీఎం, ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు కాకినాడ ఎన్నికల పర్యటనకు రావడంతో పోలీసులు అక్కడికి బందోబస్తుగా వెళ్లారు. ఇదే అదనుగా ముద్రగడ పాదయాత్రను కొనసాగించారు. పోలీ సులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ముద్రగడ అనుచరులు పోలీసులతో వాగ్వాదం చేశారు. మరి కొన్ని చోట్ల ఆయన మద్దతుదారులు ఆందోళనలకు దిగారు.

- కిర్లంపూడి/జగ్గంపేట

● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్ -1	జయ జానకి నాయక
స్క్రీన్ -2	వివేకం
రాజవేణి	వీఐపీ 2
కృష్ణవేణి	నేనే రాజు నేనే మంత్రి
వెంకటరత్నం	మన్మథయుద్ధం
శ్రీ నాగేశ్వరా	అర్జున్ రెడ్డి

వ్యవసాయశాఖ కార్యాలయంలో చోరీ

గండేపల్లి: స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. వ్యవసాయశాఖ కార్యాలయం గ్రామ శివారున ఉండడం అక్కడ జనసంచారం లేకపోవడంతో గుర్తుతెలియని దుండగులు కార్యాలయంలో ఉన్న ఆయిల్ ఇంజన్లు, మోటార్లు దొంగలించుకుపోయారు. రూ.16వేలు మోటారు దొంగలించగా ఆయిల్ ఇంజన్‌ను పట్టుకెళదామని చూసినప్పటికీ అది ఎక్కువ బరువు ఉండడంతో కార్యాలయం బయట వదిలేశారు. ఈ సమయంలో స్థానికులు అక్కడికి చేరుకోవడంతో దుండగులు పరారయ్యారు. ఆదివారం విషయం తెలుసు కున్న ఏడీఏ తిరుపతయ్య, ఏవో విశ్వనాథం కార్యాలయాన్ని సందర్శించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్నమాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.
- కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.
- బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావి కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన

జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. భాతంసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి



సైలెంట్ ప్లీజ్!

(ఒకటవ పేజీ తరువాయి)

పడుతున్నారు. ఆదివారం చంద్రబాబు, జగన్‌ల ఎన్నికల ప్రచారం జగన్నాధపురంలో ప్రధానంగా సాగించారు. అయితే మత్యకార సామాజికవర్గం అధికంగా ప్రభావితం చేసే మెజారిటీ డివిజన్లు ఉన్న ఈ ప్రాంతంపై పట్టు సాధించే క్రమంలో ఎడతెరిపిలేని ప్రచారంతో పాటూ, కుల సమీకరణాలతో ఒక కొలిక్కి తెచ్చుకోగలిగామని అధికార పార్టీ భావిస్తోంది. దీనికి తోడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం తమ పార్టీకి మత్యకారులు ప్రధాన అండని ప్రకటించడంతో టీడీపీ వర్గాల్లో మరింత జోష్‌ను పెంచింది. ఎన్నికల ప్రక్రియ ఆరంభం నుంచీ అధికార పార్టీలో ఉన్న కొద్దిపాటి అసంతృప్తినీ క్యాష్‌చేసుకోవాలన్న ప్రతిపక్షాల ఎత్తులు ఆదివారంతో పటాపంచలయ్యాయి. మత్యకారులకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటూ వచ్చిందనే చంద్రబాబు పర్యటనతో కార్యకర్తల్లో హుషారును కలిగించింది. ఇక జగన్ ప్రచారంలో భాగంగా అన్నమ్మఘాటీ ప్రాంతంలో రోడ్‌షో చేశారు. కాంగ్రెస్ నేత రఘువీరా కూడా పలు ప్రాంతాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఇదిలా ఉండగా ఇన్‌చార్జులుగా ఉన్న నేతలంతా ఆదివారం సమీక్షల్లో మునిగి తేలారు. తమ పార్టీకి ఎన్ని అనుకూలంగా ఉన్నాయి, తాజా పరిస్థితులేమిటి అనే దానిపై అంచనాలు కట్టాయి. అలాగే ప్రధాన పార్టీలు ఓట్ల కొనుగోలుకు తెరలేపాయి. ఐదు వందల నుంచి రెండు వేల వరకు ఒక్కో ఓటుకు అందించడం జరుగుతోంది. రెండు ప్రధాన పార్టీలు ఈ రకమైన సొమ్ముల పంపిణీకి దిగాయి. డబ్బు పంపిణీతో ఆఖరి అంకం కూడా మొదలైనట్టే. దీనివల్ల కూడా ఓటింగ్‌లో విపరీతమైన ప్రభావం చూపే అవకాశం ఉన్నందున పకడ్బందీగా ఈ పనిలో నిమగ్నమయ్యారు. పార్టీ అభ్యర్థులు ఈ పనిలో ఉండగా, ఎవరు గెలుస్తారనే దానిపై బెట్టింగులు ఊపందుకున్నాయి. నగరంలో ఏ పార్టీ గెలుస్తుందన్న దగ్గర నుంచి ఏ అభ్యర్థి విజయం సాధిస్తాడనే వరకు రకరకాల రూపాల్లో పందాలు కడుతుండడం విశేషం.

జోష్!

(ఒకటవ పేజీ తరువాయి)

ప్రజలు ఆలోచనలో పడ్డారు. ఇదే సమయంలో చంద్రబాబుపై జగన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు.. చంద్రబాబును కాల్చి చంపాలి.. ఉరితీయాలి.. రాళ్లతో కొట్టాలి.. బట్టలూడదీయాలి.. అంటూ నంద్యాలలో జగన్ చేసిన వ్యాఖ్యలను సీఎం చంద్రబాబు కాకినాడ సభలలో పదేపదే చేసిన ప్రస్తావన హైలైట్ అయినట్టు చెబుతున్నారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలలోనూ, సామాన్య జనంలో చర్చ సాగుతోంది. పార్టీలతో సంబంధంలేకుండా తటస్థంగా ఉన్న వారిలోనూ ఆలోచన రేకెత్తిస్తున్నాయి. ప్రశాంతంగా ఉన్న కాకినాడను పులివెందులుగా మారుస్తాడంటూ టీడీపీ నేతలు జగన్‌పై చేస్తున్న వ్యతిరేక ప్రచారం కూడా కాకినాడ ప్రజలను ఆలోచింప చేస్తున్నాయి. ఇదిలా ఉంటే జిల్లాలో వివిధ సామాజిక వర్గాల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, కాపు సామాజిక వర్గ రిజర్వేషన్ల అంశం, స్మార్ట్‌సిటీ అభివృద్ధి వంటి అంశాలపై ఆదివారం సీఎం చంద్రబాబు సామర్లకోట మండలం అచ్చంపేటలో ఓ ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమావేశంలో చర్చకు వచ్చాయి. అక్కడ నుంచి రోడ్‌షో నిర్వహించారు. అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన మహిళా సదస్సుకు అనూహ్య స్పందన లభించింది. అనంతరం జగన్నాథపురంలో చంద్రబాబు రోడ్‌షోలో పాల్గొన్నారు. మత్స్యకారులు, ఇతర వర్గాలలో చంద్రబాబు ప్రసంగాలకు విశేష స్పందన వచ్చింది.

● అభివృద్దే బాబు నినాదం..

అభివృద్ధి కావాలా? అరాచకం కావాలా? అంటూ చంద్రబాబు ప్రతిచోటా వైసీపీ ఆగడాలను ఎండగట్టారు. ప్రశాంతంగా ఉన్న కాకినాడ నగరంలో వైసీపీ వాళ్లు వస్తే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారంటూ అప్రమత్తం చేశారు. స్మార్ట్‌సిటీ అభివృద్ధి గురించి పదే పదే ప్రస్తావించారు. పందులు, పరిశుభ్రత విషయంలో శ్రద్ధ తీసుకుంటానని చంద్రబాబు కార్పొరేషన్ ఓటర్లకు హామీ ఇచ్చారు.

● జగన్ రోడ్‌షోతో వైసీపీకి ఊపిరి..

వైసీపీ అధినేత జగన్ నిర్వహించిన రోడ్‌షోతో ఆ పార్టీ అభ్యర్థులకు ఊపిరిపోసినట్లయింది. నంద్యాల ఎన్నికల అనంతరం టీడీపీ శ్రేణులు, టీడీపీ, బీజేపీ ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో తొలుత వైసీపీ శ్రేణులు నైరాశ్యంలో ఉన్నాయి. జగన్ పర్యటన ఉంటుందోలేదోనన్న అనుమానం ఆ పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగించింది. ఎట్టకేలకు జగన్ రోడ్‌షోతో ఆ పార్టీలో ఉత్సాహం రేకెత్తింది.

సముద్రం సాక్షిగా సీఎంను
బంగాళాఖాతంలో కలిపేయాలి

చంద్రబాబుపై జగన్ నిప్పులు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): మాయమాటలు చెబుతున్న చంద్రబాబును సముద్రం సాక్షిగా బంగాళాఖాతంలో కలిపేయాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దుయ్యబట్టారు. సీఎం చెబుతున్నవన్నీ అబద్దాలని, ఎన్నో హామీలు చేసి అమలు చేయడం లేదని విమర్శించారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదివారం కాకినాడ అన్నమ్మఘాటీలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమ్మఘాటీ సెంటర్ నాలుగు రోడ్ల కూడలిలో జగన్ ప్రసంగించారు. ఒకే ఎజెండాతో టీడీపీపై విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టారు. మూడున్నరేళ్ల టీడీపీ పాలనలో చంద్రబాబు ప్రజలను మోసం చేశారని, మళ్లీ ఈ ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేస్తే మోసపోతారని పదేపదే ప్రస్తావించారు. కాకినాడ కార్పొరేషన్‌లో తమ అభ్యర్థులను గెలిపిస్తే, ఏడాదిలోగా అసెంబ్లీ ఎన్నికలు వస్తాయని, అప్పుడు వైసీపీయే పాలనలో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అప్పటికీ కార్పొరేషన్ పాలన ఏడాదిన్నర పూర్తవుతోందని, రాష్ట్రంలో వైసీపీ మూడున్నరేళ్లపాటు అధికారంలో ఉంటుందని, ఎవరికి ఓటు వేస్తారో తేల్చుకోవాలన్నారు.

టీడీపీపై విశ్వాసం లేదు

ఈ మూడున్నరేళ్ల టీడీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారని, ఆ పార్టీపై వి శ్వాసం లేదని జగన్ పేర్కొన్నారు. మండుటెండలో తనను చూడ్డానికి వచ్చిన జనాన్ని చూస్తుంటే ఈ విషయం తేటతెల్లమవుతుందన్నారు. వచ్చిన జనాన్ని చూసి ఈ ఎన్నికల్లో వైసీపీ గుర్తు ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. ఓటేసే ముందు మరోసారి గుర్తు గుర్తు చేస్తున్నానని చెబుతూ పక్కనే ఉన్న ఓ కార్యకర్త నుంచి ఫ్యాన్ తీసుకుని ఇదే మన గుర్తు అని తిప్పి చూపారు.

డైరీఫారం సెంటర్‌లో

అన్నమఘాటీ సభానంతరం సాయంత్రం 3 గంటలకు స్థానిక సాంబమూర్తినగర్ డైరీఫారం సెంటర్ వద్దకు జగన్ రోడ్‌షో ప్రచారం చేసుకుంటూ వెళ్లింది. అన్నమఘాటీ దగ్గర పల్చగా ఉన్న జనం, డైరీఫారం సెంటర్ వద్దకు చేరేసరికి పెద్దఎత్తున జనాలు సమీకరించడంతో నాలుగు రోడ్ల జంక్షన్ కిక్కిరిసి కనిపించింది. సభనుద్దేశించి జగన్ మాట్లాడారు. దోమలపై దండయాత్ర అని చెప్పి కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాకినాడలో పర్యటించిన ఆయన ఇప్పుడు ఇక్కడ జనాలకు ఏం సమాధానం చెబుతారన్నారు. నగరంలో ఎక్కడ చూసినా అపరిశుభ్ర వాతావరణమే నెలకొందని విమర్శించారు. స్థానిక పాలన సుపరిపాలనగా కాకినాడలో అడుగు పెట్టాలంటే స్థానిక ఎమ్మెల్యే కొండబాబు అరాచకాలను ప్రజలు నిలదీయాలన్నారు. దీనికి జరగబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలన్నారు. సాధారణంగా బహిరంగ సభలకు తరలించే మాదిరిగా ఈ రోడ్‌షో కోసం ఇతర ప్రాంతాల నుంచి లారీలలో జనాన్ని తరలించడం విశేషం. రోడ్ షోలో జగన్ వెంట ఎంపీ విజయసాయిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, పినిపే విశ్వరూప్, సినీ నటుడు విజయచందర్, నాయకులు చలమలశెట్టి సునీల్, ముత్తా శశిధర్, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, వేణు, పాల్గొన్నారు.

మినీ లోకం



ఉపరాష్ట్రపతి వెంకయ్యకు
శిల్పి వడయార్ బహుమతి

కొత్తపేట: భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు ప్రముఖ శిల్పి రాజ్‌కుమార్ వడయార్ తాను రూపొందించిన చిత్రాన్ని బహుమానంగా ఇచ్చారు. వెంకయ్యనాయుడి చిత్రాన్నే ఇవ్వడంతో ఆసక్తిగా తిలకించి ఆనందం వ్యక్తం చేసినట్టు శిల్పి రాజ్‌కుమార్ వడయార్ తెలిపారు.



వెంకయ్యకు చిత్రపటాన్ని బహూకరిస్తున్న శిల్పి వడయార్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్ లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గణేశ్ మారాజ్‌కీ జై

మండపాల్లో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు

ఆకట్టుకుంటున్న వినూత్న విగ్రహాలు, నమూనాలు

ఉత్సాహంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు



అమలాపురం : తొమ్మిది రకాల నాణేలతో తొమ్మిది అడుగుల లక్ష్మీగణపతి

● చాక్లెట్ గణేష్..



గొల్లప్రోలు : ఈబీసీ కాలనీ మండలపరిషత్ పాఠశాల వద్ద తొమ్మిది రకాల 20వేల చాక్లెట్లతో తయారు చేసిన వినాయకుడు

● వెండి కొండ..



కడియం : మండలంలో వీరవరంలో వెండి ఆభరణాలతో అలంకరించిన మట్టి వినాయకుడి

● ఐశ్వర్యకారణాయ నమః



బిక్కవోలు : కరెన్సీ అలంకరణలో పూజలు అందుకుంటున్న భారీ లంబోదరుడి విగ్రహం



అంబాజీపేట : తహసీల్దార్ కార్యాలయం వద్ద కుంకుమ అలంకారంలో శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారు

● విఘ్నరాజాయ నమః



ఆలమూరు : చెముడులంకలో ఏర్పాటుచేసిన భారీ గణపతి విగ్రహం

చింతూరు : శబరి నదిలో నిమజ్జనానికి విగ్రహాన్ని తీసుకువెళుతున్న చిన్నారులు



యానాం : మయూర వాహనంపై ఊరేగుతున్న పిళ్లయ్యార్ స్వామి వారు



● ఉండ్రాలయ్యా.. దండాలయ్యా..

కరెన్సీనోట్లతో.. బాలభక్త గణపతి..

ఉప్పలగుప్తం: నంగవరం పంచాయతీ కార్యాలయం వద్ద బాలభక్త గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం గుర్లింక వీరాస్వామి ధనసహాయంతో అన్నసమారాధన నిర్వహించారు. రూ.2వేలు, రూ.500 కరెన్సీనోట్లతో బాలభక్త గణపతిని అలంకరించి భక్తులు ఉత్సవం జరుపుకున్నారు. ఈ నోట్ల విలువ రూ.10లక్షలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్లింక చిన్న, గుర్లింక వెంకన్నబాబు, కామిశెట్టి చిన్ని, గుర్లింక చంటి, దొడ్డిపట్ల దుర్గారావు, గుర్లింక వీరన్న, పోలిశెట్టి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



కరెన్సీనోట్ల అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్న బాలభక్త గణపతి

బలపడుతున్న ఐఎన్‌ఏ

గుర్తింపు తీసుకువస్తున్న అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం

ఐఎన్‌ఏ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంకు జాతీయ సమ్మేళన్ అవార్డు



అవార్డునందుకుంటున్న ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం

కడియం: ఇండియన్ నర్సరీమెన్ అసోసియేషన్ పటిష్టం దిశగా కొనసాగుతోంది. దీనికి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పల్ల సుబ్రహ్మణ్యం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నర్సరీల సభ్యత్వాలు పెంపొందించడంతోపాటు సంస్కరణల దిశగా అడుగులు వేస్తున్నారు. గూడ్స్ సర్వీస్ టాక్స్ (జీఎస్టీ విధానం) మినహాయింపు కోసం పలురంగాలు తీవ్రమైన ప్రయత్నాలు చేసినప్పటికీ ఐఎన్‌ఏ తరపున అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం ఆ దిశగా ప్రయత్నించి నర్సరీ రంగానికి జీఎస్టీ భారం లేకుండా చేసి విజయవంతం సాధించారు. ఈ చర్య ఇండియన్ నర్సరీమెన్ అసోసియేషన్‌కు మంచి గుర్తింపును తీసుకురావడంతో పాటు అసోసియేషన్ పటిష్టతతను రుజువు చేసింది. ఈ గుర్తింపే ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యంకు జాతీయ ఉత్తమ సమ్మేళన్ అవార్డు-2017 (నేషనల్ అగ్రి ప్రెన్యూర్స్ సమ్మిట్ 2017')ను అందించింది. న్యూఢిల్లీలో జాతీయ, అంతర్జాతీయ, వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు హాజరైన కార్యక్రమంలో నెదర్లాండ్ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఆనంద్ క్రిష్ణన్ ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యంకు ఈ అవార్డును అందచేశారు. సుబ్రహ్మణ్యంకు ఈ అవార్డు రావడంపట్ల ప్రజాప్రతినిధులు, నర్సరీరైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

రూ.25 వేలు పలికిన లడ్డూ

ఉప్పలగుప్తం: ఎస్.యానాంలో ఆదివారం విజయగణపతి ఆలయం వద్ద యువత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గణపతి లడ్డూను వేలం వేశారు. గ్రామానికి చెందిన డాక్టర్ మేడిది చిట్టిబాబు రూ.25వేలకు లడ్డూను దక్కించుకున్నారు. గణపతికి నివేదించిన ప్రత్యేక ఫలాన్ని చిరంజీవి యువత జిల్లా ఉపాధ్యక్షుడు చీకట్ల శ్రీను రూ.2 వేలకు దక్కించుకున్నారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో దంగేటి చిట్టిబాబు, పలచోళ్ల పద్మనాభం, చీకట్ల బుజ్జి, మేకల నానాజీ, త్సవటపల్లి నాయుడు, జానకిరామయ్య, డి.దుర్గాప్రసాద్, బాబి, ప్రసాద్ పాల్గొన్నారు.

భీమనపల్లిలో రేపు తెలుగు వెలుగు

ఉప్పలగుప్తం: గిడుగు రామ్మూర్తిపంతులు జయంతి సందర్భంగా ఈనెల 29న భీమనపల్లి శ్రీమతి శిరంగు రంగనాయకమ్మ జిల్లాప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసినట్టు రాజపత్ర ప్రధానోపాధ్యాయుడు సత్తి సత్యకృష్ణ తెలిపారు. తెలుగువెలుగు కార్యక్రమంలో భాగంగా అష్టావధాన ప్రక్రియను ఏర్పాటు చేశామన్నారు. శతావధాని శ్రీమతి ఆకెళ్ల బాలభాను అవధానం నిర్వహిస్తారన్నారు. కేవీ ప్రభాకరశర్మ నిషిద్ధాక్షరి నిర్వహించగా శతకకవి గొలకోటి శ్రీనివాస్ సమస్యాపూరణం చేస్తారన్నారు. శ్రీమతి తోపెల్ల రామలక్ష్మి దత్తపదిని, జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఆశువును, తీతపాటి కృష్ణమూర్తి వర్ణనను నిర్వహిస్తారన్నారు. మండలీక ఆదినారాయణ అప్రస్తుత ప్రసంగం చేస్తారన్నారు. డీసీసీబీ మాజీ ఛైర్మన్ శిరంగు కుక్కుటేశ్వరరావు, ఎంపీపీ శిరంగు రాజా, జడ్పీటీసీ దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, సర్పంచ్ ఆకేటి అనంతలక్ష్మీబాబులు, ఎంపీటీసీ జంపన పావని, పీఏసీఎస్ అధ్యక్షుడు శిరంగు సత్తిరాజు, ఎస్ఎంసీ ఛైర్మన్ ఆకేటి వెంకట్రావు, ఎంఈవో ఆకుల మంగపతిరావుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. తెలుగుభాషాభిమానులందరూ కార్యక్రమంలో పాల్గొని అవధాన ప్రక్రియను విజయవంతం చేయాలని ప్రధానోపాధ్యాయుడు కోరారు.

లక్ష్మీ గణపతికి విశేష పూజలు



అమలాపురం రూరల్: బండారులంక బిళ్లవారివీధిలో వేంచేసియున్న శ్రీలక్ష్మీగణపతికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అయిదు అడుగుల మట్టి వినాయకుని విగ్రహాన్ని దర్శించుకుని స్వామి ఆశీస్సులు పొందేందుకు భక్తులు బారులు తీరారు. విద్యార్థులు దూర్వార్చన పూజ నిర్వహించారు. శ్రీశ్రీనివాసా బాలమిత్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చింతపట్ల బాబు, లక్కింశెట్టి ఫణిరాజు, అంకం పెదరాజు, బిళ్ల విశ్వేశ్వరరావు(విస్సురాజు) తదితరులు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 వివేకం
స్క్రీన్-2 వీఐపీ-2
గణపతి ప్రేమించే పనిలో ఉన్నా..
రమా నేనే రోజు నేనే మంత్రి
శేఖర్ స్క్రీన్-1 అర్జునX రెడ్డి
స్క్రీన్-2 దర్శకుడు
శ్రీలలిత లై
వెంకటరామ జయ జానకి నాయక
వెంకటరమణ ఫిదా

తెలుగు పద్యంలో వ్యక్తిత్వ వికాసం దాగి ఉంది

రచయిత యర్రాప్రగడ రామకృష్ణ

అమలాపురం టౌన్: తెలుగు పద్యంలో దాగి వున్న వ్యక్తిత్వ వికాసాన్ని వెలికితీసి సమాజానికి అందించాల్సిన బాధ్యత భాషాభిమానులపై ఎంతైనా ఉందని ప్రముఖ పత్రికా రచయిత యర్రాప్రగడ రామకృష్ణ అన్నారు. తెలుగుపద్యం అంటేనే ఎనలేని తియ్యదనం ఉంటుందని అటువంటి తియ్యదనాన్ని నేటి యువతరానికి అందించేందుకు తెలుగుపద్యంలోని వ్యక్తిత్వ వికాసంతో పాటు భావవ్యక్తీకరణను వివరించాల్సిన బాధ్యత ఉందన్నారు. అమలాపురం శ్రీకామాక్షీపీఠం ప్రవచన మందిరంలో ఆంధ్ర పద్య కవితాసదస్సు తరపున పారుపూడి కృష్ణశాస్త్రి అధ్యక్షతన ఆదివారం జరిగిన 55వ సదస్సుకు యర్రాప్రగడ ముఖ్యవక్తగా హాజరయ్యారు. తెలుగుపద్యం-ఆధునికత అనే అంశంపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. తెలుగు పద్యాన్ని అధునాతన అభివ్యక్తీకరణలో బోధించాల్సిన అవసరం అధ్యాపకులపై ఉందన్నారు. నేటి కవులు, అవధానులు తమ రచనల్లో, వ్యాసంగంలో యువతకు తెలుగుదనంపై ఎనలేని అభిమానం కలిగేలా కృషి చేయాలన్నారు. తెలుగుభాష పది కాలాలపాటు నిలవాలంటే అందుకు పద్యమే ఆధారమని అన్నారు. తెలుగు భాషాభిమానులను ఉర్రూతలూగించేలా వీనులవిందుగా రామకృష్ణ ఎన్నో పద్యాలను ఆలపించారు. కార్యక్రమంలో రెమేళ్ల రామసూర్యనారాయణ, తోపెల్ల ప్రభాకరం, మండలీక ఆదినారాయణ, కేవీ ప్రభాకరశర్మ తదితరులు పాల్గొని రామకృష్ణను ఆంధ్రపద్య కవితాసదస్సు తరపున ఘనంగా సత్కరించారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

నేడు శతక సహస్ర సౌరభం

అమలాపురం టౌన్: తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం ఎస్కేబీఆర్ కళాశాలలో ఈనెల 28న శతక సహస్ర సౌరభం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ వక్కలంక కృష్ణమోహన్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరి తెలిపారు. శతక సహస్ర సౌరభంలో భాగంగా తెలుగుబాల శతకం, కుమారశతకం, శ్రీకృష్ణశతకం, హరిజనశతకం, పిల్లీశతకం, బాపూజీ శతకం, మిత్రార్ధ శతకం, వేమన శతకం, సుమతీశతకం, విశ్వయోగి శతకం తదితర పది ప్రధాన శతకాల్లోని వెయ్యికిపైగా పద్యాలను డిగ్రీ విద్యార్థులు పఠిస్తారని కొల్లూరి వివరించారు. భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆంధ్రా బుక్ఆఫ్ రికార్డ్స్‌లో నమోదులో భాగంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కృష్ణమోహన్ వివరించారు.

తొమ్మిది రకాల నాణేలతో గణపతి అలంకరణ

అమలాపురం టౌన్: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని తొమ్మిదిరకాల నాణేలతో తొమ్మిది అడుగుల లక్ష్మీగణపతి అలంకారం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అమలాపురం ఎన్టీఆర్ మార్గ్‌లో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ప్రముఖ నాణేల సేకరణకర్త ఇవటూరి రవిసుబ్రహ్మణ్యం తొమ్మిది అడుగుల లక్ష్మీగణపతి అలంకారానికి కృషి చేశారు. స్థానిక శివాలయం వీధిలోని మోక్షగణపతి ఆలయంలో తొమ్మిదిరకాల నాణేలతో వినాయకుని చిత్రాన్ని అలంకరించారు. చిత్రలేఖనం ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తొమ్మిది అడుగుల వ్యాసంతో లక్ష్మీగణపతిని చిత్రీకరించారు. మోటమర్రి లక్ష్మీగణేష్, మల్లంపల్లి ఉమారాజరాజేశ్వరి, ప్రణవ్, పుత్సా కృష్ణకామేశ్వర్ సహకారంతో లక్ష్మీగణపతి అలంకారం జరిపించారు. ఒక్కపైసా రాగి నాణేలు మొదలుకుని కనుమరుగైన పది పైసలు, 20 పైసలు, పావలాలు, అర్ధరూపాయి నాణేలతోపాటు రూపాయి, రూ.2, రూ.5, రూ.10 నాణేలను వినియోగించి లక్ష్మీగణపతిని తీర్చిదిద్దారు. మరో రెండురోజుల పాటు అలంకారం కొనసాగిస్తామని రవిసుబ్రహ్మణ్యం తెలిపారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మాచిరాజు రవికుమార్, చక్కా సత్యనారాయణమూర్తి తదితరులు సందర్శించి రవిసుబ్రహ్మణ్యం భక్తిని ప్రత్యేకంగా ప్రశంసించారు.



అలంకారానికి సహకరించిన వారితో రవిసుబ్రహ్మణ్యం

పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు



పోలీసులతో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

అమలాపురం డీఎస్పీ ప్రసన్నకుమార్

అమలాపురం టౌన్: డివిజన్‌లో పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రధానంగా దృష్టి సారించాలని అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ సూచించారు. అమలాపురం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో డివిజన్ స్థాయి పోలీసు అధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబరు 9న జరిగే మెగా లోక్అదాలత్, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులు తదితర అంశాలపై సమీక్షించారు. కేసుల సత్వర పరిష్కారానికి పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రధానంగా కోర్టుల నుంచి అందే సమన్లు అమలు, సీసీ నెంబర్లు, మిస్సింగ్ కేసులు వంటి వాటిపై చర్చించారు. సమావేశంలో పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, తాలూకా సీఐ జి.దేవకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

అమలాపురం టౌన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని అమలాపురం లయన్స్‌క్లబ్ వశిష్ట అధ్యక్షురాలు ఎంవీఎస్ఎస్ పూర్ణిమ అన్నారు. మదర్‌థెరెసా జయంతి ఉత్సవాల్లో భాగంగా 29వ వార్డులో నిర్మిస్తున్న చిల్డ్రన్స్ హెల్త్‌పార్కులో మదర్‌థెరెసా జయంతి వేడుకలను నిర్వహించారు. మదర్‌థెరెసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వశిష్టక్లబ్ తరపున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సీహెచ్ మధుశ్రీ, కోశాధికారి జె.పద్మ, శ్రీగిరి పద్మావతి, డి.అమ్మాజీ, సీహెచ్ ఉషారాణి, టి.లక్ష్మి, కె.కనకదుర్గ పాల్గొన్నారు.



థెరెసాకు నివాళులర్పిస్తున్న దృశ్యం

నోటు పుస్తకాల పంపిణీ

అల్లవరం: మదర్‌థెరెసా సేవలు స్ఫూర్తిదాయకమని యువ నాయకుడు గంధ్రోతు చంద్రమౌళి అన్నారు. అల్లవరంలో మదర్ థెరెసా జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మూడురోజులపాటు విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీచేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గంధ్రోతు సుబ్రహ్మణ్యం, గంధ్రోతు మణిబాబు పాల్గొన్నారు.





ఈదరపల్లిలో పూర్తిస్థాయి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ

రూ.3.75 కోట్లు మంజూరు

అమలాపురం రూరల్: అమలాపురం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఈదరపల్లిలో పూర్తిస్థాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. దీనికి గాను మొత్తం రూ.3.75 కోట్లు మంజూరు అయ్యాయి. దీంతో గ్రామానికి మురుగు నుంచి మోక్షం కలగనుంది. గ్రామంలో ఇప్పటివరకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ఎక్కడిక క్కడ మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లేది. దీంతో స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో 14వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ నిధులతో అక్కడకక్కడా డ్రైనేజీ నిర్మాణాలు జరిగాయి.. అయితే అస్తవ్యస్త డ్రైనేజీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో నిర్మించిన మల్టీఫ్లెక్స్ థియేటర్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ సమస్య వెంటాడుతోంది. ఆర్టీసీ బస్టాండ్ నుంచి వచ్చే మురుగునీరు ప్రహరీని ఆనుకుని నిలిచిపోయి ఆ రోడ్డులో వెళ్లేవారు ముక్కుమూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి.


గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ

15 కి.మీ. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి రూ.3.75 కోట్లు

గ్రామంలో 15 కి.మీ మేర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.3.75 కోట్ల నిధులు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 15 కి.మీ. మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధుల సమీకరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాతిపదికన కేటాయించింది. ఉపాధి హామీ నిధులు 70 శాతం మేరకు మెటీరియల్ కాంపోనెంట్ కింద కేటాయించగా, 10 శాతం నిధులు 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెచ్చించుకోవచ్చు. మిగిలిన 20 శాతం నిధులను పంచాయతీ ఆర్థిక పరిస్థితిని బట్టి ఇవ్వాలి. లేనిపక్షంలో ఆ నిధులను పంచాయతీరాజ్ శాఖ సమకూరుస్తుంది.

కుమ్మరికాల్వలోకి అనుసంధానం:
నక్కా సంపత్‌కుమార్, సర్పంచ్, ఈదరపల్లి



గ్రామంలో 15 కి.మీ. మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సర్వే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షణీయం. ప్రధాన గ్రామంలో మురుగునీటిని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా సమీపంలో ఉన్న కుమ్మరికాల్వ మేజర్ డ్రైన్‌లోకి అనుసంధానం చేయనున్నారు. వర్తక, వ్యాపార, వాణిజ్య సంస్థల నుంచి వెలువడే మురుగునీటి వ్యర్థాలను అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా మళ్లించే అవకాశం కలగనుంది.

తాటాకిళ్లు దగ్ధం:రూ.4 లక్షలు నష్టం


సాయమందిస్తున్న తహసీల్దార్ జ్ఞానాంబ

అమలాపురం రూరల్: పేరూరు శివారు గౌతమినగర్‌లో నాగాబత్తుల వెంకటనరేష్, నాగాబత్తుల సూర్యారావుకు చెందిన తాటాకిళ్లు ఆదివారం తెల్లవారుజామున దగ్ధం అయ్యాయి. అమలాపురం అగ్నిమాపక అధికారి ఎండీ ఇబ్రహీం, తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ తెలిపిన వివరాలు ప్రకారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. రూ.4 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించింది.. ఆయా గృహాల్లో నాగాబత్తుల వెంకటేశ్వరరావు, నాగాబత్తుల చిరంజీవిరాజు, దేవమణి కుటుంబాలు నివాసముంటున్నాయి. అమలాపురం అగ్నిమాపక సిబ్బంది సకాలంలో మంటలను అదుపు చేశారు. తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందించారు.

బాధిత కుటుంబాలకు సాయం

పేరూరులోని ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అగ్నిబాధిత కుటుంబాల వారిని పరామర్శించి నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు జల్లి చినసత్యనారాయణ, జల్లి శ్రీనివాసరావు, ముత్తాబత్తుల వీరవెంకటసత్యనారాయణ, ముత్తాబత్తుల ఆనందరావు, పల్లి సుబ్బారావు, డాక్టర్ చీకురుమిల్లి చినసత్యనారాయణ పాల్గొన్నారు.

మానవతా విలువలు బోధించాలి


మాట్లాడుతున్న రాఘవేంద్రరావు

అమలాపురం టౌన్: భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో ఎన్నో ఆధ్యాత్మిక బోధనలు నిక్షిప్తమై ఉన్నాయని ప్రముఖ వైద్యుడు డాక్టర్ బి.రాఘవేంద్రరావు అన్నారు. భారతీయుల ప్రతి పండుగకు ఓ పరమార్థం ఉంటుందని అన్నారు. విద్యార్థి దశ నుంచి సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించడంతోపాటు వారికి సామాజిక సేవ, మానవతా విలువలను బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమలాపురం యర్రమిల్లివారివీధిలో సంస్కృతి శిశుమందిర్ దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి చిన్నారులకు పలు పోటీలు నిర్వహించారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే రీతిలో జరిగిన పోటీల్లో భాగవతం, రామాయణం, మహాభారతంలోని పలు వేషధారణలతోపాటు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో చిన్నారులు ఎంతగానో ఆకట్టుకున్నారు. పలు విభాగాల్లో జరిగిన పోటీల్లో చిన్నారులు వేషధారణలతో తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం జరిగిన సభలో ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ అనంతలక్ష్మి, డాక్టర్ కొప్పినీడి వెంకటరమణ, డాక్టర్ కె.శ్రీమన్నారాయణ, రవితేజ తదితరులు ప్రసంగించారు.


వివిధ వేషధారణల్లో చిన్నారులు

తీరానికి కొట్టుకువచ్చిన మృతదేహం

అల్లవరం: ఓడలరేవు వద్ద శుక్రవారం సముద్రస్నానం చేస్తుండగా అలల ధాటికి గల్లంతైన గూడాలకు చెందిన గుంపు రాము(20) మృతదేహం ఆదివారం కొమరగిరిపట్నం పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం వద్ద సముద్రతీరానికి కొట్టుకొచ్చింది. అల్లవరం పోలీసులు, మెరైన్ పోలీసులు, గూడాల గ్రామస్థుల గాలింపుచర్యల్లో భాగంగా సత్యనారాయణపురం తీరంలో రాము మృతదేహం లభ్యమైంది. గూడాలకు చెందిన గుంపు గంగయ్య పెదకుమారుడు రాము, అతని తమ్ముళ్లు, మిత్రులు కలిసి ఓడలరేవులో సముద్రస్నానం చేస్తుండగా రాము గల్లంతైన విషయం పాఠకులకు విదితమే. రాము మృతదేహానికి అమలాపురం ఆసుపత్రిలో ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

శాంతిభద్రతలను పరిరక్షించాలి

అమలాపురం టౌన్: ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో శాంతిభద్రతలపై ప్రధానంగా దృష్టిసారించాలని అడిషినల్ ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. గణపతి నవరాత్రుల ముగింపు వేడుకలతోపాటు అనంతరం ప్రారంభమయ్యే దేవీశరన్నవ రాత్రులను దృష్టిలో పెట్టుకుని ఎక్కడా ఎటువంటి వివాదాలకు తావులేకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన సూచించారు. అమలాపురం డివిజన్‌లో కేసుల పురోగతిపై డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవల్సిన జాగ్రత్తలను ఏఎస్పీ వివరించారు. సమావేశంలో పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, తాలూకా సీఐ జి.దేవకుమార్, రాజోలు సీఐ కిష్టాఫర్ తదితరులు పాల్గొన్నారు.


ఉన్నతాధికారులతో మాట్లాడుతున్న దామోదర్

గణపతికి ప్రత్యేక పూజలు

అల్లవరం: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మండలంలో గణనాథులు భక్తులనుంచి నిత్యపూజలు అందుకుంటున్నారు. గణపతి ఆలయాల వద్ద, గణపతి పందిళ్లలో ఏర్పాటుచేసిన గణనాథులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేకపూజలు చేస్తున్నారు. వాడవాడలా గణనాథులు కొలువుదీరారు. బెండమూర్లంక మార్కెట్‌సెంటర్‌లో తొమ్మిది అడుగుల భారీ గణనాథుని విగ్రహం ఏర్పాటుచేశారు. బెండమూర్లంక-కొమరగిరిపట్నం సెంటర్, మొగళ్లమూరి, గోడితిప్ప,గోడి, గోడిలంక, దేవగుప్తం, అల్లవరం, యెంట్రికోన, బోడసకుర్రు, డి.రావులపాలెం తదితర గ్రామాల్లో భారీ విగ్రహాలతో గణనాథులకు నిత్యపూజలు చేస్తున్నారు. మొగళ్లమూరితో సహా పలుచోట్ల నిత్య అన్నసమారాధనలు జరుగుతున్నాయి.

అమలాపురంరూరల్: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని భట్నవిల్లి శివారు శెట్టిపేటలో విజయగణపతిస్వామి ఆలయం వద్ద విద్యార్థులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. సహస్ర దూర్వాయుగ్మార్చన వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి ప్రదక్షిణలు చేసి 108 గుంజీలు తీసి తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందారు. అనంతరం విద్యార్థులకు రామాయణం, మహాభారతం, భాగవతంపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బొక్కా సాంబశివరావు సిద్ధాంతి బహుమతులు అందజేశారు

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



ఈదరపల్లిలో పూర్తిస్థాయి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ

రూ.3.75 కోట్లు మంజూరు



గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ

అమలాపురం రూరల్: అమలాపురం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఈదరపల్లిలో పూర్తిస్థాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. దీనికి గాను మొత్తం రూ.3.75 కోట్లు మంజూరు అయ్యాయి. దీంతో గ్రామానికి మురుగు నుంచి మోక్షం కలగనుంది. గ్రామంలో ఇప్పటివరకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లేది. దీంతో స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో 14వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ నిధులతో అక్కడకక్కడా డ్రైనేజీ నిర్మాణాలు జరిగాయి.. అయితే అస్తవ్యస్త డ్రైనేజీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో నిర్మించిన మల్టీప్లెక్స్ థియేటర్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ సమస్య వెంటాడుతోంది. ఆర్టీసీ బస్టాండ్ నుంచి వచ్చే మురుగునీరు ప్రహరీని ఆనుకుని నిలిచిపోయి ఆ రోడ్డులో వెళ్లేవారు ముక్కుమూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి.

15 కి.మీ. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి రూ.3.75 కోట్లు

గ్రామంలో 15 కి.మీ మేర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.3.75 కోట్ల నిధులు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 15 కి.మీ. మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధుల సమీకరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాతిపదికన కేటాయించింది. ఉపాధి హామీ నిధులు 70 శాతం మేరకు మెటీరియల్ కాంపోనెంట్ కింద కేటాయించగా, 10 శాతం నిధులు 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెచ్చించుకోవచ్చు. మిగిలిన 20 శాతం నిధులను పంచాయతీ ఆర్థిక పరిస్థితిని బట్టి ఇవ్వాలి. లేనిపక్షంలో ఆ నిధులను పంచాయతీరాజ్ శాఖ సమకూరుస్తుంది.

కుమ్మరికాల్వలోకి అనుసంధానం:

నక్కా సంపత్‌కుమార్, సర్పంచ్, ఈదరపల్లి



గ్రామంలో 15 కి.మీ. మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సర్వే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షణీయం. ప్రధాన గ్రామంలో మురుగునీటిని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా సమీపంలో ఉన్న కుమ్మరికాల్వ మేజర్ డ్రైన్‌లోకి అనుసంధానం చేయనున్నారు. వర్తక, వ్యాపార, వాణిజ్య సంస్థల నుంచి వెలువడే మురుగునీటి వ్యర్థాలను అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా మళ్లించే అవకాశం కలగనుంది.

తాటాకిళ్లు దగ్ధం:రూ.4 లక్షలు నష్టం



సాయమందిస్తున్న తహసీల్దార్ జ్ఞానాంబ

అమలాపురం రూరల్: పేరూరు శివారు గౌతమినగర్‌లో నాగాబత్తుల వెంకటనరేష్, నాగాబత్తుల సూర్యారావుకు చెందిన తాటాకిళ్లు ఆదివారం తెల్లవారుజామున దగ్ధం అయ్యాయి. అమలాపురం అగ్నిమాపక అధికారి ఎండీ ఇబ్రహీం, తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ తెలిపిన వివరాలు ప్రకారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. రూ.4 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించింది.. ఆయా గృహాల్లో నాగాబత్తుల వెంకటేశ్వరరావు, నాగాబత్తుల చిరంజీవిరాజు, దేవమణి కుటుంబాలు నివాసముంటున్నాయి. అమలాపురం అగ్నిమాపక సిబ్బంది సకాలంలో మంటలను అదుపు చేశారు. తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందించారు.

బాధిత కుటుంబాలకు సాయం

పేరూరులోని ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అగ్నిబాధిత కుటుంబాల వారిని పరామర్శించి నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు జల్లి చినసత్యనారాయణ, జల్లి శ్రీనివాసరావు, ముత్తాబత్తుల వీరవెంకటసత్యనారాయణ, ముత్తాబత్తుల ఆనందరావు, పల్లి సుబ్బారావు, డాక్టర్ చీకురుమిల్లి చినసత్యనారాయణ పాల్గొన్నారు.

మానవతా విలువలు బోధించాలి



మాట్లాడుతున్న రాఘవేంద్రరావు

అమలాపురం టౌన్: భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో ఎన్నో ఆధ్యాత్మిక బోధనలు నిక్షిప్తమై ఉన్నాయని ప్రముఖ వైద్యుడు డాక్టర్ బి.రాఘవేంద్రరావు అన్నారు. భారతీయుల ప్రతి పండుగకు ఓ పరమార్థం ఉంటుందని అన్నారు. విద్యార్థి దశ నుంచి సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించడంతోపాటు వారికి సామాజిక సేవ, మానవతా విలువలను బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమలాపురం యర్రమిల్లివారివీధిలో సంస్కృతి శిశుమందిర్ దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి చిన్నారులకు పలు పోటీలు నిర్వహించారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే రీతిలో జరిగిన పోటీల్లో భాగవతం, రామాయణం, మహాభారతంలోని పలు వేషధారణలతోపాటు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో చిన్నారులు ఎంతగానో ఆకట్టుకున్నారు. పలు విభాగాల్లో జరిగిన పోటీల్లో చిన్నారులు వేషధారణలతో తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం జరిగిన సభలో ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ అనంతలక్ష్మి, డాక్టర్ కొప్పినీడి వెంకటరమణ, డాక్టర్ కె.శ్రీమన్నారాయణ, రవితేజ తదితరులు ప్రసంగించారు.



వివిధ వేషధారణల్లో చిన్నారులు

తీరానికి కొట్టుకువచ్చిన మృతదేహం

అల్లవరం: ఓడలరేవు వద్ద శుక్రవారం సముద్రస్నానం చేస్తుండగా అలల ధాటికి గల్లంతైన గూడాలకు చెందిన గుంపు రాము(20) మృతదేహం ఆదివారం కొమరగిరిపట్నం పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం వద్ద సముద్రతీరానికి కొట్టుకొచ్చింది. అల్లవరం పోలీసులు, మెరైన్ పోలీసులు, గూడాల గ్రామస్థుల గాలింపుచర్యల్లో భాగంగా సత్యనారాయణపురం తీరంలో రాము మృతదేహం లభ్యమైంది. గూడాలకు చెందిన గుంపు గంగయ్య పెదకుమారుడు రాము, అతని తమ్ముళ్లు, మిత్రులు కలిసి ఓడలరేవులో సముద్రస్నానం చేస్తుండగా రాము గల్లంతైన విషయం పాఠకులకు విదితమే. రాము మృతదేహానికి అమలాపురం ఆసుపత్రిలో ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

శాంతిభద్రతలను పరిరక్షించాలి



ఉన్నతాధికారులతో మాట్లాడుతున్న దామోదర్

అమలాపురం టౌన్: ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో శాంతిభద్రతలపై ప్రధానంగా దృష్టిసారించాలని అడిషినల్ ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. గణపతి నవరాత్రుల ముగింపు వేడుకలతోపాటు అనంతరం ప్రారంభమయ్యే దేవీశరన్నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని ఎక్కడా ఎటువంటి వివాదాలకు తావులేకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన సూచించారు. అమలాపురం డివిజన్‌లో కేసుల పురోగతిపై డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవల్సిన జాగ్రత్తలను ఏఎస్పీ వివరించారు. సమావేశంలో పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, తాలూకా సీఐ జి.దేవకుమార్, రాజోలు సీఐ కిష్టాఫర్ తదితరులు పాల్గొన్నారు.

గణపతికి ప్రత్యేక పూజలు

అల్లవరం: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మండలంలో గణనాథులు భక్తులనుంచి నిత్యపూజలు అందుకుంటున్నారు. గణపతి ఆలయాల వద్ద, గణపతి పందిళ్లలో ఏర్పాటుచేసిన గణనాథులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేకపూజలు చేస్తున్నారు. వాడవాడలా గణనాథులు కొలువుదీరారు. బెండమూర్లంక మార్కెట్‌సెంటర్‌లో తొమ్మిది అడుగుల భారీ గణనాథుని విగ్రహం ఏర్పాటుచేశారు. బెండమూర్లంక-కొమరగిరిపట్నం సెంటర్, మొగళ్లమూరి, గోడితిప్ప,గోడి, గోడిలంక, దేవగుప్తం, అల్లవరం, యెంట్రికోన, బోడసకుర్రు, డి.రావులపాలెం తదితర గ్రామాల్లో భారీ విగ్రహాలతో గణనాథులకు నిత్యపూజలు చేస్తున్నారు. మొగళ్లమూరితో సహా పలుచోట్ల నిత్య అన్నసమారాధనలు జరుగుతున్నాయి.

అమలాపురంరూరల్: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని భట్నవిల్లి శివారు శెట్టిపేటలో విజయగణపతిస్వామి ఆలయం వద్ద విద్యార్థులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. సహస్ర దూర్వాయుగ్మార్చన వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి ప్రదక్షిణలు చేసి 108 గుంజీలు తీసి తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందారు. అనంతరం విద్యార్థులకు రామాయణం, మహాభారతం, భాగవతంపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బొక్కా సాంబశివరావు సిద్ధాంతి బహుమతులు అందజేశారు

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

ఆకర్షిస్తున్న గణనాధులు

బిక్కవోలు: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు ఆకర్షిస్తున్నాయి. బిక్కవోలు వంతెన వద్ద గత పదేళ్లగా మినీ గూడ్స్ వ్యాన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చవితి ఉత్స వాలు జరుపుతు న్నారు. ఈ యేడాది భారీ వినాయక విగ్రహాన్ని కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. చవితి ఉత్సవాల అనం తరం భారీ అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఫిషర్ మెన్ కో ఆపరే టివ్ సొసైటీ, రాజారావుపేట, జువ్వలదొడ్డి, కొత్త పేట, పంచాయతీవీధి, నంబూరి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు అలరిస్తున్నాయి.

ప్రారంభానికి సిద్ధమైన అంగన్‌వాడీ కేంద్రాలు

రంగంపేట: మండలంలోని అయిదు గ్రామాలలో నిర్మించిన అయిదు అంగన్‌వాడీ భవ నాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఒక్కో భవ నానికి రూ.ఏడు లక్షల నిధులు మంజూరు కాగా వీటితో ఈ భవనాల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వడిశలేరు, జి దొంతమూరు, ముకుందవరం,ఎస్వీరా జాపురం, కోటపాడు గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రారంభానికి ఎదరు చూస్తున్నాయి. ఇటీ వల ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నంద్యాల ఎన్నికలకు ఇన్‌చార్జిగా వెళ్లటంతో వీటి ప్రారంభం ఆలస్యమైంది. సెప్టెంబర్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే ఇం టింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఈ భవనాలు ప్రారంభించవచ్చని టీడీపీ నాయకులు చెపుతున్నారు.


ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రం



రంగంపేట మండలంలో ఏపుగా పత్తి పంట

ఆశాజనకంగా పత్తి పంట

రంగంపేట: ప్రస్తుతం అడపా తడపాకురుస్తున్న వర్షా లకు పత్తి పంట ఏపుగా పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నల్లగేడి, ఎర్రనేలల్లో కూడా పత్తి పంటను రైతులు వేశారు. పత్తి సాధారణ విస్తీర్ణం 2200 హెక్టార్లు కాగా, ఇప్పటి వరకు 1500 హెక్టార్లలో మాత్రమే సాగయ్యింది. మిగిలిన 500 హెక్టార్లు మినుము పంట కోసం పొలాలను ఖాళీగా ఉంచారు. ప్రస్తుతం అదును రాగానే వారం రోజుల్లో మినుము నాటడానికి రైతులు సిద్ధమవుతున్నారు. మండలంలో వరి 2728 హెక్టార్లు సాధా రణ విస్తీర్ణం కాగా, 2328 హెక్టార్లలో వరి నాట్లు పూర్తయ్యాయి. కొంతమంది వర్షాలు ఆలస్యం కావ టంతో అపరాల కోసం పొలాలను వదిలి వేశారు. మినుము కూడా ఇప్పటి వరకు 30 హెక్టార్లలో మాత్రమే వేశారు.



ఘనంగా త్రిచారుణ
మహా సౌరహవనం

బిక్కవోలు: వినాయక చవితి ఉత్స వా లలో భాగంగా ఆదివారం స్థానిక లక్ష్మీ గణ పతి ఆలయంలో ఘనంగా త్రిచారుణ మహా సౌరహవనం నిర్వహించారు. ఆలయ అర్చకులు గొల్ల పల్లి వెంకట రమణ శర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు నేత్రదోష నివారణ జరుగునని అన్నారు. బిక్కవోలు మాజీ సొసైటి అధ్యక్షుడు యామసాని రవీంద్ర పాపారెడ్డి, మాలతి దంపతులు పాల్గొన్నారు

పోటెత్తిన భక్తులు, గణపతి దర్శనానికి బారులు

బిక్కవోలు: వినాయకచవితి ఉత్స వాలలో మూడవ రోజు ఆదివారం బిక్కవోలు లక్ష్మీగణపతిని దర్శించుకోడానికి భక్తులు బారులు తీరారు. జిల్లా నలుమూలల నుంచి 20వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చాగంటి సాయిబాబారెడ్డి తెలి పారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలి పారు. చవితి ఉత్సవాలు ముగిసే వరకు ప్రతి రోజూ అన్న దానం నిర్వమించనున్నట్లు తెలిపారు. సాయంత్రం ఆలయ ఆవరణలో శ్రీప్రసన్నాంజనేయ భజన సమాజం గురువు సీహెచ్ సూర్యారావు ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అలరించింది. కార్యక్రమంలో ఆలయ ఈవో కె.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక లక్ష్మీ గణపతి ఆలయంలో బిక్కవోలు గ్రామ కమ్మ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నదానం నిర్వహిం చారు. కార్యక్రమాన్ని సొసైటీ అధ్య క్షుడు పాలచర్ల శివప్ర సాద్ చౌదరి, గోలి నాగేశ్వరరావు ప్రారంభించారు. పది వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చాగంటి సాయిబాబారెడ్డి తెలిపారు. కార్య క్రమంలో పాలచర్ల సత్యనారాయణ, వల్లూరి రామకృష్ణ, ఆలయ ఈవో కె.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


బిక్కవోలు లక్ష్మీగణపతిని దర్శించుకుంటున్న భక్తులు

లక్ష్మీగణపతికి తులాభారాలు

బిక్కవోలు లక్ష్మీగణపతి కి భక్తులు ఆదివారం తులాభా రాలు ఇచ్చారు. పిల్లలకు బెల్లం, నాణేలతో తులాభారాలు ఇచ్చి తమ మొక్కును చెల్లించుకున్నారు.



ప్రారంభానికి సిద్ధంగా
చంద్రేడు కచేరీ చావిడి

రంగంపేట: చంద్రేడు గ్రామంలో రూ.7లక్షలతో నిర్మించిన కచేరీ చావిడి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. గ్రామాలలో కచేరీ చావిడులు శిథిలావస్థకు చేరటంతో వాటిని ప్రత్యేక నిధులతో పునర్నిర్మాణం చేశారు. ఇందులో రంగంపేట, వడిశలేరు కచేరీ చావిడులను నిర్మాణం చేపట్టారు. వీటిలోనే గ్రామ వీఆర్వోల కార్యాలయాలను నిర్వహిస్తున్నారు. చంద్రేడులో నిర్మించిన కచేరీ చావిడి ప్రారంభమైతే రంగంపేట 2 వీఆర్వో కార్యాలయం ఈ కచేరీ చావిడిలో నిర్వహించవచ్చు.


అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి జన్మదినవేడుకలు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

రంగంపేట: అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను ముందస్తుగా ఆదివారం జడ్పీవైస్ ఛైర్మన్ పెండ్యాల నళినీకాంత్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎన్.త్రిమూర్తులు ఆధ్వర్యంలో కాకినాడలో నిర్వహిం చారు. కాకినాడ ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే రామకృ ష్ణారెడ్డితో కేక్ కట్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యేను జడ్పీ వైస్ ఛైర్మన్ నళినీకాంత్, హెచ్‌డీసీ ఛైర్మన్ త్రిమూ ర్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వి.సత్తిబాబు, పెదరాయవరం సర్పంచ్ బి.వీరవేణి దొరరాజు, కె.శ్రీధర్, హెచ్‌డీసీ సభ్యుడు రమణం గోవిందు, నూలు వీరన్న తదితరులు ఉన్నారు.


గణపతి హోమం నిర్వహిస్తున్న పండితులు

వైభవంగా గణపతి హోమం

అనపర్తి : బాబానగర్‌లోని బాబా ఆలయ ప్రాంగణంలో ఆర్య ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆది వారం గణపతి హోమం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ హోమంలో ఎంఎస్ఆర్ విద్యా సంస్థ ఛైర్మన్ మల్లిడి అనంతరెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అధిక సం ఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకు న్నారు. ఆలయం ప్రాంగణంలో ప్రసాద వితరణ జరిగింది.


మాట్లాడుతున్న ఎంపీపీ వేణమ్మ

ఉద్యోగుల ఆరోగ్యానికి
ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

బిక్కవోలు: ఉద్యోగు ల ఆరోగ్యానికి ముఖ్య మంత్రి చంద్రబాబు కృషి చేస్తోన్నారని ఎంపీపీ బేరా వేణమ్మ పేర్కొన్నారు. బిక్క వోలు ఇంగ్లీషు మీ డియం ప్రాథమిక పాఠ శాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల కోసం ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. సర్పంచ్ మందపల్లి జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్యం కోసం హెల్త్ కార్డులను ప్రవేశపెట్టింద న్నారు. అనంతరం రాజమహేంద్రవరం బొల్లినేని ఆసు పత్రి నుంచి వచ్చిన వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొప్పిశెట్టి నాగప్రసాద్, పీహె చ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తోండాపు సురేష్‌కుమార్‌రె డ్డి, ఎంపీటీసీ సభ్యుడు గొర్రెల త్రి మూర్తులు, ఎంఈవో వై. శివరామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వేద స్మార్త పండితుడు
రెడ్డి రామసుబ్రహ్మణ్యం మృతి

రంగంపేట: ప్రముఖ వేద, స్మార్త పండితుడు రెడ్డి రామ సుబ్ర హ్మణ్యం (రా మసుబ్బయ్య) ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతిపై రంగంపేట బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు తీవ్ర సంతా పం వ్యక్తం చేశారు. స్మార్త విద్యలో ప్రావీ ణ్యం ఉన్న వారిలో రామసుబ్బయ్య ఒకరు. బ్రాహ్మణ ప్రముఖులు రేగడమిల్లి రామదేవ్ శర్మ, ఎన్‌వీవీ సత్యనారాయణ, నాగదేవర శ్రీనివాస శర్మ, కోదూరి వెంకటరత్న శర్మ సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు

ఘనంగా సరస్వతీ పూజలు

అనపర్తి : గణపతి నవరాత్రుల సందర్భంగా అనపర్తి మండలంలో కొలువైన గణనాధుల మండప ప్రాం గణాలలో ఆదివారం సరస్వతీ పూజలు ఘనంగా నిర్వహించారు. అనప ర్తిలోని బొజ్జియ్యగారి వీధిలోని గణపతి ఆలయంలో వేదాంతం బాస్కరాచార్యులు ఆధ్వర్యంలో సరస్వతీ పూజలు నిర్వహించారు. ధరణికోటలోని సంపత్ వినాయకుని ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సరస్వతీ పూజలలో అధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు. బాల గణపతి ఆలయం, పొలమూరు మూల వీధి గణపతి మండపంలో సరస్వతీ పూజలు నిర్వహించారు.



3న రెడ్డి వధూవరుల పరిచయ వేదిక

అనపర్తి : వచ్చే నెల 3న రెడ్డి వధూవరుల పరిచయ వేదిక మండపేట మండలం అర్తమూరులో నిర్వహించను న్నట్టు రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ యువజన నాయకుడు తాడి చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఆదివారం అనపర్తిలోని వర్తక సంఘం వంకన్ హాల్‌లో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ జిల్లాల వా రీగా పరి చయ వేదికలు ఏర్పాటు చేసి అవివాహితులైన యువతీ యువకులు సులభంగా జీవిత భాగస్వామిని ఎంచుకునే విధంగా కార్యక్రమం రూపొందించినట్లు తెలిపా రు. ఇతర వివరాలకు 9959786677 8184934 499 నెంబర్ల లో సంప్రదించాలని కోరారు. సమావేశంలో రెడ్డి సంఘం నాయకులు టి.వెంకటరామారెడ్డి, సత్తి వెంకటరామారెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, భూపతిరెడ్డి, కోనాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

నిరుపయోగంగా మరుగుదొడ్లు



రంగంపేట: ప్రతీ గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించాలని అధికారులు ఊదరగొడుతున్నా, నిర్మిం చిన మరుగుదొడ్లను వాడ కలోకి తీసుకురాకపోవడం తో వడిశలేరు ఉన్నత పాఠ శాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. వడిశలేరు ఉన్నత పాఠశాలలో మూడు మరుగుదొడ్లను సర్వశిక్షా అ భియాన్ మంజూరు చేసింది. ఒక్కో దానికి రూ 1.77 లక్షలు మంజూరు చేసింది. బాలికలకు, బాలురకు ప్రత్యేకంగా టాయిలెట్స్ నిర్మించారు. గత ఆరు నెలలుగా టాయిలెట్స్ వాడుకలోకి రాకపోవటంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ట్యాంకులకు నీటి సౌకర్యం లేదు. ఈ విషయమై ఎంపీడీవో కిషోర్‌కుమార్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా సర్వశిక్షా అభియాన్ నుంచి నిధులు మంజూరయ్యా యని, వీటిలో 50 శాతం మాత్రమే విడుదల చేయగా వాటిని కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన 50 శాతం నిధులు రావాల్సి ఉం దన్నారు. వడిశలేరు(3), దొడ్డిగుంట (2), మర్రిపూడి,కోటపాడులో ఒక్కో కృటీ చొప్పున ఏడు మరుగుదొడ్లకు నిధులు 50 శాతం రావాలన్నారు. వడిశలేరు లోని మరుగుదొడ్లకు పంచాయతీ ద్వారా కుళాయినీరు అం దించి వాడుకలోకి తీసుకువచ్చే విధంగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశిస్తానని తెలిపారు.

● సినిమా గైడ్

అనపర్తి:
సూర్యశ్రీ లై
సత్యగౌరి వివేకం

రైల్వేస్టేషన్‌కు ఎలా వెళ్లేది?

- ట్రాఫిక్ చక్రవ్యూహం
- రద్దీ సమయాల్లో నరకమే
- కిలో మీటర్‌పైన నిలిచిపోతున్న వాహనాలు
- అసలే ఇరుకు ఆపై ఇష్టానుసారంగా నిలుపుతున్న ఆటోలు


పిల్లలతో భయం భయంగా రోడ్డు దాటుతున్న దృశ్యం

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): రైళ్ల రద్దీ సమయంలో ప్రధాన రైల్వే స్టేషన్ వద్ద వాహనదారులకు నరకమే కనబడుతుంది. నిలిచిపోతున్న ట్రాఫిక్‌లో నరకయాతన పడుతున్నారు. రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ గుండా ఉదయం వేళల్లో కోరమాండల్, రత్నాచల్, జన్మభూమి, సాయంత్రం వేళల్లో బొకారో, వాస్కో, ప్రశాంతి, సర్కార్, ఏవోక రెండు వీక్లీ సూపర్‌లు, తిరుమల, విశాఖ, గోదావరి, గౌతమి వంటి ప్రధాన రైళ్ల రాకపోకలు సాగిస్తాయి. ఈ సమయాల్లో ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారికి ఇటు నుంచి అటు వెళ్లే పాదచారులు ఎలా రోడ్డు దాటాలో తెలియని సందిగ్ధంలో ఉండిపోతున్నారు. ఎటువైపు నుంచి ఏ వాహనం ఢీకొడుతుందో తెలియని పరిస్థితుల్లో ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్నారు. ఒక్కోసారి ఇటు రైల్వే గూడ్స్‌షెడ్, అటు ఐదుబళ్ళ మార్కెట్ వరకూ ట్రాఫిక్ నిలిచిపోతుంది.

● అసలే ఇరుకు రోడ్డు

శ్యామలా సెంటర్‌నుంచి ధవళేశ్వరం వైపు వెళ్ళే రహదారిలో ప్రధాన పోస్టాఫీసు సమీపంలో రైల్వే బ్రిడ్జివద్ద నుంచి ఐదుబళ్ళ మార్కెట్‌వరకూ పేరుకు రెండు వరుసల మార్గమైనా ఇరుకుగానే ఉంటుంది. ప్రధాన రైల్వేస్టేషన్, ధవళేశ్వరం వైపు వెళ్ళే వాహనాలు, ఆర్టీసీ బస్సులకు ఒకే ప్రధాన మార్గం. లేదంటే వాహనాలు చుట్టూ తిరిగి హైవే మీదుగా వెళ్లాల్సిందే. దీంతో ఈ రహదారి సాధారణంగానే రద్దీగా ఉంటుంది.

● రైల్వేస్టేషన్ వద్ద బస్ షెల్టర్

రైల్వేస్టేషన్‌వద్ద సాధారణంగా ధవళేశ్వరం వైపు వెళ్ళేవి నిర్గమ, ప్రవేశ ద్వారాలు, ఆ రెండిటికీ బస్సు షెల్టర్ వద్ద బస్సులు నిలుపుతారు. ఒక బస్సు ఆగితే ఇక వెనుక వాహనాలు వెళ్ళే దారి ఉండదు. వేరే వెసులుబాటు లేకపోవడంతో ప్రయాణికులు స్టేషన్‌నుంచి బయటకు వచ్చేచోట బస్సులు నిలపుతున్నారు. వీటితోపాటు పదుల సంఖ్యలో ఆటోలు ఆపేస్తారు. దీనితో ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఈ దారిలో ఎటువైపునుంచి స్టేషన్‌కు వెళ్ళే ప్రత్యామ్నాయం లేక


ఎటువెళ్లాలో తెలియని అయోమయంలో నిలబడిపోయిన పెద్దాయన


స్తంభించిన ట్రాఫిక్

ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన ప్రయాణీకులు రైలు దాటిపోతుందేమోనని తీవ్ర ఆంధోళనకు గురౌతున్నారు.

● అస్తవ్యస్తంగా ఆటోలు నిలుపుదల

అసలే ఇరుకు రోడ్డు, ఎటు వెళ్లాలో తెలియని ట్రాఫిక్ చక్రవ్యూహానికి తోడు ఆటోలు అస్తవ్యస్తంగా ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేయడంతో పరిస్థితి మరింత జఠిలంగా మారుతుంది. నిర్గమ, ప్రవేశ మార్గాల వద్ద ఆటోలు ఇష్టానుసారం నిలపివేయడం, ప్రయాణికులను ఎక్కించుకునే తొందరలో ఎక్కడపడితే అక్కడ ఆపేయడంతో ఇతర వాహనాలు వెళ్లే పరిస్థితి ఉండటంలేదు.

● ట్రాఫిక్ నియంత్రించాలి

రద్దీ సమయాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించాలని వాహనదారులు, ప్రయాణీకులు కోరుతున్నారు. ఇక్కడ ట్రాఫిక్ పోలీసులు అప్పుడప్పుడు కనబడుతున్నారని, అస్తవ్యస్తంగా ఆటోలు వంటివి నిలిపేస్తున్నప్పటికీ ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని అంటున్నారు. దీంతో పాటుగా ఆర్టీసీ బస్సులు నిలపుదల చేయటానికి సరైన ఆలోచన చేస్తే అటు ప్రయాణీకులకు, ఇటు వాహనదారులకు ఉపయోగకరంగా ఉంటుంది.


కోలాటం ఆడుతున్న బాలికలు


డ్యాన్స్ వేస్తున్న విద్యార్థులు

ఆటపాటలతో ఉల్లాసంగా సాగిన

హ్యాపీ సండే


పెన్ పెయింటింగ్‌లు వేస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరంలోని పుష్కర ఘాట్‌లో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న హ్యాపీ సండే కార్యక్రమం ఈ ఆదివారం కూడా ఆటపాటలతో ఉల్లాసంగా సాగింది. స్థానిక యువత, పాఠశాల విద్యార్థులతోపాటు నగరంలోని వివిధ డ్యాన్సు అకాడమీల విద్యార్థులు నృత్యప్రదర్శనలతోను, స్కిట్లుతోను ఆకట్టుకున్నారు. సంజీవనగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కోలాటం ప్రదర్శించారు. ఊటలంక మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన భారతమాతకు జేజేలు అనే భక్తి గేయాన్ని ప్రదర్శించారు. బ్రహ్మకుమారి వారిచే వ్యక్తిత్వ వికాసంపై ప్రసంగించారు. కాగా, హైదరాబాద్ నుంచి వచ్చిన లాస్య మధుకర్ గణపతి లాస్యం శాస్త్రీయ నృత్య ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆమెను నగరపాలక సంస్థ అధికారులు సత్కారం చేశారు. ఆనందనగర్ హైస్కూల్ విద్యార్థులు ప్రభుత్వపాఠశాలలు ముద్దు, ప్రైవేట్ పాఠశాలలువద్దు అంటూ స్కిట్‌తోపాటు జానపద నృత్యం చేశారు. వికాస్ అనే విద్యార్థి ఏకపాత్రాభినయం చేశారు. ఎస్‌కే డ్యాన్సు గ్రూప్ మెడ్లీ నృత్యప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. కోటిలింగాల మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గోపికమ్మ అనే పాటకు నృత్య ప్రదర్శన చేశారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ఎంవీడీ ఫణిరామ్, మేనేజర్ శ్రీనివాస్, డీఈ వీరభద్రరావు, ఎంహెచ్‌వో ఇందిర కార్పొరేటర్ గొర్రెల సురేష్ తదితరులు పాల్గొన్నారు. టగ్ ఆఫ్ వార్, క్రికెట్, ఫేస్‌పెయింటింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్కూల్స్ సూపర్‌వైజర్ పి దుర్గాప్రసాద్, రమాదేవి, రాజేష్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

నోళ్లు తెరిచిన డ్రెయిన్లు


కోరుకొండ రోడ్డు బ్రదరన్ చర్చి ఎదురుగా డ్రెయిన్ దుస్థితి.... నగరంలోని డ్రెయిన్‌ల మరమ్మతులు చేపడుతున్న పనులతో ప్రజల ప్రాణాలకు భరోసా లేకుండా పోతున్నాయి. ఎక్కడో మారుమూల కాకుండా ప్రధాన రహదారుల్లో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో కల్వర్టులుగాని, డ్రెయిన్లుగాని, నోళ్ళు తెరచి ఉన్నాయి. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ఇంతే సంగతులు

-ఇలియాస్ ఉద్దీన్, రాజమహేంద్రవరం




పాత సీటీఆర్ఐ వాటర్ వర్క్స్ ఎదురుగా ప్రమాదభరితంగా కల్వర్టు


శ్యామలా సెంటర్ మలుపులో ప్రమాద భరితంగా మారిన మ్యాన్ హోల్


రివర్‌బే ఎదురుగా రోడ్డు మధ్యలో గొయ్యి

మాలలకు వైసీపీ అన్యాయం చేసింది: వేణు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ఆదివారం చివరి రోజు కావడంతో అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించడానికి వచ్చిన వైసీపీ అధినేత జగన్‌కు మాలల నుంచి చేదు అనుభవం ఎదురైంది. డైరీఫారం సెంటర్‌లో జగన్ ప్రసంగిస్తుండగా మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (పీవీ రావు వర్గం) కొల్లపు వేణు మాలమహానాడు కార్యకర్తలతో అడ్డు తగిలారు. నగరంలో 48 డివిజన్లు ఉండగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎస్సీలకు 6 టిక్కెట్లు కేటాయించాలని, కేవలం 4 డివిజన్లకు మాత్రమే కేటాయించి వైసీపీ నాయకత్వం అన్యాయం చేసిందన్నారు. దీంతో తాము వైసీపీ అభ్యర్థులకు ఓట్లు వేయమని తీర్మానించుకున్న విషయాన్ని జగన్ దృష్టికి తీసుకెళ్లారు.




చంద్రబాబు ప్రచార సభకు 18, 23 డివిజన్ల నుంచి తరలివెళ్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

చంద్రబాబు రోడ్‌షోకి అనూహ్య స్పందన

జగన్నాథపురం (పోర్టు సిటీ): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచార సభకు జగన్నాథపురంలో మంచి స్పందన వచ్చింది. సమీపంలోని 12 డివిజన్ల పరిధిలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి టీడీపీకి మద్దతు తెలిపారు. ముఖ్యంగా మత్స్యకార సామాజిక వర్గ ఓటర్లు అనూహ్య రీతిలో భారీ ర్యాలీగా జగన్నాథపురం వంతెన వద్దకు చేరుకున్నారు. అక్కడ రోడ్‌షోలో చంద్రబాబు ప్రసంగం వీరిని ఆకట్టుకునే విధంగా సాగింది. దీంతో రెట్టించిన ఉత్సాహంతో ఈ ప్రాంత అభ్యర్థులు ముందుకు సాగుతున్నారు. ఎమ్మెల్యే కొండబాబు సొంత ప్రాంతం. పైగా ఈ ఎన్నికలు ఆయనకే అత్యంత ప్రతిష్టాత్మకం కావడంతో ఈ రోడ్డుషోను ఎట్టి పరిస్థితుల్లో విజయవంతం చేసి తద్వారా తమలో ఏ అరమరికలూ లేవని కొండబాబు చంద్రబాబుకు స్పష్టం చేశారు. అభ్యర్థులను పరిచయం చేస్తున్న సమయంలో జనం నుంచి వచ్చిన స్పందనకు చంద్రబాబు ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఊహించని ఈ పరిణామంతో టీడీపీ శ్రేణులు విజయానికి దగ్గర్లోనే ఉన్నామని, ఈ ప్రాంతంలో అన్ని డివిజన్లూ టీడీపీ వశమవ్వడం ఖాయమని ఢంకా భజాయిస్తున్నారు.



జగన్నాథపురం బహిరంగ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



కాకినాడ రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు (పైన)
చంద్రబాబు ప్రసంగాన్ని వింటున్న నాయకులు, కార్యకర్తలు (కింద)




బాలుడికి విద్యుదాఘాతం

జీజీహెచ్: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైన ఓ బాలుడు తీవ్ర అస్వస్థతకు గురై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాలిలా ఉన్నాయి... కాకినాడ రూరల్ మండలం తూరంగి పంచాయతీ మేకల కబేళా సమీపానికి చెందిన 17 ఏళ్ల దేవరాల సంతోష్ ఎంఎస్ఎన్ చార్టీస్ హైస్కూలులో పదో తరగతి చదువుతున్నాడు. అతడికి తండ్రి మాల్యాద్రి, తల్లి పార్వతి ఉన్నారు. కాగా కరెంట్ ఆఫీస్ సమీపంలో గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆదివారం రాత్రి ఆ పందిట్లో పాటలు పెట్టేందుకు మైక్ సెట్ ఆన్ చేస్తున్న క్రమంలో సంతోష్‌కు పక్కనే ఉన్న కరెంట్ వైర్ తగలడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. దాంతో ఆ బాలుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీనిని గమనించిన యువకులు అతడిని 108 అంబులెన్సులో జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు. సంతోష్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు జీజీహెచ్ అత్యవసర విభాగం వైద్యులు తెలిపారు.



జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న సంతోష్



ఓటర్లకు అభివాదం చేస్తున్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

31, 35 డివిజన్లలో కాంగ్రెస్ నేతల రోడ్‌షో

డెయిరీఫారం సెంటర్ (కరప): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన ఆదివారం కాంగ్రెస్ పార్టీ నేతలు రోడ్‌షో నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ, కాంగ్రెస్ బీసీ విభాగం రాష్ట్ర చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు 31, 35 డివిజన్లలో అభ్యర్థులు కంబం ఇందిర, రేలంగి సత్యనారాయణరావులను తోడ్కొని రోడ్‌షో నిర్వహించారు. ఓటర్లకు అభివాదం చేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. పార్టీ కార్యకర్తలు మోటారు సైకిళ్లపై ర్యాలీగా ముందుకు సాగగా వెనుక ముఖ్య నేతలు అభ్యర్థులతో కలిసి ప్రచారం చేశారు.



బాలాజీచెరువు సెంటర్లో మోహరించిన ప్రత్యేక పోలీసు బలగాలు

పోలీసు దిగ్బంధంలో నగరం

కాకినాడ క్రైం: కాకినాడ స్మార్ట్‌సిటీగా రూపాంతరం చెందిన తర్వాత మొట్టమొదటి సారి కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్, పీసీసీ అధ్యక్షుడు నగరంలో ఏకకాలంలో రోడ్‌షోలు నిర్వహించారు. దీంతో ప్రత్యేక పోలీసు బలగాలు నగరాన్ని అష్టదిగ్బంధం చేశాయి. ఎక్కడా ఎటువంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది.



నడకుదురులో 116 కిలోల లడ్డూతో భక్తులకు దర్శనమిస్తున్న వినాయకుడు

వినాయకుడికి 116 కిలోల లడ్డూ

కరప: నడకుదురు దుర్గాదేవి ఆలయంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి గ్రామస్తులు 116 కిలోల లడ్డూ ప్రసాదాన్ని సమర్పించారు. గ్రామానికి చెందిన జి.శివకుమార్, కె.రామకృష్ణ, పి.మల్లేశ్వరరావు, పి.దుర్గాప్రసాద్, జి.నాగేశ్వరరావు, ఎ.భద్రరావు, ఎ.శివాజీ, కె.త్రిమూర్తులు, కె.శివ కలిసి స్వామివారికి ఈ లడ్డూను సమర్పించారు. నవరాత్రులు ముగిసాక గ్రామస్తుల సమక్షంలో లడ్డూకు వేలంపాట నిర్వహించి వచ్చిన మొత్తాన్ని కమిటీకి అందజేస్తామని వారు తెలిపారు.

డైరీఫారం ప్రాంతంలో హోరెత్తిన ప్రచారం

డైరీఫారం సెంటర్ (కార్పొరేషన్): డైరీఫారం ప్రాంతంలోని దుమ్ములపేట, పర్లోవపేట, సంజయ్‌నగర్‌లలో టీడీపీ అభ్యర్థుల ప్రచారం ఆదివారం హోరెత్తింది. పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలతో ర్యాలీలు నిర్వహించారు. దుమ్ములపేటలో 10వ డివిజన్ అభ్యర్థి మోసా దానమ్మ, డైరీఫారం అపార్ట్‌మెంట్ ఏరియాలో 11వ డివిజన్ అభ్యర్థి గద్దేపల్లి దానమ్మ, పర్లోవపేటలో 12వ డివిజన్ అభ్యర్థి తుమ్మల సునీత, సంజయ్‌నగర్‌లో 13వ డివిజన్ అభ్యర్థి వొమ్మి బాలాజీ తమ అనుచరులతో పెద్ద ఎత్తున ప్రచారం సాగించారు. సూర్యనారాయణపురం ప్రాంతంలో 28వ డివిజన్ అభ్యర్థి సుంకర పావని ర్యాలీ నిర్వహించారు. 28వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి యాళ్ల పట్టాభి పలు ప్రాంతాల్లో ప్రచారం సాగించారు.


గణపతి హోమంలో పాల్గొన్న వైద్య విద్యార్థులు

ఆర్ఎంసీలో గణపతి హోమం

జీజీహెచ్: కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో వినాయకచవితి ఉత్సవాల్లో ఆదివారం విద్యార్థులు గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ పండితులు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. చదువులో విఘ్నాలు తొలగించి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరుకుంటూ అభిషేకం చేశారు. మెన్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ కోటిపల్లి లక్ష్మోజీ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆర్ఎంసీ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.


సాంబశివరావును అభినందిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

బ్రాహ్మణ కార్పొరేషన్ కో-ఆర్డినేటర్ సాంబశివరావుకు
ముఖ్యమంత్రి అభినందన

కరప: బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు మెచ్చి కాకినాడ రూరల్ కో-ఆర్డినేటర్ డీహెచ్‌వీ సాంబశివరావును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన చంద్రబాబును ఆదివారం అచ్చంపేటలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీసత్తిబాబు సమక్షంలో సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రూరల్ నియోజకవర్గంలో బ్రాహ్మణ సామాజికవర్గం టీడీపీకి అండగా ఉందని, 49వ డివిజన్‌లో ప్రచార బాధ్యతలను సాంబశివరావుకు అప్పగించినట్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఎం సాంబను అభినందించి మరింత బాగా పనిచేసి పార్టీ పటిష్టతకు పాటుపడాలని సూచించారు.

ప్రచారంతో ప్రజలకు అవస్థలు

నాగమల్లితోట జంక్షన్: ఎన్నికల ప్రచారం మాట ఎలా ఉన్నా పట్టణంలో నిత్యం కార్యకలాపాలు నిర్వహించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక రోడ్ల వెంబడి చిరు వ్యాపారం చేసుకునే వారి అవస్థలు వర్ణనాతీతం. ఎన్నికల కోలాహలం నాయకుల వెంట ప్రచారంలో తిరిగిన కొందరికి సంతోషం నింపినా, మరికొందరికి ఉపాధి కరువై బాధ నింపింది. ప్రచారాలు గతంలో పలు రంగాల కళాకారులకు ఉపాధి నింపిన చరిత్ర ఉండగా, రానురాను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త పుంతలు తొక్కడంతో వారు ఉపాధి కోల్పోతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. అద్దకపు బ్యానర్ల స్థానే ఫ్లెక్సీలు, ప్లాస్టిక్ షీట్లు ప్రచారంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇక మైకుల ద్వారా వినదగు స్వరంతో ప్రచారం చేసే కళాకారుల స్థానే పెన్‌డ్రైవ్ రికార్డెడ్ సమాచారం ద్వారా మైకుల్లో ఊదరగొట్టడం ద్వారా ఆ తరహా కళాకారులకు ఉపాధి కొరవడింది.

• సినిమా గైడ్

ఆనంద్	అర్జున్‌రెడ్డి
అంజని	ఆనందో బ్రహ్మ
గీత్	జంటిల్‌మెన్ (హిందీ)
సంగీత్	లై
దేవీస్క్రీన్1	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్ 2	ఫిదా
దేవీస్క్రీx 3	వివేకం
శ్రీప్రియ	వీఐపీ-2
పద్మప్రియ	వివేకం
సీ1	జయ జానకి నాయక
సీ2	జయ జానకి నాయక
మయూరి	వీఐపీ-2
సత్యగౌరి	గౌతమ్‌నంద
తిరుమల	అర్జున్‌రెడ్డి
వీర్‌కమల్	జయ జానకి నాయక
లక్ష్మి	వివేకం

ప్రత్యర్థుల ప్రలోభాలను చూసి కంగారుపడకండి

కాంగ్రెస్ అభ్యర్థులతో కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు


కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులతో పళ్లంరాజు, నానాజీ

కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎన్నికల బరిలో ఉన్న ప్రత్యర్థులు ఓటర్లకు డబ్బులు పంచుతూ ప్రలోభాలకు పాల్పడటాన్ని చూసి కాంగ్రెస్ అభ్యర్థులు కంగారు పడాల్సిన పని లేదని, తమ ఓటు బ్యాంకు పదిలంగా ఉందని కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన స్వగృహంలో డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ అధ్యక్షతన కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పళ్లంరాజు మాట్లాడుతూ టీడీపీ, వైసీపీ అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు పంచుతూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని, అయినప్పటికీ తమ అభ్యర్థుల విజయావకాశాలకు ఎటువంటి ఢోకా లేదన్నారు. డీసీసీ అధ్యక్షుడు నానాజీ మాట్లాడుతూ అభ్యర్థులు ఆత్మస్థైర్యంతో ప్రజల ముందుకు వెళ్లాలన్నారు. కాంగ్రెస్ హయాంలో నగరంలో జరిగిన అభివృద్ధే ఓట్ల రూపంలో విజయాన్ని చేకూర్చగలదన్నారు. గత రెండు రోజులుగా కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకుందని, ఏమాత్రం బెరుకు లేకుండా ప్రజలను కలవాలన్నారు. సమావేశంలో నాయకులు పంతం నెహ్రూ, మచ్చా అప్పాజీ మార్టిన్, బోనం భాస్కర్, మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో గతంలో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ కోరారు. ఆదివారం ఆయన 13, 22, 24, 32, 38 డివిజన్లలో అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం సాగించారు. పీసీసీ అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు గిడుగు రుద్రరాజు, మార్టిన్ లూథర్, నాయకులు తూము కృష్ణచైతన్య, మచ్చా అప్పాజీ, శిరంగు శ్రీనివాస్, రోకళ్ల సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

డబ్బుల పంపిణీ సంప్రదాయం వైసీపీదే

టీడీపీ తుని నియోజకవర్గ ఇన్‌చార్జి యనమల కృష్ణుడు


విలేకరులతో మాట్లాడుతున్న కృష్ణుడు

కాకినాడ సిటీ: ఎన్నికల్లో ఓటర్లను మభ్యపెట్టి డబ్బులు పంపిణీ చేసే సంప్రదాయం వైసీపీదేనని టీడీపీ తుని నియోజకవర్గ ఇన్‌చార్జి, తుని మార్కెట్ యార్డ్ చైర్మన్ యనమల కృష్ణుడు మండిపడ్డారు. టీడీపీ ఇమేజ్ దెబ్బతీయడానికి డబ్బులు పంపిణీ చేశారని దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నేతల ప్రచారంపై ఆయన పై విధంగా స్పందించారు. సీఎం బసచేసిన లక్ష్మీపరిణయ కల్యాణ మండపం వద్ద ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. టీడీపీ ఆవిర్భావం నుంచీ బీసీ సామాజికవర్గాలు ఆ పార్టీతోనే ఉన్నాయని, కాపు సామాజికవర్గాన్ని బీసీ జాబితాలో చేర్చాలనే విషయంపై సీఎం చంద్రబాబు చేస్తున్న చర్యలు బీసీలకు నష్టం కాదని ఆయన చేస్తున్న ప్రకటనలపై బీసీ సామాజిక వర్గీయులకు పూర్తి నమ్మకం ఉందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే టీడీపీ లక్ష్యమన్నారు. టీడీపీ మూడేళ్లలో రాష్ట్రంలో ఉన్న ఎంబీసీ కులాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు జరుపుతూ ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతుందన్నారు. 10 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. కాపు సామాజికవర్గ టీడీపీ నేత గౌతు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరగకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు కాపు సామాజికవర్గీయులకు బీసీ జాబితాలో చేర్చే విషయంలో రాజకీయ రిజర్వేషన్లు మినహా, ఉద్యోగ ఉపాధి వంటి అంశాల్లో చంద్రబాబు రిజర్వేషన్లు కల్పించడంపై అభినందనలు తెలిపారు. కాపు సామాజికవర్గం టీడీపీతోనే ఉంటుందన్నారు.


ఆటమ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌ను ప్రారంభిస్తున్న పద్మాకర్‌నాయుడు

విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యం

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఏర్పాటు చేస్తున్నారని ఎలక్ట్రికల్ సూపరింటెండెంట్ కామిశెట్టి పద్మాకర్‌నాయుడు తెలిపారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరం జంక్షన్ సమీపంలో కె.ప్రమోద్‌కుమార్ నూతనంగా ఏర్పాటుచేసిన ఆటమ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ విద్యార్థీ ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారి సొంతంగా పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నారు. కంపెనీ సీఈవో ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే విశాఖపట్నంలో తమ శాఖను ప్రారంభించి 50 మందికి పైగా ఉద్యోగాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

గడువు ముగిసినా.. ఆగని ప్రచారం

● పట్టించుకోని అధికార యంత్రాంగం

జగన్నాథపురం (కాజులూరు): ఎన్నికల కమిషన్ నిబంధనలు అభ్యర్థులకు ఏమాత్రం పట్టడం లేదు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచార గడువు ముగిసినప్పటికీ పలు డివిజన్లలో అభ్యర్థులు యథావిధిగా ర్యాలీలు, ప్రచారం కొనసాగించడం విచిత్రం. కొన్నిచోట్ల మాత్రం హడావుడి లేకుండా ఇంటింటా ప్రచారం సాగించారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఎన్నికల అధికారులు కనీసం పట్టించుకోకపోవడం గమనార్హం.



50వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న రఘువీరారెడ్డి



1వ డివిజన్‌లో టీడీపీ నేతల ప్రచారం



49వ డివిజన్‌లో బైక్ ర్యాలీలో స్వతంత్ర అభ్యర్థి అప్పారావు

ముగిసిన కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): 11రో జులుగా నిర్వహిస్తున్న కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ఆదివారంతో ముగిసింది. ప్రచారం చివరిరోజు కావడంతో టీడీపీ, వైసీపీ, బీజేపీ, కాంగ్రెస్, సీపీఎంలకు చెందిన అగ్రనాయకులంతా తమ పార్టీలకు చెందిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో దిగారు. 1వ డివిజన్ టీడీపీ అభ్యర్థి కాళా సత్తిబాబుకు మద్దతుగా రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్, బండారు సత్యానందరావు ప్రచారంలో పాల్గొన్నారు. 1వ డివిజన్ టీడీపీ అభ్యర్థి పేరాబత్తుల లోవబాబు ప్రచార ర్యాలీ నిర్వహించారు. ప్రధానంగా అభ్యర్థుల ప్రచారం మధ్యాహ్నం వరకు క్రైస్తవ మందిరాల వద్ద కొనసాగింది. 49వ డివిజన్‌లో వైసీపీ అభ్యర్థి రమణాతి మురళికి మద్దతుగా ఎమ్మెల్యే రోజా రోడ్‌షోలో పాల్గొని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. 50వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి పలివెల త్రిమూర్తులుకు మద్దతుగా ఆ పార్టీ నాయకులు ప్రచారర్యాలీ నిర్వహించారు. 49వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి పాలిక ఉషారాణికి మద్దతుగా ఎమ్మెల్యే అనంతలక్ష్మి ప్రచారం చేశారు. ఇదే డివిజన్ నుంచి వైసీపీ రెబల్ స్వతంత్ర్య అభ్యర్థిగా శనివారం వరకూ పోటీలోఉన్న కడియాల కనకలక్ష్మి అనూహ్యంగా ఆదివారం టీడీపీలో చేరారు. ఇదే డివిజన్‌లో స్వతంత్ర్య అభ్యర్థి ఐరెడ్డి అప్పారావు మద్దతుదారులతో కలిసి బైక్‌ర్యాలీ ద్వారా ప్రచారం నిర్వహించారు. 2వడివిజన్‌లో వైసీపీ అభ్యర్థి సంగిశెట్టి జాహ్నవి, 3వడివిజన్ టీడీపీ అభ్యర్థి గుత్తుల అచ్చియ్యమ్మ ఇంటింటికీవెళ్ళి జోరుగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి మాజీ కేంద్ర మంత్రి పళ్ళంరాజు, నులుకుర్తి తదితరులు 50వ డివిజన్‌లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సతీష్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.



2వ డివిజన్‌లో ఎంపీ మాగంటి మురళీమోహన్ ప్రచారం



49వ డివిజన్‌లో వైసీపీ అభ్యర్థి తరుపున ఎమ్మెల్యే రోజా ప్రచారం

సకుటుంబ సపరివార సమేతంగా ప్రచారం

డెయిరీఫారంసెంటర్ (కరప): కార్పొరేషన్ ఎన్నికల చివరి రోజు ప్రచారాన్ని అభ్యర్థులు హోరెత్తించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు రెబల్స్, ఇండిపెండెంట్లు తమ ఎన్నికల గుర్తులను పెద్ద సైజులో ప్రదర్శించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ప్రచారంలో ఆయా పార్టీల ముఖ్య నేతల సహకారం అభ్యర్థులకు ఎలాగూ ఉంటుంది. అయితే ఇండిపెండెంట్లు, చిన్నాచితకా పార్టీల అభ్యర్థుల ప్రచారానికి మాత్రం ఆ అవకాశం ఉండదు. కాబట్టి అటు వంటి వారు తమ కుటుంబసభ్యులతో బాటు లోకల్‌గా పట్టున్న మిత్రుల సహకారం తీసుకున్నారు. ప్రచారానికి గడువు ముగుస్తుండడం.. ఆదివారం సెలవు దినం కావడంతో దూర ప్రాంతాల్లో ఉన్న బంధువులు కూడా వచ్చి తమ వారి తరపున ప్రచారంలో పాల్గొన్నారు. పలుచోట్ల మహిళా ఓటర్లకు బొట్టు పెట్టి ఓటు వేయాల్సిందిగా మహిళా అభ్యర్థులు అభ్యర్థించారు. పలువురు అభ్యర్థులకు వారి మిత్ర బృందాలు ప్రచార ఖర్చుల నిమిత్తం డొనేషన్లు ఇవ్వడం కనిపించింది. ఒక డివిజన్‌లో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న ఒక అభ్యర్థికి కరప మండలానికి చెందిన మిత్రులు రూ.లక్ష విరాళం ఇచ్చి స్నేహభావాన్ని చాటుకున్నారు. పార్టీలకతీతంగా అభ్యర్థిపై ఉన్న ఇష్టంతో ఈ విరాళం అందించినట్టు మిత్రబృందంలోని సభ్యుడొకరు తెలిపారు. మొత్తంమీద పలుచోట్ల సకుటుంబ సపరివార సమేతంగా అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నించారు.



32వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి నీలాపు శ్రీను

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	వివేకం
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	రారండోయ్ వేడుక చూద్దాం

6న 'ఫార్మాస్యూటికల్' ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

రాజమహేంద్రవరం అర్బన్: స్థానిక ఆర్ట్సు కళాశాల నోడల్ జేకేసీలో వచ్చేనెల 6న హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ ప్రొడక్షన్, ఆర్‌అండ్‌డీ, క్యూసి/క్యూఏ అండ్ క్యూసి ల్యాబ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ప్రిన్సిపాల్ రాపాక డేవిడ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, ఎమ్మెస్సీ, ఎంఫార్మశీ, బిఫార్మసీ, ఇంటర్మీడియట్ 2014-15-16-17 ఏడాదిల్లో ఉత్తీర్ణులైన పురుష అభ్యర్థులు అర్హులన్నారు. విద్యార్హత సర్టిఫికెట్ల నకళ్లు, పాస్‌పోర్టుసైజ్ ఫొటో, బయోడేటాతో హాజరుకావాలని, వివరాలకు 0883-2474434 నెంబరులో సంప్రదించాలన్నారు.

యానాం సమాచారం



మన్‌కీ బాత్ కార్యక్రమంపై విద్యార్థులకు వివరిస్తున్న శాయ్ ఇన్‌చార్జి రాయుడు

శాయ్‌లో మన్‌కీ బాత్ ప్రసారం

యానాం: భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజల్ని ఉద్దేశించి వివిధ మాధ్యమాల్లో ప్రసంగించే మన్‌కీ బాత్ ప్రసంగం ప్రత్యక్షంగా వినడానికి స్థానిక వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 11గంటలకు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు భారతీయ క్రీడా ప్రాధికార సంస్థ(శాయ్) ఇన్‌చార్జి రాయుడు కార్యక్రమ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రధాని మోదీ చేసిన మన్‌కీ బాత్ ప్రసంగాన్ని విద్యార్థులు విన్నారు.

మెట్టకూరు రహదారి ఆక్రమణల పరిశీలన



ఆక్రమణలు పరిశీలిస్తున్న మంత్రి మల్లాడి

యానాం: కేంద్ర ప్రభుత్వం నిధులతో 216 జాతీయ రహదారి నుంచి మెట్టకూరు సీతంపేట వరకు రహదారి విస్తరణ చేపట్టనున్న పనులను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పరిశీలించారు. రూ.85లక్షల వ్యయంతో రహదారిని రెండు వైపులా విస్తరించడానికి రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వేలో పలు చోట్ల ఆక్రమణకు గురైనట్లు నిర్ధారణయింది. దీంతో ఆక్రమణలను తొలగించడానికి అధికారులు తాఖీదులు జారీ చేశారు. బాధితులు మంత్రిని ఆశ్రయించడంతో ఇళ్ల ముందు ఉండే గోడలు, మెట్లు తొలగించుకుని సహకరించాలని బాధితులకు మంత్రి సూచించారు. ప్రజా ప్రతినిధిగా ప్రజల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత తనపై ఉన్నందున కొంతవరకు వెసులుబాటు కల్పించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ తనిఖీలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రజా పన్నులశాఖ అధికారులు శేఖర్, మేడిశెట్టి శ్రీనివాస్, కాళహస్తి జ్యోతిరాజు పాల్గొన్నారు.

మయూర వాహనంపై పిల్లారాయుడి ఊరేగింపు

యానాం: గణపతి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా స్వామిని ఆదివారం మయూర వాహనంపై ఊరేగారు. కాకతీయ కమ్మసంఘం ఉత్సవదారులుగా ఉన్న నెమలి వాహనంపై స్వామిని పురవీధులలో ఊరేగించారు. కమ్మసంఘం అధ్యక్షుడు చేకూరి రామారావు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఉత్సవకమిటీ ప్రతినిధులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్, ఉపాధ్యక్షుడు గంధం శంకరరావు, కాదా వెంకటేశ్వరావు, ఆకుల నాగేశ్వరరావు, కొంకేపూడి గాంధీ పాల్గొన్నారు.

కనకాలపేటలో వంగవీటి రాధా పూజలు



కనకాలపేటలో వినాయక ఆలయంలో రాధా పూజలు

యానాం: కాపు నాయకుడు, దివంగత వంగవీటి మోహనరంగా కుమారుడు వంగివీటి రాధా స్థానిక కనకాలపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్స వాలలో ఆదివారం పాల్గొని పూజా కార్యక్రమాలు చేపట్టారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో జగన్‌తో పాటు ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన యానాం సందర్శించారు. ఈ సందర్భంగా కనకాలపేట వద్ద కాపు నాయకులు, స్థానికులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఉన్న వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు రాధాను మర్యాదపూర్వకంగా సత్కరించారు. కాగా యానాంలో నిర్మాణంలో ఉన్న కాపు కల్యాణ మండపాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో అడబాల శివ, నల్లా వెంకన్న, కేవీఆర్ నిమ్మకాయల శ్రీనివాస్, కాటంశెట్టి రామ్మూర్తి, కోన సూరిబాబు, వీవీ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
13
కొత్తపేట
సోమవారం 28/ 8/ 2017
కొత్తపేట । రావులపాలెం । ఆత్రేయపురం । ఆలమూరు



వాహనాల తనిఖీ

ఆలమూరు: ఆలమూరు మండలం జొన్నాడ వద్ద కోనసీమ నుంచి వచ్చే వాహనాలను మండపేట రూరల్ సీఐ కోనాల లక్ష్మణరెడ్డి తనిఖీ చేశారు. ఆలమూరు ఎస్ఐ పి.దొరరాజు నేతృత్వంలో జొన్నాడలో భారీగా పోలీసులు మోహరించారు. కోనసీమ నుంచి రాజమహేంద్రవరం, కాకినాడ వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేశారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం: ర్యాలి అయ్యప్పస్వామి ఆలయంలోని ఆదివారం విద్యాగణపతి ఉప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. విద్యార్థులు విద్యాగణపతికి పూజలు చేశారు. వాడపల్లి మాధవ కుమార్, వాడపల్లి రఘు, వాడపల్లి సత్యవతిలు పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు లడ్డూలు, పెన్నులు పంపిణీ చేశారు.



గణనాధుల ప్రతిమలకు పోటెత్తిన భక్తులు

ఆలమూరు: గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలమూరు మండలంలో ఈ ఏడాది భారీ ప్రతిమలు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలమూరు వినాయక ఆలయం వద్ద భారీ మట్టి ప్రతిమను ఏర్పాటు చేయగా చెముడులంకలో భారీ వినాయక ప్రతిమను ఏర్పాటు చేశారు. మండలంలోని గ్రామాలలోని పుర వీధులలో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆలమూరు వినాయక ఆలయం వద్ద అంగర వేణుగోపాలాచార్యులు, పురాణపండ రామమూర్తి పర్యవేక్షణలో విద్యార్థులు సరస్వతి పూజలు నిర్వహించారు.

3న రెడ్డి వధూవరుల పరిచయ వేదిక

అనపర్తి : వచ్చే నెల 3న రెడ్డి వధూవరుల పరిచయ వేదిక మండపేట మండలం అర్తమూరులో నిర్వహించనున్నట్టు రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ యువజన నాయకుడు తాడి చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఆదివారం అనపర్తిలోని వర్తక సంఘం ఫంక్షన్ హాల్‌లో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ జిల్లాల వారీగా పరి చయ వేదికలు ఏర్పాటు చేసి అవివాహితులైన యువతీ యువకులు సులభంగా జీవిత భాగస్వామిని ఎంచుకునే విధంగా కార్యక్రమం రూపొందించినట్టు తెలిపారు. ఇతర వివరాలకు 9959786677 8184934 499 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	అర్జున్ రెడ్డి
అక్షర-2	వివేకం
పద్మశ్రీ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

వాడపల్లి వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ



అన్నదానానికి విరాళం అందజేస్తున్న దాతలు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తజనం పోటెత్తారు. అధికసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించారు. వేకువజామునే సుప్రభాత సేవ, నీరాజన మంత్రపుష్పం నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణం రమణీయంగా నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఏర్పాట్లు నిర్వహించారు. ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో వివిధ ప్రాంతాలనుంచి భక్తజనం పోటెత్తారు. ఆలయ ఈవో వైవెంకటేశ్వరరావు ఏర్పాట్లు నిర్వహించారు. అన్న సమారాధనకు భక్తులు అందజేశారు.

వెంకన్నకు విరాళాల వెల్లువ

వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు విరాళాలను స్వామివారికి సమర్పిస్తున్నారు. ఆల యంలో అన్నదాన పథకానికి కాకినాడకు చెందిన తేతలి వెంకట రమణరెడ్డి దంపతులు రూ.25వేలు విరాళం అందజేశారు. స్వామివారి నిత్యపూజకు సహస్ర రజత కమల మాలను కాట్రేనిపాడుకు చెందిన ఉలిపి శ్రీనివాసరావు దంపతులు సమర్పించారు. దాతలకు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



ముద్రగడ అనుచరుల వినూత్న నిరసన

ఆలమూరు: ఆలమూరు మండలం బడుగువానిలంకలో ఆదివారం ముద్రగడ అనుచరులు పచ్చగడ్డి కోస్తూ నిరసన వ్యక్తం చేశారు. చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో నెలరోజులుగా నిరసనలు తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో యేరుబండి ధర్మరాజు, దాసరి చంద్రరావు, చల్లా నానాజీ తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయంలో పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

గ్రంథాలయ వారోత్సవాలు

ఆత్రేయపురం: నవంబరు 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆత్రేయపురం శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఆదివారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వం, కథలు, పద్యాలతో పోటీలు నిర్వహించారు. విద్యార్థులను మూడు గ్రూపులుగా విభజించి సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. విజేతలు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని గ్రంథాలయ అధికారి తమ్మన ఓం నమశ్శివాయ తెలిపారు. నవంబరు 14-20 తేదీల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా రాష్ట్ర స్థాయి ప్రతిభ కనబరిచిన విద్యార్థికి అవార్డులు అందజేయనున్నట్టు గంథాలయ అధికారి తెలిపారు.



వానపల్లిలో వంటా వార్పుతో నిరసన తెలియజేస్తున్న దృశ్యం

వానపల్లిలో వంటా-వార్పుతో నిరసన

కొత్తపేట: ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తుందని ఆరోపిస్తూ ఆదివారం మండలం పరిధి వానపల్లిలో నారాయణపురంలో రహదారిపై వంటా వార్పుతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శాంతియుతంగా ముద్రగడ పాదయాత్ర చేయడానికి అడ్డుతగలడం మంచి పద్ధతి కాదన్నారు. రోడ్డుపై భోజనాలు చేస్తూ నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో బండారు సత్తిరాజు, కామిశెట్టి అమ్మన్నాయుడు, ముత్యాల వీరభద్రరావు, సలాది బ్రహ్మాజీరావు, మాధవ రాయుడు, అన్యం సత్తిరాజు, సలాది వెంకటేశ్వరరావు, పెదపూడి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా కొత్తపేటకు చెందిన కొందరు ముద్రగడకు మద్దతుగా ఆదివారం ఉదయం కిర్లంపూడి వెళ్లి పాదయాత్రలో పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు దాతల సాయం



చెముడులంకలో వస్త్రాలు పంపిణీ చేస్తున్న సంజీవ్

ఆలమూరు: ఆలమూరు మండలం చెముడులంక అగ్ని ప్రమాద బాధితులకు ఆదివారం పలువురు దాతలు సాయం అందజేశారు. అగ్నిప్రమాదంలో నాగిరెడ్డి మల్లయ్య, పీతా రామయ్యలకు చెందిన ఇళ్లు దగ్ధమైంది. కొత్తపేట నియోజకవర్గ టీడీపీ నాయకుడు బండారు సంజీవ్ బాధితులకు దుప్పట్లు, బియ్యం అందించారు. గుమ్మిలేరుకు చెందిన గుణ్ణం రాంబాబు బాధితులకు రెండు వేల నగదు, బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల మూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దూలం రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

అసంపూర్తిగా మహిళా వసతి గృహం

కొత్తపేట: కొత్తపేట విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్మాణం జరుగుతున్న మహిళా వసతిగృహం మధ్యలో నిలిపివేయడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. లక్ష్యాన్ని చేరుకోకపోవడంతో రూ.60లక్షల ప్రజాధనం దుర్వినియోగమైంది. వివరాల ప్రకారం 2013 జూన్ 3వ తేదీన రూ.60లక్షల వ్యయంతో మహిళా వసతి గృహ నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అయితే దీనిని ఏపీఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో ధవళేశ్వరానికి చెందిన గుత్తేదారుడు పనులు ప్రారంభించారు. అయితే ఈ నిర్మాణం సుమారు 60శాతం జరిగిన తరువాత మధ్యలో పనులు నిలుపుదల చేశారు. ఈ నిధులు 11వ ప్రణాళిక యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నుంచి నిధులు విడుదలయ్యాయి. మధ్యలో గుత్తేదారుడు పనులు నిలిపివేశారు. ఈ ప్రాంగణం ఖాళీగా ఉండడంతో సాయంత్రం అయ్యే సమయానికి అసాంఘిక కార్యక్రమాలు చేసేవారు ప్రవేశించి మద్యంసేవించడం తదితర కార్యక్రమాలకు నిలయంగా మార్చుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అయిన ఈ ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడంతో కళాశాలకు వచ్చే విద్యార్థినీ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అల్లరిమూకలు తమపై దాడిచేస్తారోనని ఆందోళన చెందుతున్నారు. దీనిపై నిర్మాణం పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని, లేనిపక్షంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చట్టపరంగా చర్యలు తీసుకుని విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.



అసంపూర్తిగా నిలిచిపోయిన మహిళా వసతిగృహం దృశ్యం

గుత్తులుగా ద్రాక్ష

గోకవరం: ద్రాక్ష పంటను ఇక్కడి వాతావరణానికి అనుకూలంగా మార్చి పండించాడో రైతు. గోకవరం మండలం రంపయర్రంపాలెంకి చెందిన ఉంగరాల ఆంజనేయులుకు గ్రామ శివారున కోళ్ళఫారమ్ ఉంది. అక్కడ ఖాళీ భూమిలో ద్రాక్ష మొక్క పెంచాడు. మూడేళ్ల ఆ తరువాత మొక్కకు గుత్తులు గుత్తులుగా కాయలు కాశాయి. ద్రాక్ష గుత్తులను చూసేందుకు స్థానికులు ఆసక్తి కనబరుస్తున్నారు.





భయాందోళనలకు గురి చేస్తున్న కుక్కలు

గ్రామాల్లో కుక్కల స్వైర విహారం

కపిలేశ్వరపురం: మండలంలోని పలు గ్రామాల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. అంగర, కపిలేశ్వరపురం, టేకి, మాచర, కోరుమిల్లి, కాలేరు, వెదురుమూ డి, వల్లూరు తదితర గ్రామాల్లోని ప్రధాన రహదారుల్లో కుక్క లు విచ్చలవిడిగా తిరగడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు. పలు చోట్ల ఆర్అండ్‌బీ ప్రధాన రహదారుల్లో వాహనాలపై వెళ్లే ప్రయాణికులను వెంబడించడంతో ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని సీఎంకు వినతి

రాయవరం: మండలంలోని పసలపూడి మొయిన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని కోరుతూ కాకినాడ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు, కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు ఆదివారం వినతిపత్రం అందజేసినట్టు ఎస్ఎంసీ ఉపాధ్యక్షుడు కర్రిరామారెడ్డి(ప్రగతి రామారెడ్డి) తెలిపారు. పసలపూడిలో ఆయన మాట్లాడుతూ బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, ప్రస్తుతం పాఠశాలలో 173 మంది విద్యార్థులు ఉండగా నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారన్నారు. పాఠశాలలో దాతల సహకారంతో మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా ఉపాధ్యాయులను నియమించాలని, ఇప్పటికే అధికారులు వినతిపత్రం అందజేసినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.

నంద్యాల ఉపఎన్నిక ఫలితంపై బెట్టింగ్‌లు

మండపేట: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల లో టీడీపీ, వైసీపీ అభ్యర్థుల విజయంపై భారీగా పందాలు జరుగుతున్నాయి. రాష్ట్రవిభజన తర్వాత తొలిసారిగా జరిగే ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని అధికార పార్టీనాయకులు పందేలు కాస్తుంటే ప్రతిపక్ష వైసీపీదే విజయమని ఆ పార్టీ నాయకులు పందాలు కడుతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా ఈ పందాలు భారీగానే సాగుతున్నాయి. నంద్యాల ఫలిత ప్రభావం కాకినాడ కార్పొరేషన్‌పై కూడా ఉంటుందని నాయకులు అంటున్నారు. నంద్యాల, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు ఫలితాలలో అధికార పార్టీదే విజయమని టీడీపీ నాయకులు చెబుతుండగా తమదే రెండుచోట్ల విజయమని వైసీపీ నాయకులు ధీమాతో ఉన్నారు. ఓటరు ఎవరికి పట్టం కడతారో వేచిచూడాల్సి ఉంది.



మండపేటలో వినాయకుడి వద్ద సరస్వతిపూజ నిర్వహిస్తున్న భక్తులు

మండపేటలో ఘనంగా సరస్వతి పూజ

పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన కోనగళ్ల

మండపేట: పట్టణంలోని బూరుగుంట రామాలయం వద్ద ఉన్న వినాయకుడి ఆలయంలో గణపతి నవరాత్రులను పురస్కరించుకుని ఆదివారం స్వామికి విద్యార్థులతో సరస్వతి పూజ నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి కోనగళ్ల సత్యనారాయణ మూర్తి(సత్తిపండు) దంపతులు విద్యార్థు లకు పెన్నులు, పుస్తకాలు, ప్యాడ్‌లను చిన్నారులకు అందించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. భక్తులకు స్వామి తీర్థప్రసాదాలను అందిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

కొలువుదీరిన వినాయకుడు →





స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

గణనాథుడికి ప్రత్యేక పూజలు

కపిలేశ్వరపురం: మండలంలోని పలు గ్రామాల్లో గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. గణపతినవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామాల్లోని గణేష్ పందిర్లలో, ఆలయాల్లో స్వామికి అభిషేకాలు, విశేష పూజలను వేదపండితులు వేదమంత్రోశ్చరణల మధ్య శాస్త్రోక్తంగా జరిపారు. పందిర్లలో కోలాటాలు, భజనలతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు. పలు గ్రామాల నుంచి బాజాభజంత్రీలతో తీసుకువచ్చిన గణనాథులను కపిలేశ్వరపురం గౌతమీ నదిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమాల్లో గ్రామస్థులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



చెల్లాచెదురుగా పడి ఉన్న వస్తువులు

వ్యవసాయశాఖ కార్యాలయంలో చోరీ

గండేపల్లి: స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో శని వారం రాత్రి చోరీ జరిగింది. వ్యవసాయశాఖ కార్యాలయం గ్రామ శివారున ఉండడం అక్కడ జనసంచారం లేకపోవడంతో గుర్తుతెలియని దుండగులు కార్యాలయంలో ఉన్న ఆయిల్ ఇం జన్లు, మోటార్లు దొంగిలించుకుపోయారు. రూ.16వేలు మోటా రు దొంగిలించగా ఆయిల్ ఇంజన్‌ను పట్టుకెళదామని చూసిన పుటికీ అది ఎక్కువ బరువు ఉండడంతో కార్యాలయం బయట వదిలేశారు. ఈ సమయంలో స్థానికులు అక్కడికి చేరుకోవడం తో దుండగులు పరారయ్యారు. ఆదివారం విషయం తెలుసు కున్న ఏడీఏ తిరుపతయ్య, ఏవో విశ్వనాథం కార్యాలయాన్ని సందర్శించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాబోయ్ సెల్‌ఫోన్ దొంగలు

మండపేటలో హడలిపోతున్న ప్రజలు

మండపేట: పట్టణంలో ఇటీవల విలువైన సెల్‌ఫోన్లు చోరీ చేసే బ్యాచ్ తిరుగుతుండడంతో బాధితులు లబోదిబోమంటు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. వారం రోజుల నుంచి పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాలలో విలువైన సెల్‌ఫోన్లు ఉండే వారిని టార్గెట్ చేసుకుంటున్న యువకులు కొందరు చోరీకి పాల్పడుతున్నారు. ఇటీవల మండపేటలో ఓ అర్చకుడికి చెందిన రూ 56 వేలు విలువైన ఫోన్ ను పట్టుకుని యువకులు పరారయ్యారు. మరో బియ్యం వ్యాపారితోపాటు పలువురు ఫోన్లు చోరీకి గురయ్యాయి. కొందరు తమ ఫోన్లు పోయాయని పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఖరీదైన ఫోన్ల చోరీ వ్యవహారం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఫోన్ చోరీ చేసే యువకులు బైక్‌పై పరారవడం, వాటిని వినియోగించకపోవడంతో వాటి ఆచూకీ లభ్యం కావడం లేదు. ఇప్పటికైనా పోలీసులు సెల్‌ఫోన్ దొంగలను పట్టుకుని చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

కాకినాడ ఎన్నికల ప్రచారంలో మండపేట నేతలు

మండపేట: కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో నియోజక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు కాకినాడకు తరలివెళ్లారు. వారం రోజులుగా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, మున్సిపల్ చైర్మన్‌చుండ్రు శ్రీవరప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతంగి పద్మ, ఎంపీపీలు, జడ్పీటీసీలు పార్టీ ఆదేశాల మేరకు టీడీపీ అభ్యర్థులకు ప్రచారం చేస్తున్నారు. మూడు వార్డుల బాధ్యతలను పార్టీ అప్పగించింది. టీడీపీ అభ్యర్థులు విజయం సాధించేలా నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం ముగియనుండడంతో అక్కడ మకాం వేశారు. తమకు అప్పగించిన అభ్యర్థుల విజయం తథ్యమని నాయకులు ధీమాతో ఉన్నారు. వైసీపీ నియోజకవర్గ కన్వీనర్లు వేగుళ్ల లీలాకృష్ణ, వేగుళ్ల పట్టాభిరామయ్య తమ అనుచరులతో కలిసి ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రనాయకులు కర్రిపాపారాయుడు కాకినాడలోనే ఉంటూ అభ్యర్థుల విజయం కోసం పాటుపడుతున్నారు.

విద్యుదాఘాతానికి గురై వ్యక్తి దుర్మరణం



కిర్లంపూడి: మండలంలోని చిల్లంగిలో విద్యుదాఘా తానికి గురై ఆదివారం ఓ వ్యక్తి మృతిచెందినట్టు పోలీసులు తెలి పారు. చిల్లంగిలోని ఎస్సీ పేటకు చెందిన పిట్టా రాజ బాబు(37) కాల్వగట్టు వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో తెగిపడిన విద్యుత్ వైరుకు తగిలి విద్యుదాఘాతనికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి పామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కబడ్డీ పోటీలు

గండేపల్లి: స్థానిక బస్టాండ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వ హించిన కబడ్డీ పోటీలను టీడీపీ జిల్లా నాయకులు కోర్పు లచ్చయ్యదొర, గండేపల్లి ఉపసర్పంచ్ మద్దిపట్ల రామకృష్ణ, సాయి కబడ్డీ పోటీలు ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో ఐదు మండలాల నుంచి జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు తెలుపుతున్నారు. వినాయక చవితి సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.



● సినిమా గైడ్

మండపేట	
సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా
కపిలేశ్వరపురం	
అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

చురుగ్గా సీసీ డ్రైన్ పనులు

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురంలో సీసీ డ్రైను పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ 4లక్షలతో దేవీసెంటర్ నుంచి ఎల్‌వీ ప్రసాద్ ఐ ఆసుపత్రి వరకు సీసీ డ్రైను నిర్మాణం చేపట్టారు. ఆంధ్రాబ్యాంకు నుంచి గాంధీ సెంటర్ వరకు రూ 3లక్షలతో ఇరువైపులా డ్రైన్ నిర్మించే పను లు ప్రారంభమయ్యాయి. వర్షాల కారణంగా పనులు ఆలస్యమయ్యాయని, త్వరితగతిన పనులు పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టినట్టు సర్పంచ్ ఎంఎస్‌వీ మునిప్రసాద్, కార్యదర్శి సీహెచ్ వేణుగోపాల్ తెలిపారు.



కపిలేశ్వరపురంలో జరుగుతున్న డ్రైన్ నిర్మాణ పనులు

ఆంధ్రజ్యోతి
5
ముమ్మిడివరం
ఆదివారం 28/8/2017
ముమ్మిడివరం । కాట్రేనికోన । ఐ.పోలవరం । తాళ్లరేవు

ఉచిత ఆర్మీ రిక్రూట్‌మెంట్ శిక్షణ

ఐ.పోలవరం: యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆర్మీ రిక్రూట్‌మెంట్ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కేసీహెచ్ అప్పారావు తెలిపారు. అభ్యర్థులు పదో తరగతి నుంచి డిగ్రీ ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఈనెల 31న అమలాపురం టీటీడీసీ, సెప్టెంబరు 1న రాజమహేంద్రవరం టీటీడీసీ క్వాయర్‌బోర్డు, 4న రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్, 5న కాకినాడ జిల్లా క్రీడాస్టేడియంలో జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హతలతో కూడిన పత్రాలతో హాజరుకావాలని ఎంపీడీవో అప్పారావు సూచించారు.

ఆ రహదారిలో నడకయాతన

● ఎండాకాలం రహదారి..వానాకాలం గోదారి

కాట్రేనికోన: గ్రామీణ ప్రాంతాలపై కోట్లు కుమ్మరించి స్వర్గసీమలుగా తీర్చిదిద్దుతామంటూ పాలకులు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపుతున్నారు. ప్రజల ఓట్లతో పదవులు పొందిన నాయకులు ప్రజాసమస్యలను పట్టించుకోవడం లేదు. నివేశిత ప్రాంతాల నుంచి బయట అడుగుపెట్టేందుకు సరైన రహదారి సౌకర్యం లేక చెయ్యేరు పంచాయతీలోని కొమ్మాయిచెరువు, ఉప్పుచెరువు(స్వతంత్రనగర్) గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకోవాలంటూ గ్రామస్థుల విన్నపాలను పట్టించుకోకపోవడంతో అరణ్యరోద నలుగా మిగిలాయి. రమారమి కిలోమీటరు పొడవున్న ఈ రహదారిని ఆధునికీకరించినట్లయితే పలు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి వారి కష్టాలు తీరనున్నాయి. ఈ రహదారి ఎండాకాలం రహదారి..వానాకాలం గోదారిగా మారడంతో రైతులు పలు రకాల పంటలను తమ ఇంటికి చేర్చడం కష్టమవుతోంది. పండించిన పంటలను ఇంటికి చేర్చడంలో రైతులు తీవ్ర వ్యయప్రయాసలకు లోనవుతున్నారు. ఈ రహదారిలో పశువులు నడిచేందుకు కూడా వీలు లేని దుస్థితి నెలకొంది. భారీవర్షాలు వచ్చిన సందర్భాల్లో రోడ్డుపై నీరు నిలిచిపోతోంది. దీంతో కొన్నిరోజులపాటు కాలినడకన వెళ్లేందుకు కూడా తమకు సాధ్యంకావడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెయ్యేరు నుంచి కొమ్మాయి చెరువు మీదుగా ఉప్పుచెరువు వెళ్లే ఈ రహదారిని ప్రజాప్రతినిధులు, అధికారులు పరిగణనలోకి తీసుకుని రహదారిని ఆధునికీకరించాలని ప్రజానీకం కోరుతోంది. ఓట్లువేసి గెలిపించినవారి కడగండ్లు పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు సత్వరమే చొరవచూపాలని ప్రజలు కోరుతున్నారు.




చెయ్యేరు-కొమ్మాయిచెరువు, ఉప్పుచెరువు రహదారి దుస్థితి



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్

గ్రామీణులకు చట్టాలపై అవగాహన కల్పించాలి

ముమ్మిడివరం: గ్రామస్థాయి పారాలీగల్ వలంటీర్లు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎం.పవన్‌కుమార్ సూచించారు. ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో రెండురోజులపాటు నిర్వహించిన పారాలీగల్ వలంటీర్ల శిక్షణ శిబిరానికి ఆయన అధ్యక్షత వహించారు. గ్రామస్థాయిలో ప్రజల ఫిర్యాదులను పారా లీగల్ వలంటీర్లు పరిశీలించి సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. పారా లీగల్ వలంటీర్లకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. వారు ప్రజలకు అందించాల్సిన సేవలను వివరించారు. కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీర ప్రసాదబాబు, లీగల్ రిటైనర్స్ పి.సుధీర్, దాసరి సత్యనారాయణ, బీఎస్ఎన్ బాబు, పారాలీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో కాకినాడ తరలిన నేతలు

తాళ్లరేవు: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ఆదివారంతో ముగియడంతో టీడీపీ, వైసీపీ నేతలు, కార్యకర్తలు కాకినాడ తరలివెళ్లారు. తమపార్టీల అభ్యర్థుల గెలుపుకోసం సీఎం చంద్రబాబు, ప్రతిపక్షనాయకుడు జగన్ ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో నేతల్లో ఆసక్తి పెరిగింది. మరింత ముందుకు ప్రచారాన్ని తీసుకువెళుతున్నారు. టీడీపీ, వైసీపీ నాయకులు పోటాపోటీగా కార్పొరేషన్ డివిజన్లలో ప్రచారం చేస్తున్నారు.



ర్యాలీగా వెళుతున్న పి.మల్లవరం అనుచరులు

ముద్రగడకు మద్దతుగా అనుచరుల ర్యాలీ

తాళ్లరేవు: కాపులను బీసీలో చేర్చాలని కోరుతూ ముద్రగడ పద్మనాభం చేస్తున్న దీక్షకు మద్దతుగా పి.మల్లవరం ఎంపీటీసీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు అనుచరులు ఆదివారం కిర్లంపూడికి తరలివెళ్లారు. పి.మల్లవరం గ్రామం నుంచి బైక్‌పై ర్యాలీగా వెళుతూ కాపులను బీసీలో చేర్చాలని నినాదాలు చేసి ముద్రగడ పద్మనాభానికి మద్దతు పలికారు. కార్యక్రమంలో ముద్రగడ అనుచరులు పోసింశెట్టి సూరిబాబు, కాటం సత్తిబాబు, అందే కాశీరాజు, ధూళిపూడి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

పంట కాల్వ గట్టు రోడ్ల ఆధునికీకరణ



నీరు-చెట్టు పథకంలో భాగంగా ఆధునీకరిస్తున్న మురమళ్ల-ఎర్రగరువు కాల్వగట్టు రోడ్డు

ఐ.పోలవరం: నీరు-చెట్టు పథకం ద్వారా రూ.80 లక్షలతో పంటకాల్వగట్టు రోడ్ల ఆధునికీకరణ చేపట్టారు. మురమళ్ల-ఎర్రగరువు కాల్వగట్టును రూ.50 లక్షలు, కొత్త మురముళ్ల వినాయక గుడి నుంచి ఐ.పోలవరం బ్రాంచి కాల్వగట్టును రూ.30 లక్షలతో ఆధునికీకరిస్తున్నారు. మట్టి రోడ్లుగా ఉన్న కాల్వగట్టు ను గ్రావెల్ రోడ్లుగా ఆధునికీకరించడం పట్ల ఐలెండ్ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సూమరు ఏడు కిలోమీటర్లు మేర ఎర్రగరువు కాల్వగట్టు ఆధునికీకరించడంతో గుత్తైనదీవి, జి.వేమవరం, ఎర్రగరువు, జి. మూలపాలెం, గొరగళ్లంక గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. మండల కేంద్రం ఐ. పోలవరం వెళ్లేందుకు ఈ రోడ్డు దగ్గర కావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఐలెండ్‌లో నీరు-చెట్టు పథకం ద్వారా లక్షలాది రూపాయలు ఖర్చుచేసి పంటకాల్వగట్టు రోడ్లు ఆధునికీకరించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు కృషితో రోడ్లు అభివృద్ధి కావడంతో ప్రయాణికులు ఆనందిస్తున్నారు.

బాబోయ్ సెల్‌ఫోన్ దొంగలు

మండపేటలో హడలిపోతున్న ప్రజలు

మండపేట: పట్టణంలో ఇటీవల విలువైన సెల్‌ఫోన్లు చోరీ చేసే బ్యాచ్ తిరుగుతుండడంతో బాధితులు లబోదిబోమంటు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. వారం రోజులనుంచి పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాలలో విలువైన సెల్‌ఫోన్లు ఉండే వారిని టార్గెట్ చేసుకుంటున్న యువకులు కొందరు చోరీకి పాల్పడుతున్నారు. ఇటీవల మండపేటలో ఓ అర్చకుడికి చెందిన రూ 56 వేలు విలువైన ఫోన్ ను పట్టుకుని యువకులు పరారయ్యారు. మరో బియ్యం వ్యాపారితోపాటు పలువురు ఫోన్లు చోరీకి గురయ్యాయి. కొందరు తమ ఫోన్లు పోయాయని పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఖరీదైన ఫోన్ల చోరీ వ్యవహారం పట్టణంలో చర్చంశనీయాంశంగా మారింది. ఫోన్ చోరీ చేసే యువకులు బైక్‌పై పరారవడం, వాటిని వినియోగించకపోవ డంతో వాటి ఆచూకీ లభ్యం కావడం లేదు. ఇప్పటికైనా పోలీసులు సెల్‌ఫోన్ దొంగలను పట్టుకుని చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

విద్యుదాఘాతానికి గురై వ్యక్తి దుర్మరణం



కిర్లంపూడి: మండలంలోని చిల్లంగిలో విద్యుదాఘా తానికి గురై ఆదివారం ఓ వ్యక్తి మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. చిల్లంగిలోని ఎస్సీ పేటకు చెందిన పిట్టా రాజ బాబు(37) కాల్వగట్టు వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో తెగిపడిన విద్యుత్ వైరుకు తగిలి విద్యుదాఘాతనికి గుర య్యాడు. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి పామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నంద్యాల ఉపఎన్నిక ఫలితంపై బెట్టింగ్‌లు

మండపేట: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ, వైసీపీ అభ్యర్థుల విజయంపై భారీగా పందాలు జరుగుతున్నాయి. రాష్ట్రవిభజన తర్వాత తొలిసారిగా జరిగే ఉప ఎన్నికలో టీడీపీ విజయం తథ్యమని అధికార పార్టీనాయకులు పందేలు కాస్తుంటే ప్రతిపక్ష వైసీపీదే విజయమని ఆ పార్టీ నాయకులు పందాలు కడుతున్నారు. గుట్టుచపుడు కాకుండా ఈ పందాలు భారీగానే సాగుతున్నాయి. నంద్యాల ఫలిత ప్రభావం కాకినాడ కార్పొరేషన్‌పై కూడా ఉంటుందని నాయకులు అంటున్నారు. నంద్యాల, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు ఫలితాలలో అధికార పార్టీదే విజమయని టీడీపీ నాయకులు చెబుతుండగా తమదే రెండుచోట్ల విజయమని వైసీపీ నాయకులు ధీమాతో ఉన్నారు. ఓటరు ఎవరికి పట్టం కడతారో వేచిచూడాల్సి ఉంది.

ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని సీఎంకు వినతిపత్రం

రాయవరం: మండలంలోని పసలపూడి మొయిన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయల సంఖ్యను పెంచాలని కోరుతూ కాకినాడ ప ర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు, కలెక్టర్ కార్తీకేయ మిశ్రాకు ఆదివారం వినతి పత్రం అందజేసినట్టు ఎస్ఎమ్‌సీ ఉపాధ్యక్షుడు కర్రిరామారెడ్డి(ప్రగతి రామారెడ్డి) తెలిపారు. పసలపూడిలో ఆయన మాట్లాడుతూ బ డిబాటలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, ప్రస్తుతం పాఠశాలలో 173 మంది విద్యార్థులు ఉండగా నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా ఉపాధ్యాయులను నియమించాలని, ఇప్పటికే అధికారులు వినతి ప త్రం అందజేసిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.

మండపేటలో ఘనంగా సరస్వతి పూజ

పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసిన కోనగళ్ల

మండపేట: పట్టణంలోని బూరుగుంట రామాలయం వద్ద ఉన్న వినాయకుడి ఆలయంలో గణపతి నవరాత్రులను పురస్కరించుకుని ఆదివారం స్వామికి విద్యార్థులతో సరస్వతి పూజ నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి కోనగళ్ల సత్యనారాయణమూర్తి(సత్తిపండు) దంపతులు విద్యార్థు లకు పెన్నులు, పుస్తకాలు, ప్యాడ్‌లను చిన్నారులకు అందించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. భక్తులకు స్వామి తీర్థప్రసాదాలను అందిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.



● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	**నేనే రాజు నేనే మంత్రి**
శ్రీకృష్ణ	**లై**

31న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం: స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం ఈనెల 31వతేదీ గురువారం ఉదయం 11 గంటలకు ఇక్కడ మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరుగుతుందని కమిషనర్ బీఆర్ శేషాద్రి ఆదివారం విలేకరులకు తెలియజేశారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ సూరిబాబురాజు అధ్యక్షత వహిస్తారని ఆయన తెలిపారు. సమావేశంలో ఎజెండాలోని 56 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. కౌన్సిల్ సమావేశానికి పట్టణంలోని 28 వార్డుల కౌన్సిలర్లు తప్పక హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాల్టీలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమావేశానికి హాజరు కావాలన్నారు.

శరవేగంగా శృంగారవల్లభస్వామి
ఆలయ అభివృద్ధి పనులు

పెద్దాపురం రూరల్ : పెద్దాపురం మండలంలోని తిరుపతి శృంగార వల్లభస్వామి ఆలయ అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆలయ గోపురం పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయి. ప్రసిద్ధి చెందిన ఆలయాన్ని టీటీడీ దత్తత తీసుకున్న విషయం విదితమే. ఈ ఆలయ అభివృద్ధికి టీటీడీ తొలి విడతగా సుమారు రూ.25 లక్షలు మంజూరు చేయడంతో ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఆలయ ముఖ ద్వారం, గర్భాలయ మండపం, గర్భగుడి ప్రధాన ద్వారాలు, ఆలయ గోపురం పనులు సంప్రదాయం ప్రకారం చేపట్టనున్నారు. ఆలయ అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ఆలయ చైర్మన్ బందిలి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆలయ ఈవో రాంబాబు రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఆగమశాస్త్రాల ప్రకారం ఆలయ నిర్మాణ పనులు సంప్రదాయబద్ధంగా చేపడుతున్నారు. హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఈ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తున్నారు. త్వరలోనే ఆలయ అభివృద్ధి పనుల పూర్తవుతాయని ఆలయ కార్యనిర్వాహణాధికారి రాంబాబురెడ్డి తెలిపారు.



గోపుర నిర్మాణం పనులు జరుగుతున్న దృశ్యం



విస్తరణ పనులు జరుగుతున్న పెద్దాపురం తామరాడ రహదారి

పెద్దాపురం తామరాడ
రహదారి పనులు వేగవంతం

పెద్దాపురం రూరల్ :పెద్దాపురం తామరాడ వయా కాండ్రకోట ప్రధాన రహదారి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ రహదారిని డబుల్ లైన్ రహదారిగా విస్తరించేదుకు చర్యలు తీసుకోవడంతో రహదారి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే రహదారి వెంట ఉన్న వృక్షాలను తొలిగించి విస్తరణ పనులు చేపట్టారు. సుమారు రూ. ఎనిమిది కోట్లు సెంట్రల్ రోడ్డు ఫండ్ (సీఆర్ ఎఫ్)తో ఈ రహదారిని అభివృద్ధి చేస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు సింగిల్ లైన్ రహదారిగా ఉండడంతో ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రమాదాలు జరిగేవి. హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప రహదారి విస్తరణకు చర్యలు తీసుకున్నారు. రహదారి విస్తరణ పనులు త్వరలోనే పూర్తి చేయనున్నట్టు అధికారులు చెబుతున్నారు.



లక్ష్మీగణపతి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గణనాధుడికి గ్రామోత్సవం

పెద్దాపురం రూరల్ : మండలంలోని ఆర్‌బీ పట్నం గ్రామంలో రాఘవమ్మ చెరువు గట్టుపై ఉన్న లక్ష్మీ గణపతి ఆలయంలో వినాయకచవితి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం గణనాధుడికి గ్రామోత్సవం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చవితి వేడుకల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కల్యాణ మండపానికి
స్థల సేకరణపై హర్షం

సామర్లకోట: స్థానిక బళ్ల మార్కెట్ సెంటర్‌లో కాపుల కల్యాణ మండపం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేందుకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత సామర్లకోట పట్టణంలో కాపు కల్యాణ మండపం నిర్మాణానికి తాను అన్ని విధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అందుకు తగిన రీతిలో సీనియర్ కౌన్సిలర్ మన్యం చంద్రరావు, మున్సిపల్ చైర్ పర్సన్ మన్యం పద్మావతిలకు స్థల సేకరణ విషయంలో హోం మంత్రి ప్రత్యేక సూచనలు చేశారు. దీంతో తెలుగుదేశం పార్టీలోని కాపు సామాజిక వర్గ కౌన్సిలర్లు సూచనల మేరకు మున్సిపల్ కార్యాలయ సమీపంలో బళ్ల మార్కెట్ సెంటర్‌లో విశాలమైన స్థలాన్ని సూచిస్తూ తీర్మానం ఆమోదించారు. ఇక రెవెన్యూ అధికారుల నామమాత్రపు బదలాయింపు చర్యలతో కాపు కల్యాణ మండపం నిర్మాణానికి మార్గం సుగమం కానుంది.

ఘనంగా త్రిచారుణ
మహా సౌరహవనం

బిక్కవోలు: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక లక్ష్మీ గణపతి ఆలయంలో ఘనంగా త్రిచారుణ మహా సౌరహవనం నిర్వహించారు. ఆలయ అర్చకులు గొల్ల పల్లి వెంకట రమణ శర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు నేత్రదోష నివారణ జరుగునని అన్నారు. బిక్కవోలు మాజీ సొసైటీ అధ్యక్షుడు యామసాని రవీంద్ర పాపారెడ్డి, మాలతి దంపతులు పాల్గొన్నారు

ఆకర్షిస్తున్న గణనాధులు

బిక్కవోలు:వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు ఆకర్షిస్తున్నాయి. బిక్కవోలు వంతెన వద్ద గత పదేళ్లగా మినీ గూడ్స్ వ్యాన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చవితి ఉత్సవాలు జరుపుతున్నారు. ఈ యేడాది భారీ వినాయక విగ్రహాన్ని కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. చవితి ఉత్సవాల అనంతరం భారీ అన్నదానం ఏర్పాటు చేయనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.



నేలపై చదువుకుంటున్న జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థినులు

నేలపై చదువులు, పూర్తికాని అభివృద్ధి పనులు

సామర్లకోట:
సామర్లకోట పట్టణ పరిధి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులు కఠిన నేలపై చదువుకోవలసిన దుస్థితి నెలకొంది. పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్న భవనం పక్కన పెట్టి 12 అదనపు తరగతి గదుల నిర్మాణానికి అధికారులు సన్నాహాలు చేశారు. అయితే నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంపై భవన నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో తరగతి గదులను అసంపూర్తిగా ఉన్న భవనం ఆవరణలోనే నిర్వహిస్తున్నారు. కొందరు విద్యార్థినులు నేలపై కూర్చునేందుకు వీలు లేక పాఠశాలకు తరుచూ డుమ్మా కొడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గత నెలలో ఈ పాఠశాల భవన నిర్మాణ పనులు పరిశీలించిన డీఈ అధికారి తదనంతరం నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ డిమాండ్ చేశారు.

ఛానల్ రిపోర్టరుపై దాడి

సామర్లకోట: పెద్దాపురం నియోజక వర్గానికి చెందిన ఒక ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్ రిపోర్టరు వచ్చాకుల లోవరాజుపై కొందరు దాడి చేయడాన్ని పెద్దాపురం నియోజక వర్గ ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్ర ను చిత్రీకరిస్తున్న లోవరాజును గుర్తుతెలియని వ్యక్తులు ఒక్కసారిగా ముట్టడించి దాడి చేసి, వీడియో కెమెరాను లాక్కుని పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన రిపోర్టరును పెద్దాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరాడ శ్రీనివాసరావు సంఘసభ్యులు, బిక్కిన వెంకట్, ఆనంద్, అడపా శ్రీను తదితరులు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. ఈ మేరకు లోవరాజుపై జరిగిన దాడిని పలువురు విలేకరులు ఖండించారు.

ప్రారంభానికి సిద్ధమైన
అంగన్‌వాడీ కేంద్రాలు

రంగంపేట: మండలంలోని అయిదు గ్రామాలలో నిర్మించిన అయిదు అంగన్‌వాడీ భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఒక్కో భవనానికి రూ.ఏడు లక్షల నిధులు మంజూరు కాగా వీటితో ఈ భవనాల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వడిశలేరు, జి దొంతమూరు, ముకుందవరం,ఎస్.జీరాజాపురం, కోటపాడు గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రారంభానికి ఎదురు చూస్తున్నాయి. ఇటీవల ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నంద్యాల ఎన్నికలకు ఇన్‌చార్జ్‌గా వెళ్లటంతో వీటి ప్రారంభం ఆలస్యమైంది. సెప్టెంబర్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఈ భవనాలు ప్రారంభించవచ్చని టీడీపీ నాయకులు చెపుతున్నారు.



ప్రారంభానికి సిద్ధమైన అంగన్‌వాడీ కేంద్రం

ఆశాజనకంగా పత్తి పంట

రంగంపేట: ప్రస్తుతం అడపా తడపా కురుస్తున్న వర్షాలకు పత్తి పంట ఏపుగా పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నల్లరేగడి, ఎర్రనేలల్లో కూడా పత్తి పంటను వేశారు. పత్తి సాధారణ విస్తీర్ణం 2200 హెక్టార్లు కాగా, ఇప్పటి వరకు 1500 హెక్టార్లలో మాత్రమే సాగయ్యింది. మిగిలిన 500 హెక్టార్లు మినుము పంట కోసం పొలాలను ఖాళీగా ఉంచారు. ప్రస్తుతం అదును రాగానే వారం రోజుల్లో మినుము నాటడానికి రైతులు సిద్ధమవుతున్నారు. మండలంలో వరి 2728 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం కాగా, 2328 హెక్టార్లలో వరినాట్లు పూర్తయ్యాయి. కొంత మంది వర్షాలు ఆలస్యం కావటంతో అపరాల కోసం పొలాలను వదిలి వేశారు. మినుము కూడా ఇప్పటి వరకు 30 హెక్టార్లలో మాత్రమే వేశారు.



• సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఆనందో బ్రహ్మ
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	అర్జున్‌రెడ్డి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	వివేకం
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

'పంచతంత్ర'లో మున్సిపల్ పోరు

అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్న వైనం

అల్లర్లకు తావులేకుండా పోలీసుల ముందస్తు చర్యలు

నేతలకు అందని ఓటర్ నాడి



కాకినాడ క్రైం: నగరం మున్సిపల్ ఎన్నికల పోరు ముగిసింది. ఐదు పోలీస్‌స్టేషన్ల (పంచతంత్ర) పరిధిలో జరగనున్న ఈ ప్రతిష్టాత్మక ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్నాయి. కానీ పార్టీల నేతలకు, అభ్యర్థులకు ఓటర్ల నాడి మాత్రం అందడం లేదు. ఈ నేపథ్యంలో నగరంలో ఎటువంటి అల్లర్లకు తావులేకుండా మున్సిపల్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పోలీస్‌శాఖ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. సర్పవరం, టూటౌన్, త్రీటౌన్, పోర్టు, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 50డివిజన్లకుగాను 48డివిజన్లకు నువ్వా.. నేనా అనే విధంగా మున్సిపల్ ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే కృష్ణా, పశ్చిమగోదావరి, విశాఖ రూరల్, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి సుమారు 1200మంది ప్రత్యేక అదనపు పోలీసు బలగాలను రప్పించారు. ఐదు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న డివిజన్‌లు, బూత్‌లు, పోలింగ్‌స్టేషన్లు, రౌడీషీటర్లు, సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసులను మోహరించారు.

సర్పవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో

1, 2, 3, 49, 50 డివిజన్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ డివిజన్లలో రమణయ్యపేట మార్కెట్, శశికాంత్‌నగర్, ఆర్‌ఆర్ నగర్, విద్యుత్‌నగర్, సురేష్‌నగర్, గొడారిగుంట, డీమార్ట్ ప్రాంతాలున్నాయి. ఈ డివిజన్లలో ఐదు పోలింగ్ కేంద్రాలు, 19పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ఈ స్టేషన్ పరిధిలో 19మంది రౌడీషీటర్లు ఉండగా 15మందిని ఇప్పటికే పోలీసులు బైండోవర్ చేశారు. ఇక ఈ స్టేషన్ పరిధిలో గొడారిగుంట సమస్యాత్మక ప్రాంతంగా ఉంది. సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో ఒక ఇన్‌స్పెక్టర్, నలుగురు ఎస్‌ఐలు, ముగ్గురు ఏఎస్‌ఐలు, ఆరుగురు హెడ్‌కానిస్టేబుళ్లు, 50 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు.

టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో

4, 5, 6, 7, 8, 32, 33, 38, 39, 40, 41, 43, 44, 45, 46, 47 డివిజన్లకు ఈ స్టేషన్ పరిధిలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ డివిజన్లలో శ్రీనివాసానగర్, ఎండోమెంట్‌కాలనీ, 50 బిల్డింగ్ సెంటర్, రేచర్లపేట, శాంతినగర్, కొత్త కాకినాడ, రేచర్లపేట, రామకృష్ణారావుపేట, బాలాజీనగర్, ఎల్విన్‌పేట, గాంధీనగర్, రామారావుపేట, ప్రతాప్‌నగర్, నరసన్ననగర్, శ్రీరాంనగర్, కొండయ్యపాలెం, పోలీస్ రిజర్వ్ క్వార్టర్స్, భానుగుడి, మెహర్‌నగర్, విద్యుత్‌నగర్ ప్రాంతాలున్నాయి. ఈ డివిజన్లలో 16పోలింగ్ కేంద్రాలు, 68పోలింగ్ బూత్‌లున్నాయి. ఈ స్టేషన్ పరిధిలో 28మంది రౌడీషీటర్లుండగా ఇప్పటికే 21మందిని పోలీసులు బైండోవర్ చేశారు. మరో ఏడుగురు జైల్‌లో ఉన్నారు. ఈ స్టేషన్ పరిధిలో రేచర్లపేట, రామకృష్ణారావుపేట, కొండయ్యపాలెం, సమస్యాత్మక ప్రాంతాలుగా ఉన్నాయి. ఒక ఇన్‌స్పెక్టర్, ముగ్గురు ఎస్‌ఐలు, అయిదుగురు ఏఎస్‌ఐలు, 10మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 40 మంది కానిస్టేబుళ్లు, నలుగురు హోంగార్డులు విధులు నిర్వర్తిస్తుంటారు.

త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో..

9 డివిజన్లు, 9పోలింగ్ కేంద్రాలున్నాయి. 8వ డివిజన్‌లో కొత్త కాకినాడ మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో 3 బూత్‌లు, సాంబమూర్తినగర్ తుఫాన్ షెల్టర్‌లో 3 బూత్‌లున్నాయి. 9వ డివిజన్ రాజారామ్మోహన్‌రాయ్‌నగర్ న్యూలైఫ్ పబ్లిక్ స్కూల్‌లో 4 బూత్‌లు, 13వ డివిజన్ సాంబమూర్తినగర్ అంగన్‌వాడీ స్కూల్‌లో 2 బూత్‌లు, లైబ్రరీలో 1, మున్సిపల్ స్కూల్‌ల 2 బూత్‌లు, 27వ డివిజన్ శారదాస్కూల్‌లో 5 బూత్‌లు, 28వ డివిజన్ శారదా స్కూల్‌లో 2 బూత్‌లు, కంపర వీణారావ్ మున్సిపల్ స్కూల్‌లో 2 బూత్‌లు, 29వ డివిజన్ పెదమార్కెట్ మున్సిపల్ స్కూల్‌లో 2 బూత్‌లు, అలాగే సీబీఎం ఎయిడెడ్ ప్రైమరీ స్కూల్‌లో 2 బూత్‌లు, 31వ డివిజన్ రాగంపేట ప్రైమరీ స్కూల్‌లో 1 బూత్, కమ్యూనిటీ హాలులో 2 బూత్‌లు, 34వ డివిజన్ అన్నదాన సమాజంలో 3బూత్‌లు, 35వ డివిజన్ పీఆర్‌జీ బాయ్స్ హైస్కూల్‌లో 4 పోలింగ్‌బూత్‌లు ఏర్పాటు చేశారు. ఈ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు 14 మంది ఉండగా, ఇప్పటికే నలుగుర్ని పోలీసులు బైండోవర్ చేయగా, మరో నలుగురు జైల్లో ఉన్నారు. ఆరుగురు మాత్రం బయట ప్రాంతాల్లో ఉన్నారు. ఈ స్టేషన్ పరిధిలో బ్యాంకుపేట, రెల్లిపేట, సాంబమూర్తినగర్, అయోధ్యనగర్, రంగయ్యనాయుడువీధి, వెంకటేశ్వరనగర్, సంజయ్‌నగర్, తిలక్‌వీధి, సమస్యాత్మక ప్రాంతాలుగా ఉన్నాయి. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఒక సీఐ, ఇద్దరు ఎస్‌ఐలు ముగ్గురు ఎస్‌ఐలు, ఐదగురు హెడ్‌కానిస్టేబుళ్లు, 30 మంది కానిస్టేబుళ్లు, నలుగురు హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారు.

పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలో

5డివిజన్లు, 6 పోలింగ్ కేంద్రాలు, 23 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. 10, 11, 12, 14, 15 డివిజన్లు ఈ స్టేషన్ పరిధిలో ఉన్నాయి. 10వ డివిజన్ దుమ్ములపేట, 11వ డివిజన్ రాజీవ్‌గృహకల్ప అపార్ట్‌మెంట్లు, 12వ డివిజన్ సంజయ్‌నగర్, పర్లోవపేట, 14, 15 డివిజన్లు ఏటిమొగలో ఉన్నాయి.

పోలింగ్ కేంద్రాలు, బూత్‌లు

ఏఎంజీ స్కూల్‌లో ఆరు బూత్‌లు, దుమ్ములపేట మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో 4బూత్‌లు, విముక్తి స్కూల్ (పావురాల తూము)లో 5 బూత్‌లు, ఏడీ ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ (ఏటిమొగ)లో 2బూత్‌లు, ఏటిమొగ ఎలిమెంటరీ స్కూల్‌లో 3 బూత్‌లు, గౌరీశంకర్‌పేట స్కూల్‌లో 1 బూత్, జేడీ పిషరీస్ డిపార్ట్‌మెంట్‌లో 2 బూత్‌లు ఏర్పాటు చేశారు. ఈ స్టేషన్ పరిధిలో 26మంది రౌడీషీటర్లుండగా, 19 మందిని బైండోవర్ చేశారు. జైల్లో నలుగురు, బయట ప్రాంతాల్లో ముగ్గురు ఉన్నారు. అయితే ఈ స్టేషన్ పరిధిలో ఏటిమొగ సమస్యాత్మక ప్రాంతంగా ఉంది. పోర్టు పోలీస్ స్టేషన్‌లో ఒక సీఐ, ఇద్దరు ఎస్‌ఐలు, ముగ్గురు ఏఎస్‌ఐలు, ఐదుగురు హెడ్‌కానిస్టేబుళ్లు, 21మంది కానిస్టేబుళ్లు, ముగ్గురు హోంగార్డులు పనిచేస్తున్నారు.

వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో

12 డివిజన్లు, 12 పోలింగ్ కేంద్రాలున్నాయి. దీనిలో 16, 17, 18, 21, 22 ,23, 24, 25, 26, 30, 36, 37 డివిజన్లు ఉన్నాయి.

పోలింగ్ కేంద్రాలు:

వార్ఫ్‌రోడ్డులోని పగోడా స్కూల్, గౌరీశంకర్‌పేట చర్చ్ స్క్వేర్‌లోని సెంటినరీ గర్ల్స్ హైస్కూల్, తూరంగిపేట మున్సిపల్ ఎలిమెంటరీ హైస్కూల్, చిన్నమార్కెట్, ఎంఎస్‌ఎన్ చార్టీస్ ఎయిడెడ్ హైస్కూల్, జె.రామరావుపేట మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్, ఘాటీ సెంటర్ జీఎంసీ బాలయోగి హైస్కూల్, పరదేశమ్మపేట మున్సిపల్ హైస్కూల్ ఉన్నాయి. ఈ స్టేషన్ పరిధిలో 12మంది రౌడీషీటర్లు ఉండగా అందరినీ పోలీసులు బైండోవర్ చేశారు. ఈ స్టేషన్ పరిధిలో పరదేశమ్మపేట, గౌరీశంకర్‌పేట, చర్చ్ స్క్వేర్, జె.రామారావుపేట, అన్నమఘాటీ, బుడంపేట, దేవాలయంవీధి సమస్యాత్మక ప్రాంతాలుగా ఉన్నాయి. ఈ స్టేషన్‌లో ఒక సీఐ, ముగ్గురు ఎస్‌ఐలు, నలుగురు ఏఎస్‌ఐలు, 10 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 42 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వరిస్తున్నారు.

ఓ పక్క తనయుడు.. మరోపక్క శిష్యుడు

ఏటిమొగలో ఎమ్మెల్యే సోదరుడి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు, సోదరుడు సత్యనారాయణ

జగన్నాథపురం (పోర్టు సిటీ): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సోదరుడు సత్యనారాయణకు ప్రతిష్టాత్మకంగా మారాయి. దానికి కారణం ఎమ్మెల్యే కుటుంబం ఏటిమొగ స్వస్థలం కావడం. ఎమ్మెల్యే సోదరుడు సత్యనారాయణ తనయుడు ఉమాశంకర్ 14డివిజన్‌లోను, 15వ డివిజన్‌లో అనుంగు శిష్యుడు అరదాడి శివ టీడీపీ తరుపున పోటీలో ఉన్నారు. వారిద్దరితో పాటుగా చిన్న కొడుకు వనమాడి శివప్రసాద్ కూడా 22వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అయితే ఎమ్మెల్యే కొండబాబు కంటే సత్యనారాయణే నగరంలో పెత్తనం చేస్తూ కీలకంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు నడుస్తున్నాయి. దీనికి తగ్గట్టే నగర పాలక ఎన్నికలలో ఆయన ఇద్దరి కొడుకులతో పాటుగా మరో ప్రధాన అనుచరుడు శివ సైతం పోటీ చేయడంతో మరింత కీలకంగా మారాయి. దీంతో ఈ మూడు వార్డులు ప్రతిపక్ష పార్టీ కూడా ఎట్టి పరిస్థితుల్లోను విజయం సాధించి చెక్ పెట్టాలని ప్రయత్నిస్తూ వస్తున్నారు. ఇందుకు తగ్గట్టే వైసీపీ దీటైన అభ్యర్థులను వెతికి టీడీపీ అసంతృప్తులను రంగంలోకి దించి వారిలో వారికే సెగ పుట్టించాలని చూసినా వారి ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఏటిమొగలో టీడీపీకి ఉన్న పట్టు కాస్తా వైసీపీ అభ్యర్థులను ఒంటరి చేశాయనేది అక్కడ తేలిపోయింది. ముఖ్యంగా 14వ డివిజన్‌లో హెచ్‌ఎంఎస్ ప్రెసిడెంట్‌ను రంగంలోకి దించినా ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోవడంతో వైసీపీ నాయకుల అంచనాలు తారుమారయ్యాయని మధనపడిపోతున్నారు. టీడీపీకి మత్స్యకారుల్లో ఉన్న పట్టుతో పాటు, ఎమ్మెల్యే సోదరుడు కూడా తన కుటుంబ ప్రతిష్టను దెబ్బ తీయాలని చూసిన వారికి గుణపాఠం చెప్పాలనే విధంగా పావులు కదిపినట్టు తెలుస్తోంది. దీంతో 14, 15, 22డివిజన్‌లలో టీడీపీకే ఖాయమని ఆశిస్తున్నారు. ఇక వీరి విజయంతో విమర్శకుల నోర్లు మూయించి తమపై వచ్చిన ఆరోపణలకు తెరదించాలని చూస్తున్నారు.

మునిసిపల్ ఎన్నికల్లో సబ్ ప్లాన్ నిధులపై అవగాహన

రూపకర్త స్టాలిన్‌బాబుకు సీఎం అభినందనలు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి చేసిన పనులను, అందుకు ప్రభుత్వం ఖర్చు పెట్టిన నిధులను వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ జిల్లా కమిటీ సభ్యుడు నేలపూడి స్టాలిన్‌బాబు రూపొందించిన బ్రోచర్ గురించి సీఎం చంద్రబాబు ఆరా తీశారు. ఆదివారం ఉదయం ఆయన లక్ష్మీపరిణయ ఫంక్షన్ హాలులో పార్టీ ముఖ్యనేతలతో సమావేశమైనపుడు ఈ ప్రస్తావన వచ్చింది. కార్పొరేషన్ ఎన్నికల్లో బ్రోచర్‌లో పేర్కొన్న అంశాలు పార్టీకి లాభం తెచ్చాయని నేతలు సీఎంకు వివరించారు. దీంతో స్టాలిన్ ఎక్కడ ఉన్నారని సీఎం అడిగి ఆయన్ను వేదికపైకి ఆహ్వానించి శభాష్ అని అభినందించారు.



స్టాలిన్‌ను అభినందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

గంగవరం: ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆశ్రమ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్సయ్యమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఐటీడీఏ సమకూర్చిన యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. కార్య క్రమంలో డిప్యూటీ వార్డెన్ సీతారత్నం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





ప్రత్తిపాడులో ముద్రగడకు మద్దతుగా ఆందోళన చేస్తున్న దృశ్యం



కిర్లంపూడికి వెళుతున్న ముద్రగడ మద్దతుదారులు



ఏలేశ్వరంలో ముద్రగడకు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ప్రత్తిపాడు అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో ఎస్ఐ అశోక్ పోలీసు బందోబస్తు

ముద్రగడకు మద్దతుగా ఆందోళన

ప్రత్తిపాడు: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా మండలంలో ఆయన మద్దతుదారులు ఆందోళనలు జరిపారు. ఆదివారం ఆయన మళ్లీ పాదయాత్రను ప్రారంభించడంతో పోలీసులు అరెస్టు చేశారు. దీంతో మండలంలోని ధర్మవరం, ప్రత్తిపాడు, పోతులూరు, లంపకలోవ, ఏలూరు, పెద్దిపాలెం తదితర గ్రామాలకు చెందిన ఆయన మద్దతుదారులు నిరసన తెలిపారు. ముద్రగడ అరెస్టు నిరసిస్తూ కిర్లంపూడిలో బైఠాయించి ఆందోళన జరిపారు.

పోలీసుల భారీ బందోబస్తు: కాపు ఉద్యమనేత ముద్రగడ ఛలో అమరావతి పాదయాత్రకు దిగడం అనంతరం పోలీసులు అదుపులోకి తీసుకోవడం వంటి సంఘటనల నేపథ్యంలో ప్రత్తిపాడులో పోలీసులు మోహరించారు. ఫారెస్టు చెక్‌పోస్టు సెంటర్, గోవిందపురం కొండ జంక్షన్, సంతోషిమాత ఆలయ ప్రదేశంతో పాటు, అంబేద్కర్ కళామందిరం సెంటర్‌లో ఎస్ఐ ఎం.అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కిర్లంపూడి వైపు వాహనాలు వెళ్లకుండా మళ్లించారు. ముద్రగడ అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీని ముమ్మరం చేశారు.

శంఖవరం: కాపు ఉద్యమనేత ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా ఆయన మద్దతుదారులు కిర్లంపూడికి వెళ్లారు. పాదయాత్రకు వెళ్లిన వారిలో పర్వత జిజ్జిబాబు, రేలంగి నాగేశ్వరరావు, చింతమనీడి చక్రరావు, ఆచంట వెంకటేశ్వరరావు, పడాల సతీష్, బోణం ఫణి తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: మాజీ మంత్రి ముద్రగడ ఉద్యమానికి మద్దతుగా ఆదివారం ఏలేశ్వరంలో ఆయన మద్దతుదారులు ర్యాలీ జరిపారు. తెలగ కాపు సంక్షేమ సంఘం మండల నాయకులు గోపు వెంకట్రావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ముద్రగడ అనుచరులు ముందుగా పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. ఎన్నికల ముందు కాపుల సంక్షేమం కోసం టీడీపీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బాలాజీచౌక్ సెంటర్‌లో ధర్నా, రాస్తారోకో వంటి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఏలేశ్వరం నుంచి తిరుమాలి, యర్రవరం గ్రామాల మీదుగా కిర్లంపూడి వరకు ర్యాలీ చేపట్టారు. కిర్లంపూడిలో ఆయన్ను కలిసి ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గోపు వెంకట్రావు, చిక్కాల కొండబాబు, కామన నాగప్రసాద్, వీరంరెడ్డి దొరబాబు, పంతం పెదకాపు, మోటేపల్లి వెంకటేశ్వర్లు, చిక్కాల లక్ష్మణరావు, కంబాల మహావిష్ణు, పలివెల రాంబాబు, వీరంరెడ్డి అప్పలరాజు, వడ్డి దుర్గబాబు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ లీగల్ పారా వలంటీర్లతో జడ్జి, అధికారులు

సమాజాభివృద్ధికి పారా లీగల్ వలంటీర్లు దోహదపడాలి

ప్రత్తిపాడు: సమాజాభివృద్ధికి పారా లీగల్ వలంటీర్లు దోహదపడాలని ప్రత్తిపాడు జడ్జి ఆర్.శ్రావణ్‌కుమార్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు జరిగిన పారా లీగల్ వలంటీర్ల శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. జడ్జి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందేందుకు వలంటీర్లు దోహదపడాలన్నారు. అనంతరం బాల్య వివాహాలు, చట్టాలు, లోక్ అదాలత్ కేసుల పరిష్కారం తదితర అంశాలపై పలువురు న్యాయవాదులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా వీర్రాజు, సీనియర్ న్యాయవాదులు పిల్లి బలరాముడు, పుల్లయ్య, గౌరీశంకర్, సుబ్రహ్మణ్యం, ఆడారి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న గణపతి విగ్రహాలు



శంఖవరం: మండలంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కొంతమంది భారీ ప్రతిమలను నిలిపి ప్రతిభ చాటుతుండగా, వైవిధ్యమైన ప్రతిమలతో ఆకట్టుకునే విధంగా చేస్తున్నారు. నెల్లిపూడిలో యువకులు మొక్కజొన్నలతో వినాయక ప్రతిమను సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన చిత్రకారుడు నక్కా చక్రరావు ప్రతిమను సుందరంగా తీర్చిదిద్దారు. వినాయక ప్రతిమలు వైవిధ్యభరితంగా ఉండడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ గ్రామాల నుంచి వస్తున్నారు. శంఖవరంలో మట్టి వినాయకుల్ని తయారు చేసిన చిన్నారులకు పర్వత జానకమ్మ బహుమతుల ప్రదానం చేశారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఆనందో బ్రహ్మ
జయశ్రీ	అర్జున్ రెడ్డి

కత్తిపూడి:

సత్యనారాయణ	వివేకం, నేనే రాజు నేనే మంత్రి

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

రౌతులపూడి: శృంగవరం మాజీ సర్పంచ్ కేంద్ర మాజీ మంత్రి పళ్ళంరాజు బంధువు యామన రామకృష్ణారావు గుండెపోటుతో మృతి చెందారు. వైజాగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రెండుసార్లు శృంగవరానికి సేవలు అందించారు. యామన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ తదితరులు పరామర్శించారు.

ఘనంగా పట్టాలమ్మ తల్లి పండుగ

శంఖవరం: ఎస్.జగ్గంపేట గ్రామంలో పట్టాలమ్మ పండుగ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతైన పట్టాలమ్మ తల్లి పండుగను ప్రతీఏడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది ఆవరణలో చలువ పందిళ్లు, విద్యుత్తు దీపాలంకరణలు గావించారు. అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామంలో పాడిపంటలు వృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



సిరిపురంలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

ఘనంగా గణపతి నవరాత్రులు

ఏలేశ్వరం: మండలంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సిరిపురం గ్రామం పెరుమాళ్ల స్తంభం వీధిలో గల గణపతి మందిరం వద్ద వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రత్తిపాడుకు చెందిన వేణుగోపాల మహిళా కళాకారుల కోలాట బృందం భక్తిగీతాలను ఆలపిస్తూ కోలాట ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని కృష్ణాలయం వద్ద గల గణపతి మందిరం వద్ద ముగ్గుల పోటీలను నిర్వహించగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో బడిపాటి సౌజన్య, టిబిరిశెట్టి రమ్య, అచ్చే వెంకటలక్ష్మి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు దక్కించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ కాళ్ల నూకరత్నం, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, అనపర్తి భాను, వెలుగూరి హరేరామ్, కొత్త ప్రభాకరరావు, గోగుల లక్ష్మీనారాయణ, సోము సూర్యుడు, టిబిరిశెట్టి బుజ్జి, బొబ్బర వీరభద్రరావు తదితర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ప్రదర్శనలు తిలకించడంతో పాటు విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

మదర్‌థెరిసా సేవలు చిరస్మరణీయం

ఏలేశ్వరం: మానవతామూర్తి, భారతరత్న అవార్డు గ్రహీత దివంగత మదర్‌థెరిసా 107వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఏలేశ్వరంలో సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంఎన్ఎస్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, టీడీపీ మున్సిపల్ కౌన్సిలర్ మూది నారాయణస్వామి, స్నేహ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ దాడిశెట్టి వీరబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ట్రస్టు ప్రతినిధులు రెండో రోజు మదర్ థెరిసా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఆరవ వార్డు నందివీధి కాలనీ ప్రాంతంలో అనారోగ్యంతో బాధపడుతూ ఎటువంటి ఉపాధి, ఆసరా లేక జీవనోపాధి కోసం అనేక కష్టాలు పడుతున్న సగరపు సువార్త, మేరి అనే పేదకుటుంబానికి తమ వంతు సహాయంగా ట్రస్టు చైర్మన్లు 25 కిలోల బియ్యంతో పాటు కొంతమేర నగదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోరాడ రాజు, పాలూరి గణేష్, ఒమ్మి కృష్ణ, మజ్జి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో పేద కుటుంబానికి బియ్యం పంపిణీ చేస్తున్న ట్రస్టు చైర్మన్లు

కమ్యూనిటీహాలు నిర్మాణానికి నిధులు: ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం: పట్టణంలోని కచేరి వీధిలోని కృష్ణుడి గుడి వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.10లక్షలు కేటాయిస్తామని ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబరు 3న నిర్వహించనున్న మహాన్నదాన కార్యక్రమానికి ఆహ్వానించేందుకు నాయకులు వర్మను కలిశారు. యాదవులకు కమ్యూనిటీ హాలు నిర్మించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి యాదవుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.





గొల్లప్రోలు వడ్డివారి సెంటర్‌లో వెంకటేశ్వరస్వామి అలంకారంలో..



గొల్లప్రోలులో తాటిపర్తిరోడ్డులో కాణిపాకం వినాయకుడు



గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో అపర్ణాదేవి ముఖద్వారం వద్ద నిలిపిన వినాయకుడికి గరికపూజ నిర్వహిస్తున్న విద్యార్థులు



పిఠాపురం తారకరామనగర్‌లో భారీ వినాయకుడు



మారెళ్లమ్మతల్లి గుడి వద్ద



అగ్రహారంలో గణనాథుడు

ఆకట్టుకుంటున్న గణనాథులు

గణనాథుడికి గరిక పూజ

గొల్లప్రోలురూరల్: మండలంలోని తాటిపర్తి గ్రామంలో అపర్ణాదేవి ముఖద్వారం వద్ద నిలిపిన గణనాథుడికి విద్యార్థులు గరికపూజ నిర్వహించారు. యువగణపతి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సామినీడి సూరిబాబు-ధనలక్ష్మి దంపతులతో నిత్య పూజ జరిగాయి. అనంతరం విద్యార్థులతో వేద పండితుడు ఆకొండి ప్రభాకరశాస్త్రి గరికలతో పూజ చేయించారు.

అక్కడ కాణిపాకం.. ఇక్కడ చాక్లెట్

గొల్లప్రోలు: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహాలు అకర్షిస్తున్నాయి. వాటిని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈబీసీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద యువకులు, నిర్వాహకులు తొమ్మిది రకాల 20వేల చాక్లెట్లను వినియోగించి తయారు చేసిన 13అడుగుల గణనాథుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. తాటిపర్తి రోడ్డులో నిలిపిన కాణిపాకం వినాయకుడు నమూనాలో నిలిపిన వినాయకుడు పూజలు అందుకుంటున్నాడు.

విశేష పూజలు

పిఠాపురం: వివిధ ప్రాంతాల్లో నిలిపిన గణనాథులకు ఆదివారం విశేష పూజలు జరిగాయి. తారకరామనగర్, అగ్రహారం, కూరగాయల మార్కెట్, మిరపకాయల వీధి, పుల్లయ్య కాలువ వీధి, ఉప్పాడ సెంటర్‌లలోని చవితి పందిళ్లలో నిలిపిన వినాయకుడికి నిత్యపూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

అదుపులోకి వస్తున్న డయేరియా

తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ



క్లోరినేషన్ పరిశీలిస్తున్న పబ్లిక్‌హెల్త్ డీఈ హుస్సేన్, నగరపంచాయతీ ఏఈ ప్రభాకర్

గొల్లప్రోలు: పట్టణంలో ప్రబలిన డయేరియా అదుపులోకి వస్తోంది. గత రెండు రోజులతో పోలిస్తే ఆదివారం ఆసుపత్రులకు వచ్చినవారి సంఖ్య తగ్గింది. విరోచనాలతో బాధపడుతూ వచ్చిన నలుగురికి పీహెచ్‌సీలో చికిత్స అందజేస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో మరో 15మంది చికిత్స పొందుతున్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో వైద్య బృందాలు పట్టణంలో పర్యటించి సర్వెలెన్స్ నిర్వహిస్తున్నాయి. మరో వైపు తాగునీటి సరఫరా పరిస్థితిని పబ్లిక్ హెల్త్ డీఈ హుస్సేన్, నగరపంచాయతీ ఇన్‌చార్జి ఏఈ ప్రభాకర్ పరిశీలించారు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించి క్లోరినేషన్ చేశారు. లీకులు ఉన్న ప్రాంతాలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించారు. తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని ఏఈ ప్రభాకర్ తెలిపారు.

మెరుగుపడని పారిశుధ్యం

పట్టణంలో డయేరియా ప్రబలినా పారిశుధ్యం మెరుగుపడకపోవడం విస్మయం కలిగిస్తోంది. పలు ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ఎక్కడికక్కడ కాలువల్లో పూడిక పేరుకుపోవడం, రోడ్లపైనే నీరు నిల్వ ఉండిపోవడంతో పలు ప్రాంతాలు దుర్గంధపూరితంగా మారాయి. ఈ ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచకుంటే రోగాలు మరింతగా ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ముద్రగడ అనుచరుల ఆందోళన



గొల్లప్రోలు రూరల్: మండలంలోని దుర్గాడ గ్రామంలో పలువురు మహిళలు కాపులను బీసీల్లో చేర్చాలని ఆందోళన చేశారు. కంచాలు కొడుతూ నిరసన తెలిపారు. ముద్రగడకు తమ పూర్తి సంఘీభావం ప్రకటించారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని నినాదాలు చేశారు.

• సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్యా	నేనేరాజు నేనేమంత్రి

రాజ్యాంగంపై అవగాహన అవసరం

అదనపు జిల్లా జడ్జి నరసింహారెడ్డి

పిఠాపురం: సమాజంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగం, న్యాయ వ్యవస్థలపై అవగాహన పెంచుకోవాలని 12వ అదనపు జిల్లా జడ్జి జి.లక్ష్మీనరసింహారెడ్డి సూచించారు. హక్కులు, బాధ్యతలతో పాటు వీటిని తెలుసుకున్నప్పుడు శాంతి భద్రతలు బాగుండడంతో పాటు వివాదాలు, వ్యాజ్యాలు తగ్గుతాయని తెలిపారు. పట్టణంలోని కోర్టుల ప్రాంగణంలో పారా లీగల్ వలంటీర్లకు శని, ఆదివారాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచి గ్రామస్థాయిలోనే వ్యాజ్యాలను పరిష్కరించేందుకు పారాలీగల్ వాలంటీర్లను ఏర్పాటు చేశామన్నారు. మనహక్కులను కాపాడుకోవడంతో పాటు ఇతర హక్కులకు భంగం కలగకుండా వ్యవహరించాలనే విషయంపై ప్రజల్లో అవగాహన మరింతగా పెంచాలన్నారు. తరగతుల్లో పిఠాపురం సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు డి.అమ్మన్నరాజా, కె.హరిబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిరాట్ల భానుమూర్తి, ఏజీపీ ఎస్ఎం ఆలీ, న్యాయవాదులు పడాల రవి, బీఏకే ఈశ్వర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి లక్ష్మినరసింహారెడ్డి

ఘనంగా విద్యాగణపతి,సరస్వతి పూజలు

పిఠాపురం: స్థానిక రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో విద్యాగణపతి, సరస్వతి సామూహిక పూజలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయ సమీపంలో నిలిపిన విద్యాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన పూజల్లో అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. గణపతి అర్చన అనంతరం సరస్వతీ పూజ నిర్వహించారు. విద్యార్థులకు మాజీ కౌన్సిలర్ నల్లా శ్రీనివాస్, అర్చకుడు విజయజనార్దనాచార్యుల సహకారంతో పెన్సిల్, పెన్ను, స్కేలు, రబ్బరు, పుస్తకాలు అందజేశారు. పూజల్లో విద్యా గణపతి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న విద్యార్థులు



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

అండగా ఉంటాం: ఎంపీ తోట



చిన్నారికి చెక్కును అందజేస్తున్న ఎంపీ తోట నరసింహం

గొల్లప్రోలు రూరల్: ఆపదలో ఉన్నవారికి అన్నివిధాల అండగా నిలుస్తామని కాకినాడ ఎంపీ తోట నరసింహం అన్నారు. మండలంలోని వన్నెపూడికి చెందిన దొడ్డిపట్ల పాపారావు కుమార్తె అర్చన వినికిడి, మాట లోపంతో బాధపడుతోంది. ఆమెకు చికిత్స నిమిత్తం ఎంపీ తోట చొరవతో ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ.3లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కును అర్చనకు ఎంపీ తోట ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పడాల ఏసువెంకటరమణ, పేకేటి నాగేశ్వరరావు, జడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు తుమ్మల బాబు, ఊటా జాన్‌బాబు, జవ్వాది కృష్ణమాధవరావు, కుంపట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

గొల్లప్రోలులో మెగా రక్తదాన శిబిరం



గొల్లప్రోలులో నిర్వహించిన రక్తదానం శిబిరం

గొల్లప్రోలు: పట్టణ శివారులోని పీఎంఆర్ విద్యా మందిర్‌లో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదేపల్లి రంగబాబు ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రంగబాబు అభిమానులు తరలివచ్చి రక్తదానం చేశారు. రంగబాబు ఆశయ సాధనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రోటరీ బ్లడ్‌బ్యాంక్ ప్రతినిధులు రక్తాన్ని సేకరించారు. ఏఎంసీ చైర్మన్ మాదేపల్లి వినీల్‌వర్మ, పీఎంఆర్ విద్యా మందిర్ సెక్రటరీ విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో గొల్లప్రోలు నగర పంచాయతీ చైర్మన్ శీరం మాణిక్యం, సొసైటీ అధ్యక్షుడు పడాల ఏసువెంకటరమణ, నీటి సంఘం అధ్యక్షుడు కడారి బాబ్జీ, టీడీపీ పట్టణశాఖ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, జగ్గారావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు రంగబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పాతతుంగపాడులో ఉచిత వైద్య శిబిరం

దివాన్‌చెరువు: నోబుల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకుని పాతతుంగపాడు గ్రామంలో సత్యసాయి విద్యానికేతన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కాన్వెంట్ కరస్పాండెంట్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వైద్యశిబిరంలో దాదాపు 200మంది రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించేందుకే

జాతీయ ఫార్మశీ విద్యార్థుల సదస్సు

ఇండియన్ ఫార్మశీ అసోసియేషన్ విద్యావిభాగపు చైర్మన్ వెంకటనారాయణ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఐపీఏ చైర్మన్ నారాయణ

కోరుకొండ: గ్రామీణ ప్రాంతాల్లో ఫార్మశీ విద్యకు ప్రాధాన్యం కల్పించి విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలన్న ఉద్దేశంతో 9వ జాతీయ ఫార్మశీ విద్యార్థుల సదస్సును రాజమహేంద్రవరం ఐపీఏ లోకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిడిగట్ల వికాస్ ఫార్మశీ కళాశాలలో రెండురోజుల జాతీయస్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నట్టు ఇండియన్ ఫార్మశీ అసోసియేషన్ విద్యావిభాగపు చైర్మన్ డాక్టర్ తన్నీరు వెంకటనారాయణ పేర్కొన్నారు. కోరుకొండ మండలం నిడిగట్ల వికాస్ ఫార్మశీ కళాశాల వద్ద ఆదివారం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో డాక్టర్ టీవీ నారాయణ మాట్లాడారు. ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్‌ను 2008లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ ప్రారంభించారన్నారు. ఈజాతీయ సదస్సు ఇంతవరకూ దేశంలో ప్రముఖ పట్టణాల్లో నిర్వహించారని మొట్టమొదటిసారిగా నవ్యాంధ్రప్రదేశ్ రాజమహేంద్రవరం గ్రామీణ ప్రాంతంలో ఈ సదస్సును ఏర్పాటుచేస్తున్నామన్నారు. సెప్టెంబర్ 2, 3తేదీల్లో జరిగే ఈ అఖిలభారత ఫార్మశీ విద్యార్థుల సదస్సులో దేశం నలుమూలల నుంచి 5వేలమంది విద్యార్థులు హాజరవుతారన్నారు. ఈ సదస్సులో జాతీయ ఫార్మశీ రంగంలో నిష్ణాతులు, పారిశ్రామిక వేత్తలు హాజరవుతారన్నారు. ఐపీఏలో 24 ప్రధాన బ్రాంచీలున్నాయని ముంబయి ప్రధాన కేంద్రంగా ఇది పనిచేస్తుందని తెలిపారు. జాతీయ ఫార్మశీ విద్యార్థులను ఒక వేదిక మీదకు సమీకరించి విద్యారంగంలో రావలసిన మార్పులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించనున్నారన్నారు. విద్యావిధానం అంతర్జాతీయ స్థాయికి అందుకునే విధంగా తీసుకోవల్సిన చర్యలు, ఉద్యోగ అవకాశాలు, వృత్తినైపుణ్యం పెంపుదల మొదలగు అనేక విషయాలు చర్చించి వాటికి పరిష్కార మార్గాలు సూచించి అమలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశాల్లో విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలలో విజేతలకు లక్ష రూపాయల నగదు బహుమతులు అందజేస్తామన్నారు. పేషెంట్ కౌన్సెలింగ్, కాంపౌండ్ ఈవెంట్, క్విజ్ కాంపిటేషన్, డ్యాన్స్ కాంపిటేషన్, శాస్త్రీయ పత్రాల ప్రసంగ పోటీలు నిర్వహిస్తామన్నారు. వికాస్‌ఫార్మశీ కళాశాల ఉన్నత ఫార్మశీ విద్యారంగంలో దేశంలో 10వ స్థానంలో ఉందన్నారు. అందుకు కళాశాల యాజమాన్యాన్ని అభినందిస్తున్నామన్నారు. సమావేశంలో ఐపీఏ ఎస్ఎఫ్ వైస్‌చైర్మన్ తన్నీరు భరత్‌వికాశ్ మాట్లాడుతూ ఐపీఏ ఎస్ఎఫ్‌లో 10వేల మంది సభ్యులు ఉన్నారన్నారు. తమకు 2014లో బెస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ అవార్డు వచ్చిందన్నారు.

ఈ సమావేశంలో వికాస్ కళాశాల చైర్మన్ డాక్టర్ తన్నీరు చినసుబ్బారావు, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ జి.సుమలత, తన్నీరు ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

బూరుగుపూడి గేటువద్ద పోలీసుల ఆకస్మిక తనిఖీలు



బూరుగుపూడి గేటువద్ద పోలీసు తనిఖీలు

కోరుకొండ: కోరుకొండ మండలం బూరుగుపూడి గేటువద్ద ఆదివారం మధ్యాహ్నం నార్త్‌జోన్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ మురళీమోహన్ ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా అనేక వాహనాలను సోదాలు నిర్వహించారు. రాజమహేంద్రవరం, వైపు రాజానగరం వైపు, కోరుకొండ వైపు వెళ్లే ప్రతి వాహనాన్ని ఆపి సోదాలు నిర్వహించారు. ఆదివారం శెలవు దినం కావడం వాహనాల్లో జాలీగా తిరిగెద్దామనుకున్న ఆకతాయిలకు ఈ ఆకస్మిక పోలీస్‌తనిఖీలు అడ్డుకట్టవేశాయి. ఈసందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు విలేఖర్లతో మాట్లాడుతూ అప్పుడప్పుడూ ఆకస్మికంగా ఇటువంటి పోలీస్ తనిఖీలు ఉంటాయన్నారు. ఈసందర్భంగా వాహనాలు నడిపేవారిని ఆపి అపరాధ రుసుము కట్టించారు.

ముద్రగడ అనుచరుల అరెస్టు, విడుదల




రహదారిపై నిలిచిపోయిన వాహనాలు, ముద్రగడ అనుచరులు

రాజానగరం: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఇచ్చిన పిలుపు మేరకు పశ్చిమగోదావరి జిల్లా నుంచి కిర్లంపూడికి తరలివెళ్తున్న ముద్రగడ అనుచరులను మండలంలోని తూర్పుగోనగూడెం వద్ద రాజానగరం పోలీసులు ఆదివారం అడుకుని అరెస్టు చేశారు. దీంతో ఆగ్రహించిన అనుచరులు, నాయకులు స్థానికజాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. పోలీసులు సర్దిచెప్పేందుకు వారించినా ఫలితం లేకపోయింది. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట పరిసర ప్రాంతాలకు చెంది న చిన్నిమినేని వెంకట్రావుతోపాటు సుమారు 14 మంది అనుచరులు, ఒక మహిళా నాయకురాలిని రాజానగరం సీఐ కె.వరప్రసాదరావు అదుపులోకి తీసుకుని రాజానగరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడిచిపెట్టినట్టు సీఐ చెప్పారు.

మిలియన్ మార్చ్‌కు ఎస్టీయూ మద్దతు

దివాన్‌చెరువు: సీపీఎస్ రద్దు కోరుతూ విజయవాడలో వచ్చేనెల ఒకటిన చేపడుతున్న మిలియన్ మార్చ్ శాంతి ర్యాలీకి రాజానగరం ఎస్టీయూ మండల శాఖ ఆదివారం మద్దతు తెలిపింది. ఎస్టీయూ మండల అధ్యక్షుడు సత్తిరాజు, ప్రధాన కార్యదర్శి వైచీవ సత్యనారాయణ, జిల్లా కార్యదర్శులు త్రినాథ్ బాబు, భీమేశ్వరరావు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు అయ్యేంత వరకూ తాము కూడా పోరాటం సాగిస్తామని తెలిపారు.

వైభవంగా గణపతి నవరాత్రుల ఉత్సవాలు



మునగాలలో పూజలందుకుంటున్న వినాయకుడు

కోరుకొండ: గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం మండలంలోని మునగాల, కాపవరం, జంబూపట్నం, గోనగూడెం, గాదరాడ, కణుపూరు, గాడాల తదితర గ్రామాల్లో గణపతి నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కోరుకొండ మండలం మునగాల గ్రామంలో నెలకొల్పిన గణపతి విగ్రహానికి ప్రత్యేకపూజలు, అర్చనలు నిర్వహించారు. అదేవిధంగా నరసాపురం గ్రామం లో 18చోట్ల వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సీతంపేట విఘ్నేశ్వరుని ఆలయం వద్ద పాపాయి సెంటర్ వద్ద గల వినాయకుని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. అదేవిధంగా గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఆంజనేయస్వామి గుడివద్ద, కృష్ణాలయం వద్ద, మెరకవీధి రామాలయం వద్ద, పట్టాభిరామాలయం వద్ద, దుర్గమ్మగుడి వద్ద, దేవిగుడి వద్ద, కొత్తవీధి ప్రాథమిక పాఠశాల వద్ద, బ్రాహ్మల వీధిలోనూ ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

బెండపూడిలో పట్టపగలే చోరీ

● 60 గ్రాముల బంగారు, కిలో వెండి ఆభరణాల అపహరణ

తొండంగి అర్బన్: బెండపూడి పంచాయతీ శివారు రత్నగిరి రిసార్ట్సు పక్కనే ఉన్న ఇళ్ల సముదాయం వద్ద పట్టపగలే భారీ చోరీ జరిగినట్టు తొండంగి పోలీసులు తెలి పారు. ఈనెల 24న చిట్టి శివరామశర్మ వేరే ఊరెళుతూ ఇం టికి రాత్రి పూట కాపలా ఉండేవిధంగా గార్డును పురమాయించారు. గార్డు 24వతేదీ రాత్రి కాపలా ఉండి 25న ఉద యం వెళ్లిపోయాడు. సాయంత్రం కాపలా కోసం వచ్చి చూసే సరికి ఇంటి వెనకభాగంలో తలుపు తీసి ఉండడాన్ని గుర్తించాడు. దీంతో యజమానికి సమాచారం ఇచ్చారు. ఇం ట్లో ఉన్న సుమారు 60 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు కిలో వెండి ఆభరణాలు చోరీకి గురైనట్టు తేలింది. తొండంగి ఎస్ఐ కృష్ణమాచారి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మెట్టలో జోరుగా జూదం

జగ్గంపేట: డబ్బులు సంపాదించాలనే తపనతో కొందరు జూదం వైపు మొగ్గుచూపుతున్నారు. కష్టపడిన డబ్బును గంటల వ్యవధిలో రెట్టింపు చేయాలనే ఉద్దేశ్యంతో అత్యాశకుపోయి జూదానికి బానిసలవుతున్నారు. కష్టపడిన డబ్బంతా జూదంలో పోగొట్టుకోవడమే కాకుండా దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం మెట్టప్రాంతంలోని ఏలేశ్వరం, కిర్లంపూడి, ప్రత్తిపాడు, పిఠాపురం మండలాలలో పేకాట శిబిరాలు వెలుస్తున్నాయి. జగ్గంపేట సర్కిల్‌లోని కిర్లంపూడి మండలం గెద్ద నాపల్లి, ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలోని ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామాల్లో ప్రతీరోజూ మధ్యాహ్నం 3నుంచి రాత్రి 7వరకు జూదం కొనసాగుతున్నట్టు విస్తృత సమాచారం. ఏలేశ్వరం మండల జూద నిర్వాహకులు పెత్తందార్లుగా వ్యవహరిస్తూ ఇతర జూద నిర్వాహకులు అడ్డురా కుండా ఆటలో వచ్చే వాటాలను వారికి ముట్టజెప్పి మరింతమంది జూదగాళ్లను ఆకట్టుకుంటున్నా రు. ప్రస్తుతం పోలీసులు ముద్రగడ పాదయాత్ర, నంద్యాల ఉప ఎన్నిక, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల వ్యవహారంలో బిజీగా ఉండడంతో ఆయా సర్కిల్ పరిధిలో ఇద్దరు, ముగ్గురు మాత్రమే సిబ్బంది డ్యూటీలో ఉంటున్నారు. ఇదే అదునుగా జూదగాళ్లు కిందిస్థాయి పోలీసు సిబ్బంది, రాజ కీయ నాయకుల అండదండలతో పేకాట శిబిరాలు కొనసాగిస్తున్నారు. రోజూ లక్షల రూపాయల్లో ఆట నిర్వహిస్తున్నారు. నెలరోజులుగా ఇదే పరిస్థితి ఉంటోంది. జూదానికి పాల్పడినవారు స్థానిక వడ్డీవ్యాపారుల వద్ద అప్పులు చేసి అవీ పోగొట్టుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

లక్కున్నోడు

క్షేమంగా వచ్చిన గల్లంతైన యువకుడు

మామిడికుదురు: బి.దొడ్డవరంలో శనివారం రాత్రి గల్లంతైన ద్వారా సతీష్(19) ఆదివారం తెల్లవారు జామున క్షేమంగా వచ్చాడు. బి.దొడ్డవరానికి చెందిన సతీష్‌పై అతడి భార్య కట్నవేధింపుల కేసు పెట్టింది. పోలీసుల దర్యాప్తులో భాగంగా శనివారం రాత్రి దొడ్డవరంలో ఆ యువకుడిని ప్రశ్నించడానికి నగరం పోలీసులు వెళ్లారు. వారిని చూసి భయపడి గోదావరిలో దూకానని సతీష్ తెలిపాడు.గోదావరిలో ఈదుకుంటూ మధ్యలోని లంకకు చేరుకుని తెల్లవారే వరకు అక్కడే ఉండి సుమారు 3 గంటల ప్రాంతంలో స్థానికులు చూడడంతో క్షేమంగా గ్రామానికి చేరాడు. గల్లంతైన యువకుడు క్షేమంగా రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కబడ్డీ పోటీలు

గండేపల్లి: స్థానిక బస్టాండ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వ హించిన కబడ్డీ పోటీలను టీడీపీ జిల్లా నాయకులు కోర్పు లచ్చయ్యదొర, గండే పల్లి ఉపసర్పంచ్ మద్దిపట్ల రామకృష్ణ, సాయి కబడ్డీపోటీలు ప్రారంభిం చారు. మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో ఐదు మండలాల నుంచి జట్లు పా ల్గొంటాయని నిర్వాహకులు తెలుపుతున్నారు. వినాయక చవితి సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.



జిల్లాలో 600 హర్యానా గేదెల పంపిణీకి చర్యలు

ప్రత్తిపాడు: జిల్లాలో 600 హర్యానా గేదెల పంపిణీకి చర్యలు చేపట్టినట్టు పశు సంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాస్ చెప్పారు. ప్రత్తిపాడులో హర్యానా రాష్ట్రం నుంచి రప్పించిన పాడిగేదెలను మండలంలోని లబ్ధిదారులకు ఎంపీపీ బత్తుల లోవకుమారి, సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు, ఎంపీడీవో రామకృష్ణ, పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాస్ ఆదివార పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏడీ శ్రీనివాస్‌తోపాటు ఎంపీపీ లోవకుమారి మాట్లాడుతూ హర్యానా గేదెల పెంపకం ద్వారా లబ్ధిదారులు ఉపాధి పొందవచ న్నారు. రూ.60వేలు విలువచేసే హర్యానా గేదె యూనిట్ విలువలో రూ.45వేలు సబ్సి డీగా ప్రభుత్వం భరిస్తుందని మిగిలిన సొమ్ము లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంద న్నారు. సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ముప్పిడి మేరి, ఏపీ ఎం సుశీలగ్రేస్, టీడీపీ నాయకులు జల్లిగం పల ప్రభాకరరావు, బొల్లు కొండబాబు, జువ్విన తిరుపతిరావు, బత్తుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

900 కిలోల గంజాయి పట్టివేత

- పోలీసుల అదుపులో 12మంది
- సరుకు విలువ రూ.50 లక్షలు ఉంటుందని సమాచారం
- వై.రామవరం అటవీ ప్రాంతంలో ఘటన

వై.రామవరం: వై.రామవరం మండలం గుర్తేడు రహదారి అటవీ మార్గాన ఉన్న చీడిపాకలు సమీపంలో రవాణాకు సిద్ధం చేస్తున్న గంజాయిని ఆదివారం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. సుమారు 900 కిలోల గంజాయి పాతకోట పరిసరాల నుంచి అటవీ మార్గం మీదుగా మండల కేంద్రమైన వై.రామవరానికి ఏడు కిలోమీటర్ల దగ్గరలో ఉన్న చీడిపాకల సమీపానికి కాలినడకన కొందరు, మోటారువాహనాల్లో కొందరు తెచ్చి మైదాన ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధం చేస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు ఈ అక్రమ రవాణా గుట్టు రట్టుచేశారు. భారీ స్థాయిలో గంజాయిని, మోటారువాహనాలను స్వాధీన పరుచుకున్నట్టు తెలిసింది. పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ రవాణాలో 20 మంది అక్రమార్కులు పాల్గొనగా 12మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఈ విషయాన్ని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.

కోతుల సంచారంతో ఇబ్బందులు

దివాన్‌చెరువు: కాలనీలో కోతుల బెడద అధికంగా ఉండ ని దీంతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని లాలా చెరువు హౌసింగ్‌బోర్డు కాలనీవాసులు వాపోతున్నారు. రాత్రి పగలు అనే బేధం లేకుండా కోతులు కాలనీలోనే ఉండటం వల్ల ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే భయమేస్తుందని చెప్పారు. ఒక్కొక్కసారి కోతులు ఇళ్లల్లోకి సైతం ప్రవేశించి తి నుబండారాలను, పొట్లాలను, డబ్బాలను తీసుకుని పారిపో తున్నాయన్నారు. దీంతో తాము భయభ్రాంతులకు గురౌతు న్నామని శివపార్వతి అనే గృహిణి ఆందోళన వ్యక్తం చేశారు. ఐదేళ్లగా తమ కాలనీలో కోతుల బెడద ప్రారంభంకాగా ఇటీవల కాలంలో అది మరింత అధికమై మరిన్ని కష్టాలు పడుతున్నామని చెప్పారు. రాత్రంతా ఇళ్లపైనే ఉంటూ చెట్టు కొమ్మలను విరిచేయడం, ఆ సమయానికి అటుగా వెళ్లేవారిపై దాడిచేసి వారి చేతుల్లో ఉన్న వస్తువులను లాక్కుని పారిపో వడం వంటి కోతి చేష్టలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారని జి.శ్రీహరిప్రసాద్ అనే కాలనీ నివాసి తెలిపారు. కోతులు ఇళ్లల్లో ప్రవేశించడాన్ని నిరోధించేందుకు తాను ఇంటి కిటికీల కు గ్రిల్స్ ఏర్పాటుచేయించానని రాంబాబు తెలిపారు. రెండం తస్తుల్లో ఈ గ్రిల్స్ ఏర్పాటుకు దాదాపు లక్షా30వేల రూపా యలు ఖర్చు అయ్యిందన్నారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని తమకు కోతుల బెడదలేకుండా తగు చర్యలు చెపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



హౌసింగ్‌బోర్డు కాలనీలో ఒక ఇంటివద్ద ఉన్న కోతులు

లెనోరా దంతవైద్య కళాశాలలో వ్యాయామశాల ఏర్పాటు



వ్యాయామశాలను ప్రారంభిస్తున్న కళాశాల చైర్‌పర్సన్ నాగమణి

రాజానగరం: రాజానగరం బైపాస్‌రోడ్డును ఆనుకుని నెలకొల్పిన కేవీఆర్ లెనోరా దంతవైద్య కళాశాలలో నూతనంగా నెలకొల్పిన వ్యాయామశాలను కళాశాల చైర్ పర్సన్ కె.నాగమణి ఆదివారం ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు వ్యాయామం కూడా ప్రాధాన్యతను సంతరించుకుంటోం దన్నారు. ప్రస్తుత కాలంలో మనిషి జీవితంలో వ్యాయా మం ఒక భాగమైపోయిందని, వ్యాయామంతో శరీర సౌష్ట వం సమకూరుతుందన్నారు. విద్యార్థులంతా వ్యాయామ శాలలో ఏర్పాటుచేసిన వివిధ రకాలైన పరికరాలను పరిరక్షించుకుంటూ దీనిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కె.మధుసూద నరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున, ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వప్రకాష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిసాకు ఘననివాళి

సీతానగరం: మదర్ థెరిసా జయంతిని ఆదివారం మదర్ థెరిసా సేవాసమితి, డాక్టరు బాబు ఫ్రెండ్స్ సర్కిల్ సంయుక్తంగా డాక్టరు బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ దివారం ఉదయం మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వృద్ధులు, చిన్నారు లకు పళ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరంలో సుమారు 30మంది వరకు రక్తదానం చేశా రు. మదర్ థెరిసా సేవాసమితి అధ్యక్షుడు డాక్టరు బాబు 103వసారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ మండ్రి జనరల్ హాస్పిటల్ సైకియాట్రిక్ పద్మశ్రీ రాజ మండ్రి బ్లడ్‌బ్యాంకు ఇన్‌చార్జి మాధవి డాక్టరుబాబు, వల వల వెంకట్రాజు, కొండ్రపు ముత్యాలు, అచ్చారావు, మేడి శెట్టి చిన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులు, పిల్లలకు పళ్లు పంచుతున్న దృశ్యం



103వ సారి రక్తదానం చేస్తున్న డాక్టరుబాబు

వ్యవసాయశాఖ కార్యాలయంలో చోరీ

గండేపల్లి: స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో శని వారం రాత్రి చోరీ జరిగింది. వ్యవసాయశాఖ కార్యాలయం గ్రామ శివారున ఉండడం అక్కడ జనసంచారం లేకపోవ డంతో గుర్తుతెలియని దుండగులు కార్యాలయంలో ఉన్న ఆయిల్ ఇంజన్లు, మోటార్లు దొంగిలించుకుపోయారు. రూ.16వేలు మోటారు దొంగిలించగా ఆయిల్ ఇంజన్ను పట్టుకెళదామని చూసినప్పటికీ అది ఎక్కువ బరువు ఉండ డంతో కార్యాలయం బయట వదిలేశారు. ఈ సమయంలో స్థానికులు అక్కడికి చేరుకోవడంతో దుండగులు పరార య్యారు. ఆదివారం విషయం తెలుసు కున్న ఏడీఏ తిరుప తయ్య, ఏవో విశ్వనాథం కార్యాలయాన్ని సందర్శించి పోలీ సులకు ఫిర్యాదు చేశారు.

గిరిజనులకు ఏదీ భరోసా?

- చాపరాయి లాంటి ఘటనలతో ఆందోళన
- నేడు మన్యంలో ఎస్టీ శాసనసభా సంఘం పర్యటన

(రంపచోడవరం)

గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం దశాబ్దాలుగా ఎన్నో పథకాలు, కార్యక్రమాలు ప్రభుత్వాలు అమలు చేస్తున్నా నే టికీ గిరిజనుల్లో భరోసా కరువైంది. ప్రభుత్వాలు ఎన్ని మారినా అధికార యంత్రాంగం దృక్పథం మారకపోవడంతో ప్రభుత్వ ప్రయత్నాలు నిష్ప్రయోజనమే అవుతున్నాయి. చాపరాయి లాంటి ఘటనలు, మాతా శిశు మరణాలు గిరిజనుల్లో ఆందోళ నను కలిగిస్తున్నాయి. నేటికీ విద్య, ఆరోగ్య రంగాలలో వెను కబాటుతనమే కొనసాగుతోంది. ఆర్థికాభివృద్ధి కోసం నిర్దేశిం చిన పథకాలలో ప్రగతి పూర్తిగా లోపిస్తోంది. దీంతో ప్రభు త్వం ప్రవేశపెట్టిన పథకాలను గిరిజనులకు చేర్చడంలో వ్యవ స్థలన్నీ విఫలమవుతున్నాయి. నేడు మన్యంలో పర్యటిస్తున్న గిరిజన సంక్షేమ శాసన సభా సంఘం ఈ అంశాలపై దృష్టి సారించి ప్రభుత్వాన్ని స్పందింప చేయాల్సి ఉంది. గిరిజనుల ఆరోగ్య రక్షణలో ఆరోగ్య కేంద్రాలు ఎన్ని ఉన్నా, రిఫరల్ సెం టర్లు ఎన్ని ఉన్నా గిరిజనులకు వైద్య సేవలు అందించడంలో ఈ వ్యవస్థలన్నీ విఫలమే అవుతున్నాయి. అనారోగ్య సీజన్ వస్తుంటే ముందు జాగ్రత్తగా చేపట్టాల్సిన చర్యలు చేపట్టకపో వడం, రక్షిత మంచినీటి వనరులను పూర్తిస్థాయిలో అన్ని గ్రామాలకు అందించలేకపోవడం వంటి లోపాలు 16 మంది గిరిజనులను కబళించిన చాపరాయి లాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి ఘటన జరిగినపుడు మినహా త క్కిన సందర్భాల్లో ఆయా వ్యవస్థలు నిర్వీర్యమైనట్టుగానే ఉం టున్నాయి. ఆయా ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో ఆరోగ్య పరిస్థితిపై నిత్య పర్యవేక్షణ కరువైంది. గిరిజన ఆరోగ్యా న్ని పర్యవేక్షించాల్సిన జిల్లా అదనపు వైద్య ఆరోగ్యాధికారి పోస్టు రెండేళ్లగా ఖాళీగానే ఉన్నా నేటికీ భర్తీ చేయకుండా ఇన్‌చార్జులతో కాలక్షేపం చేయిస్తున్నారు. ఆయా ఆరోగ్య కేంద్రాలలో వివిధ రకాలుగా 130 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం కూడా రెండేళ్లగా పెండింగ్‌లోనే ఉంది. 50 పడకల స్థాయికి మించి 120 మందిని కూడా ఈ ఆసుపత్రిలో ఉంచి చికిత్సలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. గిరిజనుల్లో రక్తహీనతే ప్రధాన సమస్యగా అనేక సర్వేలు తేల్చి చెపుతున్నాయి. ముఖ్యంగా పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల్లో హెచ్చు స్థాయిలో రక్తహీ నత ఉన్నదని ప్రభుత్వమే గుర్తించి ఆదివాసీ ఆరోగ్యం పేరిట పటిష్టమైన చర్యలను చేపట్టింది. పౌష్టికాహార విషయంలో స్థానికంగా ఉన్న ఆహార అలవాట్లు మేరకే ఆయా విద్యాల యాల్లో పౌష్టికాహారాన్ని నిర్దేశించకుండా ఎవరో రూపొందిం చిన మెనూనే అమలు చేయడం కూడా ఇబ్బందిగానే మారింది. ఆయా ఆశ్రమ పాఠశాలల్లో మరుగుదొడ్లనైతే ని ర్మించారు గానీ చాలా చోట్ల పైపులైన్ల ద్వారా నీటిని పంపిణీ చేసే పరిస్థితి లేకపోవడంతో అవి నిష్ప్రయోజనంగానే మారాయి. పలు విద్యాలయాలకు విద్యుత్ సౌకర్యం లేకపోవ డం కూడా రక్షణకు కరువైంది. గిరిజనుల అనారోగ్యానికి, అనేక మరణాలకు ప్రధాన కారణంగా కలుషిత జలాలే కారణ మవుతున్నాయి. చాపరాయి ఘటనకు కూడా కలుషిత జలా లే కారణమయ్యాయని పరిశోధనలు తే ల్చాయి. రంపచోడ వరం మన్యం ఏడు మండలాలలో 778 ఆ వాసాలు ఉండగా వాటిలో కేవలం 424 ఆవాసాలకు మాత్రమే రక్షిత మంచినీటి పథకాలు ఉన్నాయి. తక్కిన 354 ఆవాసాలకు రక్షిత మంచి నీటి వనరులు లేవు. ఈ ఆవాసాలలో తాగునీటి బోర్లు ఉన్నా, వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో గిరిజనులెవ్వరూ ఆయా బోర్ల నీటిని తాగడానికి ఇష్టం లేక కొండవాగుల జలా లనే వాడుతున్నారు. ఫలితంగా అనారోగ్యం పాలవుతున్నారు. మన్యంలో సరైన సమాచార వ్యవస్థ లేకపోవడం కారణంగా అత్యవసర పరిస్థితిలో ఆ సమాచారం ప్రధాన కేంద్రాలకు అందే పరిస్థితి లేకపోవడం కూడా అనేక నష్టాలకు దారి తీ స్తోంది. గిరిజనుల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎస్టీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో అమలు కావాల్సిన కార్యక్ర మాల విషయంలో ప్రగతి లోపించింది. 2016-17 లో ప్రభుత్వం రూ.16.87 కోట్లతో 774 యూనిట్ల లక్ష్యానికి ఒక్క యూనిట్‌ను కూడా నెలకొల్పలేకపోయారు. 2015-16 విషయా నికి వస్తే రూ.25.21 కోట్లతో 2630 యూనిట్ల లక్ష్యానికి కేవలం రూ.5.78 కోట్లతో 447 యూనిట్లను మాత్రమే నెలకొల్పారు. 2014-15లో 2844 యూనిట్ల లక్ష్యానికి 513 యూనిట్లను మాత్రమే నెలకొల్పగలిగారు. ఈ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల విషయంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానమే గిరిజనులకు శాపంగా మారింది.

• సినిమా గైడ్

సీతానగరం:

గీతా బాలాజీ : నక్షత్రం

రామదుర్గ : పటేల్ సార్

కోరుకొండ:

రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక

6న ఫార్మస్యూటికల్ కంపెనీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం ఆర్ట్సుకళాశాల నోడల్ జేకేసీలో వచ్చేనెల 6న ఉదయం 9గంటలకు ప్రముఖ హెటిరోఫార్మాస్యూటికల్ కంపెనీ ప్రొడక్షన్, ఆర్‌అండ్‌డీ, క్యూసి/క్యూఏ అండ్ క్యూసి ల్యాబ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ రాపాక డేవిడ్‌కుమార్ తెలిపారు. దీనికి బీఎస్సీ, ఎమ్మెస్సీ, ఎంఫార్మశీ, బిఫార్మశీ, ఇంటర్ 2014-15-16-17 ఏడాదిల్లో ఉత్తీర్ణులైన పురుష అభ్యర్థులు అర్హులన్నారు. వారు విద్యార్హత సర్టిఫికెట్ల నకళ్లు, పాస్‌పోర్టుసైజ్ ఫొటో, బయోడేటాతో హాజరుకావాలని సూచించారు. సమాచారంకోసం జేకేసీ కోఆర్డినేటర్ బీపీ నరసారెడ్డిని 0883-2474434 నెంబరులో సంప్రదించాలని.. జేకేసీ హెచ్‌ఆర్ వి.సత్యనారాయణ, సురేష్‌లను సంప్రదించవచ్చునన్నారు.

దీనికెవరు బాధ్యులు

నగరంలో వృథాగా పోతున్న తాగునీరు

దేవీచౌక్: తాగునీరు వృథా చేయరాదు.. ఇది పదే పదే నగరవాసులకు యంత్రాంగం చెబుతున్న మాట. నిజమే తాగునీరు వృథా చేయడం మంచి పద్ధతి కాదు. కొన్నిచోట్ల పైపులైన్ల లీకేజీలు చూసి ప్రజలకేనా సుద్దులు.. ఇదేమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రతిరోజూ నగరవాసులకు 60 మిలియన్ లీటర్ల తాగునీటిని నగరపాలక సంస్థ సరఫరా చేస్తోంది. దీనికి కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేస్తున్నారు. కొన్ని ఏరియాల్లో ప్రెజర్ తక్కువగా ఉండడంతో నీటి ధార సరిగా వచ్చేది కాదు. దీనికోసం ఇటీవల చాలాప్రాంతాల్లో ఎక్కువ వ్యాసార్థం గల పైపులైన్లను వేశారు. కొన్ని పైపులైన్లకు డమ్మీలు కానీ, వేరొక పైపులైనుకు అనుసంధానం చేయడంగానీ, చేయకపోవడం వల్ల ఆ పైపులైన్ల గుండా వేల లీటర్ల తాగునీరు వృథాగా డ్రైనేజీ పాలవుతోంది. అరడుగు పైపు నుంచి నిరంతరాయంగా నీరు వృథాగా డ్రైనేజీలోకి పోతున్న ఈ దృశ్యం జె.ఎన్.రోడ్డులో చక్రవర్తి అపార్ట్‌మెంట్ దాటిన తర్వాత రోడ్డు పక్కగా చోటుచేసుకుంది. నగరంలోని కొన్నిప్రాంతాల్లో పైపులైన్ల వాల్వుల నుంచి కూడా తాగునీరి వృథాగా పోతోంది. శుద్ధి చేసిన నీటిని తీసుకువెళ్లి డ్రైనేజీలో పోయడమంటే ఇదే.. కోట్లు ఖర్చు చేస్తున్నారు, వందలు ఖర్చు చేసి నీటి వృథా ఆగడానికి ఏర్పాటు చేయలేకపోవడం శోచనీయం. ఈ లీకేజీలు తాగునీటి సరఫరాలో ప్రెజర్‌పై ప్రభావం చూపెడుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి పైపు లైన్లు, వాల్వులతోపాటు లీకేజీలు అరికట్టాలని నగరవాసులు కోరుతున్నారు.



అరడుగు పైపు నుంచి నిరంతరాయంగా వృథాగా పోతున్న తాగునీరు

● మినీ ఇంటర్వ్యూ



మార్కెట్ కమిటీ సెస్సు వసూళ్లు వేగవంతం

ఎన్‌ఆర్‌జీ చౌదరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి

ప్రశ్న: సెస్సు వసూళ్ల పెంపునకు తీసుకుంటున్న చర్యలేమిటి ?

వ్యవసాయ మార్కెట్ కమిటీ సెస్సు ఆదాయాన్ని ఈ ఏడాది మరింత పెంచుకోడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.6కోట్లు టార్గెట్ నిర్దేశించగా, ఇప్పటికే రూ.2కోట్ల20 లక్షల వరకూ సెస్సు వసూలుచేశాం. దీంతోపాటు మార్కెట్ కమిటీ ఉద్యోగులు నేరుగా వ్యాపారుల వద్దకే వెళ్లి సెస్సు వసూలు చేయాలని భావిస్తున్నాం. చెక్‌పోస్టుల దగ్గర ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి సెస్సు వసూలు చేస్తున్నాం. మార్చినాటికి నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటాం.

ప్రశ్న: మార్కెట్ యార్డులోని కొత్త షాపుల వేలం ఎప్పుడు?

రూ.70లక్షల వ్యయంతో మార్కెట్‌యార్డులో 23 షాపుల నిర్మాణం పూర్తయింది. వీటికి వేలం వేయాల్సి ఉంది. ఈ వేలానికి సంబంధించి మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులనుంచి కొంత స్పష్టత రావాల్సి ఉంది. పై అధికారులకు లేఖ కూడా రాయడం జరిగింది. వేలం ప్రక్రియ ఎలా చేపట్టాలనే దానిపై స్పష్టత రాగానే షాపుల వేలం నిర్వహిస్తాం.

ప్రశ్న: కొత్త చెక్‌పోస్టుల మాటేమిటి ?

ప్రస్తుతం ఉన్న చెక్‌పోస్టులను బలోపేతం చేస్తున్నాం. ఇప్పుడు ఐదు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఉన్నాయి. మరికొన్ని ప్రదేశాల్లో కొత్తగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసే ఆలోచన ఉంది. దీంతోపాటు ఆయా చెక్‌పోస్టుల్లో పీఓఎస్ యంత్రాలను ఏర్పాటు చేసి సెస్సు వసూళ్లు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

● రాజమహేంద్రవరం అర్బన్

జల, వాయుకాలుష్యం లేకుండా ఉత్సవాలు జరుపుకోవాలి

ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ విజయరామరాజు

రాజమహేంద్రవరం అర్బన్: జల, వాయుకాలుష్యం లేకుండా ప్రజలు సహకరించాలని రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు సహకరించాలని కోరారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయా సెంటర్ల గణేష్ ఉత్సవ కమిటీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మైకులు ఎక్కువ సౌండ్ ఉపయోగించకుండా చూడాలని, టెంట్లు వేసే ప్రదేశాల్లో ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందులు రానీయవద్దని కోరారు. సెప్టెంబర్ 2, 3, 4 తేదీల్లో ఏయే సెంటర్ల నుంచి నిమజ్జనానికి వస్తున్నారో, ఉత్సవ కమిటీలు ముందుగా తమపేర్లు సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. నిమజ్జనానికి సంబంధించి పాత ఇసుక ర్యాంపు (మార్కండేయేశ్వరస్వామి గుడి వద్ద) వద్ద ఏర్పాట్లు చేశామన్నారు. గ్రామీణప్రాంతాల్లో రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలో ధవళేశ్వరం రామపాదాలరేవు వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఆ ప్రాంతానికి చెందిన భక్తులు అక్కడే నిమజ్జనం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. ముఖ్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు గోదావరి నదిలో కలపడంవల్ల జలకాలుష్యం అవుతుందని, ఆ నీటిని ప్రజలు తాగడంవల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలను గోదావరిలో నిమజ్జనం చేయకుండా చూడాలని, అలా చేస్తే తప్పనిసరిగా అపరాధరుసుం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మట్టి విగ్రహాలు గోదావరి నదిలో నిమజ్జనం చేయడానికి భక్తులు ముందుకు రావాలన్నారు.

సంస్కృతీ, సంప్రదాయాల నృత్య ప్రదర్శనల

ఏర్పాటుకు ప్రయత్నిస్తాం

గోదావరి సిటీ: సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తానని రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ విజయరామరాజు అన్నారు. స్థానిక ఆనం కళాకేంద్రంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆంధ్ర నాట్య సదస్సు రెండోరోజు కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుకుంటూ భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు ఇటువంటి కళా ప్రదర్శనలు చాలా ముఖ్యమని, కళల పట్ల ప్రజల్లో మంచి అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి ముఖ్య కేంద్రాల్లో కళాకారుల ప్రదర్శనలు చాలా ముఖ్యమని అన్నారు. ప్రాచీన నృత్యాలకు జనాదరణ తక్కువగా ఉందని విద్యార్థి దశ నుంచి విద్యతోపాటు కళలపై కూడా ఆసక్తి పెంచుకునేలా విద్యార్థుల్లో అవగాహన కల్పించి ప్రజలకు చేరువైతే ఇంకా బాగుంటుందన్నారు. ఈ సదస్సులో ఉభయ రాష్ట్రాల్లో 14 జిల్లాలకు చెందిన 120మంది కళాకారులు 17మంది నాట్యాచార్యులను ఒకే చోటకు తీసుకువచ్చి ఈ సదస్సును రెండురోజులపాటు విజయవాడకు చెందిన శారదా రామకృష్ణ, రాజమహేంద్రవరానికి చెందిన ఆచంట చంద్రశేఖర్ పర్యవేక్షించారు. తెలుగువారి ఆలయ నృత్యమే 2000ఏళ్ల చరిత్ర కలిగిన ఆంధ్ర నాట్యమని, ప్రాంతాలు వేరైనా, రాష్ట్రాలు వేరైనా ఇది ఎప్పటికీ తెలుగువారి పురాతన ఆంధ్ర నాట్యమని, దీనికి మరింత ప్రాచుర్యం తీసుకురావాలనేది ఈ సదస్సుల ఆంతర్యమని వారు తెలిపారు. ఆంధ్ర నాట్యం లోటుపాట్లను పద్ధతులను విద్యార్థులతో చేయిస్తున్న సమారాధన ఎలా చేయాలనేది నాట్యాచార్యులు సదస్సులో మాట్లాడారు. ఈ నాట్యంలో కట్టుబొట్టు ఒకేలాగ ఉండాలని, ఎవరైనా ఈ నాట్యంలో తక్కువస్థాయిలో ఉన్నప్పటికీ వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని వారు చర్చించారు. అనంతరం 1970లో జరిగిన ఆంధ్ర నాట్యం కొన్ని డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. తొలుతగా విద్యార్థులు కమిషనర్‌కు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సాయంత్రం ఐదు గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. వివిధ నాట్యాచార్యులు వారి బృందాలతో వివిధ విభాగాల్లో ఆంధ్ర నాట్యాన్ని ప్రదర్శించారు. కళాప్రియ నృత్య కళాక్షేత్రం ఆచంట చంద్రశేఖర్ శిష్యులు వంకా సతీష్, అఖిలశాస్త్రి ప్రదర్శించిన 'మధురానగరిలో చల్లనున్న గోదు' అనే సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన కళాకారులు ప్రదర్శించిన నవ జనార్ధన పారిజాతం అనే భామాకలాపం అందరినీ అలరించింది.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్

బొల్లినేనిలో వివిధ కోర్సులకు శిక్షణ

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం బొల్లినేని హాస్పటల్‌లో మెడికల్ స్కిల్స్ ఆధ్వర్యంలో 4నెలలపాటు మెడికల్ కోడింగ్, బిల్లింగ్, కోర్సులపై శిక్షణ నిర్వహిస్తున్నామని సెంటర్ హెడ్ సిహెచ్. నాగేశ్వరరావు తెలిపారు. ఈ శిక్షణలో చేరే ఎస్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణతోపాటు ఉచిత వసతి, భోజన, రవాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇతర వర్గాలకు నిర్ణీత రుసుముతో శిక్షణ ఇస్తామని చెప్పారు. ఈ శిక్షణకు బీఎస్సీ(సిబిజెడ్), (ఎంఎల్‌టీ), బీపీటీ, బిఫార్మశీ, యంఫార్మశీ, ఎంఎస్సీ, వైద్యరంగంలో శిక్షణ పొందిన డిగ్రీ, పీజీ విద్యార్థులు అర్హులని తెలిపారు. ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు బీఎస్సీ (ఎంఎల్‌టీ), బిపీటీ 12 పారామెడికల్ కోర్సులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. డిగ్రీ-ఏ గ్రూప్ చదివిన వారికైనా ఏడాదిపాటు 4రకాల పీజీ డిప్లమో కోర్సులో శిక్షణ, 3నెలలపాటు ఉచిత యోగా, ఆయుర్వేద శిక్షణ ఇస్తామిన చెప్పారు. 3నెలలపాటు జీడీఏ కోర్సుల్లో ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి అనంతరం ఉపాది కల్పిస్తామని చెప్పారు. ఆశక్తి గల అభ్యర్థులు ఈనెల 31వతేదీలోపు విద్యార్హత సర్టిఫికెట్‌ల నకళ్ళతో హాజరుకావాలని మరింత సమాచారం కోసం సెంటర్ కోఆర్డినేటన్ ఏఎస్ వెంకట్రావును 73373 62530 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

● సినిమా గైడ్

అశోక	అర్జున్ రెడ్డి
స్వామి	వివేకం
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	వీఐపీ-2
శ్రీ శివజ్యోతి	ఆనందోబ్రహ్మ
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	వివేకం
మేనక	ఆన్ బెల్
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	అర్జున్ రెడ్డి
సూర్యమినీ	జెంటిల్‌మెన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	వివేకం

రైతు బజార్లలో కూరగాయల ధరలు


27-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	36-00
వంకాయలు (నలుపు, గులాబి)	20-00
తెల్ల వంకాయలు	26-00
దొమ్మేరు వంకాయలు	28-00
పచ్చిమిర్చి	20-00
బెండకాయలు	22-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	20-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	18-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	24-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	52-00
బీన్స్ గింజలు	38-00
బొబ్బర్లు	24-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	44-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

సీఎంఏ ఇంటర్ ఆల్ ఇండియా ర్యాంక్

రాజమహేంద్రవరం సిటీ: ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అక్కౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన సీఎంఏ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో రాజమహేంద్రవరం మాస్టర్ మైండ్స్ విద్యార్థి వై.శ్రీరామ్ ఆల్ ఇండియా 37వ ర్యాంక్ సాధించారని ఆ విద్యాసంస్థ బ్రాంచ్ ప్రిన్సిపాల్ దేవిరెడ్డి భవానీ ప్రసాద్ తెలిపారు. మాస్టర్ మైండ్స్ విద్యార్థులు కామర్స్ కోర్సుల్లో అఖిల భారతస్థాయిలో ర్యాంకులు సాధించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అత్యుత్తమ బోధన, నూతన విధానంలో బోధనవల్ల తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నారని చెప్పారు. బ్రాంచ్ అకడమిక్ ప్రిన్సిపాల్ ప్రసన్నతో కలసి శ్రీరామ్‌ను పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందించారు.



వై.శ్రీరామ్

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యం

రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల



కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహిస్తున్న గోరంట్ల

రాజమహేంద్రవరం సిటీ: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో టీడీపీని గెలిపించడమే లక్ష్యంగా రాజమహేంద్రవరం కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు కష్టపడి పనిచేస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించి రాజమహేంద్రవరం చేరుకున్న టీడీపీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో ఆదివారం ఆయన తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఎన్ని పనులున్నా పక్కనపెట్టి పార్టీ కోసం కష్టపడాలని పిలుపునిచ్చారు. కాకినాడలో టీడీపీ గెలుపు ఖాయమన్నారు. సమావేశంలో టీడీపీ ఫ్లోర్ లీడర్ వర్రే శ్రీనివాసరావు, కార్పొరేటర్లు ద్వారా పార్వతి సుందరి, గరగ పార్వతి, కోసూరి చండీప్రియ, మానుపాటి తాతారావు, బూరా దుర్గాంజనేయరావు, బెజవాడ రాజ్‌కుమార్, కొమ్మా శ్రీనివాసరావు, పితాని లక్ష్మీకుమారి, మాధవి, కప్పల వెలుగు, తెలుగు మహిళా నాయకురాలు కొయ్యన కుమారి, నాయకులు కుటుంబ రావు, గరగ మురళీ, వేణు పాల్గొన్నారు.

ఘనంగా మేయర్ పంతం జన్మదినవేడుకలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ మేయర్ పంతం రజనీ శేషసాయి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం మేయర్ నివాసంలోను, సాయంత్రం నగరపాలకసంస్థలోను, మేయర్ చాంబర్‌లోనూ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రియదర్శిని చెవిటి, మూగ పాఠశాలలో బధిర విద్యార్థుల మధ్య మేయర్ పంతం రజనీశేషసాయి పుట్టినరోజు వేడుకలు జరిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు, పలువురు కార్పొరేటర్లు మేయరను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రెడ్డిపార్వతి, తంగెళ్ల హరికిషోర్(బాబి), బూరా దుర్గాంజనేయరావు, ఈఈ పాండురంగారావు పాల్గొన్నారు.



ప్రియదర్శిని పాఠశాలలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మేయర్ రజనీ

రెండు తెగుళ్లకు ఒకటే మందు.. ఇండోఫిల్ ఇంప్రెషన్

రాజమహేంద్రవరంలో ఆవిష్కరణ

దేవీచౌక్: భారతీయ బహుళజాతి సంస్థ ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో రూపొందించిన ఇంప్రెషన్ నూతన తెగుళ్ల మందును రాజమహేంద్రవరంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంపెనీ సీనియర్ జనరల్ మేనేజర్ టి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్-1962లో స్థాపించి కేకే మోడీ గ్రూప్‌లో అంతర్భాగంగా ఉంటూ అనేక రకాల పరిశోధనల ఆధారంగా పంటల నిర్వహణకు రైతులను దృష్టిలో పెట్టుకుని అవసరమైన ఉత్పత్తులను తయారు చేస్తుందన్నారు. ఇండోఫిల్ కంపెనీ కొత్త ఉత్పాదనలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కంపెనీ, డిస్ట్రిబ్యూటర్స్, డీలర్స్, రైతుల శ్రేయస్సుకు ఉపయోగపడేలా అందజేయడం గురించి తెలిపారు. రీజనల్ సేల్స్ మేనేజర్ ఎ.అంజిరెడ్డి మాట్లాడుతూ ఇంప్రెషన్ తెగుళ్ల మందు వరి పంటలో మూడంచెల రక్షణ ఇస్తుందన్నారు. ముఖ్యంగా వరి పైరులో పొడ(మాగుడు) అగ్గి తెగుళ్లను ఒకేసారి సమర్థవంతంగా నిర్మూలించగల అంతర్వాహిక చర్య కలిగిన తెగుళ్ల మందన్నారు. ముంబై నుంచి వచ్చిన ప్రొడక్ట్ మేనేజర్ రాధేశ్యామ్ మాట్లాడుతూ ఇంప్రెషన్ వాడడంవల్ల కలిగే ప్రయోజనాలను, వరి పంట యాజమాన్యంలో తెగుళ్ల నివారణలో ఇంప్రెషన్ సామర్థ్యాన్ని గురించి వివరించారు. ప్రొడక్టు మేనేజర్ జి.పెంచల్‌రాజు మాట్లాడుతూ ఇంప్రెషన్ తెగుళ్ల మందు గ్రాన్యూల్స్ స్వేచ్ఛగా ప్రవహిస్తూ దుమ్ము లేకుండా ఉండడం వల్ల ద్రావకం తయారు చేసేటప్పుడు మిశ్రమం చేయడం సులభతరమే కాక పైరులో సమాంతరంగా అన్ని భాగాలకు చొచ్చుకుపోయి వివిధ రకాల తెగుళ్లను నివారించడమే కాకుండా పర్యావరణానికి, వాడకందారుడికి సురక్షితమైనదని తెలిపారు. అసిస్టెంట్ రీజనల్ సేల్స్ మేనేజర్ కె.సుధాకరరెడ్డి మాట్లాడుతూ ఇంప్రెషన్ తెగుళ్ల మందు వరి పైరులో పిలకలు తొడిగే దశలో మొదటి స్ప్రే ఐదు శాతం, కంకులు ఏర్పడే(ఈనిక) దశలో రెండో స్ప్రే మోతాదు ఎకరాకు 200 గ్రాముల చొప్పున వాడాలని తెలిపారు. ఏరియా మార్కెటింగ్ మేనేజర్ వై.శ్రీకర్‌రెడ్డి పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీనియర్ జీఎం టి.నారాయణరెడ్డి



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న శివరామసుబ్రహ్మణ్యం

'తోటివారి పట్ల దయాగుణంతో ఉండాలి'

రాజమహేంద్రవరం సిటీ: ఈ సమాజంలో ప్రతిఒక్కరూ మదర్‌థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకుని తోటివారిపట్ల దయాగుణంతో ఉండాలని ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శివరామసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక పనసచెట్టుసెంటర్‌లో మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో జరుగుతున్న మదర్‌థెరిస్సా జయంతి వేడుకల్లో భాగంగా ఆదివారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు, చిన్నారులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జీవకారుణ్య సంఘంలో వృద్ధులకు పండ్లు పంచారు. కార్యక్రమంలో కొల్లిమళ్ల రఘు, కోటిబాబు, సన్నీ, జీవకారుణ్య సంఘం ఈవో తారకేశ్వరరావు, రాజు, విజయకుమార్, మధు, అబ్బులు, అజ్జరపు రమేష్, ప్రసన్న, సుధాకర్, సూరిబాబు పాల్గొన్నారు.

జిల్లాలో 600 హర్యానా గేదెల పంపిణీకి చర్యలు

ప్రత్తిపాడు: జిల్లాలో 600 హర్యానా గేదెల పంపిణీకి చర్యలు చేపట్టినట్టు పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాస్ చెప్పారు. ప్రత్తిపాడులో హర్యానా రాష్ట్రం నుంచి రప్పించిన పాడిగేదెలను మండలంలోని లబ్ధిదారులకు ఎంపీపీ బత్తుల లోవకుమారి, సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు, ఎంపీడీవో రామకృష్ణ, పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాస్ ఆదివార పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏడీ శ్రీనివాస్‌తోపాటు ఎంపీపీ లోవకుమారి మాట్లాడుతూ హర్యానా గేదెల పెంపకం ద్వారా లబ్ధిదారులు ఉపాధిపొందవచ్చన్నారు. రూ.60వేల హర్యానా గేదెయూనిట్ విలువలో రూ.45వేలు సబ్సిడీగా ప్రభుత్వం భరిస్తుందని మిగిలిన సొమ్ము లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: తల్లిదండ్రులు మందలించారని ఒక యువతి ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. వన్‌టౌన్ పరిధికి చెందిన భవానీ, సాయి అనే యువకుడిని కొంతకాలంగా ప్రేమిస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం భవానీ ఇంటికి ఆలస్యంగా రావడంతో తల్లిదండ్రులకు అనుమానం వచ్చి గట్టిగా మందలించారు. దీంతో మనస్తాపం చెందిన ఆమె ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. వెంటనే ఆమె తల్లిదండ్రులు రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి మెరుగ్గానే ఉందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

స్లాబుకూలి ఇద్దరికి గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: స్లాబ్‌కూలి గాయపడిన ఇద్దరికి రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో వైద్యసేవలందిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం.. గోకవరం మండలం తిరుమలాయపాలేనికి చెందిన వంకర గన్నెమ్మ తన స్థలంలో వంట షెడ్డు నిర్మాణం పనులు చేయిస్తోంది. ఈక్రమంలో ఆ షెడ్డు స్లాబ్ అకస్మాత్తుగా కూలడంతో గన్నెమ్మ, తాపీమేస్త్రి అప్పారావు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని బంధువులు చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో వీరికి మెరుగైన వైద్యసేవలందిస్తున్నారు.

భార్యపై కర్రతో దాడి

రాజమహేంద్రవరం సిటీ: భార్యపై కర్రతో దాడి చేసి తల పగలగొట్టిన సంఘటన రాజమహేంద్రవరం అన్నపూర్ణంపేటలో ఆదివారం చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. అన్నపూర్ణంపేటకు చెందిన సోమిరెడ్డి శ్యామ్, కుమారి భార్యాభర్తలు. వీరి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ వీరి మధ్య గొడవ తారాస్థాయికి చేరడంతో శ్యామ్ కర్రతో కుమారి తలపై గట్టిగా మోదాడు. దీంతో తీవ్రంగా గాయపడిన ఆమెను బంధువులు చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాగణపతి ఆలయంలో ఘనంగా గణపతి హోమం

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక టీ నగర్‌లోని విద్యాగణపతి ఆలయంలో గణేష్ గాయత్రి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19వ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం హోమం నిర్వహించారు. కలవల కరుణాసాగర్ మాధురి దంపతులు హోమం చేశారు. తొలుతగా గణపతికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో గాదెపల్లి సత్యనారాయణమూర్తి, బుర్రా రవికుమార్, దివాకర్ల ఆనంద్, చిల్లిగె వెంకటఅన్నాజీ, బొగ్గవరపు వేణుగోపాల్, మైలవరపు భరద్వాజ్, మును కుట్ల వెంకటగోపీనాథ్ పాల్గొన్నారు.

● 23వ డివిజన్‌లో... నందివాడవారి వీధిలో వజ్రగణపతి ఆలయంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం తమ్మన సూర్యనారాయణమూర్తి, హేమా అనురాధ దంపతులతో పురోహితులు నాగసత్యరవికుమార్ పూజా కార్యక్రమాలు చేయించారు. శ్రీసాయిగణేష్ ఫ్రెండ్‌సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యుడు మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, పాతూరి కృష్ణ, యతిరాజ్ సంపత్‌కుమార్, కనమర్లపూడి లక్ష్మీనరసింహప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



గణపతి హోమం చేస్తున్న దృశ్యం

జోరుగా బెట్టింగులు

మలికిపురం: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మలికిపురం, సఖినేటిపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో పందేల పేరుతో భారీస్థాయిలో బెట్టింగులు జరుగుతున్నాయి. కొబ్బరికాయ పందేలు కొన్నిచోట్ల జరుగుతుంటే, మరికొన్నిచోట్ల పేకాట, హౌసీ జరుగుతున్నాయి. బెట్టింగురాయుళ్లకు గణపతి చవితి బాగా కలిసి వచ్చిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పోలీసు అధికారులు స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే ప్రధాన రహదారులపైనే ఇవి కొనసాగుతున్నాయని పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

● మినీ ఇంటర్వ్యూ



500 పెన్షన్లు ఇస్తున్నాం

వడ్డి సత్యం, కడలి సర్పంచ్

● మీ గ్రామంలో ఎంత మందికి పెన్షన్లు అందజేస్తున్నారు?
500 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు రూ.5.05 లక్షలు అందజేస్తున్నాం.

కల్లుగీత కార్మికులకు ఎంత మందికి ఇస్తున్నారు?
11 మంది కల్లుగీత కార్మికులకు రూ.11వేలు, 59 మంది దివ్యాంగులకు రూ.71వేలు అందజేస్తున్నాం.

● వితంతువులకు ఎంత మందికి పెన్షన్ అందజేస్తున్నారు?
117 మంది వితంతువులకు రూ.1.17లక్షలు, ఒక చేనేత కార్మికుడికి రూ.వెయ్యి ఇస్తున్నాం.

● అభయహస్తం ఎంతమందికి ఇస్తున్నారు?
87 మంది అభయహస్తందారులకు రూ.80 వేలు, 225 మంది వృద్ధాప్య పెన్షన్‌దారులకు రూ.2.25లక్షలు అందజేస్తున్నాం.

● రాజోలు

అక్కరకు రాని బస్ షెల్టర్

రాజోలు: తాటిపాక ప్రధాన కూడలిలో ఉన్న బస్‌షెల్టర్‌కు తాత్కాలికంగా వేసిన షెల్టర్ లోనే ప్రయాణికులు వేచియుంటున్నారు. తాటిపాక సెంటర్‌కు 60 గ్రామాల ప్రజలు ప్రతి రోజూ అధికసంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఎండ వచ్చినా, వానొచ్చినా బస్సు కోసం పడిగాపులు పడుతున్నారు. తాటిపాక ప్రధాన కూడలి కావడంతో నిత్యం తాటిపాక సెంటర్ రద్దీగా ఉంటుంది. ఈ షెల్టర్‌లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు ఎండ, వానలను భరిస్తూ పలు దుకాణాల వద్ద బస్సు కోసం పడిగాపులు పడుతున్నారు. ఇటీవల పాశర్లపూడి బ్రిడ్జి నిర్మాణం కావడంతో రాజోలు మీదుగా పాలకొల్లు, భీమవరం డిపోల నుంచి బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. అదే విధంగా వివిధ గ్రామాల నుంచి పాశర్లపూడి బ్రిడ్జి మీదుగా అమలాపురానికి కాలేజీ బస్సులు ప్రయాణిస్తుంటాయి. తాటిపాకలో పనులు ఆగిపోయిన బస్‌షెల్టర్‌ను పూర్తి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



తాటిపాకలో బస్సు కోసం వేచి ఉన్న ప్రయాణికులు





శ్రీలక్ష్మీనరసింహస్వామివారి దర్శనానికి క్యూలైన్‌లో వేచియున్న భక్తులు. పక్క చిత్రంలో స్వామివారి నిత్యాన్న దానంలో బారులుతీరిన భక్తులు

అంతర్వేది ఆలయానికి పోటెత్తిన భక్తులు

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆదివారం భక్తులతో రద్దీతో కిటకిటలాడింది. వినాయక చవితి ఉత్సవాలు జరుగుతున్న తరుణంలో అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. తొలుత సముద్ర తీరంలో స్నానాలు చేసి అనంతరం ఉపాలయాలను సందర్శించారు. అనంతరం స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాభిషేకం, సుదర్శన హోమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు పోటెత్తడంతో నిత్యాన్నదానం కిటకిటలాడింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకున్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు వీరా మల్లిబాబు, తిరుమాని ఆచార్యులు భక్తుల క్యూలైన్లను, సౌకర్యాలను పరిశీలించారు.

ఆర్టీసీ ద్వారానే వినియోగదారులకు పార్శిల్ సేవలు

రాజోలు: ఆర్టీసీ ద్వారానే పార్శిల్ సేవలను అందిస్తామని రాజోలు ఆర్టీసీ డీఎం ఎంఎం మనోహర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ పార్శిల్ రవాణా సేవలను అందిస్తున్న ఏఎన్ఎల్ కాంట్రాక్టు గడువు ఈనెల 26వ తేదీతో ముగిసిందని తెలిపారు. ఇక నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఆర్టీసీ ద్వారానే పార్శిల్ సర్వీస్‌ను అందిస్తామన్నారు. ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ ద్వారా వినియోగదారులు పార్శిళ్లు, కొరియర్స్ మరింత చౌకగా, వేగంగా రవాణా చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఆర్టీసీ పార్శిళ్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పిస్తామని డీఎం మనోహర్ తెలిపారు.

వైభవంగా సామూహిక కుంకుమ పూజలు

రాజోలు: రాజోలులో శ్రీవనువులమ్మ, కనకదుర్గమ్మ ఆలయం వద్ద సిద్ధాంతి మానేపల్లి రామలింగేశ్వరశర్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు దోష నివారణ దానాలు చేశారు. వేదపండితులతో హోమాలు నిర్వహించారు. భక్తుల ఆర్థికసాయంతో అన్నసమారాధన నిర్వహించామని ఆలయ కమిటీ చైర్మన్ కోళ్ల నరసింహమూర్తి తెలిపారు. కార్యక్రమంలో వాడ్రేవు పాపయ్యపంతులు, కోళ్ల వెంకన్న, కుంపట్ల సత్యనారాయణ, కోళ్ల వెంకటరామారావు, మట్టపర్తి రామకృష్ణ, కట్టా హేమసుందర సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆర్మీ రిక్రూట్‌మెంట్ శిక్షణ

ఐ.పోలవరం: యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆర్మీ రిక్రూట్‌మెంట్ శిక్షణ నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కేసీహెచ్ అప్పారావు తెలిపారు. అభ్యర్థులు పదో తరగతి నుంచి డిగ్రీ ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఈనెల 31న అమలాపురం టీటీడీసీ, సెప్టెంబరు 1న రాజమహేంద్రవరం టీటీడీసీ క్వార్టర్స్, 4న రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్, 5న కాకినాడ జిల్లా క్రీడాస్టేడియంలో జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హతలతో కూడిన పత్రాలతో హాజరు కావాలని ఎంపీడీవో అప్పారావు సూచించారు.

గ్రామీణులకు చట్టాలపై అవగాహన కల్పించాలి



ముమ్మిడివరం: గ్రామస్థాయి పారాలీగల్ వలంటీర్లు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎం.పవన్‌కుమార్ సూచించారు. ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో రెండురోజులపాటు నిర్వహించిన పారాలీగల్ వలంటీర్ల శిక్షణ శిబిరానికి ఆయన అధ్యక్షత వహించారు. గ్రామస్థాయిలో ప్రజల ఫిర్యాదులను పారా లీగల్ వలంటీర్లు పరిశీలించి సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. పారా లీగల్ వలంటీర్లకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. వారు ప్రజలకు అందించాల్సిన సేవలను వివరించారు. కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీర ప్రసాదబాబు, లీగల్ రిటైనర్స్ పి.సుధీర్, దాసరి సత్యనారాయణ, బీఎస్ఎన్ బాబు, పారాలీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.



శివకోడులో నిరసన తెలుపుతున్న ముద్రగడ అనుచరులు

ముద్రగడ మద్దతుదారుల నిరసన

మలికిపురం: కాపులను ప్రభుత్వం అణచివేస్తోందని మండలానికి చెందిన పలువురు ముద్రగడ మద్దతుదారులు విమర్శించారు. వీరవరంలో ముద్రగడ పాదయాత్రను నిర్బంధించి అరెస్టు చేయడం పట్ల మలికిపురంలో జరిగిన సమావేశంలో పలువురు ధ్వజమెత్తారు. సమావేశంలో మంగెన నాగభూషణం, మంగెన సింహాద్రి, అడబాల బ్రహ్మాజీ, బేతినీడి భాస్కరరావు, మల్లిపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకున్నందుకు నిరసనగా శివకోడులో ఆయన మద్దతుదారులు ఆదివారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో పినిశెట్టి బుజ్జి, దూది మురళి, సుంకరపు సూరిబాబు, కొమ్మిరెడ్డి వాసు, కొసన వీరబాబు, దూది రమణ, పినిశెట్టి వెంకటేష్, ఎస్.శ్రీను, చింతలపూడి శాంతరాజ్, రేకపల్లి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి పారా లీగల్ వలంటీర్లు దోహదపడాలి

ప్రత్తిపాడు: సమాజాభివృద్ధికి పారా లీగల్ వలంటీర్లు దోహదపడాలని ప్రత్తిపాడు జడ్జి ఆర్.శ్రావణ్‌కుమార్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు జరిగిన పారా లీగల్ వలంటీర్ల శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. జడ్జి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందేందుకు వలంటీర్లు దోహదపడాలన్నారు. అనంతరం బాల్య వివాహాలు, చట్టాలు, లోక్‌అదాలత్ కేసుల పరిష్కారం తదితర అంశాలపై పలువురు న్యాయవాదులు శిక్షణ ఇచ్చారు.

ఆర్థికసాయం

అంతర్వేది: సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెంలో అంబేద్కర్ ఎన్ఆర్ఐ సేవా సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో దంగేటి ఈశ్వరి కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఏబీనగర్ సేవా సమితి అధ్యక్షతన ఎన్ఆర్ఐ సేవా సంక్షేమ సంఘ అధ్యక్షుడు రాపాక గణేష్ చేతుల మీదుగా ఈ ఆర్థికసాయాన్ని అందించినట్టుగా వారు తెలిపారు. కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ కొల్లాబత్తుల కిరణ్, ఎంపీటీసీ చిట్టూరి సాలాగౌరి కేశవరావు, గెద్దం ఆనందరావు, గెద్దం శ్రీహరి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కేశవదాసుపాలెంలో ఈశ్వరి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న అంబేద్కర్ ఎన్ఆర్ఐ సేవా సంస్థ సభ్యులు

29న మాజీ ఎమ్మెల్యే అభిమానుల సమావేశం

మలికిపురం: సెప్టెంబరు 4న మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు జన్మదినం సందర్భంగా 29న మలికిపురం వీఆర్‌కే ఫంక్షన్ హాలులో సమావేశం ఏర్పాటు చేసినట్టు ఆయన అభిమానులు ఒక ప్రకటనలో తెలిపారు. అభిమానులంతా ఈ సమావేశంలో పాల్గొనాలని కోరారు.

చంద్రన్న బీమా పంపిణీ

మలికిపురం: గూడపల్లి పల్లిపాలెంకు చెందిన నామవరపు వెంకటరమణ మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమాలో రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జేవీవీ సత్యనారాయణ, ఎంపీటీసీ వై.కృష్ణమూర్తి, బీమామిత్ర నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఏపీ వీవీపీ 2
శంకర్	అర్జున్ రెడ్డి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	ఫిదా

లక్కవరం:

వేణుగోపాల	వివేకం

గుత్తులుగా ద్రాక్ష



గోకవరం: ద్రాక్ష పంటను ఇక్కడి వాతావరణానికి అనుకూలంగా మార్చి పండించాడో రైతు. గోకవరం మండలం రంపయర్రంపాలేనికి చెందిన ఉంగరాల ఆంజనేయులుకు గ్రామ శివారున కోళ్ళఫారమ్ ఉంది. అక్కడ ఖాళీ భూమిలో ద్రాక్ష మొక్క పెంచాడు. మూడేళ్ల ఆ తరువాత మొక్కకు గుత్తులు గుత్తులుగా కాయలు కాశాయి. ద్రాక్ష గుత్తులను చూసేందుకు స్థానికులు ఆసక్తి కనబరుస్తున్నారు.

● మినీ ఇంటర్వ్యూ



పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు

కర్రి భీమేశ్వర్, ఎంపీడీవో

● పారిశుధ్య నిర్వహణకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టి పంచాయతీ కార్యదర్శులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. మండలంలోని 19 పంచాయతీల్లో చెత్తనుంచి సంపద సేకరణ కేంద్రాలలో భాగంగా కొన్నిచోట్ల ప్రతిగ్రామంలో డంపింగ్‌యార్డులు ఏర్పాటుకు కృషి చేస్తున్నాం.

● సంక్షేమ కార్యక్రమాలు అమలుకు తీసుకుంటున్న చర్యలు?

గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటుచేసి సకాలంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం.

● స్వచ్ఛభారత్ అమలులో తీసుకుంటున్న చర్యలు ఏంటి?

గ్రామాల్లోని ప్రజలను చైతన్యపరుస్తు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేసి అమలుకు చర్యలు చేపడుతున్నాం.

అన్నదాతల కష్టాలకు చెక్

● భూముల రిజిస్ట్రేషన్ , ఆన్ లైన్ లో నమోదుకు కొత్త విధానాలు

● అమలులోకి రానున్న ఎస్ఆర్‌వో, ఎంఆర్‌వోఎస్

తుని: రైతులు బ్యాంకు నుంచి రుణాలు పొందాలన్నా ప్రభుత్వం నుంచి రాయితీ పరికరాలు, ఎరువులు, సూక్ష్మపోషకాలు, విత్తనాలు, ఇలా ఏవి తీసుకోవాలన్నా భూమి ఆన్‌లైన్‌లో నమోదై ఉండాలి. లక్షల విలువ చేసే భూమి పత్రాలు తమ వద్ద ఉన్నప్పటికి ఆన్‌లైన్‌లో నమోదు కాకపోతే బ్యాంకుల నుంచి పంట రుణాలు, ప్రభుత్వం నుంచి రాయితీలు పొందేందుకు లభించే సమయంలోనే హడావుడిగా నమోదు కోసం రైతులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆలస్యం జరగడంతో పాటు రెవెన్యూ సిబ్బందికి కొంత ముడుపులు ఇచ్చుకోవలసి వస్తోంది. రైతులు తమ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడంలో నెలకొన్న అవగాహన రాహిత్యం ఈ సమస్యలకు కారణంగా కనిపిస్తోంది.



పంట పొలాలు

కొత్త విధానం..

భూమి వివరాలు, ఆన్‌లైన్‌లో నమోదుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టినప్పటికీ కొత్తగా జరిగే క్రయ విక్రయాలు భూములు విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సాగుభూముల సమస్యలు చరమగీతం పాడేందుకు ప్రభుత్వం కొత్త విధానం ఎస్ఆర్‌వో, ఎంఆర్‌వోఎస్ (సబ్‌రిజిస్ట్రార్ ఆఫీ సు, మండల రెవెన్యూ ఆఫీసు, ఇంటిగ్రేటెడ్ సర్వ్యూట్) అమలులోనికి తీసుకురానుంది. ఒక రైతు తన భూమిని మరొక రైతుకు విక్రయించే సమయంలోనే రిజిష్టర్ కార్యాలయ అధికారులు భూములకు సంబంధించిన రుసుముతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అవసరమైన రుసుము వసూలు చేస్తారు. అనంతరం రిజిష్టర్ కార్యాలయాల్లో రిజిష్టరు చేసిన భూమిని కొనుగోలు చేసిన రైతు పేరుతో వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆన్‌లైన్ నమోదుకు ఇంటర్నెట్ ద్వారా రెవెన్యూ శాఖ సహాయం తీసుకుంటారు.

శాఖల మధ్య సమన్వయంతో..

రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలు సమన్వయంతో పనిచేసేలా ఒక వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా రైతు తమ పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకునేందుకు రెవెన్యూశాఖకు దరఖాస్తు చేసుకునే అవసరం ఉండదు. ఆన్‌లైన్‌లో ఎవరి పేరుతో నమోదై ఉందో వారిని రెవెన్యూశాఖ నిరభ్యంతరంగా పక్కా పత్రాలు జారీ చేసే అవకాశం ఉంది. రైతుల కష్టాలను తొలగించేందుకు ప్రభుత్వం నూతన విధానాలను ప్రవేశపెడుతోంది.

వినూత్న నిరసన

● కంచాలు, గరిటెలతో మోత

● గ్రామంలో ర్యాలీ, బైఠాయింపు



ఎస్.అన్నవరంలో కంచాలు మోగిస్తూ నిరసన చేపడుతున్న మహిళలు

తునిరూరల్: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన బీసీ రిజర్వేషన్ సాధన పోరాటానికి మద్దతుగా ఎస్.అన్నవరం గ్రామంలో కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళలు రోడ్డుపైకి వచ్చి నిరసన చేపట్టారు. కంచాలను మోగిస్తూ నిరసనలు హోరెత్తించారు. కాపులను బీసీలో చేర్చుతానంటు హామీలు గుప్పించి అధికారంలో కొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు తమ గోడు పట్టేదెప్పుడంటూ విమర్శించారు. గ్రామంలో ర్యాలీని నిర్వహించి రోడ్లుపై బైఠాయించారు. కార్యక్రమంలో సకురు కృష్ణవేణి, అత్తిలి పద్మ, టి. వెంకటలక్ష్మి, కుసనం పార్వతి, జ్యోతుల శ్రీదేవి, చిక్కాల పోలాలక్ష్మి, వంగలపూడి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

● తొండంగి రూరల్

వ్యవసాయశాఖ కార్యాలయంలో చోరీ

గండేపల్లి: స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో శని వారం రాత్రి చోరీ జరిగింది. వ్యవసాయశాఖ కార్యాలయం గ్రామ శివారున ఉండడం అక్కడ జనసంచారం లేకపోవడంతో గుర్తుతెలియని దుండగులు కార్యాలయంలో ఉన్న ఆయిల్ ఇం జన్లు, మోటార్లు దొంగలించుకుపోయారు. రూ.16వేలు మోటా రు దొంగలించగా ఆయిల్ ఇంజన్‌ను పట్టుకెళదామని చూసిన ప్పటికీ అది ఎక్కువ బరువు ఉండడంతో కార్యాలయం బయట వదిలేశారు. ఈ సమయంలో స్థానికులు అక్కడికి చేరుకోవడం తో దుండగులు పరారయ్యారు. ఆదివారం విషయం తెలుసు కున్న ఏడీఏ తిరుపతయ్య, ఏవో విశ్వనాథం కార్యాలయాన్ని సందర్శించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యుదాఘాతానికి ఒకరి మృతి



మృతుడు పిట్టా రాజబాబు

కిర్లంపూడి: మండలంలోని చిల్లంగిలో విద్యుదాఘా తానికి గురై ఆదివారం ఓ వ్యక్తి మృతిచెందినట్లు పోలీసులు తెలి పారు. చిల్లంగిలోని ఎస్సీ పేటకు చెందిన పిట్టా రాజ బాబు(37) కాల్వగట్టు వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో తెగిపడిన విద్యుత్ వైరుకు తగిలి విద్యుదాఘాతనికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి పామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

తీరప్రాంతంలో సరుగుడు సాగు...

రైతుల బతుకు బాగు..!



తీరప్రాంతంలో సాగవుతున్న సరుగుడు తోటలు

తొండంగి అర్బన్: చుట్టూ ఇసుక మేటలు.....ఎటుచూసినా కనుచూపు మేర ఎందుకూ పనికిరాని పర్రభూములు.....పచ్చని మొక్క పైకిరాని ప్రతికూల వాతావరణం.. ఒకప్పుడు తీర ప్రాంతంలోని భూముల దుస్థితి. ఇపుడు ఏటా లక్షల రూపాయల ఆదాయంతో పర్ర భూముల్లోనే బతుకు పంట పండించుకుంటున్నారు తీర ప్రాంత రైతులు. తీరప్రాంతంలో ఇసుక, చౌడు భూములు కనబడతాయి. వేలాది ఎకరాల ఖాళీ భూములున్నా మొక్కలు పెరిగేందుకు అనుకూలంకాదు. మామూలు పంటలు పండే అవకాశం లేక వ్యవసాయం అసలు సాగడం లేదు ఇటీవల .సరుగుడు, యూకలిప్టస్ ఇతర కలప జాతి రకాల పంటలు రావడంతో తీర ప్రాంత రైతుల జీవితాల్లో వెలుగురేఖలు ప్రసరిస్తున్నాయి. ఎందుకూ పనికిరాని చౌడు భూములే నేడు రైతుల స్వయం కృషితో లక్షల రూపాయల ఆదాయం తెచ్చి పెడుతున్నాయి. ఒకప్పుడు ఖాళీగా ఉన్న రైతులు నేడు సరుగుడు తోటల పెంపకంతో చేతి నిండా పనితో గడుపుతున్నారు. రైతులు 4 నెలల పాటు సరుగుడు నారు పెంచుతారు. ఓ మోస్తరు సైజు పెరిగాక వాటిని తీసి ప్రత్యేకంగా పంటకు అనుకూలంగా తయారు చేసిన ఇసుక భూముల్లో నాటుతారు. తమకు సరిపడా నారు ఉంచుకుని ఆపై మిగిలిన నారును వెయ్యి మొక్కలనూ 300 రూపాయల చొప్పున విక్రయించుకుంటారు. ఎకరాకు 4 వేల మొక్కలను నాటుతారు. తదుపరి 4 ఏళ్ళ పాటు తోటను పెంచుతారు. ఏటా వేసవిలో 3 నెలల పాటు మొక్కలకు నీళ్ళు పోస్తే వర్షాకాలంలో వర్షాల ఆధారంగా బతికేస్తాయి. 4 ఏళ్ళకు తోటలు ఏపుగా పెరిగి కలప నిచ్చేందుకు అనుకూలంగా ఉంటాయి. ఎకరాకు 50 వేలు పెట్టుబడిగా పెడుతున్నారు. భూసారాన్ని బట్టి ఎకరాకు 25 నుంచి 30 టన్నుల కలప వస్తుంది. 4 మీటర్లు, ఆపై ఎత్తు పెరిగిన కలపను భవన నిర్మాణాల్లోనూ, ఇతర ఉపయోగాలకు బాదులుగాత కట్ చేసి విక్రయిస్తున్నారు. ఈ తరహా కలప టన్ను 7 వేలుంటుంది. చిన్న సైజు పెరిగిన కలపను మీటరు చొప్పున సైజు కట్ చేసి పేపరు మిల్లులకు టన్ను 4వేలకు విక్రయిస్తున్నారు. ఈ విధంగా టన్ను 4 వేల రూపాయలకు విక్రయిస్తున్నారు. ఎంత లేదన్నా ఎకరాకు 3 లక్షల రూపాయల ఆదాయం వస్తుండడం విశేషం.

ఇవీ రహదారులేనా..?

తుప్పలు,డొంకలతో భీతి గొలుపుతున్న గ్రామీణ రోడ్లు



తుప్పలు, డొంకలతో భీతి గొలుపుతున్న రహదారి

తొండంగిఅర్బన్: వర్షాల రాకతో గ్రామీణ రోడ్లు అన్నీ అస్తవ్యస్తంగా మారాయి. చీకటి పడితే రోడ్డు మీద రాకపోకలు సాగించడం దాదాపు అసాధ్యంగా మారింది. వర్షం పడితే గోతుల మయమైన రోడ్లపై బురద తయారవుతోంది. తీవ్ర అసౌకర్యం తలెత్తుతోంది. ఈ నే పథ్యంలో గ్రామీణుల పరిస్థితి వర్ణనాతీతం. ఇటీవల జాతీయ ఉపాధి హామీ పథకం కింద రోడ్ల పక్క తుప్పలు తొలగించనప్పటికీ వర్షాల కారణంగా యథాతథంగా మారింది. ఇటీవల రోడ్ల నిర్మాణం పెద్ద ఎత్తున చేపట్టినప్పటికీ ప్రధాన రోడ్లపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. గ్రామ అంతర్గత రోడ్లకు నిధులు సరిపడడంలేదు. దీంతో పరిస్థితుల్లో ఎటువంటి మార్పు కానరావడం లేదు. నిన్న, మొన్నటి వరకూ ఎండలతో ఎండిన రోడ్ల పక్క నుండే చెట్లు, చేమలన్నీ ఇటీవల వర్షాల రాకతో తిరిగి చిగురించి పచ్చగా మారాయి. దీంతో తుప్పలు, డొంకలు ఆకులతో గుబురు పట్టి రోడ్ల మీదకు పెరిగాయి. ఫలితంగా రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయి. అంతకు మించి భయంకరంగా మారి భీతిగొలుపుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తుప్పలు, డొంకలు తొలగించి కనీసం గ్రావెల్ తోనైనా రోడ్లను పునర్నిర్మించాలని ప్రజానీకం కోరుతోంది.

● సినిమా గైడ్

తుని:

వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం

పాయకరావుపేట:

గౌతమ్	దర్శకుడు
సాయిమహల్	గౌతమ్
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

★★

ఆంధ్రజ్యోతి

5

మెట్టసీమ

సోమవారం
28/8/2017

ఆంధ్రజ్యోతి ప్రాంతీయం

పర్యావరణ పరిరక్షణకు కృషి

యనమల శివరామకృష్ణన్



మొక్కలు నాటుతున్న శివరామకృష్ణన్

తొండంగి రూరల్: సామాజిక వనాల పెంపకంతో మానవులకు పెద్ద ఎత్తున ప్రయోజనాలు ఒనగూరుతాయని జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్ అన్నారు. పెరుమాళ్ళపురం- ఏవీ నగరం రోడ్డుకు అటు, ఇటు మామిడి, నిమ్మ, తదితర మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అవెన్యూ ప్లాంటేషను పేరిట రోడ్ల పక్క పండ్ల మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. దీనివల్ల పచ్చదనం పెంపొందించడంతో పాటు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. పర్యావరణం కాపాడ్డానికి ఇటువంటి బహుళప్రయోజన పథకాలను చేపట్టడం శుభపరిణామమన్నారు. వెలుగు ఏపీఎం వై.సత్తిబాబు మాట్లాడుతూ పెరుమాళ్లపురం- ఏవీ నగరం మధ్య సుమారు 1500 మొక్కలు నాటాలనేది లక్ష్యమని చెప్పారు. మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాలిబోయిన చంద్రరావు, సర్పంచ్ చవల లలితకుమారి, లోవ డైరెక్టర్ యాదాల సింహాచలం, సీసీ దాసుబాబు, మనివెల కొండబాబు, నాగేశ్వరరావు, యాదాల రాజబాబు, గంగిరి అడివయ్య, గోసల కిషోర్ పాల్గొన్నారు.

భారీ మంచినీటి పథకానికి మోక్షం

- రూ. 25 కోట్లతో నిర్మాణం
- 7 సంవత్సరాల అనంతరం పనులు పూర్తి
- తుని నియోజకవర్గంలో 41గ్రామాలకు శుద్ధి చేసిన జలాలు
- సెప్టెంబరు నెలలో గ్రామాల్లోనికి జలాలు



శుద్ధి చేసిన జలాలను నిల్వఉంచే ప్లాంట్

కోటనందూరు: తుని నియోజకవర్గంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తలపెట్టిన భారీ మంచినీటి పథకం పనులు పూర్తికానున్నాయి. తుని, కోటనందూరు, తొండంగి మండలంలోని 80గ్రామాలకు శుద్ధి చేసిన జలాలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు పనులు చేపట్టారు. మొదట విడతగా తుని, కోటనందూరు మండలాల్లోని 41గ్రామాలకు శుద్ధి చేసిన నీటిని వచ్చేనెలలో అందించేందుకు రంగం సిద్ధమైంది. మండలంలోని అల్లిపూడి వద్ద నిర్మించిన నీటిశుద్ధి ప్లాంట్‌లో ట్రయల్‌రన్ జరుగుతోంది. రోజుకు ఒక్కొక్క గ్రామం చొప్పున నీటిని విడుదల చేస్తూ లోపాలను సరిచేస్తున్నారు. ప్రాజెక్టు పనులు అన్నీ పూర్తయ్యాయి. తుని నియోజకవర్గంలో కోటనందూరు, తుని, తొండంగి మండలంలోని 80 గ్రామాల ప్రజలకు మంచినీటి కష్టాలు తీర్చే లక్ష్యంతో 2010లో ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు కృషితో ఈ ప్లాంట్ ఏర్పడింది. రూ.25కోట్లు మంజూరు చేశారు. మండలంలోని అల్లిపూడి శివారులో 2011 జనవరి 25న పనులు ప్రారంభించారు. ప్రాజెక్టు నిర్మాణం మొదలుపెట్టి ఐదేళ్లలో పనులు పూర్తిచేయాలని టెండర్లలో పేర్కొన్నారు. అయితే 2015 వరకు పనులు నత్తనడకన సాగాయి. మరలా దీనిపై అధికారులు దృష్టి సారించి పనులు త్వరగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో ఈ ఏడాది యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో నీటిని తాండవ జలాశయం నుంచి తీసుకోవాలని నిర్ణయించి ప్రభుత్వం అనుమతులు పొందింది. తాండవ రిజర్వాయర్ నుంచి ఒక్క పంటకు కూడా నీరు ఇవ్వలేని పరిస్థితులలో తాగునీటి అవసరాల కు నీటిని తీసుకోవడంపై ఆర్ అండ్‌బీ శాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు నిరసన తెలిపారు. తాగునీటి సరఫరాకు తాము వ్యతిరేకం కాదని అదనపు జలాలను సమకూర్చాలని చెప్పారు. దీంతో ప్రాజెక్టు పనులు ఆగిపోయాయి. దీనిపై ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ల డంతో మరలా ప్రయత్నాలు మొదలు పెట్టా రు. ఏలేరు కాలువ నుంచి నీటిని తీసుకోవ డానికి ప్రయత్నం చేశారు. అయితే జీవీఎంసీ అధికారులు తమ నుంచి ఎలాంటి అనుమతులు లేవంటు పనులు నిలుపుదల చేశారు. మరలా దీనిపై తగు చర్యలు తీసుకొని పనులు మొదలు పెట్టారు.



అల్లిపూడి వద్ద పూర్తయిన భారీ మంచినీటి పథకం

మంచినీటి పథకం 100శాతం పనులు పూర్తి

తాగునీటి ప్రాజెక్టు పరి ధిలో 100శాతం పనులు పూర్తయ్యాయి. ఇన్‌టెక్‌వెల్, నీటిని శుద్ధిచే సే యంత్రం, మంచినీటి రిజర్వాయర్, పంప్ హౌస్ నిర్మాణం పూర్తయ్యింది. వాస్తవానికి ఏలేరు కాలువ నుంచి అల్లిపూడిలోని చెరువుకు నీటిని తెచ్చి అక్కడ నుంచి ప్రాజెక్టు కు పంపించాలి. అయితే ఇప్పుడు నేరుగా ఏలేరు కాలువ నీటిని ప్రాజెక్టుకు రప్పించి శుద్ధి చేస్తు న్నారు.



శుద్ధి చేసే రిజర్వాయర్

పైపులైను పనులు పూర్తి

తుని, కోటనందూరు మండలంలోని 41గ్రామాల్లో శుద్ధమైన నీటిని అందించేందుకు అవసరమైన పైపులైను ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లోను పనులు పూర్తయ్యాయి. లీకేజీలుపై ప్రత్యేక చర్యలు చేపట్టి అందుకు అనుగుణంగా అన్నిఏర్పాట్లు చేశారు.

హోంగార్డుల వ్యవస్థపై అభ్యంతరాలు

- అన్నవరం దేవస్థానం ఉద్యోగుల సంఘం తరుపున కల్యాణమండపం
- ఉద్యోగుల సంఘ సమావేశంలో పలు అంశాలు ఆమోదం

అన్నవరం: సత్యదేవుని సన్నిధిలో పని చేస్తున్న ఉద్యోగులు సంఘ సర్వసభ్య సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించారు. ఆదివారం సాయంత్రం నూతన కల్యాణ మండపంలో సమావేశం జరిగింది. దేవస్థానం స్థలం కేటాయిస్తే అన్నవరం దేవస్థానం ఉద్యోగుల సంఘం తరుపున కల్యానమండపాన్ని నిర్మించాలని నిర్ణయించారు. వచ్చేనెల 3వ తేదిన జరిగే పాలక మండలి సమావేశంలో దీనిపై పాలక మండలి ఆమోదం తీసుకోవాలని తీర్మానించారు. రత్నగిరిపై భద్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన హోంగార్డుల వ్యవస్థ తీసివేసే విధంగా దేవస్థానం ఈవో చైర్మన్లను కోరాలన్నారు. వీరి వల్ల భక్తులకు కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని చర్చించారు. కొందరు ఉద్యోగులు సహచర ఉద్యోగులు చేసే కార్యక్రమాలను వాట్సాప్ ద్వారా ఉన్నతాధికారులకు పంపడాన్ని వ్యతిరేకించారు. నాలుగోతరగతి ఉద్యోగులకు యూనిఫారాల అందజేతపై వినతిపత్రాన్ని ఇవ్వాలని తీర్మానించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో బయట వ్యక్తుల ప్రమేయం ఉండకూడదనే అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వైఎస్సార్ మూర్తి, కార్యదర్శి బలువు సత్యశ్రీనివాస్, సభ్యులు ఎం.ప్రసాద్, సీహెచ్ రామ్మోహనరావు, విశ్వనాధుల సత్యనారాయణ, కోటమర్తి సతీష్ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉద్యోగుల సంఘ సమావేశంలో చర్చిస్తున్న అధ్యక్ష కార్యదర్శులు

భక్తులతో కిక్కిరిసిన 'లోవ'

- 20వేలుపైబడి భక్తుల దర్శనాలు
- ఆదాయం 1,88,185 లక్షలు
- వర్షంతో భక్తులకు తప్పని ఇక్కట్లు



క్యూలో బారులు దీరినా భక్తులు

తునిరూరల్: లోవదేవస్థానానికి భక్తులు ఆదివారం పోటెత్తారు. ఆదివారం అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అర్చకస్వాములు అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. కుటుంబ సమేతంగా లోవకు చేరుకున్న భక్తులకు వసతి గదులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అమ్మవారిని సుమారుగా 20వేల మంది భక్తులు దర్శించుకున్నారని, రూ.1,88,185 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు చెప్పారు. ఆలయ ఏర్పాట్లను ఆలయ ఈవో చంద్రశేఖర్ పరిశీలించారు.

బరువు తగ్గినా- పాడైనా తీసుకోవద్దు

- నిబంధనలు పాటించని గుత్తేదారు నుంచి గుడ్లు దిగుమతి చేసుకోవద్దు
- ఎంఈవో షేక్ బాజ్జి



పాఠశాలలకు సరఫరా చేస్తున్న గుడ్లు

తొండంగి రూరల్: ప్రభుత్వం మధ్యాహ్నా భోజన పథకంలో పాఠశాలలకు ఏజెన్సీల ద్వారా సరఫరా చేస్తున్న గుడ్డు బరువు తగ్గినా, పాడైపోయినా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాటిని తిరస్కరించాలని ఎంఈవో షేక్ బాజ్జి సూచించారు. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. గుత్తేదారు పాఠశాలలకు గుడ్లు సరఫరా చేసే సమయంలో ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిబంధనలు పాటించకుండా గుత్తేదారు పాఠశాలలకు సరఫరా చేసే గుడ్లను దిగుమతి చేసుకోవద్దన్నారు. పథకం అమలులో పంపిణీ చేస్తున్న గుడ్లపై వచ్చిన ఫిర్యాదుల మేరకు తాజాగా మార్గదర్శకాలు జారీ చేసినట్లు ఎంఈవో తెలిపారు. విద్యార్థుల సంఖ్య మేరకు వారానికి సరిపడా గుడ్లు మాత్రమే దిగుమతి చేసుకోవాల్సి ఉంది. గుడ్డు బరువు 48నుంచి 52 గ్రాముల మధ్య ఉండాలన్నారు. గుడ్లను వంటగదిలో బయట దాచుకోవాలన్నారు. ఉడకబెట్టిన తర్వాత అవి నాణ్యతలేవని తెలితే విద్యార్థులకు ఆహారంగా అందించకూడదన్నారు. పాడైన, బరువు తక్కువగా ఉన్న గుడ్లను గుత్తేదారులకు ఇచ్చి వాటి స్థానంలో నాణ్యమైన గుడ్లను తీసుకోవాలన్నారు. ఆ సమయంలో గుడ్లను తీసుకొనేందుకు గుత్తేదారు తిరస్కరిస్తే తమకు ఫిర్యాదు చెయ్యాలన్నారు. ప్రధానోపాధ్యాయుల గుడ్ల వివరాలను సంబంధిత పత్రంలో ఎప్పటికప్పుడు నమోదు చెయ్యాలన్నారు.

గుత్తులుగా ద్రాక్ష

గోకవరం: ద్రాక్ష పంటను ఇక్కడి వాతావరణానికి అనుకూలంగా మార్చి పండించాడో రైతు. గోకవరం మండలం రంపయర్రంపాలేనికి చెందిన ఉంగరాల ఆంజనేయులుకు గ్రామ శివారున కోళ్ళఫారమ్ ఉంది. అక్కడ ఖాళీ భూమిలో ద్రాక్ష మొక్క పెంచాడు. మూడేళ్ల ఆ తరువాత మొక్కకు గుత్తులు గుత్తులుగా కాయలు కాశాయి. ద్రాక్ష గుత్తులను చూసేందుకు స్థానికులు ఆసక్తి కనబరుస్తున్నారు.



విద్యుదాఘాతానికి గురై వ్యక్తి దుర్మరణం

కిర్లంపూడి: మండలంలోని చిల్లంగిలో విద్యుదాఘాతానికిగురై ఆదివారం ఓ వ్యక్తి మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. చిల్లంగిలోని ఎస్సీ పేటకు చెందిన పిట్టా రాజ బాబు(37) కాల్వగట్టువద్ద ఉన్న ట్రాన్X స్ఫార్మర్ సమీపంలో తెగిపడిన విద్యుత్X వైరుకు తగిలి విద్యుదాఘాతనికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి పామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

వేమగిరిలో పోలీసుల అదుపులో ముద్రగడ అనుచరులు



ముద్రగడ అనుచరులతో మాట్లాడుతున్న సీఐ సురేష్

కడియం: కిర్లంపూడి తరలివెళుతున్న అంబాజీపేటకు చెందిన పలువురు ముద్రగడ అనుచరులను ఆదివారం వేమగిరి జంక్షన్‌లో కడియం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని కడియం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే అంబాజీపేట నుంచి మూడు కార్లలో 22 మంది కిర్లంపూడి వెళుతుండగా వేమగిరివద్ద వారందరినీ పోలీసులు ముందుస్తు చర్యలుగా అదుపులోకి తీసుకున్నారు. దీంతో ముద్రగడ అనుచరుల అరెస్టులు అన్యాయం అంటూ పోలీస్‌స్టేషన్‌వద్ద నిరసన తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ఇలా పోలీసులతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు పాల్పడుతుందంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు ముద్రగడ అనుచరులు ఉన్నారు. ముందస్తు జాగ్రత్తగా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి విడిచిపెడతామని సీఐ ఎం.సురేష్ తెలిపారు.

ముద్రగడ అనుచరులకు స్థానిక నాయకుల మద్దతు

అంబాజీపేట నుంచి కిర్లంపూడి వెళుతున్న ముద్రగడ అనుచరులను అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించిన నేపథ్యంలో విషయాన్ని తెలుసుకున్న స్థానిక నాయకులు కడియం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. అంబాజీపేట ముద్రగడ అనుచరులకు సంఘీభావం తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెంటనే డీఎస్పీ టి.నారాయణరావు అక్కడకు చేరుకుని వారితో చర్చించారు. ముద్రగడ అనుచరులను వారి వాహనాల్లో పంపేశారు. దీంతో సమస్య సద్దుమణిగింది.



పోలీస్‌స్టేషన్ వద్ద ముద్రగడ అనుచరులకు సంఘీభావం తెలుపుతున్న స్థానిక నాయకులు

కాతేరులో పారిశుధ్యం అధ్వానం

● పందుల స్వైర విహారం ● పట్టించుకోని అధికారులు



రోడ్డు పక్కన చెత్తలో దొర్లుతున్న పందులు

రాజమహేంద్రవరంరూరల్: ప్రధాన రహదారివద్ద పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. నిత్యం వందలాది వాహనాలు ఆ రోడ్డు వెంబడే వెళుతుంటాయి. కనీసం చెత్త తొట్టెలను కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితుల్లో అధికారులున్నారు. చెత్త అంతా రోడ్లమీద పడవేయడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అదే ప్రాంతంలో పశువులు, ఆవులు సంచరిస్తుంటాయి. ఆ పక్కనే మాంసం దుకాణం ఉంది. రాజమహేంద్రవరంరూరల్ మండలం కాతేరు పంచాయతీ పరిధిలో గల శ్యామలాంబ చెరువు ప్రాంతంలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. మల్లయ్యపేట గాంధీబొమ్మ నుంచి కాతేరు బ్యాంకు ఆఫ్ బరోడా వరకు మరింత అధ్వానంగా తయారైంది. ఆ ప్రాంతంలో చెత్త వేసేందుకు చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో గ్రామస్థులు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేస్తున్నారు. దీనికి తోడు పందులు గుంపులుగాచేరి అక్కడే దొర్లడంతో ఆ ప్రాంతం అంతా మురికి కూపంలా తయారవుతుంది. పక్కనే మాంసం దుకాణంతో గత రెండు రోజులుగా వర్షాలు పడడంతో మరింత చెత్తగా తయారై దోమల బెడదలతో అంటు రోగాలబారిన పడుతున్నామన్న భయాందోళనలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో కనీసం చెత్త కుండీలైనా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ముద్రగడకు మద్దతుగా అనుచరుల పాదయాత్ర

గండేపల్లి: మండలంలోని ఉప్పలపాడు గ్రామం నుంచి ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు మద్దతుగా గెడ్డం దొరబాబు ఆధ్వర్యంలో అనుచరులు పాదయాత్ర చేశారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్ర ప్రారంభించిన విష యం తెలుసుకున్న అనుచరులు ఉప్పలపాడు, మల్లేపల్లి తదితర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో కిర్లంపూడి తరలివెళ్లి ముద్రగడతో పాటుగా పాదయాత్రలో నడిచారు.

బూరుగుపూడి గేటువద్దపోలీసుల ఆకస్మిక తనిఖీలు

కోరుకొండ: కోరుకొండ మండలం బూరుగుపూడి గేటు వద్ద ఆదివారం మధ్యాహ్నం నార్త్‌జోన్ డీఎస్పీ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎస్ఐ మురళీమోహన్ ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా అనేక వాహనాలను సోదాలు నిర్వహించారు. రాజమహేంద్రవరం, వైపు రాజానగరం వైపు, కోరుకొండవైపు వెళ్లే ప్రతి వాహనాన్ని ఆపి సోదాలు నిర్వహించారు. ఆదివారం శెలవు దినం కావడం వాహనాల్లో జాలీగా తిరిగెద్దామనుకున్న ఆకతాయిలకు ఈ ఆక స్మిక పోలీస్‌తనిఖీలు అడ్డుకట్టవేశాయి. ఈసందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు విలేఖర్లతో మాట్లాడుతూ అప్పుడప్పుడూ ఆకస్మికంగా ఇటువంటి పోలీస్ తనిఖీలు ఉంటాయన్నారు. ఈసందర్భంగా వాహనాలు నడిపేవారిని ఆపి అపరాధ రుసుము కట్టించారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడతాం

వెండి ఆభరణాల అలంకరణతో వినాయకుడు

కడియం: వారిద్దరూ విద్యావంతులు... ప్రతి ఏటా తమ ఇంటిలో రంగులుపూసిన వినాయకుడిని తొమ్మిదిరోజుల పాటు పూజించే వారు. అయితే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలంటూ ఈ ఏడాది తమ ఇంటిలో నల్లబంగారంగా పిలవబడే మట్టితో గణనాధుడిని వారే తయారు చేసుకున్నారు. ఆ వినాయకుడికి వెండి ఆభరణాలు తయారు చేయించి అందంగా అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. వివరాల్లోకి వెళితే వీరవరం గ్రామానికి చెందిన న్యాయవిద్యార్థి బచ్చు సాయి, గ్రాడ్యుయేట్ చదివిన శ్రీవిద్య దంపతులు ఈఏడాది తమ ఇంటిలో మట్టి వినాయకుడిని వారే తయారు చేసుకున్నారు. ఆ గణనాధుడిని అందంగా అలంకరించుకోవాలనే ఉద్దేశంతో వెండితో వినాయకుడికి ఆభరణాలు చేయించారు. తొండం, నెత్తిన కిరీటం, నామం, కళ్ళు, చెవులు ఇలా పలు రకాల వస్తువులను వెండితో తయారు చేయించి అందంగా అలంకరించారు. నల్ల బంగారంతో తయారుచేసిన వినాయకుడికి వెండితో తయారు చేసిన వస్తువులను అలంకరించడంతో ముద్దుగా కనిపిస్తున్నాడు.


మట్టి వినాయకునికి వెండి ఆభరణాలు అలంకరించిన దృశ్యం

గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించేందుకే

జాతీయ ఫార్మశీ విద్యార్థుల సదస్సు

ఇండియన్ ఫార్మశీ అసోసియేషన్ విద్యావిభాగపు ఛైర్మన్ వెంకటనారాయణ

కోరుకొండ: గ్రామీణ ప్రాంతాల్లో ఫార్మశీ విద్యకు ప్రాధాన్యం కల్పించి విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలన్న ఉద్దేశ్యంతో 9వ జాతీయ ఫార్మశీ విద్యార్థుల సదస్సును రాజమహేంద్రవరం ఐపీఏ లోకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిడిగట్ల వికాశ్ ఫార్మశీ కళాశాలలో రెండురోజుల జాతీయస్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నట్టు ఇండి యన్ ఫార్మశీ అసోసియేషన్ విద్యావిభాగపు ఛైర్మన్ డాక్టర్ తన్నీరు వెంకటనారాయణ పేర్కొన్నారు. కోరుకొండ మండలం నిడిగట్ల వికాశ్ ఫార్మశీ కళాశాల వద్ద ఆదివారం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో డాక్టర్ టీవీ నారాయణ మాట్లాడారు. ఇండియన్ ఫార్మా స్యూటికల్ అసోసియేషన్‌ను 2008లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ ప్రారంభించారన్నారు. ఈజాతీయ సదస్సు ఇంత వరకూ దేశంలో ప్రముఖ పట్టణాల్లో నిర్వహించారని మొట్ట మొదటిసారిగా నవ్యాంధ్రప్రదేశ్ రాజమహేంద్రవరం గ్రామీణ ప్రాంతంలో ఈ సదస్సును ఏర్పాటుచేస్తున్నామన్నారు. సెప్టెంబర్ 2, 3తేదీల్లో జరిగే ఈ అఖిలభారత ఫార్మశీ విద్యార్థుల సదస్సులో దేశం నలుమూలల నుంచి 5వేలమంది విద్యార్థులు హాజరవుతారన్నారు. ఈ సదస్సులో జాతీయ ఫార్మశీ రంగంలో నిష్ణాతులు, పారిశ్రామిక వేత్తలు హాజరవుతారన్నారు. ఐపీఏలో 24 ప్రధాన బ్రాంచీలున్నాయని ముంబయి ప్రధాన కేంద్రంగా ఇది పనిచేస్తుందని తెలిపారు. జాతీయ ఫార్మశీ విద్యార్థులను ఒక వేదిక మీదకు సమీకరించి విద్యారంగంలో రావలసిన మార్పులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించనున్నారు న్నారు. విద్యావిధానం అంతర్జాతీయ స్థాయికి అందుకునే విధంగా తీసుకోవల్సిన చర్యలు, ఉద్యోగ అవకాశాలు, వృత్తి నైపుణ్యం పెంపుదల మొదలగు అనేక విషయాలు చర్చించి వాటికి పరిష్కార మార్గాలు సూచించి అమలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమవేశాల్లో విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలలో విజేతలకు లక్ష రూపాయల నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఫేషెంట్ కౌన్సెలింగ్, కాంపౌండ్ ఈవెంట్, క్విజ్ కాంపిటేషన్, డ్యాన్స్ కాంపిటేషన్, శాస్త్రీయ పత్రాల ప్రసంగ పోటీలు నిర్వహిస్తామన్నారు. వికాశ్‌ఫార్మశీ కళాశాల ఉన్నత ఫార్మశీ విద్యారంగంలో దేశంలో 10వ స్థానంలో ఉందన్నారు. అందుకు కళాశాల యాజమాన్యాన్ని అభినందిస్తున్నామన్నారు. సమావేశంలో ఐపీఏ ఎస్ఎఫ్ వైస్‌ఛైర్మన్ తన్నీరు భరత్‌వికాశ్ మాట్లాడుతూ ఐపీఏ ఎస్ఎఫ్‌లో 10వేల మంది సభ్యులు ఉన్నారన్నారు. తమకు 2014లో బెస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ అవార్డు వచ్చిందన్నారు.

ఈ సమావేశంలో వికాశ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ తన్నీరు చినసుబ్బారావు, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ జి.సుమలత, తన్నీరు ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

బెండపూడిలో

పట్టపగలే చోరీ

- 60 గ్రాముల బంగారు, కిలో వెండి ఆభరణాల అపహరణ

తొండంగి అర్బన్: బెండపూడి పంచాయతీ శివారు రత్నగిరి రిసార్ట్సు పక్కనే ఉన్న ఇళ్ల సముదాయం వద్ద పట్టపగలే భారీ చోరీ జరిగినట్టు తొండంగి పోలీసులు తెలిపారు. ఈనెల 24న చిట్టి శివరామశర్మ వేరే ఊరెళుతూ ఇంటికి రాత్రి పూట కాపలా ఉండేవిధంగా గార్డును పురమాయించారు. గార్డు 24వతేదీ రాత్రి కాపలా ఉండి 25న ఉదయం వెళ్లిపోయాడు. సాయంత్రం కాపలా కోసం వచ్చి చూసే సరికి ఇంటి వెనకభాగంలో తలుపు తీసి ఉండడాన్ని గుర్తించాడు. దీంతో యజమానికి సమాచారం ఇచ్చారు. ఇంట్లో ఉన్న సుమారు 60 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు కిలో వెండి ఆభరణాలు చోరీకి గురైనట్టు తేలింది. తొండంగి ఎస్ఐ కృష్ణమాచారి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భక్తుల కోసం

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో భక్తులకు అందించేందుకు అక్షితలు, ప్రసాదం, విభూదితోపాటు స్వామి వారి చిత్రపటాన్ని, స్థల పురాణాన్ని అందజేసేందుకు ప్రత్యేకంగా కవర్లు తయారుచేస్తున్నట్లు ఆలయ ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. తపాలా శాఖద్వారా 25వేల కవర్లను తయారుచేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని భక్తులకు పంపిణీ చేస్తామన్నారు.



ఘనంగా గణనాథుల నిమజ్జనం



పి.గన్నవరంలో గణేశుని ఊరేగింపుగా తీసుకువెళ్తున్న దృశ్యం

పి.గన్నవరం రూరల్: వినాయకచవితి ఉత్సవాలు పురస్కరించుకుని ఆదివారం గణేశుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మాచవరం భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఏర్పాటుచేసిన గణేశుడిని నిమజ్జనం చేశారు. ప్రత్యేక వాహనంలో స్వామివారిని బాణసంచా కాల్పులతో ఊరేగించి అనంతరం పాత అక్విడెక్టు వద్దగల వైనతేయ గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వినాయకుని ఊరేగింపు

మామిడికుదురు: మామిడికుదురులోని బాలుర వసతి గృహ విద్యార్థులు ఏర్పాటుచేసిన వినాయకుని ఊరేగింపు కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. బాలుర వసతిగృహం వద్ద విద్యార్థులు గణనాధుని విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, బాజాభజంత్రీల నడుమ విద్యార్థుల కేరింతల మధ్య ఆదివారం భారీ ఊరేగింపు నిర్వహించారు. వసతిగృహం నుంచి మామిడికుదురు సెంటర్‌మీదుగా పాశర్లపూడి వరకు ఊరేగింపు నిర్వహించి అనంతరం వైనతేయ నదిలో నిమజ్జనం చేశారు. ఊరేగింపు యావత్తు విద్యార్థుల డ్యాన్స్‌లతో హోరెత్తించారు.

కుంకుమ అలంకరణలో గణపతి

అంబాజీపేట: తహసీల్దార్ కార్యాలయం వద్ద వేంచేసియున్న శ్రీలక్ష్మీగణపతిని కుంకుమతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు మర్ల శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో గణపతిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. మండలంలో ఏర్పాటుచేసిన గణపతి మందిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పందిర్లలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గంగలకుర్రు అగ్రహారంలోని ముషినివారిపాలెంలో నెలకొల్పిన వినాయక పందిరి వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం లక్ష తులసీపూజను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మండా లక్ష్మీనరసింహామూర్తి పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఐదురావిచెట్లు వద్ద ఏర్పాటు చేసిన గణపతి మందిరం వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.



మామిడికుదురులో వినాయకుని ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకువెళ్తున్న వసతిగృహ విద్యార్థులు



అంబాజీపేట అగ్రహారంలో లక్షతులసీ పూజలో పాల్గొన్న భక్తులు

చెక్‌పోస్టు పరిశీలన



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎఎస్పీ

అంబాజీపేట: ముద్రగడ పాదయాత్ర నేపథ్యంలో ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ దామోదర్ సూచించారు. అంబాజీపేట సెంటర్‌లో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టులను ఆయన ఆదివారం పరిశీలించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. పాదయాత్ర సందర్భంగా ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. ఎస్.ఐ రుద్రరాజు భీమరాజు, సిబ్బందితో చర్చించారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా పికెట్లు ఏర్పాటు చేయాలని ఎస్ఐను ఆదేశించారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



మామిడికుదురులో నిర్వహించిన వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్

మామిడికుదురు: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం మామిడికుదురు జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించారు. శిబిరంలో రాజమహేంద్రవరం గౌతమీ నేత్రాలయం వైద్యులు రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. తక్కువ ధరకు అవసరమైన వారికి కళ్లజోళ్లను అందిస్తున్నట్టు నిర్వాహకులు తెలియజేశారు. అసోసియేషన్ ద్వారా గ్రామాల్లో ఉచిత వైద్యసేవలందిస్తున్నట్టుగా తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడు జీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కేవీ సత్యనారాయణమూర్తి, ఎ.నారాయణమూర్తి, కేవిఎస్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం: ర్యాలి అయ్యప్పస్వామి ఆలయంలోని విద్యాగణపతి ఉప ఆలయంలో పూజలు నిర్వహించారు. విద్యార్థులు విద్యాగణపతికి పూజలు చేశారు. వాడపల్లి మాధవ కుమార్, వాడపల్లి రఘు పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ముద్రగడ నిర్బంధంపై నిరసన



బోడపాటివారిపాలెంలో రాస్తారోకో చేస్తున్న దృశ్యం

పి.గన్నవరం రూరల్: ముద్రగడ పద్మనాభం ఆదివారం చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకుని ఆయనను నిర్బంధించినందుకు నిరసనగా బోడపాటివారిపాలెంలో ముద్రగడ అనుచరులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామం నుంచి ముద్రగడ మద్దతుదారులు ర్యాలీగా రాజవరం-పొదలాడ ప్రధాన రోడ్డు వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ముద్రగడ పాదయాత్రను కొనసాగించాలని, కాపులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ముద్రగడకు మద్దతుగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అదేసమయంలో రాస్తారోకో చేస్తున్న ముద్రగడ అనుచరుల వద్దకు ఎస్ఐ పి.వీరబాబు చేరుకుని నిరసన విరమింపజేయాలని కోరడంతో వారు నిరసన విరమించారు. ఈనిరసన కార్యక్రమం వల్ల ట్రాఫిక్‌కు కాస్త అంతరాయం ఏర్పడింది. కార్యక్రమంలో బోడపాటివారిపాలెం ముద్రగడ అనుచరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. తాటికాయలవారిపాలెంలో ముద్రగడకు మద్దతుగా అనుచరులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

కిర్లంపూడికి తరలివెళ్లిన నేతలు

అంబాజీపేట: కాపులకు ఇచ్చినహామీలను నెరవేర్చాలని కోరుతూ ముద్రగడ పద్మనాభం చేపట్టే పాదయాత్రకు అంబాజీపేట నుంచి ముద్రగడ అనుచరులు కిర్లంపూడి తరలివెళ్లారు. అంబాజీపేట సెంటర్ నుంచి సుమారు 10 కార్లలో 75 మంది కాపు నేతలు కిర్లంపూడి వెళ్లారు. ముద్రగడ పద్మనాభం చేపట్టే పాదయాత్రకు ప్రభుత్వం అనుమతి లేదంటూ అడ్డుకోవడం దారుణమని నాయకులు పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పాదయాత్ర ముద్రగడ చేపడుతుంటే ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమన్నారు. ముద్రగడ అనుచరులు మైపాల తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు,పత్తి దత్తుడు, అరిగెల సూరిబాబు, అప్పన శ్రీను, నందెపు శ్రీను, బండారు శ్రీను, తదితరులు కిర్లంపూడి తరలివెళ్లారు.

వినాయకుని దర్శించుకున్న శుభలేఖ సుధాకర్



అయినవిల్లి సిద్ధివినాయక ఆలయంలో శుభలేఖ సుధాకర్

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధివినాయకుని ఆలయంలో ప్రముఖ సినీనటుడు శుభలేఖ సుధాకర్ ఆదివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ తొలుత శుభలేఖ సుధాకర్‌కు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రధానార్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం కార్యనిర్వహణాధికారి కండువాతో సుధాకర్‌ను సత్కరించారు.

ఘనంగా బలరాముడు జయంతి వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీహెచ్ శ్రీనివాసులు

అంబాజీపేట: రైతులకు ఆరాధ్య దైవం బలరాముడు జయంతి వేడుకలను మాచవరం బీకేఎస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.. బలరాముని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు, గోపూజ, తదితర పూజలను చేశారు. ఈసందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు నందెపు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో అమలాపురం ఉద్యాన సహాయసంచాలకులు సీహెచ్.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యాన రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్యాక్ హౌస్‌లు, డ్రిప్ పద్ధతి ద్వారా వ్యవసాయం చేసేందుకు ప్రభుత్వం రాయితీలు అందిస్తుందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో బలరాముని జయంతి వేడుకలను 15 రోజులు పాటు నిర్వహిస్తామని బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల జమీలు తెలిపారు. అనంతరం జయంతి భాస్కరసుబ్రహ్మణ్యం, ఏడీహెచ్ శ్రీనివాస్‌లను రైతులు దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో బీకేఎస్ జిల్లా అధ్యక్షుడు దొంగ నాగేశ్వరరావు, ఉప్పుగంటి భాస్కరరావు, నెల్లి పల్లయ్య, మట్టపర్తి భాస్కరరావు, మట్టపర్తి సోమరాజు, పెద్దమల్లు నాగబాబు, చిటాపరుల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం పంపిణీ

పి.గన్నవరం రూరల్: విద్యుదాఘాతానికి గురైన ఎలక్ట్రీషియన్ యన్నాబత్తుల చంద్రశేఖర్‌కు శ్రీనవదుర్గా ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యూనియన్ రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో బత్తుల జనార్ధనరావు, మామిడిశెట్టి సత్యనారాయణ, కట్టా రాంబాబు, చెల్లుబోయిన సూరిబాబు, చిట్టూరి సురేష్, కాజా సాయిబాబు పాల్గొన్నారు.

ఘనంగా రావులమ్మ జాతర



రావులమ్మ చెట్టుకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరం మండలం ఊడిమూడి శివారు ఆదిమూలంవారిపాలెంలో ఐదు సంవత్సరాలకొకసారి నిర్వహించే రావులమ్మజాతర ముగింపు కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మూడునెలల క్రితం ప్రారంభమైన రావులమ్మ అమ్మవారి జాతర కార్యక్రమాలు ఆదివారంతో ముగియడంతో గ్రామానికి చెందిన ఆడపడుచులు అమ్మవారి జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి చెట్టువద్ద నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బాలగణపతి యూత్ సభ్యులు ఆదిమూలం సూర్యకాంతారావు, సొసైటీ అధ్యక్షుడు ఆదిమూలం వెంకన్నబాబు, ఎంపీటీసీ సభ్యురాలు తిరుమనాదం పోలమణి, ఉపసర్పంచ్ ఆదిమూలం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	వివేకం
శ్రీనివాస	అర్జున్ రెడ్డి

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం